## 4. అన్ నిసా పరిచయం

సూరతున్నిసా విశిష్ఠత

ఈ సూరా మదీనాలో అవతరించింది. ఇందులో 176 ఆయత్‌లు, 24 రుకూలు ఉన్నాయి. ఇతర సూరాలకన్నా ఈ సూరాలో ఎక్కువగా స్త్రీల సమస్యల ప్రస్తావన ఉంది. కనుక దీనికి నిసా సూరా అని పేరు పెట్టబడింది.

అవతరణ : (వ ఆతుల్ యతామా అమ్‌వాలహుమ్)

ఒక వ్యక్తి దగ్గర తన సోదరుడి కుమారుడు, అనాథ అయిన బాలుడి అమానత్ (అప్పగింత) సొమ్ము ఉంది. పిల్లవాడు యుక్త వయస్కుడయి తన సొమ్మును తనకివ్వమని అడిగినప్పుడు పిల్లవాడి బాబాయి అందుకు తిరస్కరించాడు. అతడి గురించి ఈ ఆయత్ అవతరించబడింది. (ముఆలిముల్ తన్‌జీల్) అల్లాహ్ సెలవిచ్చాడు, (వ ఇన్‌ఖిఫ్తుమ్ అల్లా తుఖ్‌సితూ ఫిల్‌యతామా) తనతో హ్రజ్రత్ ఉర్వ (రజి) ఈ ఆయత్ భావాన్ని గురించి దర్యాప్తు చేశారు, అని హ్రజ్రత్ ఆయిషా (రజి) చెప్పారు.

అనాథల పట్ల న్యాయం చేయలేమన్న సందేహం ఉంటే, మీకు ఇష్టం అయిన స్త్రీలలోని ఇద్దరేసి, ముగ్గురేసి, నలుగురేసి స్త్రీలను నికాహ్ చేసుకోండి అన్న సూక్తిలోని భావాన్ని విశ్వాసుల మాత హ్రజ్రత్ ఆయిషా (రజి) వివరిస్తూ ఇలా అన్నారు, మేనల్లుడా! దీని భావం, ఒక అనాథ బాలిక ఒక యజమాని పోషణలో ఉండి, అతడి ఆస్తిలోనూ హక్కుదారు కూడా అయి ఉందనుకో, ఆ యజమానికి ఈమె ఆస్తి, ఈమె అందచందాలు అతనికి నచ్చి ఈమెను నికాహ్ చేసుకోదలచాడు. కాని మహరు (స్త్రీధనం) చెల్లించే విషయంలో ఇతడి ఉద్దేశ్యం మరోలా ఉంది. ఈమె గనక మరో పురుషుని వివాహం చేసుకుంటే ఎంత మహరు లభిస్తుందో అంత మహరు చెల్లించడం ఇతడికి ఇష్టం లేదు. కనుక ఈ ఆయత్‌లో ఇటువంటి బాలికలతో మహరు విషయంలో న్యాయంగా వ్యవహరించకుండా వివాహం చేసుకోకూడదని వారించడం జరిగింది. ఒకవేళ యజమాని ఈమెను వివాహమాడదలిస్తే, ఆమెకు లభించగల అత్యధిక మహరు హక్కును చెల్లించాలి. అన్యధా ఆ బాలిక తప్ప నీకు నచ్చిన స్త్రీలు ఉంటే వారిని వివాహం చేసుకోవాలని ఆదేశించబడింది.

హ్రజ్రత్ ఆయిషా (రజి) సెలవిస్తున్నారు, “ఈ ఆయత్ అవతరించిన తర్వాత ప్రజలు తిరిగి దైవప్రవక్త (స)ను ఈ విషయంలో ఫత్వా కోరారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించబడింది. “ఇంకా ప్రజలు మిమ్మల్ని స్త్రీల విషయంలో ఫత్వా అడుగుతున్నారు.”

హ్రజ్రత్ ఆయిషా (రజి) సెలవిస్తున్నారు, రెండవ ఆయత్‌లో సెలవియ్యబడింది, మీరు ఎవరినయితే నికాహ్ చేసుకోరాదని భావిస్తున్నారో, లేక దురాశతో మీరే స్వయంగా వారిని వివాహమాడదలిచారో అంటే అర్థం ఎవరికయినా తమ సంరక్షణలో ఉన్న అనాథ బాలికకు ఆస్తి, అందం తక్కువ అయిన కారణంగా ఆమెను వివాహం చేసుకోవడానికి ఇష్టపడకపోతున్నట్లయితే, ఆస్తి అందం ఉండి మీరు

వివాహం పట్ల ఆసక్తి కలిగివున్న అనాథ బాలికను కూడా వివాహం చేసుకోరాదు. కాని న్యాయంగా పూర్తి మహర్ హక్కును చెల్లించిన పక్షంలో చేసుకోవచ్చు. (బుఖారీ సంపుటి 2, హదీస్ 4574, తఫ్సీర్ సూరతున్నిసా)

**సూరతున్నిసా విశిష్ఠత :**

హాకిమ్, అబ్దుల్లా బిన్ మసూద్ (రజి) నుండి ఉల్లేఖించారు : సూరయె నిసాలో ఐదు ఆయత్‌లు ఉన్నాయి. వాటికి బదులుగా నేను ప్రపంచాన్నీ ఇంకా అందులో ఉన్న దాన్నీ అంగీకరించను. అబ్దుర్రజాక్ ఆయన నుండి ఉల్లేఖించారు. సూరయె నిసాలో అయిదు ఆయత్‌లు ఉన్నాయి. అవి నా దృష్టిలో ప్రపంచం మొత్తంకన్నా ప్రియతమమయినవి.

ఈ రెండు ఉల్లేఖనాలలోనూ ఈ క్రింది ఆయత్‌ల ప్రస్తావన ఉంది:

1. ఇన్నల్లాహ లాయజ్‌లిము వమిస్ఖాల జర్రహ్ : నిశ్చయంగా అల్లాహ్ రవంత కూడా అన్యాయం చెయ్యడు. (ఆయత్ 40)

2. ఇన్‌తజ్‌తనిబూ కబాయిర మాతన్‌హౌన అన్‌హు : మిమ్మల్ని వారించబడిన పెద్ద పాపాలకు మీరంతా దూరంగా ఉండండి. (ఆయత్ 31)

3. ఇన్నల్లాహ లాయగ్ఫిరు అయ్యుష్‌రక బిహీ : నిశ్చయంగా ఆయనకు సాటి కల్పించిన వారిని అల్లాహ్ క్షమించడు. (ఆయత్ 48)

4. వలౌ అన్నహుమ్ ఇజ్‌జలమూ అన్ ఫుసహుమ్ – వారు గనక ఇలా చేసి ఉంటే, వారు తమ ఆత్మలపై అన్యాయం చేసుకున్నట్లే. (ఆయత్ 64)

5. వమయ్యమల్ సూఅన్ అవ్‌యజ్‌లిమ నఫ్సహు సుమ్మ యస్తగ్ఫిరిల్లాహ యజిదిల్లాహ గఫూరర్రహీమా : దుష్కర్మకు పాల్పడిన వారు, లేక తమ ఆత్మలపై జులుం చేసుకున్నవారు, అల్లాహ్‌ను క్షమాభిక్షకై వేడుకుంటే అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూను. (ఆయత్ 110)

## 4. అన్ నిసా

**ఆయత్‌లు : 176** **అవతరణ : మదీనాలో**

*పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో*

(1) ప్రజలారా! మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించి తిరిగి దాని నుండే దాని జతను పుట్టించిన మీ ప్రభువుకు భయపడుతూ ఉండండి. ఆ ఇద్దరి ద్వారా (ప్రపంచంలో) ఎందరో స్త్రీ, పురుషులను వ్యాపింప జేశాడు. మీరు పరస్పరం ఒకరినొకరు మీ హక్కుల్ని ఎవరికోసం ఇమ్మని అడుగుతారో ఆ అల్లాహ్‌కు భయపడండి. దగ్గరి బంధుత్వాల విషయంలోనూ అల్లాహ్‌కు భయపడండి. నిశ్చయంగా అల్లాహ్ మీపై కన్నేసి ఉంచాడు.

(2) అనాథలకు వారి సొమ్మును వాపసు చెయ్యండి. వారి ఏ మంచి వస్తువుకు బదులుగా నాసిరకం వస్తువును ఇవ్వకండి. వారి సొమ్మును మీ సొమ్ముతో కలిపి తినే ప్రయత్నం చేయకండి. ఇది మహా పాపం.

(3) అనాథ బాలికల పట్ల న్యాయంగా వ్యవహరించ లేమన్న భయం మీకు వుంటే, ఇతర స్త్రీలలో మీకు నచ్చిన వారిని ఇద్దరేసి, ముగ్గురేసి, నలుగురేసి స్త్రీలను నికాహ్ చేసుకోండి. కాని, వారి పట్ల న్యాయంగా వ్యవహరించలేమన్న భయం మీకు ఉంటే ఒక్కరే చాలు. లేదా అన్యాయాన్నుండి తప్పించుకోవడానికి కూడా మీ అధీనంలో ఉన్న బానిసరాలయినా ఫరవాలేదు.

(4) ఇంకా స్త్రీలకు వారి మహరు హక్కును సంతోషంగా చెల్లించండి. అయితే వారు తమ ఇష్టపూర్వకంగా అందులోని కొంత భాగాన్ని విడిచిపెడితే మీరు దానిని హాయిగా తినవచ్చు.

آيَاتُهَا 176 — 4 سُوْرَةُ النِّسَاءِ مَدَنِيَّةٌ — رُكُوعَاتُهَا 24

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰۤاَيُّهَا النَّاسُ اتَّقُوْا رَبَّكُمُ الَّذِيْ خَلَقَكُمْ
مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ وَّخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ
مِنْهُمَا رِجَالًا كَثِيْرًا وَّنِسَآءً ۚ وَاتَّقُوا اللّٰهَ
الَّذِيْ تَسَآءَلُوْنَ بِهٖ وَالْاَرْحَامَ ؕ اِنَّ اللّٰهَ كَانَ
عَلَيْكُمْ رَقِيْبًا ﴿1﴾
وَاٰتُوا الْيَتٰمٰۤى اَمْوَالَهُمْ وَلَا تَتَبَدَّلُوا الْخَبِيْثَ
بِالطَّيِّبِ ۪ وَلَا تَاْكُلُوْۤا اَمْوَالَهُمْ اِلٰۤى
اَمْوَالِكُمْ ؕ اِنَّهٗ كَانَ حُوْبًا كَبِيْرًا ﴿2﴾
وَاِنْ خِفْتُمْ اَلَّا تُقْسِطُوْا فِي الْيَتٰمٰى فَانْكِحُوْا
مَا طَابَ لَكُمْ مِّنَ النِّسَآءِ مَثْنٰى وَثُلٰثَ
وَرُبٰعَ ۚ فَاِنْ خِفْتُمْ اَلَّا تَعْدِلُوْا فَوَاحِدَةً اَوْ مَا
مَلَكَتْ اَيْمَانُكُمْ ؕ ذٰلِكَ اَدْنٰۤى اَلَّا تَعُوْلُوْا ؕ ﴿3﴾
وَاٰتُوا النِّسَآءَ صَدُقٰتِهِنَّ نِحْلَةً ؕ فَاِنْ طِبْنَ
لَكُمْ عَنْ شَيْءٍ مِّنْهُ نَفْسًا فَكُلُوْهُ هَنِيْٓـًٔا
مَّرِيْٓـًٔا ﴿4﴾

(5) అల్లాహ్ మీ కోసం జీవనాధారం చేసిన అమాయకుల సొమ్మును వారి పరం చేయకండి. వారి సొమ్మునుండి వారికి తినిపించండి, తొడిగించండి. వారితో మాట్లాడేటప్పుడు (వారికి ప్రయోజనం కలిగించే) మంచి మాటను పలకండి.
(6) అనాధలను వారు పెళ్ళి ఈడుకు చేరుకునే వరకూ కనిపెట్టి ఉండండి. ఇంకా మీరు వారిలోని యోగ్యతను తెలుసుకుంటే, అవసరానికి మించి, యుక్తవయస్సుకు ముందే వారు పెద్దవారయిన తర్వాత దానిని అడుగుతారేమోనన్న ఉద్దేశ్యంతో వారి సొమ్మును తినకండి. సంరక్షకుడు తగు స్థోమత కలవాడయితే అతడు అనాధల సొమ్ము నుండి ఏమీ తీసుకోకూడదు. అతడే గనక అగత్యపరుడైతే తన సేవకు గల హక్కును న్యాయబద్ధంగా తినవచ్చు. ఇంకా మీరు అనాధలకు వారి సొమ్మును వాపసు చేసేటప్పుడు అందుకు సాక్షులను ఏర్పాటు చేసుకోండి, లెక్క తీసుకోవడానికి అల్లాహ్‌యే చాలు. (అన్న విషయం కూడా గుర్తుంచుకోండి).

(7) తల్లిదండ్రులు లేదా సమీపబంధువులు వదలి వెళ్ళిన ఆస్తిలో పురుషులకూ వాటా ఉంది. అదేవిధంగా స్త్రీలకూ అందులో వాటా ఉంది. ఈ తర్కా (భాగం) కొంచెం అయినా, ఎక్కువ అయినా ప్రతి ఒక్కరికీ నిర్ణీత వాటా ఉంది. (8) తర్కా పంపకం సమయంలో దగ్గర బంధువులు (వారసులు కాని వారైన) అనాధలు, నిరుపేదలు కూడా అక్కడ ఉండి ఉంటే వారికి కూడ అందులో నుండి ఎంతో కొంత ఇవ్వండి. వారితో సౌమ్యంగా మాట్లాడండి.

(9) వారే గనక వారి తదనంతరం చిన్ని చిన్ని పిల్లలను వదలిపోతే వారికి తమ పిల్లల విషయంలో ఎంత భయం ఉంటుందో అదేవిధంగా ఈ విషయంలో ప్రజలు భయపడుతూ ఉండాలి. కనుక వారు అల్లాహ్‌కు భయపడాలి. ఏదయినా మాట్లాడినప్పుడు స్పష్టంగా, సూటిగా మాట్లాడాలి.

وَلَا تُؤْتُوا السُّفَهَآءَ اَمْوَالَكُمُ الَّتِىْ جَعَلَ اللّٰهُ لَكُمْ قِيٰمًا وَّارْزُقُوْهُمْ فِيْهَا وَاكْسُوْهُمْ وَقُوْلُوْا لَهُمْ قَوْلًا مَّعْرُوْفًا ﴿5﴾

وَابْتَلُوا الْيَتٰمٰى حَتّٰٓى اِذَا بَلَغُوا النِّكَاحَ ۚ فَاِنْ اٰنَسْتُمْ مِّنْهُمْ رُشْدًا فَادْفَعُوْٓا اِلَيْهِمْ اَمْوَالَهُمْ ۚ وَلَا تَاْكُلُوْهَآ اِسْرَافًا وَّبِدَارًا اَنْ يَّكْبَرُوْا ؕ وَمَنْ كَانَ غَنِيًّا فَلْيَسْتَعْفِفْ ۚ وَمَنْ كَانَ فَقِيْرًا فَلْيَاْكُلْ بِالْمَعْرُوْفِ ؕ فَاِذَا دَفَعْتُمْ اِلَيْهِمْ اَمْوَالَهُمْ فَاَشْهِدُوْا عَلَيْهِمْ ؕ وَكَفٰى بِاللّٰهِ حَسِيْبًا ﴿6﴾

لِلرِّجَالِ نَصِيْبٌ مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَالْاَقْرَبُوْنَ ۖ وَلِلنِّسَآءِ نَصِيْبٌ مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَالْاَقْرَبُوْنَ مِمَّا قَلَّ مِنْهُ اَوْ كَثُرَ ؕ نَصِيْبًا مَّفْرُوْضًا ﴿7﴾

وَاِذَا حَضَرَ الْقِسْمَةَ اُولُوا الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنُ فَارْزُقُوْهُمْ مِّنْهُ وَقُوْلُوْا لَهُمْ قَوْلًا مَّعْرُوْفًا ﴿8﴾

وَلْيَخْشَ الَّذِيْنَ لَوْ تَرَكُوْا مِنْ خَلْفِهِمْ ذُرِّيَّةً ضِعٰفًا خَافُوْا عَلَيْهِمْ ۖ فَلْيَتَّقُوا اللّٰهَ وَلْيَقُوْلُوْا قَوْلًا سَدِيْدًا ﴿9﴾

| | |
|---|---|
| اِنَّ الَّذِيْنَ يَاْكُلُوْنَ اَمْوَالَ الْيَتٰمٰى ظُلْمًا اِنَّمَا يَاْكُلُوْنَ فِيْ بُطُوْنِهِمْ نَارًا ؕ وَسَيَصْلَوْنَ سَعِيْرًا ۠ (10) ع 1 10 12 | (10) దౌర్జన్యంగా అనాధల సొమ్మును కబళించే వారు, వాస్తవానికి తమ కడుపులలో అగ్నిని నింపుకుంటున్నారు. అతి త్వరలో వారు నరకంలో ప్రవేశిస్తారు. |

1 – 10 ఆయత్‌ల వివరణ :

ఆయత్ నెం. 1 : అల్లాహ్ ఈ సూరా ఆరంభంలో సకల మానవాళికీ, వారు విశ్వాసులు అయినా, అవిశ్వాసులు అయినా అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలని, రక్తసంబంధం ద్వారా ఏర్పడిన బంధుత్వాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆదేశించాడు. ఆ రెండూ అభిలషణీయము, తప్పనిసరి కావటానికి గల ఆ కారణాలనూ వివరించాడు. అల్లాహ్‌యే మానవుడి ప్రభువు. అతడిని పుట్టించినవాడు ఆయనే, అతనికి ఉపాధినిచ్చేదీ ఆయనే. అతడిపై ఆయన అంతులేని అనుగ్రహాలు ఉన్నాయి. కనుక అల్లాహ్‌కు భయపడాలని ఆదేశించాడు. ఆయనే ఆదమ్‌ను పుట్టించాడు, ఆదమ్ ఎడమ పార్శ్వాన్నుండి అతడి భార్య హవ్వాను పుట్టించాడు. మానవుడి భార్య అతడికి తగిన స్థితిలో ఉండాలని ఆమె సహచర్యంలో అతడికి ప్రశాంతతను, హాయిని లభింపజేయాలని, అల్లాహ్ అనుగ్రహం అతడిపై పరిపూర్తి కావాలని. అల్లాహ్ సెలవిచ్చాడు, (వమిన్ ఆయాతిహీ అన్ ఖలఖలకుమ్ మిన్ అన్ఫుసికుమ్ అజ్‌వాజన్‌ల్లి తస్‌కునూ ఇలైహా వజఅల బైనకుమ్ మవద్దతన్‌వ్వరహ్మహ్) ఆయన మీ నుండే మీ భార్యలను, వారి ద్వారా మీరు మనశ్శాంతి పొందాలని, మీ మధ్య ప్రేమానురాగాల అనుభూతి జనించాలని పుట్టించాడు. ఆయన నిదర్శనాలలో ఇది ఒక నిదర్శనం. (అర్‌రూమ్ – 21)

మనిషి, దేవుని పేరు చెప్పుకొనియే తన కోరిక దేన్నయినా ఎవరి ఎదుటనయినా వెల్లడిస్తాడు. అందువల్ల కూడా అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలి. ఇచ్చేవాని దృష్టిలో అల్లాహ్ ఘనత, గొప్పతనాల భావన అతడి దృష్టిలో ఉన్న కారణంగా తన కోరిక తప్పక నెరవేరుతోందని అతడికి తెలుసు. అల్లాహ్ ఘనత గొప్పదనాలు, మనిషి ఆయననే ఆరాధించాలనీ, ఆయనకే భయపడాలనీ కోరతాయి.

బంధుత్వ సంబంధాల ప్రాముఖ్యతను మనిషి హృదయంలో నాటడానికే అల్లాహ్ తన హక్కుతో పాటు రక్త సంబంధమయిన హక్కును కూడ జోడించాడు. తద్వారా, అల్లాహ్ హక్కులను నెరవేర్చడం అవసరం అయినట్లే, బంధువుల హక్కులను నెరవేర్చడం కూడా అవసరం అని తెలియాలని, బంధుత్వంలో ఎంత దగ్గరగా ఉంటాడో అదే స్థాయిలో అతడి హక్కుకు గల ప్రాముఖ్యత కూడ పెరుగుతూ పోతుంది.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్, తల్లిదండ్రుల హక్కుల ప్రాధాన్యతను వివరించడానికి, దాసులకు తనను ఆరాధించమనే ఆదేశం ఇచ్చిన తర్వాత ఎటువంటి జాప్యమూ చేయకుండా తల్లిదండ్రుల పట్ల సద్వ్యవహరణ చేయాలన్న ఆదేశాన్నీ ఇచ్చాడు. (సూరతున్నిసా 36) చూడండి. సహీహ్ హదీసుల్లో హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖనం ప్రకారం, దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు, “రక్త సంబంధం దైవ పీఠానికి సంబంధించినది. నన్ను కలిపిన వాడిని అల్లాహ్ కలపాలి. నన్ను తెంచిన వాడిని అల్లాహ్ తన కారుణ్యంతో తెగతెంపులు చేసుకోవాలని అది (రక్త సంబంధం) అంటుంది.” (సహీహ్ ముస్లిం – హ.నెం. 4635)

ఆయత్ చివర్లో అల్లాహ్ సెలవిస్తున్నాడు : అల్లాహ్ మీ పరిస్థితుల్నీ, మీ కర్మల్నీ ఎరిగి ఉన్నాడు. ఆయన నుండి రవ్వంత విషయం కూడా గోప్యంగా లేదు. కనుక మనిషి, అల్లాహ్ తనను చూస్తున్నాడనీ, తన కర్మలన్నీ ఆయన దృష్టిలో ఉన్నాయన్న భావన తన మనోమస్తిష్కాలలో హత్తుకుపోయిన విధంగా తన జీవితాన్ని గడపాలి.

يُوۡصِيۡكُمُ اللّٰهُ فِىۡۤ اَوۡلَادِكُمۡ ۖ لِلذَّكَرِ مِثۡلُ
حَظِّ الۡاُنۡثَيَيۡنِ ۚ فَاِنۡ كُنَّ نِسَآءً فَوۡقَ اثۡنَتَيۡنِ
فَلَهُنَّ ثُلُثَا مَا تَرَكَ ۚ وَاِنۡ كَانَتۡ وَاحِدَةً فَلَهَا
النِّصۡفُ ؕ وَلِاَبَوَيۡهِ لِكُلِّ وَاحِدٍ مِّنۡهُمَا
السُّدُسُ مِمَّا تَرَكَ اِنۡ كَانَ لَهٗ وَلَدٌ ۚ فَاِنۡ لَّمۡ
يَكُنۡ لَّهٗ وَلَدٌ وَّوَرِثَهٗۤ اَبَوٰهُ فَلِاُمِّهِ الثُّلُثُ ۚ
فَاِنۡ كَانَ لَهٗۤ اِخۡوَةٌ فَلِاُمِّهِ السُّدُسُ مِنۡۢ بَعۡدِ
وَصِيَّةٍ يُّوۡصِىۡ بِهَاۤ اَوۡ دَيۡنٍ ؕ اٰبَآؤُكُمۡ
وَاَبۡنَآؤُكُمۡ لَا تَدۡرُوۡنَ اَيُّهُمۡ اَقۡرَبُ لَـكُمۡ
نَفۡعًا ؕ فَرِيۡضَةً مِّنَ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيۡمًا
حَكِيۡمًا ﴿11﴾

(11) మీ సంతానం విషయంలో అల్లాహ్ హెచ్చరికతో కూడిన ఆదేశం ఇస్తున్నాడు. పురుషుని భాగం ఇద్దరు స్త్రీల (భాగం)తో సమానం. సంతానంలో కేవలం కుమార్తెలే ఉండి వారు ఇద్దరికన్నా ఎక్కువ ఉంటే తర్కా (మృతుడు వదలి వెళ్ళిన ఆస్తి)లో వారి భాగం 2/3వ వంతు, ఒకవేళ ఒకే కుమార్తె ఉంటే ఆమెకు సగం వాటా ఉంది. మృతునికి సంతానమూ ఉండి, తల్లిదండ్రులు కూడ ఉండి ఉంటే, తల్లిదండ్రులలో ప్రతి ఒక్కరికీ ఆరవ వంతు ఉంది. మృతునికి సంతానం లేకుండ, వారసులు తల్లిదండ్రులే అయినప్పుడు ఆస్తిలో మూడవ భాగం వాటా ఉంది. ఒకవేళ మృతునికి సోదరులు, సోదరీమణులు కూడా ఉంటే ఆస్తిలో ఆరవ వంతు వాటా ఉంది. ఈ పంపకం మృతుని వీలునామా, అతని అప్పులు చెల్లించిన తర్వాత అమలు జరపబడుతుంది. లాభం దృష్ట్యా నీ తల్లిదండ్రులు, నీ సంతానంలో ఎవరు నీకు అత్యంత సమీపంగా ఉన్నారో నీవు గ్రహించలేవు. ఇవి అల్లాహ్ నిర్ణయించిన భాగాలు, నిశ్చయంగా అల్లాహ్ సర్వమూ ఎరిగినవాడు, వివేకం కలవాడు.

**ఆయత్ నెం.2**

పై ఆయత్‌లో భయభక్తుల జీవితం అవలంబించాలని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. దాని వివరణే ఇప్పుడు ఇవ్వబడుతోంది. అనాథల హక్కుల పరిరక్షణకు అల్లాహ్ ఇతర ఆదేశాలకన్నా పెద్ద పీట వేసి వారి హక్కులకు ప్రాధాన్యత ఉందన్న భావన కలిగించాడు. నోటి మాటగా తండ్రిలేనివాడ్ని అనాథ అంటారు. కాని షరీఅత్ పరిభాషలో యుక్త వయస్సుకు చేరక ముందే తండ్రి చనిపోయిన పిల్లవాడి కోసం కూడ ఈ పదం ప్రత్యేకమయి పోయింది.

అబూదావూద్, హజ్రత్ అలీ బిన్ అబీ తాలిబ్ (రజి) నుండి ఉల్లేఖించారు, దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "యుక్త వయస్సుకు చేరిన తర్వాత అనాథతనం మిగిలి ఉండదు." (అబూదావూద్ – హ.నెం.2873)

ఆయత్‌లో "అనాథలు" అంటే, ఇప్పుడిప్పుడే యుక్తవయస్సుకు చేరుకున్న యువకులు. వారిలో ప్రాజ్ఞులయిన లక్షణాలు వెల్లడి అయిన వారు అని అర్థం. అనాథలకు వారి సొమ్మును వారికివ్వడంలో తాత్సారం చేయవద్దని వారి సంరక్షకులను అల్లాహ్ ఆదేశించాడు.

దాని తర్వాత అల్లాహ్ ముస్లింలను మరో దుష్కృత్యం నుండి వారించాడు. అజ్ఞాన కాలంలో ప్రజలు ఆ పనికి పాల్పడేవారు. అదేమంటే, తమ సొమ్ముతో పాటు ఖర్చులలో విశాలత్వం కోసం అనాథల సొమ్ము కూడ కలుపుకునేవారు.

ఇది పెద్ద పాపం. కాని, అనాథల పట్ల మేలు కోసం అయితే ఫరవాలేదు అని అల్లాహ్ అన్నాడు. (సూరయె బఖరాలో చెప్పినట్లుగా) ఆయత్ నెం. 220 చూడండి.

ఆయత్ నెం. 3 : ఇక్కడ "యతామా" అంటే అర్థం అనాథ బాలికలు. "అనాథ బాలికల సంరక్షకులారా! ఆ అనాథ బాలికలను నికాహ్ చేసుకుని వారిపట్ల న్యాయంగా వ్యవహరించలేమన్న భయం మీకు ఉంటే, లేదా మహరును తగ్గించి వేస్తే, లేక వారిపట్ల సద్వ్యవహరణ చేయకపోతే, వారు తప్ప ఇతరులు, బంధువులు కాని వారు అయిన బాలికలను నికాహ్ చేసుకోండి." ప్రపంచంలో బాలికలకు కొదవలేదు. ఇంకా ఒక్కరినే కాక నలుగురు భార్యల్ని ఏకకాలంలో కలిగి ఉండవచ్చు.

ఇమామ్ బుఖారీ, హజ్రత్ ఆయిషా (రజి) నుండి ఉల్లేఖనాన్ని పొందుపరిచారు : ఒక మనిషి సంరక్షణలో ఒక అనాథ బాలిక ఉండేది. ఆమెకు ఒక ఖర్జూరపు తోట ఉండేది. ఆ తోట పట్ల దురాశతో ఆమెపట్ల ఇష్టం లేకపోయినా ఆమెను పెళ్ళిచేసుకున్నాడు. ఆమె దగ్గరకు వెళ్ళేవాడు కాదు. ఆమెను విడిచిపెట్టేవాడూ కాదు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. (సహీహ్ బుఖారీ – హ.నెం. 4207)

హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖనమే మరొకటి ఉంది. దానిని బుఖారీ, ముస్లిం, అబూదావూద్ మరియు నసాయి ఉల్లేఖించారు. ఆయత్‌లో చెప్పబడిన దానిభావం ఇది : ఒక అనాథ బాలిక తన సంరక్షకుని వద్ద పెరుగుతోంది. ఆమె అతడి ఆస్తిలో భాగస్వామి, అందగత్తె కూడా. ఆమె సంరక్షకుడు ఆమెను పెళ్ళిచేసుకోగోరుతున్నాడు. కాని మహరు సక్రమంగా చెల్లించడు. అటువంటి వ్యక్తి, కావాలంటే తగిన మహరు చెల్లించి పెళ్ళి చేసుకోవాలి, లేదంటే ఇతర బాలికలను పెళ్ళి చేసుకోవాలి అని ఆదేశించబడింది. (బుఖారీ – 4208) మూడవ ఉల్లేఖనం హజ్రత్ ఆయిషా (రజి) నుండియే బుఖారీ ఉల్లేఖించారు – ఆయత్‌లో ఒక సంరక్షకుని వద్ద పెరుగుతోన్న అనాథ బాలిక అని అర్థం. అతడి ఆస్తిలో వాటాదారు కూడా, కాని ఆమె సంరక్షకుడు ఆమెను పెళ్ళి చేసుకోదలచలేదు. ఇంకా అలా చేస్తే ఆమె భర్త తన ఆస్తిలో వాటాదారు అవుతాడన్న భయం వల్ల ఆమెను మరొకరికి ఇచ్చి పెళ్ళిచేయడానికీ ఇష్టపడడు. అల్లాహ్ ముస్లింలను ఇటువంటి చేష్టల నుండి వారించాడు.

ఆయత్‌లో అల్లాహ్ ముస్లింలకు వారు తమకు ఇష్టమయిన ఇతర స్త్రీలను వివాహమాడవచ్చని అనుమతించాడు. ఇంకా వారికి నలుగురు భార్యల వరకూ పెళ్ళి చేసుకునే అనుమతి ఇచ్చాడు. నలుగురి కన్నా ఎక్కువమంది భార్యలను కలిగి ఉండటాన్ని నిషేధించాడు.

ఇమామ్ షాఫయీ తెలియచేస్తున్నారు – దైవప్రవక్త (స) సున్నత్ (సంప్రదాయం) దీనినే రుజువు పరుస్తోంది. దైవప్రవక్త (స)కు తప్ప ఇతరులు ఎవ్వరికీ నలుగురు కన్నా ఎక్కువమంది భార్యలను కలిగి ఉండటం ధర్మసమ్మతం కాదు. ఈ విషయంలో ఉమ్మత్ ఏకాభిప్రాయం కలిగి ఉంది.

ఉమ్మత్‌లోని ఉలమాలు నలుగురి కన్నా ఎక్కువ అనే విషయంలో గీలాన్ సఖ్ఫీ వృత్తాంతంలో ఉటంకిస్తారు. అతడి వద్ద పదిమంది భార్యలు ఉన్నారు. ఆయన ఇస్లాం స్వీకరించాక దైవప్రవక్త (స) అతనితో, నలుగురిని తప్పించి మిగతా వారికి విడాకులు ఇవ్వమన్నారు. ఈ హదీసును ఇబ్నె ఉమర్ (రజి) నుండి అహ్మద్, తిర్మిజి, ఇబ్నుమాజ, దారెఖుత్నీ మరియు ఇబ్నె షైబ ఉల్లేఖించారు. అల్లామా అల్‌బానీ దీనిని సంస్కరించారు. నలుగురికన్నా ఎక్కువమంది భార్యలు కలిగి ఉండటం ఉమ్మత్‌లోని ఏ వ్యక్తికీ ధర్మసమ్మతం కాదు అనడంలో ఉమ్మత్‌లో ఏకాభిప్రాయం ఉంది. ఇది దైవప్రవక్త (స) కు ప్రత్యేకించబడింది. అయితే ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసుల వెలుగులో నలుగురు భార్యలు కలిగి ఉండటం ధర్మసమ్మతం అనే విషయంలో ఎటువంటి సందేహమూ లేదు.

ఖుర్ఆన్‌లో దీని స్వభావం వివరించబడింది. ఇక్కడ ఆజ్ఞావాచకం ఉపయోగించబడింది. పైకి అది వాజిబ్‌ను రుజువు చేస్తుంది. కాని ఆజ్ఞావాచకం తర్వాత అల్లాహ్ "మాతాబు" అనే పదం వాడాడు. దానినిబట్టి ఇక్కడ ఆజ్ఞ వాజిబ్ కోసం కాదు.

కాని ఒకరికన్నా ఎక్కువమంది భార్యలు కలిగి ఉండటం హలాల్ (ధర్మసమ్మతం) అనే విషయంలో ఎటువంటి సందేహమూ లేదు. దైవప్రవక్త (స) మరియు సహాబాక్రామ్ (రజి) దాని ప్రకారం అమలుచేశారు. నేటికీ ప్రతి యుగంలో ముస్లింలు ఈ భావం కలిగి ఉన్నారు. దీని ప్రకారం అమలుచేస్తూ ఉన్నారు. ఖుర్ఆన్ బోధించినట్లుగా, వారి మధ్య న్యాయంగా వ్యవహరించలేమన్న భయం ఉంటే ఒక్క భార్యనే కలిగి ఉండమని చెప్పబడింది. ఇది ఎటువంటి షరతు అంటే ఇది ప్రతి మనిషి హృదయానికి సంబంధించినది, పెళ్ళిచేసుకునేవాడు, తాను న్యాయం చేయలేను అని గ్రహిస్తే, ఒక్క భార్యను కలిగి ఉండటమే ఉత్తమం. వివరణ మరియు చట్ట నిర్మాణంతో దీనికి సంబంధం లేదు.

**బహుభార్యాత్వం**

బహుభార్యాత్వాన్ని తిరస్కరించే వారు ఖుర్ఆన్‌లోని ఆయత్ (వలన్ తస్‌తతీఊ అన్ త దిలూబైనన్నిసాఇ వలవ్ హరస్‌తుమ్)తో 'ఏ మనిషీ న్యాయబద్ధంగా వ్యవహరించలేడని' అల్లాహ్‌యే స్వయంగా వ్యతిరేకించాడు అని రుజువుపర్చే ప్రయత్నం చేశారు. కాని ఇదే ఆయత్ యొక్క తరువాతి భాగాన్ని వారు కావాలనే విడిచిపెట్టారు. అల్లాహ్ సెలవిచ్చాడు, (ఫలాతమీలూ కుల్లల్ మయ్‌లి ఫతజరూహా కల్‌ముఅల్లఖహ్) మీరు పూర్తి న్యాయం చేకూర్చలేరు. కాని ఏదో ఒక వైపు పూర్తి మొగ్గు చూపకండి. అంటే ఏదో ఒక వైపు పూర్తి మొగ్గు చూపనట్లయితే ధర్మసమ్మతం అని తెలుస్తోంది.

పైన తెలియచేయబడినట్లుగా, ఒకవేళ ఎవరయినా తన వల్ల అన్యాయం జరుగుతుందని భయపడితే ఒక్క భార్యనే చేసుకోవాలి. దాని తర్వాత అల్లాహ్ సెలవిస్తున్నాడు, ఒకరితో సరిపెట్టుకోవాలి. లేదా బానిస స్త్రీలతో పని గడుపుకోవాలి. అందువల్ల నీ వలన అన్యాయం జరిగిపోవడంకన్నా ఇది ఉత్తమం.

కొందరు ఇతర వ్యాఖ్యాతలు (అల్లా తఊలూ)కు ఇలా అర్థం చెప్పారు : "మీ సంతానం ఎక్కువ కాకూడదని, వారి ఖర్చుల ఏర్పాటు నిమిత్తం అనాథల సొమ్మును కబళించడానికి" జైద్ బిన్ అస్లమ్, సుఫ్యాన్ బిన్ అయ్‌నియ, ఇమామ్ షాఫయి నుండి ఇదే వ్యాఖ్యానం చెయ్యబడింది. ఆయిషా ఇబ్నె అబ్బాసీ, ముజాహిద్, హాఫిజ్ ఇబ్నె కసీర్ (రహ్మాలై) దీనికి ప్రాముఖ్యతనిచ్చారు.

మొత్తం మీద మొదటి మరియు రెండవ వ్యాఖ్యానం ప్రకారం, ఒక వ్యక్తి తాను న్యాయం చెయ్యలేనని భయపడుతూ ఉన్నట్లయితే ఒకే భార్యతో సరిపెట్టుకోవడం ఉత్తమం అన్న విషయం చెప్పబడుతూ ఉంది. కాని ఈ ఆయత్ నుండి ఒకరికన్నా ఎక్కువ భార్యల్ని కేవలం తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే చేసుకోవాలి, తప్పనిసరి పరిస్థితులు లేకుండా ఇలా చేసుకోవడం సరయినది కాదు, ప్రమాదకరం అనేది అస్సలు అర్థం కాని విషయం. కొందరి అభిప్రాయంలో, ఆ విషయం ఈ ఆయత్‌లో ప్రస్తావించబడని వ్యాఖ్యానం. ఇంకా దైవప్రవక్త (స) మరియు సహాబాక్రామ్ (రజి) మాటల ద్వారాగాని, చేతల ద్వారాగాని, కేవలం తప్పనిసరి అవసరం దృష్ట్యా మాత్రమే రెండవ భార్యను చేసుకోవడం ధర్మసమ్మతం అన్న విషయం రుజువు కాలేదు.

దివ్య ఖుర్ఆన్, దైవప్రవక్త (స) హదీసులు, మరియు సహాబాక్రామ్ (రజి), పవిత్ర జీవితం ద్వారా అర్థమయ్యే విషయం ఏమిటంటే, ఒక ముస్లింకు ఒకరికన్నా ఎక్కువ మంది భార్యలు ఉండటం ధర్మసమ్మతం, ఇందులో ఏ విధమైన ధార్మిక, నైతిక అభ్యంతరం కనబడదు. (తైసీరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్ 4వ భాగం, సూరయె నిసా)

ఆయత్ నెం. 6 : అనాథల సొమ్ము విషయంలో ముఖ్య సూచనలు – అనాథల యజమాని విషయంలో ముఖ్య సూచనలు ఇచ్చిన తర్వాత ఇలా సెలవియ్యడంలోని భావం : నీ దగ్గర అనాథల సొమ్ము ఉన్నన్నాళ్ళు నీవు దానిని ఎలా భద్రపర్చావు? వారికి అప్పగించినప్పుడు ఎక్కువ తక్కువలు ఏమయినా చేశావా లేక ఏమయినా మార్పు చేశావా? లేదా? సాధారణ ప్రజలకు నీ అమానతుదారీ, న్యాయబద్ధవైఖరిగానీ, నీ నమ్మకద్రోహం గురించి గానీ

బహుశా తెలిసుండక పోవచ్చు. కాని అల్లాహ్ నుండి ఏ విషయమూ దాగి ఉండలేదు కదా! నీవు ఆయన సమక్షంలోకి వెళ్ళినప్పుడు నీ లెక్క తప్పక తీసుకుంటాడు. కనుక హదీసులో వచ్చింది, ఇది చాలా బాధ్యతతో కూడిన పని. దైవప్రవక్త (స) హజ్రత్ అబూజర్ (రజి) తో అన్నారు, "అబూజర్ నీలో బలహీనతను చూస్తున్నాను. నాకు ఇష్టమయిన దానినే నీ కోసం ఇష్టపడుతున్నాను. నీవు ఇద్దరు మనుషులకయినా అమీరు (నాయకుడు) కారాదు. అనాథల సొమ్ముకు సంరక్షకుడు కారాదు." (సహీహ్ ముస్లిం : కితాబుల్ అమారహ్ – హ.నెం. 3405)

**మహరు చెల్లించడం తప్పనిసరి - మహరు స్త్రీ హక్కు**

స్త్రీలకు వారి మహరు చెల్లించండి అని చెప్పబడింది. మహర్ విధి, లేదా నిర్ణయించబడిన బాధ్యత లేక వాజిబ్. స్త్రీల మహరు వాజిబ్ లేక ఫర్జ్, కానుక. సంతోషంగా మహరును చెల్లించండి. ఇక స్త్రీ మహరు మొత్తాన్ని లేదా కొంత భాగాన్ని క్షమించివేస్తే అది భర్తకు హలాల్ (ధర్మసమ్మతం) మరియు పవిత్రమైనది. పేరుకు మాత్రం మహరు నిర్ణయించడం, దానిని చెల్లించకపోవడం ధర్మసమ్మతం కాదు.

అబ్దుర్రహ్మాన్ బిన్ మాలిక్ తెలియజేశారు : ఒకసారి కారుణ్యమూర్తి (స) ఈ ఆయత్ పఠించినప్పుడు సహాబా (రజి) అడిగారు, స్త్రీల మహరు ఏమయి ఉండాలి? అని. దానికి ఆమె ఇంటివారు అంగీకరించినది అని సెలవిచ్చారు. (ఇబ్నె అబీ సాలిహ్) (అల్ ఫజ్లుల్ కబీర్ బఇఖ్తిసార్ ఇబ్నె కసీర్ పేజి 313, 4వ భాగం సూరయె నిసా)

**వారసత్వం**

ఆయత్ నెం.7, 8 : ఇకపై చెప్పబడనున్న వారసత్వ చట్టానికి ఇది పీఠిక. అనాథల తర్వాత మరొక బలహీన వర్గం స్త్రీలు, వారిని వారసత్వం నుండి తప్పించడం కొనసాగింపబడుతుండేది. అజ్ఞాన కాలంలో స్త్రీలకు వారసత్వ హక్కు ఏమాత్రం ఉండేది కాదు. పిల్లలను వారసత్వంలో చేర్చడమూ జరిగేది కాదు. కేవలం పురుషులు మాత్రమే వారసులుగా పరిగణింపబడేవారు. పురుషులు మాత్రమే యుద్ధం చేయగల సామర్థ్యం కలిగి ఉన్నారు. కనుక వారే వారసత్వానికి హక్కుదారులు అన్న భావన వారికి వారసత్వం విషయంలో ఉండేది. స్త్రీలు, పిల్లలు యుద్ధానికి తగినవారు కాదు.

కనుక వారసత్వంలో వారికి భాగం ఏమీ ఉండకూడదు. ఈ అధర్మ భావన, దుర్మార్గపు చట్టం, విధవలు, అనాథ బాలబాలికలను వారసత్వం నుండి దూరం చేసింది.

ఇస్లాం ఈ అజ్ఞాన చట్టాన్ని (Customary Law) ను అధర్మంగా ప్రకటిస్తూ పురుషులతో పాటే స్త్రీలు కూడ వారసత్వంలో చేరి ఉన్నారని వెల్లడించింది. అదేవిధంగా ఇస్లాం పిల్లలను కూడ వారసులుగా ఖరారు చేసింది. వారందరి భాగాలను నిర్ణయించింది. సమాజం మరియు చట్టాల సంస్కరణలో ఇస్లాం చేపట్టిన ఈ కార్యం ప్రపంచ చరిత్రలోనే గొప్ప ఘనకార్యం, ప్రపంచ మానవుల సామాజిక జీవితంపై ఇది గొప్ప ప్రభావం కలిగించింది. లేకుంటే అరబ్బులే కాక ఇతరుల జాతీయ భావన కూడ స్త్రీల విషయంలో దీనికన్నా భిన్నంగా లేదు. చివరకు అనాగరిక జాతులలో స్త్రీ స్థానం కూడా స్థిరాస్తి వంటిదే. వారినే వారసత్వంగా భావించబడుతూ ఉండటం వలన ఇక వారసత్వంలో భాగమివ్వడం అనే ప్రశ్నే తలెత్తదు.

ఈ ఆయత్ పిత్రార్జితం లేక పూర్వీకుల ఆస్తి విషయంలో, తర్కా (ఆస్తి) మొత్తం మీద అది పరిమాణంలో కొంచెం అయినప్పటికీ విభజింపబడాలన్న చట్టాన్ని కూడా స్పష్టం చేస్తోంది. ఇది స్థిరాస్తి, చరాస్తి (అన్ని రకాల ఆస్తికీ) వర్తిస్తుంది. ఒకవేళ ఏదయినా ఆస్తి, విభజించడానికి యోగ్యం కానిదయితే దాన్ని అమ్మివేసి దాని మూల్యాన్ని వారసులందరికీ వారి వాటా నిష్పత్తి ప్రకారం పంచాలి.

ఆయత్‌లో "అఖ్రబూన్" అనే పదం వాడబడింది. అంటే అతి సమీప బంధువులు అని అర్థం. దానినిబట్టి సమీప బంధువులు ఉన్నప్పుడు, దూరపు బంధువులు వారసులు కాజాలరని అర్థం వస్తుంది.

సంబోధించబడిన వారు వారసులు. వారికి ప్రోత్సాహమివ్వబడింది. బంధువులలో, షరీఅత్ ప్రకారం ఆస్తిలో వాటా లేకపోయినా పేదలు, అగత్యపరులు అయిన వారు ఉంటారు. ఇదేవిధంగా అనాథలు, నిరుపేదలు వచ్చి వుండి ఉంటే వారికి ఆస్తిలో ఎంతో కొంత ఇవ్వండి. ఒకవేళ అందుకు అవకాశం లేకపోయినట్లయితే, వారి పట్ల సానుభూతి తప్పక వ్యక్తం చెయ్యాలి.

ఈ సూచన ద్వారా వెల్లడయ్యే విషయం, ఒకవేళ అనాథ అయిన మనవడు వారసుడుగా ఖరారు కాకపోయి, తాత (తండ్రికి తండ్రి) అతడి కోసం వసియ్యత్ (మరణశాసనం, లేక వీలునామా) కూడా ఏమీ వ్రాయకపోయినప్పుడు, అతడు దగ్గరవాడు, అనాథ అయిన కారణంగా వారసులు అతడికి అతడి తాత వారసత్వం నుండి ఎంతో కొంత ఇవ్వాలి. అతని మనస్సును ఊరడించాలి. (దావతుల్ ఖుర్ఆన్)

ఆయత్ నెం.9 :

## షరీఅత్ వ్యతిరేక కార్యాన్ని సంస్కరించడం

ఇబ్నె అబ్బాస్ (రజి) ఒక వ్యక్తి మరణించే సమయంలో ఒకని ఎదుట వారసులకు నష్టం కలిగించే విధంగా వీలునామా ప్రకటించినప్పుడు, అతడ్ని వారించని ఆ వ్యక్తి విషయంలో ఈ ఆదేశం ఉంది. అతడికి (మరణించే వానికి) ఇతడు సరయిన మార్గం చూపి, దాని ప్రకారం అతడిని అనుసరింపజెయ్యాలి.

అతడు తన వారసులను ఏ దృష్టితో చూడటానికి ఇష్టపడతాడో (చనిపోనున్న) అతని వారసులను కూడా అదే దృష్టితో చూడాలి. అతడు మరణించనున్నాడని సందేహం కలిగినప్పుడు ఇలా చెయ్యాలి అని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. ఒకసారి దైవప్రవక్త (స), సాద్ బిన్ అబీ వఖాస్ (రజి) జబ్బు పడినప్పుడు పరామర్శకు వేంచేశారు. సాద్ (రజి) అడిగారు, "దైవప్రవక్తా! నాకు ఆస్తి ఉంది. నాకు ఒక కుమార్తె కూడా ఉంది. ఆ ఆస్తిలో 2/3వ వంతు దానం చెయ్యనా?" ఆయన (స) "వద్దు" అని చెప్పారు. సాద్ (రజి) తిరిగి అడిగారు, "1/3వ వంతు చెయ్యనా?" ఆయన (స) చెప్పారు, "మూడవ వంతు కూడా ఎక్కువే, నీ వారసులను సంపన్నులుగా వదలి వెళ్ళడం, వారు ఇతరుల ముందు చెయ్యిచాపవలసి వచ్చేలా వారిని ఫకీర్లుగా వదలి వెళ్ళడం కన్నా ఉత్తమం."

ఆయత్ నెం. 10 :

## అనాథల ఆస్తి కాజేయడం పట్ల హెచ్చరిక

చూడండి, అనాథల సొమ్మును అన్యాయంగా తినడం కడుపులో నరకాగ్నిని నింపుకోవడమే. ఈ కారణంగానే అంతిమదినాన ఈ సొమ్ము వారి కడుపులలో అగ్నిగా మారి మండించబడుతుందని చెప్పబడింది. దైవప్రవక్త (స) చెప్పారు, "ఏడు వినాశకర వస్తువుల నుండి రక్షించుకోండి." అవి ఏవి అని సహాబాక్రామ్ (రజి) అడిగారు, ఆపై ఆయన (స) ఇలా సెలవిచ్చారు : 1. షిర్క్ (దేవునికి సాటి కల్పించడం) 2. చేతబడి (మంత్రజాలం) 3. అన్యాయంగా హత్య చేయడం 4. వడ్డీ తినటం 5. అనాథల సొమ్ము తినడం 6. యుద్ధరంగం నుండి పారిపోవడం 7. అమాయకురాళ్ళయిన స్త్రీలపై అపవాదు వేయడం. బఖరా సూరాలో ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖనం ఇంతకు ముందు వచ్చింది. ఈ ఆయత్ అవతరించినప్పుడు తమ తమ సంరక్షణలో అనాథలు ఉన్నవారు అందరూ తమ భోజన పానీయాలు అనాథలతో పాటు తినడం, త్రాగడం వేరుగా చేసుకున్నారు. ఇక ఇప్పుడు ఆ నిర్భాగ్యుల అన్నం మిగిలిపోతే వారు పాచి అన్నం తినవలసి వచ్చేది లేదా అది కుళ్ళిపోయేది. దీనివల్ల వారికి తీవ్ర విచారం కలిగింది. చివరకు ఈ విషయం దైవప్రవక్త (స) ముందు ప్రస్తావించబడింది. దాని మీదట 'యస్అలూనక అనిల్ యతామా' అవతరించింది. అందరూ కలసిమెలసి తినడం, త్రాగడం ఆరంభించారు. (దావతుల్ ఫజ్లుల్‌కబీర్, ఐఖ్తిసార్ తఫ్సీర్ ఇబ్నె కసీర్)

وَلَكُمۡ نِصۡفُ مَا تَرَكَ أَزۡوَٰجُكُمۡ إِن لَّمۡ يَكُن
لَّهُنَّ وَلَدٞۚ فَإِن كَانَ لَهُنَّ وَلَدٞ فَلَكُمُ ٱلرُّبُعُ
مِمَّا تَرَكۡنَۚ مِنۢ بَعۡدِ وَصِيَّةٖ يُوصِينَ بِهَآ أَوۡ
دَيۡنٖۚ وَلَهُنَّ ٱلرُّبُعُ مِمَّا تَرَكۡتُمۡ إِن لَّمۡ يَكُن
لَّكُمۡ وَلَدٞۚ فَإِن كَانَ لَكُمۡ وَلَدٞ فَلَهُنَّ ٱلثُّمُنُ
مِمَّا تَرَكۡتُمۚ مِّنۢ بَعۡدِ وَصِيَّةٖ تُوصُونَ بِهَآ أَوۡ
دَيۡنٖۗ وَإِن كَانَ رَجُلٞ يُورَثُ كَلَٰلَةً أَوِ ٱمۡرَأَةٞ
وَلَهُۥٓ أَخٌ أَوۡ أُخۡتٞ فَلِكُلِّ وَٰحِدٖ مِّنۡهُمَا
ٱلسُّدُسُۚ فَإِن كَانُوٓاْ أَكۡثَرَ مِن ذَٰلِكَ فَهُمۡ
شُرَكَآءُ فِي ٱلثُّلُثِۚ مِنۢ بَعۡدِ وَصِيَّةٖ يُوصَىٰ بِهَآ
أَوۡ دَيۡنٍ غَيۡرَ مُضَآرّٖۚ وَصِيَّةٗ مِّنَ ٱللَّهِۗ وَٱللَّهُ
عَلِيمٌ حَلِيمٞ (12)

تِلۡكَ حُدُودُ ٱللَّهِۚ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ
يُدۡخِلۡهُ جَنَّٰتٖ تَجۡرِي مِن تَحۡتِهَا ٱلۡأَنۡهَٰرُ
خَٰلِدِينَ فِيهَاۚ وَذَٰلِكَ ٱلۡفَوۡزُ ٱلۡعَظِيمُ (13)

وَمَن يَعۡصِ ٱللَّهَ وَرَسُولَهُۥ وَيَتَعَدَّ حُدُودَهُۥ
يُدۡخِلۡهُ نَارًا خَٰلِدٗا فِيهَا وَلَهُۥ عَذَابٞ
مُّهِينٞ (14) ع 2/4/13

(12) మీ భార్యలకు సంతానం లేనట్లయితే వారి తర్కాలో మీకు సగభాగం ఉంది. సంతానం గనక ఉంటే నాలుగో వంతు వాటా ఉంది. తర్కా పంపకం మృతుని వీలునామా అమలుపర్చి, అతని అప్పులు తీర్చిన తర్వాత జరుగుతుంది. మీకు సంతానం లేకుంటే, భార్యలకు నాలుగవ వంతు వాటా ఉంది. ఒకవేళ సంతానం ఉంటే ఎనిమిదవ వంతు వాటా ఉంది. ఈ పంపకం మీ వీలునామా అమలుపర్చి, మీ అప్పులు తీర్చిన తర్వాత జరుగుతుంది. మృతి చెందినది పురుషుడయినా, స్త్రీ అయినా కుమారుడు గాని, మనవడుగాని లేకుండ మృతునికి ఒక సోదరుడు, ఒక సోదరి ఉంటే ప్రతి ఒక్కరి వాటా ఆరవ వంతు, ఒకవేళ సోదరీమణులు ఎక్కువమంది ఉంటే అందరూ మూడవ వంతుకు భాగస్వాములు. ఈ పంపకం మృతుని వీలునామా అమలుపరచి, అప్పులు తీర్చిన తర్వాత జరుగుతుంది. ఇందులో ఎవరికీ నష్టం కలుగరాదు. ఇది అల్లాహ్ ఆదేశం. అల్లాహ్ సమస్తమూ ఎరిగినవాడు, మృదుస్వభావి. (13) ఇవి అల్లాహ్ విధించిన హద్దులు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయులయినవారిని అల్లాహ్, కాలువలు ప్రవహించే తోటలలో ప్రవేశింపజేస్తాడు. అందులో వారు సదా ఉంటారు. ఇది బహుగొప్ప విజయం. (14) అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు అవిధేయుడైనవాడు, అల్లాహ్ నిర్ణయించిన హద్దులు మీరేవాడిని అల్లాహ్ నరకంలో ప్రవేశింప జేస్తాడు. అందులో వాడు శాశ్వతంగా ఉంటాడు. వాడికి అవమానభరితమైన శిక్ష ఉంటుంది.

11 – 14 ఆయత్‌ల వివరణ :

ఈ రుకూలో వారసుల వాటాల వివరాల గురించి చెప్పబడుతూ ఉంది.

హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా వ్రాస్తున్నారు : ఈ రెండు ఆయత్‌లు మరియు సూరా చివరి ఆయత్ వారసత్వ శాస్త్రానికి మూలసూత్రం వంటిది. వారసత్వానికి సంబంధించిన సమస్యలన్నీ ఈ మూడు ఆయత్‌ల నుండి

https://teluguislam.net/quran/

సంగ్రహితమయినవి. వారసత్వానికి సంబంధించిన హదీసులు కూడా ఈ ఆయత్‌లకే వ్యాఖ్యానాలు (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ఒక హదీసులో ఉంది – హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా వ్యాధిగ్రస్తులయినప్పుడు దైవప్రవక్త (స) మరియు హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆయన్ని పరామర్శించడానికి వెళ్ళారు. హజ్రత్ జాబిర్ (రజి) తన ఆస్తి విషయంలో దర్యాప్తు చేశారు. ఆ సందర్భంగా ఈ ఆయత్ అవతరించింది. కొన్ని ఉల్లేఖనాలలో సాద్ (రజి) బిన్ రబీ మరణించగా ఆయన బాబాయి ఆయన వారసత్వాన్నంతటినీ సంభాళించుకున్నారు. సాద్ (రజి)కు కూతుళ్ళు ఉన్నారు. ఆయన భార్య దైవప్రవక్త (స) ను వారసుల విషయమై ప్రశ్నించారు. ఆ సందర్భంగా ఈ ఆయత్ అవతరించింది. అంటే మృతుని సంతానంలో కుమారులూ కుమార్తెలూ కూడా ఉన్నట్లయితే కుమారుడికి కుమార్తెకన్నా రెట్టింపు భాగం లభిస్తుంది. అతడికి రెట్టింపు ఇవ్వడానికి కారణం, పురుషునికి స్త్రీకన్నా ఆర్థిక బాధ్యతలు అధికంగా ఉంటాయి. ఆ కారణంచేత స్త్రీకన్నా రెట్టింపు భాగం ఇవ్వడం సరయిన న్యాయం. (ఖుర్తుబీ). ఇదే ఆదేశం ఇద్దరు కుమార్తెల విషయంలోనూ ఉంది. హజ్రత్ జాబిర్ (రజి) ఉల్లేఖించారు : సాద్ (రజి) బిన్ రబీకి ఇద్దరు కుమార్తెలే ఉన్నారు. వారి తరఫున ఈ ఆయత్ అవతరించింది. అందుచేత దైవప్రవక్త (స) వారికి 2/3వ వంతు భాగం ఆదేశించారు. (అబూదావూద్, తిర్మిజీ). తిరిగి ఈ సూరా చివరి ఆయత్‌లో ఇద్దరు సోదరీమణులకూ మూడవ వంతు భాగం ఇవ్వబడినట్లయితే కుమారులకు అంతకన్నా ఎక్కువ ఇవ్వబడాలి. దీనిని బట్టి ఇద్దరు కుమార్తెలకూ 2/3వ వంతు భాగం ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా నిరూపించబడిందని చెప్పగలం. (ఇబ్నె కసీర్). దీనిని బట్టి కూడా తెలిసే విషయం, ఒక కుమార్తెకు సగభాగం అయినప్పుడు రెండు లేక అంతకుమించి కుమార్తెలు ఉన్నప్పుడు వారి భాగం 2/3వ వంతు ఉండాలి. కొన్ని సందర్భాల్లో ఈ ఆదేశానికి మినహాయింపు ఉంది.

1. హదీసులో ఉంది. దైవప్రవక్త (స) సెలవిచ్చారు : (లా వారిస మాతరక్‌నా సదఖహ్) కాబట్టి దైవప్రవక్త (స) ఆస్తి విభజింపబడదు. (మర్యమ్ సూరా ఆయత్ నెం.6 చూడండి). 2. కావాలని హత్య చేసినవాడు, తనచే చంపబడిన వాని ఆస్తికి వారసుడు కాజాలడు. ఈ ఆదేశం సున్నత్ ద్వారా నిరూపించబడింది. ఈ విషయంలో ఉమ్మత్‌లో ఏకాభిప్రాయం ఉంది. 3. (లా యరిసల్ ముస్లిమ్ అల్ కాఫిర్) కాఫిర్ (తిరస్కారి) ముస్లిం ఆస్తికి వారసుడు కాజాలడు. కాబట్టి సంతానం కాఫిర్ అయి ఉంటే ముస్లిం తండ్రి ఆస్తిలో, మరియు కాఫిర్ అయిన తండ్రి, ముస్లిం సంతానపు ఆస్తిలో వారసత్వం కోల్పోతారు. (ఖుర్తుబీ)

**1.మృతుని సమస్య**

అంటే మృతునికి సంతానం ఉన్న పక్షంలో తల్లిదండ్రులిద్దరిలో ప్రతి ఒక్కరికి తర్కాలో ఆరవ భాగం లభిస్తుంది. అయితే అల్లాహ్‌చే నిర్ణయించబడిన హక్కుదారులలో ఇతరులెవరూ లేని పక్షంలో. ఉదాహరణకు, మృతునికి ఒక కుమార్తె మరియు తల్లిదండ్రులు ఉన్నట్లయితే తర్కా ఆస్తిని ఆరు సమభాగాలు చెయ్యాలి. 1/2 సగం (మూడు భాగాలు) కుమార్తెకు, ఒక భాగం తల్లికి, మిగతా రెండు భాగాలు తండ్రికి పంచాలి. (ఇబ్నెకసీర్)

**2. మృతుని రెండవ పరిస్థితి :**

అంటే మృతునికి సంతానం ఎవరూ లేకపోయి, అతడి తల్లీ, తండ్రీ సజీవులయి ఉంటే తల్లికి 1/3వ భాగం లభించాలి. మిగతా 2/3వ భాగంలో సగం తండ్రికి లభించాలి. ఒకవేళ తల్లిదండ్రులతో పాటు మృతుడు పురుషుడు అయితే భార్యకు, స్త్రీ అయిన పక్షంలో ఆమె భర్త కూడ బ్రతికి ఉంటే భర్త వాటా. (దీని గురించి ఇక ముందు ప్రస్తావన రానున్నది) మొదట తీసివేసిన తర్వాత మిగిలి ఉన్న సొమ్ము నుండి తల్లికి 1/3వ వంతు తండ్రికి 2/3వ వంతు లభించాలి.

**3. మృతుని మూడవ పరిస్థితి :**

తల్లిదండ్రుల మూడవ పరిస్థితి వివరించబడుతోంది. అంటే మృతునికి సంతానం ఎవరూ లేకుంటే,

తల్లిదండ్రులతో పాటు కేవలం సోదరుడే ఉంటే (అది తల్లిదండ్రులిద్దరికీ పుట్టినవాడూ కావచ్చు లేదా కేవలం తల్లికి లేదా కేవలం తండ్రికి పుట్టినవాడూ కావచ్చు). తండ్రి బ్రతికివుండగా అతనికి ఎటువంటి భాగమూ లభించదు. అయితే ఆ తల్లి భాగం మూడవ వంతు నుండి ఆరవ వంతు అయిపోతుంది.

తల్లితో పాటు తండ్రి తప్ప ఇతర వారసులు ఎవరూ లేకుంటే మిగిలిన వాటా మొత్తం (5/6వ వంతు) తండ్రికి లభిస్తుంది. "ఇఖ్వత" బహువచన పదం అని గుర్తుంచుకోవాలి. మెజారిటీ ఉలేమా దృష్టిలో ఇద్దరు కూడా చేరి ఉన్నారు. కాబట్టి కేవలం ఒక్క సోదరుడే ఉంటే తల్లికి మూడవ వంతు నుండి ఆరవ వంతుకు మార్చలేం. (ఇబ్నె కసీర్)

వారసత్వం మరియు వీలునామా, అప్పులు తీర్చిన తర్వాతే అమలు చేయాలి

హజ్రత్ అలీ ఇబ్నె అబీ తాలిబ్ (రజి) సెలవిచ్చారు – మీరు ఖుర్ఆన్‌లో వసియ్యత్ (వీలునామా) ఆదేశాన్ని మొదట చదివారు. అప్పులు తీర్చే విషయం తర్వాత వచ్చింది. అయితే ఒక విషయం గుర్తుంచుకోవాలి. దైవప్రవక్త (స) అప్పును ముందుగా చెల్లింపచేశారు. తర్వాత వీలునామా జారీ చేశారు. (తిర్మిజీ)

ఈ హదీసు దృష్ట్యా పూర్వీకులు తర్వాతి వారు అందరిలో ఈ విషయంలో ఏకాభిప్రాయం ఇలా ఉంది. ఖుర్ఆన్‌లో మృతుని అప్పు తీర్చడం గురించి వీలునామా తర్వాత ప్రస్తావించబడినప్పటికీ అప్పు తీర్చడం వీలునామా కన్నా ముఖ్యమయినది. కాబట్టి ముందుగా అప్పు తీర్చెయ్యాలి. ఆ తరువాత వీలునామాను అమలుపర్చాలి. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ప్రయారిటీ ఇచ్చిన వసియ్యత్‌కు ఉలమాలు అనేక జవాబులు ఇచ్చారు. అంటే అల్లాహ్ సర్వమూ తెలిసిన విజ్ఞాని. మీరు మీ లాభనష్టాలను ఎరుగరు. మీరు గనక మీ వివేచనతో వారసత్వ పంపకం చేసుకున్నట్లయితే భాగాలను స్వాధీనం చేసుకోవడంలో చిక్కులు వస్తాయి. కనుక అల్లాహ్ ఈ వారసత్వ చట్టాన్ని నిర్దేశించాడు. (ఖుర్తుబీ). షా సాహెబ్ వ్రాస్తున్నారు : అంటే ఈ భాగాలలో బుద్ధికి ప్రమేయం లేదు. వీటిని అల్లాహ్ నిర్ణయించాడు. ఆయన అందరికన్నా వివేకవంతుడు. అల్లాహ్ సెలవిస్తున్నాడు, ఓ పురుషులారా! ఆస్తి వదలి మరణించిన మీ స్త్రీల సంతానం లేకపోయినట్లయితే అందులో 1/2వ భాగం మీది. వారికి సంతానం ఉన్నట్లయితే మీకు నాలుగో వంతు లభిస్తుంది. వీలునామా మరియు అప్పు తర్వాత ఈ క్రమంలో పంపకం వుంటుంది.

1. మొదట (మృతుని) అప్పు తీర్చాలి. తర్వాత వీలునామా అమలు జరపాలి. ఆ తర్వాత వారసత్వం పంచాలి. ఉమ్మత్‌లోని ఉలమాల మధ్య ఏకాభిప్రాయం ఉన్న సమస్య ఇది. మనుషులు కూడ ఈ ఆదేశంలో కుమారుల కోవకే వస్తారు. ఇంకా వారి సంతానం వంశపరంపర విషయంలో ఇదే ఆదేశం అంటే వారు ఉన్నప్పుడు భర్తకు నాలుగోవంతు లభిస్తుంది.

**భార్య రెండవ పరిస్థితి :**

ఇది రెండవ పరిస్థితి. భార్య ఒకర్తె అయినా, ఎక్కువ మంది అయినా అందరూ నాలుగవ లేదా ఎనిమిదవ భాగంలో వాటాదారులు. ఈ విషయంలో ఉలమాలలో ఏకాభిప్రాయం ఉంది. (ఖుర్తుబీ ఇబ్నె కసీర్)

**కలాల అంటే :**

ఒక పురుషుడు లేక స్త్రీ మరణిస్తే వారి తండ్రి మరియు సంతానం లేకుంటే వారి వారసులను కలాలా అంటారు. కలాలాకు ఇదే నిర్వచనం హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ అలీ (రజి) ఇచ్చారు. (షౌకానీ)

సోదరులు, సోదరీమణులు 3 రకాలు :

1. అయ్నీ అంటే ఒకే తల్లి తండ్రికి పుట్టినవారు.

2. అల్లాతీ : అంటే కేవలం తండ్రి తరపున

3. అఖ్‌యాఫీ : అంటే కేవలం తల్లి తరఫున.

ఇక్కడ అఖ్‌యాఫీ కేవలం తల్లి తరఫున సోదరుడు, సోదరి అన్న భావం ఏకాభిప్రాయం గలది. (ఇబ్నె కసీర్). ఇంకా వారిలో ప్రతి ఒక్కరికీ సమాన భాగం ఉంటుంది. అంటే పురుషునికి స్త్రీపై ఆధిక్యత లేదు. ఆయత్‌లో "షురకా – ఫిస్సులుస" (1/3వ వంతులో అందరూ చేరి ఉన్నారు) అన్న దానిని బట్టి తెలుస్తోంది. దీని ప్రకారమే హజ్రత్ ఉమర్ (రజి) తీర్పు చెప్పారు. ఇటువంటి తీర్పు కేవలం ఇజ్తెహాద్ (వివేచన) ద్వారా సాధ్యం కాదన్నది సుస్పష్టం. (ఇబ్నె కసీర్) ఒకే తల్లి వలన సోదరులు నాలుగు ఆదేశాలలో ఇతర వారసులకన్నా భిన్నమైనవారు. 1. వీరు కేవలం మాతృ సంబంధం కారణంగానే వారసత్వం పొందుతారు. 2. వారి స్త్రీ, పురుషులకు సమాన వాటా ఇవ్వబడుతుంది. 3. వారు మృతునికి కలాలా (మృతునికి తండ్రి, సంతానం లేని పక్షంలో)నే వాటా లభిస్తుంది. 4. వారు సంఖ్యలో ఎంతమంది ఉన్నప్పటికీ వారి వాటా మూడవ వంతు కన్నా ఎక్కువ లభించదు. ఉదాహరణకు మృతురాలి భర్త, తల్లి, ఇద్దరు తల్లి తరఫు సోదరులు, ఇద్దరు ఒకే తల్లిదండ్రులకు పుట్టిన సోదరులు ఉంటే విద్యావేత్తల దృష్టిలో భర్తకు సగం, తల్లికి 1/6, మిగత 1/3 వంతులో ఒకే తల్లికి పుట్టిన సోదరులతో పాటు, ఒకే తల్లిదండ్రులకు పుట్టిన (అయ్‌నీ) సోదరులు చేరి ఉన్నారు.

హజ్రత్ ఉమర్ (రజి) ఇటువంటి ఒక కేసులో ఇదే తీర్పు ఇచ్చారు. సహాబాలలో హజ్రత్ ఉస్మాన్ (రజి), ఇబ్నె మసూద్ (రజి), ఇబ్నె అబ్బాస్ (రజి) మరియు జైద్ బిన్ సాబిత్ (రజి) ఉన్నారు.

## గైర్‌మజార్ :

దీనికి వీలునామా మరియు అప్పు రెండింటితోనూ సంబంధం ఉంది. వీలునామాలో నష్టం కలిగించడం, ఒకటేమో మూడవ వంతుకు మించి వీలునామా రాయడం. ఇటువంటి పరిస్థితిలో మూడవ వంతుకు మించిన వసియ్యత్ (వీలునామా) అమలుపర్చబడదు. రెండో పరిస్థితి, ఎవరైనా వారసుడికి మరింత రాయితీతో ఎక్కువ ఆస్తిని ఇప్పించడం, దీని వల్ల వారసులందరూ సంతోషంగా దానిని అంగీకరిస్తారని నమ్మలేం. ఇంకా అప్పులో నష్టం కలిగించడం అంటే కేవలం వారసుల హక్కును కాలరాసేందుకు మృతుడు వాస్తవంగా తనపై లేని అప్పును తన బాధ్యతగా ఖరారు చేయడం. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖించారు : వసియ్యత్‌లో నష్టం కలిగించడం కబీరా గునాహ్ (పెద్దపాపం). ముస్నద్ అహ్మద్‌లో హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖనంలో ఉంది : ఒక మనిషి డెబ్భయి ఏళ్ళ వరకూ పుణ్యకార్యాలు చేస్తూ ఉన్నాడు. కాని చనిపోయే ముందు వసియ్యత్ (వీలునామా)లో జులుం చేసినట్లయితే నరకానికి వెళతాడు. (ఇబ్నె కసీర్, ఖుర్తుబీ)

మరొకడు డెబ్భయి ఏళ్ళ వరకూ దుష్కార్యాలు చేస్తూ ఉన్నాడు. కాని వసియ్యత్ చేసేటప్పుడు న్యాయం చేస్తాడు. అతడి జీవితం అతడి సత్కార్యంతో ముగుస్తుంది. స్వర్గానికి అర్హుడవుతాడు. కావాలంటే తిల్‌క హుదూదుల్లాహ్ (ఇవి అల్లాహ్ నిర్ణయించిన హద్దులు) చదవండని హజ్రత్ అబూ హురైరా (రజి) పలికారు.

## హద్దులు దాటి గెంతేవాడు నరకవాసి

ఆయత్ నెం.14 : అంటే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) విధించిన హద్దులను మీరేవాడిని, హద్దులు దాటి ముందుకు పోవాలనుకున్న వాడిని అల్లాహ్ శాశ్వతంగా నరకానికి ఈడుస్తాడు. అప్పుడు తీవ్ర అవమానంతో కూడిన శిక్ష విధించబడుతుంది. ఎవరైనా (స్త్రీగానీ, పురుషుడుగానీ) అరవయి ఏళ్ళ వరకూ దైవ విధేయతలో నిమగ్నులయి ఉండి, చనిపోయేటప్పుడు వసియ్యత్‌లో వారసులకు నష్టం కలిగించేవారు అయితే అటువంటి వారికి నరకం వాజిబ్ (తప్పనిసరి) అయిపోతుంది.

తిరిగి అబూ హురైరా (రజి) ఈ ఆయత్ చదివి విన్పించారు. (ఇబ్నుమాజ) (దివ్య ఖుర్‌ఆన్, హజ్రత్ షా రఫీవుద్దీన్ దహెల్వీ, నవాబ్ వహీదుజ్జమా ఖాన్, హైదరాబాద్).

(15) మీ స్త్రీలలో వ్యభిచారానికి పాల్పడినవారు ఉన్నట్లయితే అందుకు మీలోని నలుగురి సాక్ష్యం తీసుకోండి. వారు గనక సాక్ష్యం ఇచ్చినట్లయితే అటువంటి స్త్రీలను వారికి మరణం వచ్చే వరకూ లేదా వారి కోసం మరేదైనా మార్గం లభించే వరకూ వారిని ఇళ్ళల్లో బందీలుగా చెయ్యండి.

(16) మీలో వ్యభిచరించిన స్త్రీ, పురుషులను బాధించండి. వారు గనక తౌబా (పశ్చాత్తాపం) వ్యక్తం చేసినట్లయితే లేక తమను సంస్కరించుకుంటే వారిని వారి మానాన వదిలేయండి. నిశ్చయంగా అల్లాహ్ తౌబా స్వీకరించేవాడు.

(17) అజ్ఞానం వలన ఏదయినా చెడ్డపని చేసి వెంటనే తౌబా చేసేవారి తౌబా (పశ్చాత్తాప ప్రకటన)నే అల్లాహ్ స్వీకరిస్తాడు. ఇటువంటి వారి తౌబానే అల్లాహ్ ఆమోదిస్తాడు. అల్లాహ్ సమస్తమూ ఎరిగిన వాడు, వివేకం కలవాడు. (18) చెడు పనులు చేస్తూ పోతూ ఉండేవారు, చివరికి మరణం వారిని సమీపించినప్పుడు, "నేను ఇప్పుడు తౌబా చేస్తున్నాను" అనేవారి కోసం తౌబా లేనే లేదు. ఇంకా కుఫ్ర్ స్థితిలోనే మరణించే వారికి తౌబా లేనేలేదు. ఇటువంటి వారి కోసం మేము బాధాకరమైన శిక్షను సిద్ధంగా ఉంచాము.

(19) విశ్వాసులారా! మీరు బలవంతంగా స్త్రీలకు వారసులు కావడం ధర్మసమ్మతం కాదు. ఇంకా మీరు వారికి చెల్లించిన మహరు హక్కులో కొంత భాగం కాజేయాలని వారిని ఆపి ఉంచకండి. వారు బహిరంగంగా సిగ్గుమాలిన పనికి పాల్పడితే తప్ప. వారితో మంచి పద్ధతిలో జీవితం గడపండి. వారు మీకు నచ్చకపోవచ్చు. మీకు వారిలోని ఒక విషయం సహించరానిది కావచ్చు. కాని అల్లాహ్ అందులోనే ఎంతో మేలును పెట్టి ఉండవచ్చు.

وَالّٰتِىۡ يَاۡتِيۡنَ الۡفَاحِشَةَ مِنۡ نِّسَآٮِٕكُمۡ
فَاسۡتَشۡهِدُوۡا عَلَيۡهِنَّ اَرۡبَعَةً مِّنۡكُمۡ ۚ فَاِنۡ
شَهِدُوۡا فَاَمۡسِكُوۡهُنَّ فِى الۡبُيُوۡتِ حَتّٰى
يَتَوَفّٰٮهُنَّ الۡمَوۡتُ اَوۡ يَجۡعَلَ اللّٰهُ لَهُنَّ
سَبِيۡلًا ﴿15﴾
وَالَّذٰنِ يَاۡتِيٰنِهَا مِنۡكُمۡ فَاٰذُوۡهُمَا ۚ فَاِنۡ تَابَا
وَاَصۡلَحَا فَاَعۡرِضُوۡا عَنۡهُمَا ؕ اِنَّ اللّٰهَ كَانَ تَوَّابًا
رَّحِيۡمًا ﴿16﴾
اِنَّمَا التَّوۡبَةُ عَلَى اللّٰهِ لِلَّذِيۡنَ يَعۡمَلُوۡنَ السُّوۡٓءَ
بِجَهَالَةٍ ثُمَّ يَتُوۡبُوۡنَ مِنۡ قَرِيۡبٍ فَاُولٰٓٮِٕكَ
يَتُوۡبُ اللّٰهُ عَلَيۡهِمۡ ؕ وَكَانَ اللّٰهُ عَلِيۡمًا حَكِيۡمًا ﴿17﴾
وَلَيۡسَتِ التَّوۡبَةُ لِلَّذِيۡنَ يَعۡمَلُوۡنَ السَّيِّاٰتِ ۚ
حَتّٰۤى اِذَا حَضَرَ اَحَدَهُمُ الۡمَوۡتُ قَالَ اِنِّىۡ تُبۡتُ
الۡـٰٔنَ وَلَا الَّذِيۡنَ يَمُوۡتُوۡنَ وَهُمۡ كُفَّارٌ ؕ
اُولٰٓٮِٕكَ اَعۡتَدۡنَا لَهُمۡ عَذَابًا اَلِيۡمًا ﴿18﴾
يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا لَا يَحِلُّ لَـكُمۡ اَنۡ تَرِثُوا
النِّسَآءَ كَرۡهًا ؕ وَلَا تَعۡضُلُوۡهُنَّ لِتَذۡهَبُوۡا
بِبَعۡضِ مَاۤ اٰتَيۡتُمُوۡهُنَّ اِلَّاۤ اَنۡ يَّاۡتِيۡنَ
بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ ۚ وَعَاشِرُوۡهُنَّ بِالۡمَعۡرُوۡفِ ۚ
فَاِنۡ كَرِهۡتُمُوۡهُنَّ فَعَسٰۤى اَنۡ تَكۡرَهُوۡا شَيۡـًٔـا
وَّيَجۡعَلَ اللّٰهُ فِيۡهِ خَيۡرًا كَثِيۡرًا ﴿19﴾

(20) మీరు ఒక భార్య స్థానంలో మరొక భార్యను తెచ్చుకోగోరితే, మీరు (మొదటి భార్యకు) అపార ఖజానాను ఇచ్చి ఉన్నాసరే, అందులో నుండి ఏమీ వాపసు తీసుకోకండి. మీరు ఆమెపై అపవాదువేసి, స్పష్టమయిన పాపానికి ఒడిగట్టి ఆమె నుండి సొమ్మును తీసుకోగోరుతున్నారా? (21) మీరు పరస్పరం ఒకరి వల్ల మరొకరు ఆనందాన్ని అనుభవించి ఉండగా, ఆమె మీ నుండి పక్కా వాగ్దానం తీసుకుని ఉండగా, మీరు ఎలా తీసుకోగలరు?

وَإِنْ أَرَدتُّمُ اسْتِبْدَالَ زَوْجٍ مَّكَانَ زَوْجٍ
وَآتَيْتُمْ إِحْدَاهُنَّ قِنطَارًا فَلَا تَأْخُذُوا مِنْهُ
شَيْئًا ۚ أَتَأْخُذُونَهُ بُهْتَانًا وَإِثْمًا مُّبِينًا ﴿20﴾
وَكَيْفَ تَأْخُذُونَهُ وَقَدْ أَفْضَىٰ بَعْضُكُمْ إِلَىٰ
بَعْضٍ وَأَخَذْنَ مِنكُم مِّيثَاقًا غَلِيظًا ﴿21﴾

15 – 21 ఆయత్‌ల వివరణ : ఆయత్‌ల మధ్య సంబంధం : మునుపటి ఆయత్‌లలో స్త్రీ పురుషుల నికాహ్ మరియు వారసత్వపు ఆస్తి గురించి వివరించబడింది. ఈ ఆయత్‌లలో వారు హరాం కార్యానికి ఒడిగడితే అందుకు శిక్షను గురించి వివరించబడుతోంది. ఆ తర్వాత స్త్రీల పట్ల దౌర్జన్యకరంగా ప్రవర్తించడాన్ని వారించబడింది. ఆమె మహరును చెల్లించకపోవడం, ఆమె పట్ల అమానుషంగా ప్రవర్తించడం వగైరా. **15 – 16 వివరణ :** ఆయత్‌ల వివరణ వారసులకు ఆదేశాలను వివరించిన తర్వాత అల్లాహ్ స్త్రీలకు సంబంధించి మరికొన్ని ఆదేశాలను వివరించాడు. ఇబ్నె జరీర్ తదితరులు ఏమన్నారంటే, ఇస్లాం ఆరంభకాలంలో వివాహిత స్త్రీలు వ్యభిచారానికి పాల్పడితే, నలుగురు పురుషుల సాక్ష్యం వలన నేరం రుజువు అయితే ఆమెను ఇంట్లోనే బంధించి ఉంచేవారు. ఆమెకు చావు వచ్చేవరకు ఇంటి బయటకు రానిచ్చేవారు కాదు. ఇంకా వ్యాఖ్యాతలయిన ఉలమా (విద్వాంసులు) వ్రాశారు, వ్యభిచరించిన పురుషుల పట్ల కూడా ఇలాగే వ్యవహరించడం జరిగేది. ఆ తర్వాత అవివాహితలయిన వారు వ్యభిచరిస్తే కొరడాదెబ్బలు, వివాహితులు వ్యభిచరిస్తే రాళ్ళతో కొట్టిచంపే ఆదేశం వచ్చాక ఈ ఆదేశం రద్దు అయిపోయింది. ఇమామ్ అహ్మద్, ముస్లిం, ఇంకా అస్‌హాబె సునన్, ఉబాద బిన్ సామిత్ (రజి) నుండి ఉల్లేఖించిన దాని ప్రకారం, దైవప్రవక్త (స)పై వహీ (దైవవాణి) అవతరించింది. వహీ పూర్తి అయి ఆయన (స) శాంతించిన తర్వాత అన్నారు, "నా ఆదేశం వినండి: వ్యభిచరించిన స్త్రీల కోసం అల్లాహ్ మార్గం చూపాడు. వ్యభిచారానికి పాల్పడిన స్త్రీ అయినా పురుషుడయినా వివాహితులు అయితే రాళ్ళతో కొట్టి చంపాలి. అవివాహితులయితే వంద కొరడా దెబ్బలతో పాటు ఒక సంవత్సర కాలానికి నగర బహిష్కారం చేయాలి." అందుచేత దైవప్రవక్త (స) మా ఇజ్ అస్లమీ, గామిదియా స్త్రీని మరియు యూదులను కేవలం రాళ్ళతో కొట్టి చంపించారు. వారికి కొరడా దెబ్బలు కొట్టలేదు. **16వ ఆయత్ :** ఇస్లాం ఆరంభకాలంలో వ్యభిచారానికి పాల్పడిన (పురుషుడయినా స్త్రీ అయినా) అవివాహితులు అయితే వారి విషయంలో ఆదేశం ఇలా ఉండేది. వారిని నానా మాటలు అనడం, అవమానపరచడం, దెబ్బలు కొట్టడం కూడా జరిగేది. తద్వారా వారు పశ్చాత్తాపం చెందాలని. వారు తౌబా చేసి, తమను సంస్కరించుకుంటే మౌనం వహించబడేది. దెబ్బలు కొట్టడం ఆపి వేయబడేది. కారణమేమంటే పాపం తర్వాత పశ్చాత్తాపపడినవాడు, పాపం చేయని వాడిలా అయిపోతాడు. నూర్ సూరా 2వ ఆయత్, "అజ్జానియతు వజ్జానీ ఫజ్‌లిదూ కుల్ల వాహిదతిమ్మిన్‌హుమా మిఅత జిల్‌దతి" – వ్యభిచరించిన పురుషుడు మరియు వ్యభిచరించిన స్త్రీకి వందేసి కొరడా దెబ్బలు కొట్టండి" అని అవతరించినప్పుడు ఈ ఆదేశం కూడా మునుపటి ఆదేశంలాగే రద్దు అయిపోయింది. మెజారిటీ అభిప్రాయంలో కొరడా దెబ్బలు కొట్టాలన్న ఆదేశం మిగిలి ఉంది. (తైసీరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్‌ఆన్, సూరయె నిసా భాగం 4).

**ఎవరి తౌబా స్వీకరించబడుతుంది?** 18వ ఆయత్ : అజ్ఞానం వలన (తెలియక) తప్పుచేసి వెంటనే తౌబా చేసిన వాని తౌబా అంగీకరించబడుతుంది. అతనికి మరణదూత కన్పించినప్పటికీ గొంతు గుర గుర లాడక మునుపే తౌబా చేస్తే అతని తౌబా అంగీకరించబడుతుంది. ఇది కూడ చెప్పబడింది. పొరపాటున లేదా ఎరిగి ఉండీ పాపం చేసినవాడు పాపం నుండి వైదొలగనంత వరకూ మూఢుడే. కారుణ్యమూర్తి సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు,

"దాసుని తౌబా గుర గుర (గురక)కు ముందే అల్లాహ్ అంగీకరిస్తాడు." (ఇబ్నెమాజ – హ.నెం.3430)

**తౌబా స్వీకారానికి ఆఖరు సమయం :** ఇబ్నె ఉమర్ (రజి) : "నేను దైవప్రవక్త (స) నుండి విన్నాను, ఆయన (స) సెలవిచ్చారు : "మరణానికి ఒక నెల ముందు తౌబా చేసిన విశ్వాసి తౌబా అంగీకరించబడుతుంది. అల్లాహ్ అంతకన్నా తక్కువ వ్యవధిలో కూడా తౌబాను అంగీకరిస్తాడు. అంటే సక్రాత్ (మరణావస్థ) సమయానికి ఒకరోజు ముందు లేదా ఒక గంటముందు కూడ తౌబా చేసుకుంటే తౌబా అంగీకరించబడుతుంది. అల్లాహ్‌కు దాసుని చిత్తశుద్ధి బాగా తెలుసు." (ఇబ్నె మర్దవియ) ఈ హదీసుల ద్వారా తెలిసేదేమంటే – నిండు మనస్సుతో అల్లాహ్‌ను క్షమాపణ కోరినవాడి, అల్లాహ్ ఎదుటకు వచ్చి పశ్చాత్తాపం వెలిబుచ్చిన వాడికి, అప్పటి వరకు తన జీవితంపై ఆశాభావం మిగిలి ఉన్నప్పుడు తౌబా చేస్తే అల్లాహ్ అతడి తౌబాను తప్పక అంగీకరిస్తాడు. కాని జీవితం పట్ల ఆశ వదలుకున్నవాడు, మరణిస్తాడని నమ్మకం కుదిరినప్పుడు మరణదూత (మలకుల్ మౌత్)ను కళ్ళారా చూసుకున్నప్పుడు, శ్వాస ఆగి ఆగి ఆడుతున్నప్పుడు, ప్రాణం లాగబడి గొంతు వరకూ వచ్చి గురక మొదలయి శ్వాస ఆగినప్పుడు తౌబా అంగీకారయోగ్యం కాదు. ఇప్పుడు బాగా ఆలస్యమయిపోయింది. విముక్తివేళ దాటిపోయింది. ఫలమ్మా రఅవ్‌బ–సనా (మోమిన్ 40, 84, 85) "అతడు మా శిక్షను చూసుకున్నప్పుడు, 'మా ఆరాధ్యుడు ఒక్కడే, మేము బూటకపు దేవుళ్ళందరినీ విడిచిపెట్టాము)' అని అనసాగాడు."

**ఎవరి తౌబా నమ్మదగ్గది కాదు? :** ఆయన (స) తిరిగి సెలవిచ్చారు : ముష్రికులు (బహుదైవారాధకులు), కాఫిర్లు (తిరస్కారులు) తౌబా చేస్తే అది నమ్మదగ్గది కాదు. వారు షిర్క్‌లో, కుఫ్ర్‌లో మరణించినట్లయితే ఇక వారు పశ్చాత్తాపపడి ప్రయోజనం ఏముంది? ఇక వీరు శిక్ష నుండి విముక్తి పొందటనికి భూమి అంతా బంగారాన్ని ఇచ్చినా అది తిరస్కరించబడుతుంది. ఇబ్నె అబ్బాస్ (రజి) తదితరులు – ఈ ఆయతు ముష్రికుల విషయంలో అవతరించింది. కారుణ్యమూర్తి (స) సెలవిచ్చారు: "అల్లాహ్ తెర అడ్డం పడనంతవరకూ దాసుని తౌబా అంగీకరిస్తాడు. లేక అతడ్ని క్షమించివేస్తాడు." తెర అడ్డం పడటం అంటే ఏమిటి అని అడగబడినప్పుడు "షిర్క్‌కు పాల్పడి ఉన్నప్పుడు ప్రాణాలు పోవడం" అని సెలవిచ్చారు. అందువల్లనే చెప్పబడింది. మేము వారికోసం కఠినమయిన బాధాకరమయిన, శాశ్వతంగా ఉండే శిక్షను సిద్ధం చేసి ఉంచాము." (అల్ ఫజలుల్ కబీర్ 322 సంపుటి 1) **ఆయత్ : 19 :** అజ్ఞాన కాలంలోని అరబ్బులు స్త్రీలకు ఎన్నో అన్యాయాలు చేశారు. అందులో ఒక అన్యాయం, ఎవరయినా వ్యక్తి చనిపోతే వారసులు అతని ఆస్తి పాస్తులను పంచుకున్న విధంగానే చనిపోయిన వాని భార్యలను కూడ పంచుకుని వారిని అనుభవించేవారు. ఇంకా స్త్రీలను తమ మహరు వదలుకునేలా, లేక వారివద్ద నున్న స్థిరచరాస్తులను పురుషుల హస్తగతం చేసేలా పలువిధాలా బలవంతపెట్టేవారు. ఇక్కడ ఇలాంటి అన్ని రకాల అన్యాయాల నుండి నిరోధించడం జరిగింది. మీ సమాజం స్త్రీల పట్ల వ్యవహారణలో సత్కార్యం, న్యాయాలపై ఆధారపడి ఉండాలి. అంతేకాని స్వార్థం, కామం చేతికి పగ్గాలు అందించకూడదు. ఏదైనా కారణం చేత భార్య నచ్చకపోతే వెంటనే ఆమెను వదలి మరొకామెను పెళ్ళి చేసుకోవడం వంటి నిగ్రహం లేని, అదుపులో ఉంచుకోలేని స్వభావం ఎన్నటికీ సామాజిక గౌరవం పొందజాలదు. ఏ కారణం చేతనయినా భార్య మీకు నచ్చనప్పుడు సహనం, ఓర్పులతో పని చేయాలి. ఒక విషయం మీకు నచ్చకపోవచ్చు. కాని అందులోనే మీకు మేలు, గౌరవం ఉండవచ్చు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్).

**సద్వ్యవహారం :** సద్వ్యవహారం గురించి చెబుతూ భార్యలతో మంచిగా వ్యవహరించండి. మార్దవంతో, ప్రేమానురాగాలతో వ్యవహరించండి. మీరు మీ భార్యలను అలంకరించుకోవడం చూడదల్చుకున్న విధంగా మీరు కూడా మీ పరిస్థితిని వీలయినంతగా చక్కబరచుకోండి. సెలవియ్యబడింది : "వలహున్న మిస్‌లుల్లజీ అలైహిన్న బిల్ మారూఫ్" (బఖర 2 : 228). అంటే స్త్రీలపై మీ హక్కులున్నట్లే, మీ స్త్రీలకూ మీపై హక్కులు ఉన్నాయి. కారుణ్యమూర్తి (స) సెలవిచ్చారు – "మీ భార్యలకు మంచివాడయినవాడే, మీలో మంచివాడు, నేను నా భార్యలకు మంచివాణ్ణి" ఆయన (స) తమ పవిత్ర సతీమణుల పట్ల ఎనలేని ప్రేమానురాగాలతో, నేర్పుగా, సద్బుద్ధితో నవ్వు ముఖంతో వ్యవహరించేవారు. వారితో తియ్యని కబుర్లు చెప్పేవారు. వారి మనసులలో మాలిన్యం రానిచ్చేవారు కాదు. వారి అన్నపానాదుల విషయంలో సంకుచిత ధోరణి అవలంబించేవారు కాదు. ఎంతో ఉదారంగా వారి ఖర్చులకు ఇచ్చేవారు. వారితో ఎంత మధురంగా సంభాషించేవారంటే, వారు చిరునవ్వులు చిందించేవారు, ఒకసారి ఆయన (స) హజ్రత్

وَلَا تَنْكِحُوْا مَا نَكَحَ اٰبَآؤُكُمْ مِّنَ النِّسَآءِ اِلَّا
مَا قَدْ سَلَفَ ؕ اِنَّهٗ كَانَ فَاحِشَةً وَّمَقْتًا ؕ
وَسَآءَ سَبِيْلًا ﴿22﴾ ع 3 8 14
حُرِّمَتْ عَلَيْكُمْ اُمَّهٰتُكُمْ وَبَنٰتُكُمْ
وَاَخَوٰتُكُمْ وَعَمّٰتُكُمْ وَخٰلٰتُكُمْ وَبَنٰتُ
الْاَخِ وَبَنٰتُ الْاُخْتِ وَاُمَّهٰتُكُمُ الّٰتِيْۤ
اَرْضَعْنَكُمْ وَاَخَوٰتُكُمْ مِّنَ الرَّضَاعَةِ
وَاُمَّهٰتُ نِسَآئِكُمْ وَرَبَآئِبُكُمُ الّٰتِيْ فِيْ
حُجُوْرِكُمْ مِّنْ نِّسَآئِكُمُ الّٰتِيْ دَخَلْتُمْ
بِهِنَّ ۫ فَاِنْ لَّمْ تَكُوْنُوْا دَخَلْتُمْ بِهِنَّ فَلَا
جُنَاحَ عَلَيْكُمْ ۫ وَحَلَآئِلُ اَبْنَآئِكُمُ الَّذِيْنَ
مِنْ اَصْلَابِكُمْ ۙ وَاَنْ تَجْمَعُوْا بَيْنَ الْاُخْتَيْنِ
اِلَّا مَا قَدْ سَلَفَ ؕ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ۙ ﴿23﴾

(22) మీ తండ్రి నికాహ్ చేసుకున్న స్త్రీలను మీరు నికాహ్ చేసుకోకండి. ఇంతకు పూర్వం జరిగిందేదో జరిగిపోయింది. ఇది సిగ్గుమాలిన, అసహ్యామయిన పని, బహు చెడ్డ మార్గం. (23) మీపై హరాం (నిషేధం) చేయబడ్డారు. మీ తల్లులు, మీ కుమార్తెలు, మీ సోదరీమణులు, మీ మేనత్తలు, మీ పిన్నమ్మలు, మీ సోదరుల కుమార్తెలు, మేనకోడళ్ళు ఇంకా మీకు పాలు త్రాపించిన మీ తల్లులు మరియు మీతో (క్షీర సంబంధం గల) సోదరీమణులు (ఎవరి పాలు మీరు త్రాగారో ఆమె కుమార్తెలు) మీ భార్యల తల్లులు, ఇంకా మీ ఒడిలో పోషింపబడుతున్న, మీ భార్యల కుమార్తెలు. అయితే మీరు పెళ్ళి చేసుకొని ఉండి ఇంకా శారీరక సంబంధం ఏర్పడక పోయినట్లయితే (వారిని వదలి వారి కుమార్తెలను చేసుకోవడం) పాపం కాదు. మీకు పుట్టిన మీ కుమారుల భార్యలు కూడా మీకు హరాం. ఇంకా ఇద్దరు సోదరీమణులను (ఏకకాలంలో) నికాహ్‌లో చేర్చడం కూడా నిషిద్ధమే. ఇంతకు పూర్వం జరిగిందేదో జరిగిపోయింది. నిశ్చయంగా అల్లాహ్ అమితంగా క్షమించేవాడూ, కరుణించేవాడూను.

ఆయిషా (రజి)తో పరుగు పందెం జరిగినప్పుడు హ॥జత్ ఆయిషా (రజి) ఆ పరుగులో ఆయన (స)ను దాటిపోయారు. తరువాత కొంత కాలానికి మరొకసారి పరుగు పోటీ జరిగి అందులో ఆయన (స) ఆమెను దాటిపోయారు. “ఇది దానికి ప్రతీకారం” అన్నారు. తద్వారా ఆయన ఉద్దేశ్యం సిద్దీఖా (రజి)ను సంతోషపెట్టడం, ఆమె హృదయాన్ని ఉల్లాసపరచడం. ఆయన (స) ఏ పవిత్ర సతీమణి (విశ్వాసులమాత) దగ్గర రాత్రి గడిపేవారో అక్కడ మిగిలిన సతీమణులందరూ సమావేశమయ్యేవారు. అందరూ కలిసి కబుర్లు చెప్పుకునేవారు. ఒక్కోసారి కారుణ్యమూర్తి (స) అందరితో కలసి భోంచేసేవారు. తరువాత విశ్వాసుల మాతలందరు తమ తమ ఇళ్ళకు మరలేవారు. ఆయన (స) ఆ రోజు ఏ భార్య వంతు అయితే ఆ భార్య ఇంట్లో గడిపేవారు. ఆయన (స) తన భార్యతో ఒకే దుప్పటిపై పరుండేవారు. కుర్తా విడిచి, లుంగీ కట్టుకునేవారు. ప్రేమానురాగాలతో తన భార్యలతో జీవితం గడిపేవారు. ఆయన (స) ప్రతి పనిలోనూ ముస్లింలకు ఉత్తమ ఆదర్శప్రాయులు. అందువలన ముస్లింలు కూడ సుందర సమాజం కోసం పూర్తి ప్రయత్నం చెయ్యాలి. ఎందుకంటే, అల్లాహ్ సెలవిచ్చివున్నాడు, “ప్రవక్త అనుసరణలోనే మీ శ్రేయస్సు ఉంది.” తిరిగి ఆదేశించబడింది, మనస్సు కోరకపోయినప్పటికీ స్త్రీల పట్ల సుందర సామాజికత నెలకొల్పడం, ఒక గొప్ప మేలుకు ఆగమన సూచిక, బహుశా సత్సంతానం కలుగవచ్చు. అల్లాహ్ వారి ద్వారా అపార శ్రేయస్సును ప్రసాదించవచ్చు. కారుణ్యమూర్తి (స) సెలవిచ్చారు – ముస్లిం పురుషుడు ముస్లిం భార్యను విడిచిపెట్టకూడదు. ఆమెలోని ఒక అలవాటుకు అయిష్టపడినా ఇతర అలవాట్లకు సంతోషించనూవచ్చు. (సహీహ్ ముస్లిం – హ.నెం.1469)

**ఆయత్ నెం.20 :** ఎవరైనా తన భార్యను వదలి మరో స్త్రీని నికాహ్ చేసుకోదలిస్తే ఆమెకు ఇచ్చిన మహరు సొమ్ము నుండి ఏమీ తిరిగి తీసుకోకూడదు. అతడు మహరుగా అపార ధనరాశిని ఇచ్చి ఉన్నాసరే. అంటే అత్యధికంగా మహరును నిర్ణయించుకోవడమూ సబబే అని తెలుస్తోంది. అయితే మహరును చెల్లించడం తప్పనిసరి. **ఆయత్ నెం.21 :** అంటే నీవు ఆమెతో లబ్ది పొందావు కనుకనూ, శారీరక సంబంధం కూడ ఏర్పడింది కనుక ఇప్పుడు మహరు వాపసు తీసుకోవడం సబబు కాదు. శాప ప్రమాణానికి సంబంధించిన హదీసులో ఇలా ఉంది. ఆయన (స) సెలవిచ్చారు – "మీలో ఎవరో ఒకరు తప్పకుండా అబద్ధాలకోరులు. ఇప్పటికయినా ఎవరయినా తౌబా చేసుకోదలిస్తే చేసుకోవాలి." పురుషుడు అన్నాడు, "నేను ఆమెకు మహరుగా ఇచ్చిన సొమ్ము గురించి ఆదేశం ఏముంది?" ఆయన (స) చెప్పారు, "దానికి ప్రతిఫలంగానే కదా ఈమె నీకు హలాల్ అయ్యింది. ఈమెపై తప్పుడు ఆరోపణ ఉంటే అదీ ఇంకా దూరపు విషయం" (సహీహ్ బుఖారీ – హ.నెం. 4899) తిరిగి అన్నారు, "నికాహ్ ఎంతో దృఢమయిన వాగ్దానం. అందులో నీవు బంధింపబడివున్నావు." ఇంకా చెప్పారు, "స్త్రీల పట్ల చక్కని రీతిలో వ్యవహరించు" (అల్ ఫజ్‌లుల్ కబీర్, ముక్తసర్ తఫ్సీర్ ఇబ్నె కసీర్)

22 – 23 ఆయత్‌ల వివరణ : ఆయత్‌ల మధ్య సంబంధం : మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ స్త్రీల పట్ల, సద్ వ్యవహరణ చేయాలని ఆదేశించాడు. దాని తర్వాత ఎవరితో నికాహ్ హరాం అవుతుందో ఆ స్త్రీల ప్రస్తావన ఉంది. అజ్ఞాన కాలపు ఆచారం ప్రకారం కుమారుడు తండ్రి మరణానంతరం తన తండ్రి మారు పెళ్ళాన్ని (సవతి తల్లిని) పెళ్ళాడటం ధర్మ సమ్మతంగా భావించబడేది. అందువలన ఖైస్ బిన్ అస్లమ్ తన తండ్రి మరణించిన తర్వాత తన సవతి తల్లిని వివాహమాడగోరినప్పుడు ఈ ఆయత్ అవతరించింది. అలా చేసుకోవడం హరాం అని గట్టిగా పేర్కొన్నది. (ఇబ్నె కసీర్) ఇలా వివాహం చేసుకునేవాడు వధించదగ్గవాడని హదీసు ద్వారా రుజువుపర్చబడింది. (అబూదావూద్ – హ.నెం. 3865) ఖుర్ఆన్, పధ్నాలుగు సంబంధాలను హరామ్‌గా పేర్కొంది. అందులో ఏడు వంశపారంపర్య సంబంధాలు హరామ్ అని తెలుపబడ్డాయి. తల్లితో పాటు అమ్మమ్మ, నాయనమ్మ కూడ హరాం జాబితాలో ఉన్నారు. కూతురితో పాటు కూతురి కూతురు, కుమారుని కూతురు (మనుమరాళ్ళు) కూడ హరాంలో చేరి ఉన్నారు. సోదరి, అంటే ఆమె స్వంత సోదరిఅయినా, తల్లి ద్వారా సోదరి అయినా, తండ్రి ద్వారా సోదరి అయినా ఎవరయినా హరామ్‌యే. ఇంకా అత్త (తండ్రి చెల్లెలు)తో పాటు తాత (తండ్రికి తండ్రి) చెల్లెలు కూడ చేరి ఉంది. ఇంకా పిన్నితో పాటు తల్లి, నాయనమ్మ, అమ్మమ్మ మరియు వీరందరి సోదరీమణులు చేరి ఉన్నారు. సోదరుడి కుమార్తె, సోదరి కుమార్తెతో పాటు మనుమరాళ్ళు (కూతురి కూతురు, కుమారుడి కూతురు) కూడా హరామ్ సంబంధాల జాబితాలో వస్తారు. (ఖుర్తుబీ) అంటే వంశపరమయిన తల్లి, సోదరి వలెనే పాలు త్రాగటం ద్వారా తల్లి, సోదరి అయిన వారు కూడా హరామ్. ఒక హదీసులో ఉంది – వంశపరంపరకు చెందిన ఏ సంబంధమయినా హరామ్‌యే. పాలు త్రాగిన కారణంగా ఏర్పడిన మాతృ సంబంధంలోని వారు కూడా హరామ్. ఖుర్ఆన్ పాలు త్రాగిన సంబంధాన్ని బొత్తిగా హరామ్‌కు కారణంగా పేర్కొన్న విషయం గుర్తుంచుకోవాలి.

**రబీబ :** అంటే భార్య యొక్క మరొక భర్త (పూర్వపు భర్త)కు పుట్టిన కుమార్తె ఉంటే ఆమె కూడా తన భార్య (ఆ అమ్మాయి తల్లి)తో శారీరక సంబంధం ఏర్పడినట్లయితే హరామ్ అవుతుంది. అలాకాక శారీరక సంబంధానికి ముందే ఆమెకు విడాకులు ఇచ్చినట్లయితే ఆ స్త్రీ కుమార్తెతో నికాహ్ ధర్మసమ్మతమే. ఈ విషయంలో పండితుల మధ్య ఏకాభిప్రాయం ఉంది. (ఖుర్తుబీ) ఇదేవిధంగా దైవప్రవక్త (స), ఒక స్త్రీ మరియు ఆమె తండ్రి చెల్లి (అత్త)ని ఒకేసారి భార్యలుగా చేసుకోవడం నిషేధించారు. అదేవిధంగా హదీసు ప్రకారం ఒక స్త్రీ మరియు ఆమె పిన్నిని (ఇద్దర్ని) ఏక కాలంలో వివాహం చేసుకోవడం కూడా నిషేధించబడింది. (సహీహ్ బుఖారీ – హ.నెం. 5109) ఈ హదీసును బట్టి ఖుర్ఆన్‌తో పాటు హదీసు కూడా శాశ్వతంగా సంగ్రహించబడిన షరీఅత్ అని రుజువు అవుతోంది. (ఖుర్తుబీ). ఇంతకు మునుపు జరిగిపోయిన ఇటువంటి పెళ్ళిళ్ళు పాపం కాదు. వాటిని కొనసాగించవచ్చు అని ఎంతమాత్రం దీని భావం కాదు.

وَّالْمُحْصَنٰتُ مِنَ النِّسَآءِ اِلَّا مَا مَلَكَتْ
اَيْمَانُكُمْ ۚ كِتٰبَ اللّٰهِ عَلَيْكُمْ ۚ وَاُحِلَّ لَكُمْ
مَّا وَرَآءَ ذٰلِكُمْ اَنْ تَبْتَغُوْا بِاَمْوَالِكُمْ
مُّحْصِنِيْنَ غَيْرَ مُسٰفِحِيْنَ ؕ فَمَا اسْتَمْتَعْتُمْ
بِهٖ مِنْهُنَّ فَاٰتُوْهُنَّ اُجُوْرَهُنَّ فَرِيْضَةً ؕ وَلَا
جُنَاحَ عَلَيْكُمْ فِيْمَا تَرٰضَيْتُمْ بِهٖ مِنْۢ بَعْدِ
الْفَرِيْضَةِ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا حَكِيْمًا ﴿24﴾
وَمَنْ لَّمْ يَسْتَطِعْ مِنْكُمْ طَوْلًا اَنْ يَّنْكِحَ
الْمُحْصَنٰتِ الْمُؤْمِنٰتِ فَمِنْ مَّا مَلَكَتْ
اَيْمَانُكُمْ مِّنْ فَتَيٰتِكُمُ الْمُؤْمِنٰتِ ؕ وَاللّٰهُ
اَعْلَمُ بِاِيْمَانِكُمْ ؕ بَعْضُكُمْ مِّنْۢ بَعْضٍ ۚ
فَانْكِحُوْهُنَّ بِاِذْنِ اَهْلِهِنَّ وَاٰتُوْهُنَّ اُجُوْرَهُنَّ
بِالْمَعْرُوْفِ مُحْصَنٰتٍ غَيْرَ مُسٰفِحٰتٍ وَّلَا
مُتَّخِذٰتِ اَخْدَانٍ ۚ فَاِذَآ اُحْصِنَّ فَاِنْ اَتَيْنَ
بِفَاحِشَةٍ فَعَلَيْهِنَّ نِصْفُ مَا عَلَى الْمُحْصَنٰتِ
مِنَ الْعَذَابِ ؕ ذٰلِكَ لِمَنْ خَشِيَ الْعَنَتَ
مِنْكُمْ ؕ وَاَنْ تَصْبِرُوْا خَيْرٌ لَّكُمْ ؕ وَاللّٰهُ غَفُوْرٌ
رَّحِيْمٌ ۧ ﴿25﴾ ع 4 3 1

(24) ఇంకా, భర్తలున్న స్త్రీలందరూ కూడా మీకు హరామ్ అవుతారు. అయితే మీ అధీనంలోకి వచ్చిన బానిస స్త్రీలు తప్ప. మీ కోసం దైవ చట్టం ఇదే. మీరు మీ సొమ్ము ద్వారా వీరు కాకుండా ఇతర స్త్రీలను పొందటం మీ కోసం జాయెజ్ (ధర్మసమ్మతం) చేయబడింది. షరతు ఏమంటే మీ ఉద్దేశ్యం నికాహ్ అయి ఉండాలి. కేవలం వాంఛాలోలత్వం కాకూడదు. వారి నుండి మీరు సుఖాన్ని పొందండి. (వారికి నిర్ణీత మహరు హక్కును చెల్లించండి) ఆ మహరు నిర్ణయించబడిన తర్వాత భార్యాభర్తల మధ్య ఏదైనా అంగీకారం కుదిరితే మీకు ఏ పాపమూ అంటదు. నిస్సందేహంగా అల్లాహ్ అంతా ఎరిగినవాడు, అత్యంత వివేకి.

(25) స్వేచ్ఛగల స్త్రీని నికాహ్ చేసుకునే శక్తి లేనివాడు మీ అధీనంలో ఉన్న విశ్వాసురాలయిన బానిసరాలిని నికాహ్ చేసుకోవాలి. అల్లాహ్, మీ విశ్వాస స్థితిని బాగా ఎరిగినవాడు. మీరంతా ఒకే వర్గానికి చెందినవారు. కాబట్టి వారి యజమానుల అనుమతి పొంది వారిని నికాహ్ చేసుకోవచ్చు. వారు నికాహ్ బంధంలో రాగలిగేందుకు, ఇంకా చట్ట ప్రకారం వారికి మహరు చెల్లించండి. అంతేకాని వాంఛాలోలత్వం లేక రహస్య స్నేహాలు చేస్తూ తిరుగరాదు. వివాహ బంధంలోకి వచ్చిన తర్వాత కూడా బానిస స్త్రీలు అక్రమ సంబంధానికి పాల్పడితే, అటువంటి వారికి, స్వేచ్ఛగల స్త్రీలకు లభించే శిక్షలో సగం శిక్ష ఉంటుంది. మీలో పాపం పట్ల భయం కలవారికి ఇది సూచించబడుతోంది. మీరు గనక ఓర్పు వహిస్తే అది మీ కోసం ఉత్తమం. అల్లాహ్ క్షమాశీలి, అమిత కారుణ్యమూర్తి.

(26) అల్లాహ్ మీకు అంతా విడమరచి చెప్పాలని, మీకు పూర్వం గడచిన (సజ్జనుల) ఆ విధానాలపై నడిపించాలని మీపై కారుణ్యపూరిత దృక్కుల్ని ప్రసరింపజెయ్యాలని కోరుతున్నాడు. అల్లాహ్ అంతా ఎరిగినవాడు, వివేకం గలవాడు. (27) అల్లాహ్ మీపై వాత్సల్యం చూపగోరుతున్నాడు. అయితే తమ కోరికలకు దాసులయినవారు, మీరు సన్మార్గం నుండి దారితప్పి దూరంగా పోవాలని కోరుకుంటున్నారు. (28) మానవుడు బలహీనుడుగా పుట్టించబడి నందువల్ల అల్లాహ్ మీ బరువును తగ్గించగోరు తున్నాడు. (29) విశ్వాసులారా! ఒకరి సొమ్ము మరొకరు అధర్మ పద్ధతులలో తినకండి. అయితే పరస్పర అంగీకారంతో మీ మధ్య లావాదేవీలు జరగాలి. ఇంకా మిమ్మల్ని మీరు చంపుకోకండి. నిస్సందేహంగా అల్లాహ్ మీపై అమిత దయా మయుడు. (30) మరియు మీలో హింసా దౌర్జన్యాల ద్వారా ఇటువంటి పనులు చేసినవాడిని త్వరలోనే నరకంలో పడవేస్తాము. అల్లాహ్‌కు ఇలా చేయటం కష్టకార్యం ఏమీ కాదు. (31) మీరు పెద్ద పెద్ద పాపాల నుండి తప్పించుకుంటూ ఉన్నట్లయితే, మీ చిన్న పాపాల్ని మేము ఉపేక్షిస్తాము. ఇంకా మిమ్మల్ని గౌరవప్రదమైన స్థానంలో ప్రవేశపెడతాము.

يُرِيْدُ اللّٰهُ لِيُبَيِّنَ لَكُمْ وَيَهْدِيَكُمْ سُنَنَ الَّذِيْنَ
مِنْ قَبْلِكُمْ وَيَتُوْبَ عَلَيْكُمْ ط وَاللّٰهُ عَلِيْمٌ
حَكِيْمٌ ﴿26﴾
وَاللّٰهُ يُرِيْدُ اَنْ يَّتُوْبَ عَلَيْكُمْ قف وَيُرِيْدُ الَّذِيْنَ
يَتَّبِعُوْنَ الشَّهَوٰتِ اَنْ تَمِيْلُوْا مَيْلًا عَظِيْمًا ﴿27﴾
يُرِيْدُ اللّٰهُ اَنْ يُّخَفِّفَ عَنْكُمْ ج وَخُلِقَ الْاِنْسَانُ
ضَعِيْفًا ﴿28﴾
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَاْكُلُوْۤا اَمْوَالَكُمْ بَيْنَكُمْ
بِالْبَاطِلِ اِلَّاۤ اَنْ تَكُوْنَ تِجَارَةً عَنْ تَرَاضٍ
مِّنْكُمْ قف وَلَا تَقْتُلُوْۤا اَنْفُسَكُمْ ط اِنَّ اللّٰهَ كَانَ
بِكُمْ رَحِيْمًا ﴿29﴾
وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ عُدْوَانًا وَّظُلْمًا فَسَوْفَ نُصْلِيْهِ
نَارًا ط وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿30﴾
اِنْ تَجْتَنِبُوْا كَبَآئِرَ مَا تُنْهَوْنَ عَنْهُ نُكَفِّرْ عَنْكُمْ
سَيِّاٰتِكُمْ وَنُدْخِلْكُمْ مُّدْخَلًا كَرِيْمًا ﴿31﴾

24 – 31 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : గడిచిన ఆయత్‌లలో అల్లాహ్ స్త్రీల పట్ల మంచిగా ప్రవర్తించాలని తాకీదు చేశాడు. స్త్రీలను పీడించడం, ఇబ్బంది పెట్టడం లేదా వారి మహరు చెల్లించకపోవడం గురించి వారించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో, నికాహ్ చేసుకోవడం హరామ్ అయ్యే స్త్రీలను గురించి చెప్పబడుతోంది.

ఆయత్ 24 వివరణ: దివ్య ఖుర్‌ఆన్‌లో నాలుగు రకాల స్త్రీల గురించి చెప్పబడింది. 1. వివాహితులయిన స్త్రీలు 2. స్వేచ్ఛగల స్త్రీలు 3. సత్‌శీలం కల స్త్రీలు 4. ఇతర ముస్లిం స్త్రీలు, ఇక్కడ మొదటి అర్థం వర్తిస్తుంది. ఆయత్ అవతరణా కాలానికి సంబంధించిన వివరాల ప్రకారం కొన్ని యుద్ధాలలో తిరస్కారుల భార్యలు ముస్లింల అధీనంలో వచ్చారు. అటువంటి వారు వివాహితులయిన స్త్రీల కారణంగా వారితో సంపర్కం పెట్టుకోవడంలో, ఏహ్యత కనబర్చారు. సహాబాలు, ఈ విషయమై దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంని ప్రశ్నించారు. ఈ కారణంగా ఈ ఆయత్ అవతరించబడింది. దాని ప్రకారం యుద్ధంలో లభించిన స్త్రీలు వారు వివాహితులయినప్పటికీ వారితో సంపర్కం

పెట్టుకోవడం ధర్మసమ్మతమేనని తెలుస్తోంది. అయితే అప్పటికి వారు గర్భవతులు కారు అని తేలాలి. అంటే ఒక రుతుకాలం గడిచిన తర్వాత ఇలా చేయవచ్చు. లేదా గర్భవతులు అయినట్లయితే ప్రసవించిన తరువాత వారితో శారీరక సంబంధం పెట్టుకోవచ్చు.

బానిస స్త్రీ సమస్య : దివ్య ఖుర్ఆన్ అవతరణా కాలంలో బానిసలు, బానిస స్త్రీల సమస్య సర్వసాధారణంగా ఉండేది. వారి విషయంలో యుక్తిగా వ్యవహరించి బానిసలూ, బానిస స్త్రీలకు వీలయినంత ఎక్కువ సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది. తద్వారా బానిస వ్యవస్థకు ముకుతాడు బిగించాలని ఇలా చేసింది.

దీనికి రెండు మార్గాలు ఉన్నాయి. (1) కొన్ని కుటుంబాలలో శతాబ్దాలుగా పురుషులు, స్త్రీలు అమ్ముడుబోయేవారు. ఇలా కొనుక్కోబడినవారు బానిసలు, బానిస స్త్రీలుగా భావించబడేవారు. యజమానికి వారితో అన్ని రకాల లబ్ధిపొందే హక్కు ఉండేది. (2) రెండో మార్గం యుద్ధ ఖైదీల విషయం. తిరస్కారుల స్త్రీలను ముస్లింలు పంచుకోవడం జరిగేది. అటువంటి స్త్రీలు తమను కొనుక్కున్న వారికి బానిసలుగా ఉండేవారు. ఆ కాలంలో ఖైదీల కోసం అంతర్జాతీయ చట్టం అంటూ ఏదీ ఉండేది కాదు. అందుచేత ఆ కాలాన్ని బట్టి ఖైదీల కోసం ఇది ఉత్తమ పరిష్కారంగా ఉండేది. వారిని గనక సమాజంలో విచ్చలవిడిగా తిరగనిస్తే సమాజంలో వారి వల్ల చెడుగు వ్యాపించవచ్చు. వివరంగా తెలుసుకోవాలనుకుంటే (కితాబు రిఖ్ ఫిల్ ఇస్లాం) చూడగలరు. మొత్తం మీద వివాహిత ముస్లిం స్త్రీలు హరామ్ అయినట్లుగా తిరస్కారుల స్త్రీలు కూడా హరామ్‌యే. అయితే వారు ముస్లింల అధీనంలోకి వచ్చేస్తే పర్వాలేదు. అటువంటప్పుడు ప్రసవం లేదా రుతుస్రావం తర్వాత హలాల్ (ధర్మసమ్మతం) కాగలరు. (తఫ్సీర్, అహ్సనుల్ బయాన్, 5వ భాగం సూరతున్నిసా)

ఫఅతూహున్న ఉజూరహున్న – అల్లాహ్‌చే హరామ్ చేయబడిన స్త్రీలను తప్ప ఒక ముస్లిం, షరీఅత్‌పరంగా కల దాంపత్య షరతులను దృష్టిలో ఉంచుకొని ఒకేసారి ఒకటి నుండి నాలుగు వరకు వివాహాలు చేసుకోవచ్చు. బానిస స్త్రీలను ఎందరినయినా కలిగి ఉండవచ్చు. కాని షరతు ఏమంటే, ఆ భార్యకు నిర్ణీత మహరును చెల్లించాలి. అంగీకారం ద్వారా వివాహం జరగాలి. బహిరంగంగా లేక రహస్యంగా వ్యభిచరించడం ఉద్దేశ్యం కాకూడదు.

వివాహం సందర్భంగా మహరు చెల్లించడాన్ని అల్లాహ్ వాజిబ్(తప్పనిసరి) చేశాడనడానికి ఆయత్‌లోని ఈ భాగం ఆధారం. మహరు చెల్లించకుండా వివాహం షరీఅత్‌లో ధర్మసమ్మతం కాదు.

ఒక మనిషి ఒక స్త్రీని వివాహం చేసుకున్న తర్వాత శారీరక సంబంధం కూడా ఏర్పడితే అతడు మహరు ధనాన్ని పూర్తిగా చెల్లించాలి. ఒకవేళ శారీరక సంబంధం పెట్టుకోకపోయినట్లయితే సగం మహరు చెల్లించాలి. అలాకాక మహరు నిర్ణయించబడినప్పుడు, శారీరక సంబంధం కూడా ఏర్పడక పోయినప్పుడు విడాకులు ఇవ్వడం జరిగితే ఆమెకు కొంత ధనం ఇవ్వబడుతుంది.

వలా జునాహ అలైకుమ్ : మహరు ధనం భార్యకు పూర్తిగా చెల్లించివేసినప్పుడు కొంత భాగాన్ని ఆమె భర్తకు తిరిగి ఇచ్చినట్లయితే లేక ఆలస్యంగా ఇచ్చినా లేక అతనికి దానంగా ఇచ్చివేస్తే అందులో ఎటువంటి అభ్యంతరమూ లేదు. మహరు ధనం ఆమెకు స్వాధీనం అయిన తర్వాత ఆమె దానిని తన కిష్టమయిన వారికి ఇచ్చుకోవచ్చు. (తైసీరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్, సూరతున్నిసా, 5వ భాగం)

ఆయత్ నెం. 25 వివరణ:

ఒకనికి ఎవరయినా విశ్వాసురాలు, శీలవతి స్వేచ్ఛగల స్త్రీని వివాహం చేసుకోగల స్తోమత లేనట్లయితే విశ్వాసురాలయిన బానిస స్త్రీని వివాహం చేసుకోవచ్చు. స్వేచ్ఛగల స్త్రీ కోసం ఖర్చు చేయగల శక్తి లేనప్పుడు మాత్రమే బానిస స్త్రీలను వివాహం చేసుకోగలడు. ఇంకా ఆమె ఒకరి బానిసరాలు అయితే వారి అనుమతి తర్వాత, ఒకవేళ తన బానిసయే అయితే ఆమెకు స్వేచ్ఛ ప్రసాదించిన తర్వాత –

**మహరును సంతోషపూర్వకంగా చెల్లించాలి :**

తర్వాత ఇలా సెలవిచ్చాడు, సంతోషంగా మహరు చెల్లించటం – మనస్ఫూర్తిగా అంటే బానిస స్త్రీలు గనక గౌరవనీయులు కారు అని కాస్త కూడా తగ్గించకండి. ఇందులో "ముహ్‌జహ్" అన్న పదం వాడబడింది. వారు ఉంపుడుగత్తెలు, ప్రతి పురుషునితో వ్యభిచారానికి సిద్ధపడే వేశ్యలు అయివుండకూడదు. తిరిగి సెలవియ్యబడింది : వారికి రహస్యంగా చాటుమాటు మిత్రులూ కాకూడదు. అంటే రహస్యంగా అక్రమ సంబంధాలు కొనసాగించేవారు కాకూడదు.

**వ్యభిచారిణి అయిన బానిస స్త్రీకి శిక్ష :**

తిరిగి సెలవియ్యబడింది : "వివాహం తర్వాత కూడా ఆమె వ్యభిచరిస్తే అటువంటి బానిసరాలికి, స్వేచ్ఛ కలిగిన స్త్రీకి విధించబడే శిక్షలోసగం శిక్ష విధించబడుతుంది. (అల్ ఫజ్‌లుల్ కబీర్, మొదటి భాగం, 231వ పేజి, 5వ భాగం సూరతున్నిసా)

26 – 27 ఆయత్‌ల వివరణ :

మీపై విధించబడిన ఈ ఆదేశాల ఉద్దేశ్యం ఇది:

1. మోక్షం, గౌరవాల మార్గంపై మీకు పూర్వం సజ్జనులు నడచిన బాట మీకు స్పష్టం కావాలి.

2. సామాజికమైన ఆదేశాలలో అణచివేతలు తీవ్ర కట్టుబాట్లు లేకుండా, సౌకర్యాలు, సౌలభ్యం ఉండాలి.

3. మీరు ఇంతకాలంగా లోనై ఉన్న సామాజిక రుగ్మతల పట్ల సిగ్గుపడి పశ్చాత్తాపం చెందాలి.

4. విపరీత ధోరణులకు దూరంగా ఉండాలి. మనోకాంక్షలలో అదుపు తప్పరాదు. (తర్జుమానుల్ ఖుర్ఆన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, పేజి 454, 5వ భాగం, సూరతున్నిసా)

28 – 30 ఆయత్‌ల వివరణ :

స్త్రీ విషయంలో మగవాని బలహీనత తెలుపబడింది. అందుచేత స్త్రీలు కూడా పురుషుల ఈ బలహీనత కారణంగా వారిని అక్రమ సంబంధాలకు ప్రోత్సహించి తమ వలలో వేసుకుంటారు.

ఈ బలహీనత వల్ల పురుషుడు పాపానికి ఒడిగట్టే అవకాశం ఎక్కువగా ఉంది. అందుచేత అల్లాహ్ అతనికి సాధ్యమయినంత వెసులుబాటు కల్పించాడు. వాటిల్లోదే బానిస స్త్రీలతో వివాహానికి అనుమతి కూడా. అధర్మ స్థితిలో మోసం, దగా, మాయోపాయం, కల్తీలతో పాటు జూదం, వడ్డీ వగైరాల వంటి కార్యకలాపాలన్నింటినీ షరీఅత్ వారించింది. అదేవిధంగా నిషేధించబడిన, హరామ్ చేయబడిన వస్తువుల వ్యాపారం కూడా అధర్మం గానే పరిగణనలోకి వస్తుంది.

**వలా తఖ్‌తులూ అన్‌ఫుసకుమ్**

దీని భావం, పెద్ద పాపం (కబీరా గునాహ్) అయిన ఆత్మహత్య కూడా కావచ్చు. పాపానికి ఒడిగట్టడం కూడా వినాశకరమే. ఒక ముస్లింను హత్య చేయడం కూడా. ముస్లింలు ఒకే శరీరం వంటివారు. కాబట్టి అతడ్ని చంపటం అంటే తనను తాను చంపుకోవడమే (అహ్సనుల్ బయాన్)

అంటే మీరు పెద్ద పాపాలకు (కబాయిర్) పాల్పడకుండా ఉంటే మీ సత్కర్మల కారణంగా మీ చిన్న పాపాలను మేము క్షమించివేస్తాం. కొన్ని ఉల్లేఖనాలలో పెద్ద పాపాలను (కబాయిర్‌లను) కూడా పేర్కొనడం జరిగింది. ఉదాహరణకు అల్లాహ్‌కు సాటి కల్పించచడం (షిర్క్) అన్యాయంగా ఒకరిని చంపడం, మత్తుపదార్థాల వినియోగం, మధుపానం, శీలవతులయిన మహిళలపై అభాండాలు వెయ్యడం ఇత్యాదివి. కాని వాటి హద్దు సూచించబడలేదు. అందుచేత హ్రజత్ ఇబ్నె అబ్బాస్ (రజి) సెలవిచ్చారు. (ఏడు నుంచి డెబ్భై వరకూ. ఏడు వందలవరకు కూడా) – రాజీ (రహ్మ).

https://teluguislam.net/quran/

وَلَا تَتَمَنَّوْا مَا فَضَّلَ اللّٰهُ بِهٖ بَعْضَكُمْ عَلٰى
بَعْضٍ ؕ لِلرِّجَالِ نَصِيْبٌ مِّمَّا اكْتَسَبُوْا ؕ
وَلِلنِّسَآءِ نَصِيْبٌ مِّمَّا اكْتَسَبْنَ ؕ وَسْئَلُوا اللّٰهَ
مِنْ فَضْلِهٖ ؕ اِنَّ اللّٰهَ كَانَ بِكُلِّ شَيْءٍ عَلِيْمًا ﴿32﴾

(32) అల్లాహ్ మీలో ఒకరిపై మరొకరికి ఆధిక్యతనిచ్చాడు. దాన్ని కాంక్షించకండి. పురుషులకు వారి సంపాదనను (పుణ్యం) బట్టి వారి భాగం ఉంది, మరియు స్త్రీలకు వారి సంపాదనను బట్టి భాగం ఉంది. అయితే అల్లాహ్‌ను ఆయన అనుగ్రహం కోసం ప్రార్థిస్తూ ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతిదానినీ ఎరిగి ఉన్నాడు.

وَلِكُلٍّ جَعَلْنَا مَوَالِيَ مِمَّا تَرَكَ الْوَالِدٰنِ
وَالْاَقْرَبُوْنَ ؕ وَالَّذِيْنَ عَقَدَتْ اَيْمَانُكُمْ
فَاٰتُوْهُمْ نَصِيْبَهُمْ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلٰى كُلِّ شَيْءٍ
شَهِيْدًا ﴿33﴾ ع 5 8 2

(33) తల్లిదండ్రులుగానీ, సమీప బంధువులుగానీ విడిచి వెళ్ళిన తర్కా (వారసత్వపు ఆస్తి)కి మేము వారసులను నిర్ణయించాము. మీరు ఎవరితోనయినా ఒప్పందం చేసుకుని ఉంటే, వారి భాగాన్ని ఇవ్వండి. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి దాన్ని చూసేవాడూ పర్యవేక్షకుడు కూడా.

اَلرِّجَالُ قَوّٰمُوْنَ عَلَى النِّسَآءِ بِمَا فَضَّلَ اللّٰهُ
بَعْضَهُمْ عَلٰى بَعْضٍ وَّبِمَآ اَنْفَقُوْا مِنْ اَمْوَالِهِمْ ؕ
فَالصّٰلِحٰتُ قٰنِتٰتٌ حٰفِظٰتٌ لِّلْغَيْبِ بِمَا حَفِظَ
اللّٰهُ ؕ وَالّٰتِيْ تَخَافُوْنَ نُشُوْزَهُنَّ فَعِظُوْهُنَّ
وَاهْجُرُوْهُنَّ فِي الْمَضَاجِعِ وَاضْرِبُوْهُنَّ ۚ فَاِنْ
اَطَعْنَكُمْ فَلَا تَبْغُوْا عَلَيْهِنَّ سَبِيْلًا ؕ اِنَّ اللّٰهَ
كَانَ عَلِيًّا كَبِيْرًا ﴿34﴾

(34) పురుషులు స్త్రీల ఉపాధికి బాధ్యులు, కార్యనిర్వహణాధికారులు. కనుక అల్లాహ్ ఒకరిపై మరొకరికి శ్రేష్ఠతనిచ్చి ఉన్నాడు. అంతేకాక వారు (పురుషులు) తమ సొమ్మును కూడా ఖర్చుచేస్తారు. (భర్తల) పరోక్షంలో అల్లాహ్ రక్షణలో (సొమ్ము, శీలం) భద్రపరచుకునేవారే సద్గుణవంతులైన స్త్రీలు. ఇంకా ఎవరయినా తలబిరుసుగా తిరగబడతారన్న సందేహం ఉంటే వారికి నచ్చజెప్పండి. (వినకపోతే) పడకగదుల్లో వారితో వేరుగా ఉండండి. (అయినా వినకపోతే) వారిని కొట్టండి. తిరిగి వారు భయ భక్తులతో ప్రవర్తిస్తే, అనవసరంగా వారిపై దౌర్జన్యం చెలాయించడానికి సాకులు వెదక్కండి. నిస్సందేహంగా అల్లాహ్ ఘనత, వైభవం కలవాడు.

وَاِنْ خِفْتُمْ شِقَاقَ بَيْنِهِمَا فَابْعَثُوْا حَكَمًا مِّنْ
اَهْلِهٖ وَحَكَمًا مِّنْ اَهْلِهَا ۚ اِنْ يُّرِيْدَآ اِصْلَاحًا
يُّوَفِّقِ اللّٰهُ بَيْنَهُمَا ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيْمًا خَبِيْرًا ﴿35﴾

(35) ఇంకా, భార్యాభర్తల మధ్య సంబంధాలు విచ్ఛిన్నం అవుతాయేమోనన్న సందేహం కలిగితే, పురుషుని కుటుంబం నుండి ఒక మధ్యవర్తిని, స్త్రీ కుటుంబం నుండి ఒక మధ్యవర్తిని ఏర్పాటు చేసు కోండి. వారు రాజీపడగోరితే అల్లాహ్ వారి మధ్య అనుకూలత పుట్టిస్తాడు. నిస్సందేహంగా అల్లాహ్ సమస్తము ఎరిగినవాడు. కనిపెట్టి ఉండేవాడు.

وَاعۡبُدُوا اللّٰهَ وَلَا تُشۡرِكُوۡا بِهٖ شَيۡـئًا وَّبِالۡوَالِدَيۡنِ
اِحۡسَانًا وَّبِذِى الۡقُرۡبٰى وَالۡيَتٰمٰى وَالۡمَسٰكِيۡنِ
وَالۡجَارِ ذِى الۡقُرۡبٰى وَالۡجَارِ الۡجُـنُبِ وَالصَّاحِبِ
بِالۡجَـنۡۢبِ وَابۡنِ السَّبِيۡلِ ۙ وَمَا مَلَـكَتۡ
اَيۡمَانُكُمۡ‌ ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ مَنۡ كَانَ مُخۡتَالًا
فَخُوۡرَا ۙ ﴿36﴾

الَّذِيۡنَ يَبۡخَلُوۡنَ وَيَاۡمُرُوۡنَ النَّاسَ بِالۡبُخۡلِ
وَيَكۡتُمُوۡنَ مَاۤ اٰتٰٮهُمُ اللّٰهُ مِنۡ فَضۡلِهٖ‌ ؕ وَاَعۡتَدۡنَا
لِلۡكٰفِرِيۡنَ عَذَابًا مُّهِيۡنًا ۚ ﴿37﴾

وَالَّذِيۡنَ يُنۡفِقُوۡنَ اَمۡوَالَهُمۡ رِئَآءَ النَّاسِ وَلَا
يُؤۡمِنُوۡنَ بِاللّٰهِ وَلَا بِالۡيَوۡمِ الۡاٰخِرِ‌ ؕ وَمَنۡ يَّكُنِ
الشَّيۡطٰنُ لَهٗ قَرِيۡنًا فَسَآءَ قَرِيۡنًا ﴿38﴾

وَمَاذَا عَلَيۡهِمۡ لَوۡ اٰمَنُوۡا بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ
وَاَنۡفَقُوۡا مِمَّا رَزَقَهُمُ اللّٰهُ‌ ؕ وَكَانَ اللّٰهُ بِهِمۡ
عَلِيۡمًا ﴿39﴾

(36) మరియు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయనకు ఎవరినీ సాటి కల్పించకండి. తల్లిదండ్రుల ఎడల సద్వ్యవహారణ చేయండి. ఇంకా సమీప బంధువులు, అనాథలు, నిరాధారులు, బంధువులు, ఆత్మీయులైన పొరుగువారు ఇంకా పరిచయంలేని పొరుగువారు, తోటివారు, ప్రయాణీకులు – వీరందరితో సద్వ్యవహారణ చేయండి. ఇంకా మీ అధీనంలో ఉన్న బానిసలూ, బానిస స్త్రీల పట్ల కూడా, నిస్సందేహంగా అల్లాహ్ పొగరుబోతులను, అహంభావం కలవారినీ ఇష్టపడడు. (37) వారు పిసినారితనం వహించేవారూ, ఇతరులకు కూడా పిసినారితనాన్ని ప్రోత్సహించేవారు ఇంకా అల్లాహ్ తన కారుణ్యంతో ఇచ్చిన దానిని వెల్లడించనివారు, ఇటువంటి తిరస్కారుల కోసం మేము అవమానభరిత శిక్షను సిద్ధంగా ఉంచాము. (38) వారు తమ సొమ్మును ఇతరులకు చాటుకోవడానికి మాత్రం ఖర్చులు చేస్తారు. వారు అల్లాహ్‌నుగానీ, అంతిమదినాన్ని గానీ విశ్వసించరు. (ఈ గుణాలు కలవారు) ఎవరికయితే షైతాను మిత్రుడు అయిపోతాడో, వాడు పరమ చెడ్డమిత్రుడు. (39) అల్లాహ్‌ను అంతిమ దినాన్ని విశ్వసించి, అల్లాహ్ వారికి ప్రసాదించిన సొమ్ము నుండి ఖర్చుచేస్తే, వారికి కలిగే నష్టమేమిటీ? అల్లాహ్ వారిని బాగా ఎరిగివున్నాడు.

اِنَّ اللّٰهَ لَا يَظۡلِمُ مِثۡقَالَ ذَرَّةٍ‌ ۚ وَاِنۡ تَكُ حَسَنَةً
يُّضٰعِفۡهَا وَيُؤۡتِ مِنۡ لَّدُنۡهُ اَجۡرًا عَظِيۡمًا ﴿40﴾

فَكَيۡفَ اِذَا جِئۡنَا مِنۡ كُلِّ اُمَّةٍۢ بِشَهِيۡدٍ وَّجِئۡنَا
بِكَ عَلٰى هٰٓؤُلَۤاءِ شَهِيۡدًا ؕ ﴿41﴾

(40) అల్లాహ్ ఎవరికీ అన్యాయం చెయ్యడు. ఎవరయినా ఏదయినా సత్కార్యం చేసినట్లయితే అల్లాహ్ దానిని రెట్టింపు చేసివేస్తాడు. తన వద్ద నుండి గొప్ప ప్రతిఫలాన్ని అనుగ్రహిస్తాడు. (41) మేము ప్రతి ఉమ్మత్ (అనుచర సమాజం) నుండి ఒక సాక్షిని తెచ్చి ఆ తర్వాత (ఓ ప్రవక్తా!) మిమ్మల్ని సాక్షిగా చేసినప్పుడు వారి పరిస్థితి ఏమి కానుంది?

يَوۡمَئِذٍ يَّوَدُّ الَّذِيۡنَ كَفَرُوۡا وَعَصَوُا الرَّسُوۡلَ لَوۡ
تُسَوّٰى بِهِمُ الۡاَرۡضُؕ وَلَا يَكۡتُمُوۡنَ اللّٰهَ
حَدِيۡثًا ﴿42﴾ ع 6 9 3

(42) ఆ రోజు తిరస్కారానికి పాల్పడినవారు, ప్రవక్తకు అవిధేయత చూపినవారు, భూమి బ్రద్దలయితే బాగుండు, తాము అందులో కప్పబడిపోతే బాగుండునని కోరుకుంటారు. వారు అల్లాహ్ నుండి ఏ విషయాన్నీ దాచలేరు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا لَا تَقۡرَبُوا الصَّلٰوةَ وَاَنۡتُمۡ
سُكٰرٰى حَتّٰى تَعۡلَمُوۡا مَا تَقُوۡلُوۡنَ وَلَا جُنُبًا اِلَّا
عَابِرِىۡ سَبِيۡلٍ حَتّٰى تَغۡتَسِلُوۡا ؕ وَاِنۡ كُنۡتُمۡ
مَّرۡضٰۤى اَوۡ عَلٰى سَفَرٍ اَوۡ جَآءَ اَحَدٌ مِّنۡكُمۡ مِّنَ
الۡغَآئِطِ اَوۡ لٰمَسۡتُمُ النِّسَآءَ فَلَمۡ تَجِدُوۡا مَآءً
فَتَيَمَّمُوۡا صَعِيۡدًا طَيِّبًا فَامۡسَحُوۡا بِوُجُوۡهِكُمۡ
وَاَيۡدِيۡكُمۡ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَفُوًّا غَفُوۡرًا ﴿43﴾

(43) విశ్వాసులారా! మత్తులో ఉన్న స్థితిలో నమాజ్ దరిదాపులకు కూడా పోకండి. మీరు నమాజ్‌లో ఏమి పలుకుతున్నారో మీకు తెలిసినపుడే (నమాజ్ చేయాలి). లైంగిక అశుద్ధావస్థలో కూడా స్నానం చెయ్యనిదే నమాజ్ దరిదాపులకు పోకండి – మీరు గనక ప్రయాణంలో ఉంటే తప్ప. ఇంకా మీరు రోగంతో వున్నా లేక ప్రయాణస్థితిలో ఉన్నా లేక మీలో ఎవరయినా మలమూత్ర విసర్జన చేసివస్తే లేక మీరు మీ భార్యలను తాకితే, నీరు దొరకని పక్షంలో శుద్ధమయిన మట్టితో మీ ముఖాన్ని, చేతులనూ మసహ్ చేయండి (రుద్దుకోండి) (మరియు నమాజ్ చేసుకోండి). నిస్సందేహంగా అల్లాహ్ మృదువుగా వ్యవహరించేవాడూ, క్షమించేవాడూను.

32 – 43 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల సంబంధం :

మునుపటి ఆయత్‌లలో ముహర్రమాత్ (హరామ్ చేయబడిన స్త్రీల) గురించి వివరించబడింది. అంటే అటువంటి వారిని వివాహం చేసుకోవడం హరామ్ అనేది చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఇంటి పెద్ద, ఇంటికి నాయకుడు భర్త అనీ, భార్య శ్రేయస్సు కుటుంబ శ్రేయస్సు స్త్రీ పురుషునికి లోబడి ఉండటంలోనే ఉందనీ, అదేవిధంగా ఇంటికి ఒక పెద్ద ఉంటాడనీ వివరించబడుతోంది.

దేశాధినేతను వ్యతిరేకించినవాడు నష్టపోతాడు. దేశనాయకుడు శక్తిశాలి అయి ఉంటాడు. అతడ్ని వ్యతిరేకించేవాడు, బలహీనుడయి పోతాడు. అదేవిధంగా ఇంటికి పెద్ద భర్త. అతను బలవంతుడు కూడా. కనుక భార్య అతడ్ని ఎదిరించకూడదు.

అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) స్త్రీ, పురుషులకు హక్కులనిచ్చారు. భర్తహక్కులు భార్యపై ఉన్నట్లే భార్య హక్కులూ భర్తపై ఉన్నాయి. ఉత్తమ భర్త విషయమై దైవప్రవక్త (స) సెలవిచ్చారు :

“మంచి గుణగణాలున్న వాడే అందరికన్నా పరిపూర్ణ విశ్వాసి, భార్యలతో మంచిగా మెలిగేవాడే మీలో ఉత్తముడు.” ఇదేవిధంగా ఉత్తమురాలయిన భార్య విషయంలో దైవప్రవక్త (స) సెలవిచ్చారు :

https://teluguislam.net/quran/

హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు : "ఉత్తమురాలయిన భార్య ఎవరు? అని దైవప్రవక్త (స)ను అడిగినప్పుడు ఆయన (స) ఇలా జవాబిచ్చారు, "భర్త ఆమెను చూసినప్పుడు ఆమె అతడ్ని సంతోషపర్చాలి. అతడు ఆజ్ఞాపించినపుడు అతని మాట వినాలి. అతడి సొమ్ము, తన శీలం, మానమర్యాదల విషయంలో భర్తకు కోపం వచ్చేలా ప్రవర్తించకూడదు." (నసాయి – హ.నెం.3179)

**స్త్రీల పట్ల మన వ్యవహరణ ఎలా ఉండాలి?**

ఆయత్ నెం.34 వివరణ :

ఈ ఆయత్ అవతరణ విషయంలో ఇలా చెప్పబడింది : ఒక అన్సారీ సహాబీ ఒక స్త్రీని వెంటబెట్టుకుని దైవప్రవక్త (స) దగ్గరకు వచ్చారు. ఆ స్త్రీ దైవప్రవక్త (స)తో ఇలా చెప్పింది, "దైవప్రవక్తా! నా భర్త ఫలానా వాని కుమారుడు ఫలానా అన్సారీ, అతడు నన్ను కొట్టాడు. నా ముఖాన్ని గాయపర్చాడు." అందుకు దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "అతనికి ఆ హక్కు లేదు." అప్పుడు అల్లాహ్ ఈ ఆయత్‌ను అవతరింపజేశాడు, దైవప్రవక్త (స) ఇలా అన్నారు, "నేను ఒకలా అనుకున్నాను. అల్లాహ్ మరొకటి కోరాడు." దీనిని ఇబ్నె జరీర్ ఉల్లేఖించారు.

ఈ ఆయత్ భావం ఇది : అల్లాహ్, భర్తను, భార్యకు అధికారిగా, పర్యవేక్షకుడు మరియు నాయకునిగా చేశాడు. ఎందుకంటే పురుషుడు స్త్రీకన్నా బుద్ధి, జ్ఞానంలో అధికుడు. అతని దృష్టి దూరాలోచనగలదయి ఉంటుంది. జాతి, దేశాల నాయకత్వం, జిహాద్, అజాన్, ఖుత్బా, సాక్ష్యం, నికాహ్ సందర్భంగా పెళ్ళి పెద్ద కావడం, విడాకుల వ్యవహారం ఆగిపోయి, భార్యను తిరిగి పొందడం, బహుభార్యత్వం, తండ్రి తరపున వారసత్వంలో రెండింతల భాగం పొందడం ఇంకా ఇటువంటి ఎన్నో గుణాలు పురుషునికి ప్రత్యేకం. అంతేకాక అతడు నికాహ్ సందర్భంగా మహరు చెల్లిస్తాడు. వివాహం తర్వాత దాంపత్య జీవితంలోని ఖర్చులన్నింటినీ భరాయిస్తాడు. ఆమెకు రక్షణగా ఉంచాడు. స్త్రీ, అతని ఆశ్రయంలో ప్రశాంతంగా, హాయిగా జీవితం గడుపగలదు. పురుషునిలో ఈ సుగుణాలు, యోగ్యతలు కోరేది, దాంపత్య జీవితంలో నాయకత్వం పురుషుని చేతిలో ఉండాలన్నదే. భర్త తన భార్యకు శిక్షణా సంస్కరణల కోసం ప్రయత్నం చేస్తూ ఉండాలి. అవసరం అయినప్పుడు సంస్కరణ కోసం చిరు దెబ్బలు కూడా కొట్టవచ్చు. కాని భార్య మంచిది, సద్గుణవతి అయినప్పుడు, భర్త ఆమెను ఆదరించాలని, ఆమె యెడల మంచిగా వ్యవహరించాలని ఇస్లాం కోరుతోంది.

ఇటువైపుగా సూచిస్తూ అల్లాహ్ సద్గుణవతులయిన భార్యలను ఇక్కడ ప్రశంసించాడు. సద్గుణవంతులైన భార్యలు అల్లాహ్‌కు మరియు వారి భర్తలకు విధేయులయి ఉంటారు. భర్త పరోక్షంలో అల్లాహ్ సహాయంతో భర్త గౌరవాన్నీ అతని సంపదనూ సంరక్షిస్తారు. (కనుక ఇటువంటి భార్యలతో మంచిగా వ్యవహరించాలి).

దీని తర్వాత ఇలా సూచించాడు – భార్య గనక అవిధేయత చూపితే, భర్తతో సక్రమంగా వ్యవహరించకపోతే భర్త ఆమెకు తన హక్కుల్ని గుర్తు చేయాలి. అల్లాహ్ ఆగ్రహం, ఆయన శిక్ష గురించి హెచ్చరించాలి. ఇంకా ఆమెకు తెలియచేయాలి. "నేను ఎవరయినా మనిషికి సజ్దా చేయమని ఆజ్ఞాపించేవాడినయితే భర్తకు సజ్దా చేయమని భార్యకు చెప్పి ఉండేవాడిని అని దైవప్రవక్త (స) సెలవిచ్చారని ఆమెకు తెలపాలి." (సహీహ్ ఇబ్నె మాజా – హ.నెం.1853) దెబ్బల గురించి విడాకుల గురించి కూడా సూచించాలి. ఆమె మంచిగా మారితే ఈ హితబోధ సరిపోతుంది. లేకుంటే ఒకే ప్రక్కపై పడుకున్నప్పటికీ ఆమెతో మాట్లాడటం, సంభోగం మానివేయాలి. ఓపిక పట్టాలి. చివరకు ఆమె అవిధేయతకు దూరం కావాలి. అయితే ఈ వ్యవహరణ ఒక నెల కంటే ఎక్కువ కాలం కాకూడదు, దైవప్రవక్త (స), హజ్రత్ హఫ్సా (రజి)తో వ్యవహరించినట్లుగా వ్యవహరించాలి. ఆమె దైవప్రవక్త (స)కు చెందిన ఒక రహస్యాన్ని హజ్రత్ ఆయిషా (రజి)కు చెప్పేశారు. ఈ వ్యవహరణ "ఈలా" వలె నాలుగు నెలల కాలంలో జరగకూడదు. ఈ ఉపాయం గనక ఫలించకపోతే ఆమెను తేలిగ్గా కొట్టాలి. కాని ఈ కొట్టడం అనేది ఆమె శరీరంలో ఏదైనా భాగం విరిగిపోవడం, ఏదయినా అవయవం వికృతం అయ్యేలా కాదు.

హజ్జతుల్ విదా సందర్భంగా దైవప్రవక్త (సల్లం) స్త్రీల గురించి ఇలా చెప్పారని సహీహ్ ముస్లిం గ్రంథంలో ఉంది – "వారి విషయంలో అల్లాహ్‌కు భయపడండి. వారు మీ దగ్గర ఖైదీల మాదిరిగా ఉన్నారు. కనుక మీ మానమర్యాదలతో ఎవరినీ ఆడుకోనివ్వరాదు. అది వారిపై మీకు గల హక్కు. అలా వారు గనక చేస్తే వారిని కొట్టండి. కాని గాయం అయ్యేలా కొట్టకూడదు." ఈ పద్ధతుల్ని ఒక దాని తర్వాత ఒకటిగా ప్రయోగించిన తర్వాత స్త్రీ, పురుషుని దారిలోకి వస్తే, భర్త ఆమెను బాధించడానికి సాకులు వెదక్కూడదు. తనకు బలం ఉందిగదా అని అనవసరంగా ఆమెను కొట్టకూడదు. లేక ఆమెతో సంబంధం తెంచుకోకూడదు. అల్లాహ్ తన కంటే పెద్దవాడనీ, ఆయన మరింత బలవంతుడనే విషయం అతని మస్తిష్కంలో గూడుకట్టుకొని ఉండాలి.

**తౌహీద్ (దైవ ఏకత్వం) వైపు మరలడం, షిర్క్ (బహుదైవారాధన) పట్ల ఏవగింపు :**

35 – 36 ఆయత్‌ల వివరణ :

ఈ ఆయత్‌లలో ఆరాధనకు సంబంధించిన ఆజ్ఞ ఉంది. షిర్క్ పట్ల విమర్శ ఉంది. పుట్టించేవాడు అల్లాహ్‌యే గనక అల్లాహ్‌నే ఆరాధించండి. ఉపాధి ప్రదాత ఆయనే. గౌరవ మర్యాదలు ప్రసాదించేవాడు ఆయనే. అన్ని పరిస్థితులలోనూ మానవులపై దయాదాక్షిణ్యాలు చూపేది కూడా ఆయనే. ఆయన ఏకత్వాన్ని అంగీకరించడం ఆయన్నే ఆరాధించడం, ఆయన ప్రాణుల్లో నుండి ఎవరినీ ఆయన ఆరాధనలో భాగస్వామిగా చేయకపోవడం ప్రజల బాధ్యత.

దైవప్రవక్త (స) ముఆజ్ బిన్ జబల్ (రజి)తో పలికారు : "అల్లాహ్‌కు దాసులపై గల హక్కు ఏమిటో తెలుసా?" అల్లాహ్, ఆయన ప్రవక్త (స) బాగా ఎరుగుదురు అని ముఆజ్ (రజి) జవాబిచ్చారు. అప్పుడు ఆయన (స) చెప్పారు : "దాసులు ఆయన్నే ఆరాధించడం, ఆయనకు సాటిగా ఎవరినీ కల్పించకపోవడం అల్లాహ్‌కు వారిపై గల హక్కు." తర్వాత సెలవిచ్చారు, "దాసులకు అల్లాహ్‌పై గల హక్కు ఏమిటో తెలుసా? దాసులు ఆయన్నే ఆరాధించి షిర్క్ పట్ల విముఖులు అయినట్లయితే, అల్లాహ్ వారిని శిక్షించకపోవడం దాసులకు అల్లాహ్‌పై గల హక్కు." (సహీహ్ బుఖారీ – హ.నెం. 2644)

**తల్లిదండ్రుల పట్ల సత్ప్రవర్తన :**

తర్వాత, తల్లిదండ్రుల పట్ల సత్ప్రవర్తన గురించి అల్లాహ్ సెలవిచ్చాడు, తల్లిదండ్రుల కారణంగానే సంతానం ఉనికిలో వచ్చేలా చేశాడు. ఖుర్ఆన్‌లో పలుచోట్ల అల్లాహ్ ఆరాధనతో పాటు తల్లిదండ్రుల పట్ల సత్ప్రవర్తన గురించి కూడా వివరించబడింది. ఉదాహరణకు (1) "నాకు కృతజ్ఞత చూపండి, మరియు తల్లిదండ్రులకు కూడా. (2) ఆయన్ను తప్ప ఇతరుల్ని ఆరాధించకూడదని, తల్లిదండ్రులతో మంచిగా ప్రవర్తించాలని అల్లాహ్ నిర్ణయించాడు."

**ఆప్తులతో సత్ప్రవర్తన :**

తల్లిదండ్రుల పట్ల సత్‌వ్యవహారణతో పాటు ఆప్తుల పట్ల కూడా సద్వ్యవహరణ చేయాలని ఆజ్ఞాపించాడు. హదీసులో వివరించబడింది : నిరుపేదలకు దానం చేస్తే పుణ్యం బంధువులకు దానం చేస్తే వచ్చే పుణ్యం రెట్టింపు ఉంటుంది. దానమూ అవుతుంది. బంధువుల పట్ల సద్ వ్యవహరణా అవుతుంది. (ఇబ్నుమాజా – హ.నెం. 1844)

**అనాథల పట్ల సద్ వ్యవహరణ :**

తర్వాత అనాథల పట్ల సద్వ్యవహరణ గురించి చెప్పబడింది. వారి బాగోగులు చూసేవారు. వారి కోసం ఖర్చు చేసేవారు ఎవరూ ఉండరు. కనుక వారితో సద్ వ్యవహరణ చేయమని, వారి తలపై ప్రేమతో నిమురమని చెప్పటం జరిగింది.

**దిక్కులేని వారి పట్ల సద్ వ్యవహరణ :**

మిస్కీన్ అంటే తమ సుఖదుఃఖాలను పట్టించుకునేవారు ఎవరూ లేనివారు, తమ అవసరాలకు ఇతరులపై ఆధారపడ్డవారు. ఇటువంటి అవసరార్థులకు వారి అవసరాలను తీర్చుకోవడానికి వారికి సహాయం చెయ్యమని

ఆజ్ఞాపిస్తున్నాడు. ఫకీర్లు, మిస్కీన్‌ల గురించిన పూర్తి వివరణ ఇన్షాఅల్లాహ్ తౌబా సూరాలో రానున్నది.

బంధువులైన పొరుగువారు :

బంధువులయిన పొరుగువారు, పొరుగున ఉన్నవారు, అపరిచితులయిన పొరుగువారు, బంధుత్వం లేని పొరుగువారు. ఇంకా ప్రయాణంలో తోటి ప్రయాణీకులు కూడా ఈ కోవకే చెందుతారు. పొరుగువారితో సద్వ్యవహారణ విషయంలో దైవప్రవక్త (స) ఆదేశం ఉండనే ఉంది.

సకల లోకాల కారుణ్యమూర్తి సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు : "నాకు జిబ్రీల్ (అ) పొరుగువారి గురించి తప్పక వసియ్యత్ చేస్తూ ఉండేవారు. అది విన్న నాకు పొరుగువారిని వారసులుగా కూడా ఎక్కడ చేసివేస్తారో అనిపించింది." (సహీహ్ బుఖారీ – హ.నెం.5555)

తన సహవాసి కోసం ఉత్తమ సహవాసి అయినవాడే అల్లాహ్ దృష్టిలో ఉత్తమ సహవాసి, తన పొరుగువానికి ఉత్తముడయిన పొరుగువాడే ఉత్తమ పొరుగువాడు. (తిర్మిజి – హ.నెం.1944)

హజ్రత్ ఆయిషా సిద్దీఖా (రజి) కారుణ్యమూర్తి (స)ను అడిగారు, "నాకు ఇద్దరు పొరుగువారున్నారు. వారిలో కానుక ఎవరికి పంపమంటారు?" అని.

"ఎవరి గుమ్మం అయితే నీ ఇంటికి దగ్గరగా ఉందో వారికి పంపు" అని చెప్పారు. (బుఖారీ – హ.నెం.2099)

అల్లాహ్ అహంభావిని ఇష్టపడడు:

అహంభావిని, ప్రగల్భాలు పలికేవాడిని అల్లాహ్ ఇష్టపడడు. అహంభావి అంటే తనను గొప్పవానిగా ఇతరుల్ని హీనుల్నిగా భావించేవాడు. ప్రజల దృష్టిలో చెడ్డవాడు అల్లాహ్ దృష్టిలో నీచుడు, అల్పుడు, హీనుడు అయినవాడు. (ఫజ్లుల్ కబీర్ 5వ భాగం, సూరయెనిసా)

37వ ఆయత్ వివరణ :

పిసినారితనం (అంటే దైవమార్గంలో ఖర్చుచేయకపోవడం). ఒకవేళ ఖర్చుచేసినా గొప్ప కోసం ప్రదర్శనాబుద్ధితో చేయడం, రెండూ కూడా అల్లాహ్‌కు అత్యంత అయిష్టకరం. ఇక్కడ దివ్యఖుర్ఆన్‌లో ఈ రెండు విషయాల్ని అవిశ్వాసుల పోకడగా, అల్లాహ్‌ను అంతిమదినాన్ని విశ్వసించని వారి మార్గంగాను, వారు షైతాను మిత్రులుగానూ పేర్కొనడం జరిగింది. వారిని విమర్శించడానికి ఇది చాలు.

41వ ఆయత్ :

ప్రతి ఉమ్మత్ (అనుచర సమాజం)లోని ప్రవక్త దైవసమక్షంలో సాక్ష్యమిస్తాడు. ఓ ప్రభూ! నేను నీ సందేశాన్ని నా జాతి ప్రజలకు అందజేశాను. ఇక వారు ఒప్పుకోకపోతే ఇందులో నా తప్పేముంది? తర్వాత దైవప్రవక్త (స), "ఓ ప్రభూ! వీరంతా (ప్రవక్తలు) సత్యవంతులే" అని సాక్ష్యమిస్తారు.

ఆయన (స) ఆయనపై అవతరించబడిన ఖుర్ఆన్ కారణంగా ఈ సాక్ష్యం ఇస్తారు. అందులో పూర్వపు ప్రవక్తలు వారి జాతి ప్రజల వృత్తాంతం కూడా అవసరం అయినంత మేరకు వివరించబడింది. అది చాలా సంక్లిష్టమైన స్థితి. దాన్ని గురించి ఊహిస్తేనే కంపింపచేసే విషయం హదీసులో పేర్కొనబడింది :

ఒకసారి దైవప్రవక్త (స), హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ (రజి)ను ఖుర్ఆన్ వినిపించమని కోరారు. ఆయన వినిపిస్తూ ఈ ఆయత్ దగ్గరకు వచ్చేసరికి ఆయన (స) సెలవిచ్చారు, "ఆపు, ఇక చాలు" – హజ్రత్ ఇబ్నె మసూద్ చెబుతున్నారు : "ఆయన (స) రెండు కళ్ళ నుండీ కన్నీరు జాలువారడం నేను చూశాను" (సహీహ్ బుఖారీ, ఫజాయిలె ఖుర్ఆన్ – హ.నెం.4662)

**42 - యౌమఇజిన్ య్యవద్దుల్లజీన కఫరూ**

ఈ ఆయత్‌లో పరలోకంలో కాఫిర్ల దుస్థితి ప్రస్తావించబడింది. "అమ్మో! మేము భూమికి అతుకుగా అయిపోతే బాగుండేది. భూమి బ్రద్దలయితే బాగుండేది. మేము అందులో కూరుకొని మట్టి అయిపోయేవాళ్ళం. ఇప్పుడు మాకు ఎదురయిన విచారణ, శిక్ష, లెక్కల నుండి విముక్తి పొందేవాళ్ళం కదా" అని వారు కోరుకుంటారు.

హషర్ మైదానంలో జంతువులు ఒక దానిపై మరొకటి చేసుకున్న జులుంకు ప్రతీకారం తీర్చుకున్న తర్వాత మట్టిలో కలిసిపోవడాన్ని చూసిన తిరస్కారులు తాముకూడా మట్టి అయిపోతే బాగుండేది అని కోరుకుంటారు. సూరయె నబాలో సెలవియ్యబడింది. ఆ రోజు తిరస్కారులు అంటారు, "అయ్యో! మేము మట్టి అయిపోయినా బాగుండేదే" అని.

చివరలో చెప్పబడింది. తిరస్కారులు తమ విశ్వాసాలు, కర్మల గురించి ఏమీ దాచలేకపోతారు. వారి కాళ్ళూ చేతులూ అంగీకరిస్తాయి. ప్రవక్తలు సాక్ష్యమిస్తారు. కర్మల పత్రాలలోనూ సమస్తం లిఖించబడి ఉంటుంది.

హ్రజత్ ఇబ్నె అబ్బాస్ (రజి)ను అడగబడింది. దివ్య ఖుర్ఆన్‌లో ఒకచోట తిరస్కారులు ఏమీ దాచలేరు అని ఉంది. మరోచోట ఇలా ఉంది – వారు ఒట్టువేసి మరీ చెబుతారు, "మేము దైవానికి సాటి కల్పించలేదు" ప్రత్యక్షంగా రెండు ఆయత్‌లలోనూ వైరుధ్యం ఉంది. అన్నప్పుడు ఆయన సెలవిచ్చారు – "మొదట్లో తిరస్కారులు, ముస్లింలు తప్ప ఇతరులు ఎవ్వరూ స్వర్గంలో పోవటమే లేదన్న విషయం గమనించారు. కాబట్టి వారు తమ షిర్క్ మరియు దుష్కర్మల్ని తిరస్కరించినట్లయితే ఆ విధంగా తమకు విముక్తి కలగవచ్చుని భావిస్తారు. కాని ఇలా తిరస్కరించిన తర్వాత స్వయంగా వారి శరీర భాగాలే వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి. వారు దాచి పెట్టాలనుకున్న విషయంలో పూర్తిగా విఫలురు అయిపోతారు. అప్పుడు అందరూ అంగీకరిస్తారు. కనుకనే ఏమీ దాచలేరు అని చెప్పబడింది."

43వ ఆయత్ :

ఆయత్ అవతరణా కాలం : తిర్మిజీలో హ్రజత్ అలీ (రజి) గారి ఈ సంఘటన ప్రస్తావించబడింది. సారాయి నిషేధించబడటానికి పూర్వం ఒకసారి హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి), కొందరు సహబా (రజి)లకు విందుకు ఆహ్వానించారు. అందులో మద్యపానానికి కూడా ఏర్పాట్లు జరిగాయి. వీరందరూ తినీ, త్రాగాక మగ్రిబ్ నమాజ్ వేళ అయింది. హ్రజత్ అలీ (రజి) గారిని ఇమాముగా చేయడం జరిగింది. నమాజ్‌లో ఆయన నిషా కారణంగా ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్ సూరా పఠించడంలో తీవ్రమయిన తప్పు జరిగింది. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. అందులో నిషాలో ఉన్న స్థితిలో నమాజ్ దరిదాపులకు కూడా పోకూడదని మందలించడం జరిగింది. (తిర్మిజీ – హ.నెం. 3026)

**మద్య నిషేధం - దశలవారీగా ఆదేశాలు :**

విశ్వప్రభువు ఇస్లామీ షరీఅత్‌కు ఇచ్చిన ఒక ప్రత్యేకత ఏమంటే షరీఅత్ ఆదేశాలను సులభతరం చేశాడు. ఆ పరంపరలోని ఒక భాగమే మద్య నిషేధానికి సంబంధించిన ఆదేశాలు. మద్య పానం అరబ్బుల పాత అలవాటు. అల్లాహ్ కొందర్ని స్వభావ సిద్ధంగానే ఈ దురలవాటుకు ఎన్నడూ లోను కాని విధంగా తయారు చేసిన కారణంగా అటువంటి వారు తప్ప జాతి యావత్తూ ఈ అలవాటుకు లోనయింది. దైవప్రవక్త (స) కు ప్రవక్త పదవి రాకపూర్వం కూడా ఎన్నడూ మద్యం ముట్టలేదు. ఏదయినా వస్తువు మనిషికి అలవాటు అయిపోతే దాన్ని వదిలించుకోవడం బహు కష్టం అన్న విషయం అందరూ ఎరిగినదే. ప్రత్యేకించి సారాయి, మత్తు పదార్థాల అలవాటు మనిషిని ఎలా వశపరచుకుంటుందంటే దాన్ని వదిలించుకోవడం మనిషికి మరణ సాదృశ్యం.

| | |
|---|---|
| (44) గ్రంథజ్ఞానంలోని కొంతభాగం వారికి ఇవ్వబడితే దానితో వారు అజ్ఞానాన్ని కొను క్కుంటారు. (దాంతోపాటు) మీరు కూడా దారి తప్పాలని కోరుకునే వారిని మీరు గమనించారా? | اَلَمۡ تَرَ اِلَى الَّذِيۡنَ اُوۡتُوۡا نَصِيۡبًا مِّنَ الۡكِتٰبِ يَشۡتَرُوۡنَ الضَّلٰلَةَ وَيُرِيۡدُوۡنَ اَنۡ تَضِلُّوا السَّبِيۡلَ ؕ﴿44﴾ |

అల్లాహ్ దృష్టిలో మద్యపానం, మత్తుపదార్థాలు సేవించడం హరామ్ (నిషిద్ధం). ఇస్లాం స్వీకరించిన తర్వాత ముస్లింలను దాని బారి నుండి కాపాడటం ఆయన ఉద్దేశ్యం, కాని యకాయకిన దాన్ని హరామ్ చేసివేస్తే, ముస్లింలకు దాన్ని పాటించడం కష్టమయిపోతుంది. అందుచేత ఆరంభంలో పాక్షికంగా నిషేధం విధించబడింది. దాని దుష్ప్రభావాన్ని విమర్శిస్తూ మానసికంగా దానిని విడిచిపెట్టేందుకు సంసిద్ధులుగా చేయడం జరిగింది. కనుక ఆరంభంగా ఈ ఆయత్‌లో మత్తులో ఉండగా నమాజ్ దరిదాపులకు పోవద్దని మాత్రం ఆదేశించబడింది.

దాని ప్రభావంగా, నమాజ్ వేళకు నమాజ్ కోసం సంకల్పించుకోవడం ఫరజ్ (విధి). కనుక నమాజ్ వేళల్లో మద్యపానం మానివేయాలి అన్న విషయం వారికి అలవాటయ్యింది. దానివల్ల ముస్లిములు ఇది మనిషిని నమాజ్ నుండి దూరంచేసే పాడు వస్తువుగా గుర్తించారు. చాలామంది అప్పటికప్పుడు దీన్ని మానుకునే ఏర్పాటు చేసుకున్నారు. మరికొందరు దానిలోని చెడును అనర్థాన్ని గురించి ఆలోచించసాగారు. చివరకు మాయిదా సూరా ఆయత్‌లో మద్యం అపవిత్రమూ, హరామ్ అని స్పష్టంగా ఆదేశించబడింది. శాశ్వతంగా మద్యపానం హరామ్ అయిపోయింది.

సమస్య :

మత్తులో ఉన్నప్పుడు నమాజ్ హరామ్ అయినట్లే కొందరు వ్యాఖ్యాతల దృష్టిలో, మనిషి నిద్ర బాగా వస్తున్న స్థితిలో తన నోటిని అదుపులో ఉంచుకోలేకపోతాడు. కనుక ఆ స్థితిలోనూ నమాజ్ చేయడం సరికాదు.

ఒకవేళ మీలో ఎవరికయినా నమాజ్‌లో కునికిపాట్లు వస్తే, అతడు కొంచెం సేపు నిదురపోవాలి. నిద్ర ప్రభావం తొలగిపోవాలి. లేకపోతే నిద్రమత్తులో తాను దుఆ ఇస్తగ్ఫార్ చేస్తున్నాడో లేక తనను తాను తిట్టుకుంటున్నాడో గ్రహించలేకపోతాడు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 205 మఆరిఫుల్ ఖుర్ఆన్ 2వ సంపుటి, సూరయె నిసా).

43వ ఆయత్ :

అపవిత్ర స్థితిలో అంటే, భార్యతో సంభోగించినప్పుడు, వీర్య స్ఖలనం అయినపుడు, ముట్టు (రుతుస్రావం) అయినప్పుడు, మైల వెడలినప్పుడు వగైరా – నీరు ఉపయోగించడం హానికరం అయిన రోగి, ప్రయాణంలో ఉన్నప్పుడు, లేక మరే కారణం వల్లనైనా నీరు దొరకని పక్షంలో తయమ్ముమ్ చేసుకోవచ్చు. పైన తెలిపిన పరిస్థితులలో తయమ్ముమ్ వుజూ, గుసుల్ (స్నానం) రెండింటికీ ప్రత్యామ్నాయం అవుతుంది).

హజ్రత్ అమ్మార్ (రజి) బిన్ యాసిర్ తెలియజేస్తున్నారు : “ఒకసారి దైవప్రవక్త (స) నన్ను ఒక ఉద్యమ కార్యంపై పంపారు. ఈ లోపు నేను అపవిత్ర స్థితికి గురయ్యాను. నాకు నీరు దొరకలేదు. నేను మట్టిలో జంతువు పొర్లాడినట్లు పొరలాను. దైవప్రవక్త (స) ఎదుట దీని గురించి ప్రస్తావించగా, నీవలా చేయడం సరిపోతుంది అని సెలవిచ్చారు.

తర్వాత దైవప్రవక్త (స) తన రెండు అరచేతుల్ని ఒకసారి మట్టిపై తట్టారు. చేతుల్ని నోటి దగ్గరగా తెచ్చి వాటిపై ఊదారు. (అదనపు మట్టిని ఎగురగొట్టారు). తర్వాత ఆయన(స) ఎడమ అరచేయితో కుడి చేతి వెనుక భాగాన్ని, కుడి అరచేతిలో ఎడమ చేయి వెనుక భాగాన్ని మసహ్ చేశారు (రుద్దారు). తిరిగి రెండు చేతులతో తమ ముఖాన్ని మసహ్ చేశారు. (బుఖారీ – హ.నెం.326) (తైసీరుల్ ఖుర్ఆన్, హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ)

https://teluguislam.net/quran/

(45) అల్లాహ్ మీ విరోధుల్ని బాగా ఎరుగు. ఇంకా మీ సహాయకుడు, సహకారిగా అల్లాహ్‌యే చాలు. (46) యూదులలోని కొందరు గ్రంథంలోని కొన్ని వాక్యాల్ని వాటి సమయం, సందర్భాలను మార్చివేస్తారు. వారు తమ నాలుకను మెలి త్రిప్పి, “సమినా వ అసయ్‌నా” అని, “ఇస్మ గైరముస్ మయిన్” అనీ, “రాఇనా” అనీ పలుకుతారు. అలాకాకుండా “సమినా వ అతానా” అనీ, “ఇస్‌మ”, “ఉన్‌జుర్‌నా” అనీ అని ఉంటే వారికే మేలు కలిగేది. అది ఉత్తమమైన పద్ధతిగా ఉండేది. కాని అల్లాహ్ అయితే వారి తిరస్కారం కారణంగా వారిని శపించాడు. వారిలో కొందరు తప్ప విశ్వసించేవారు లేరు. (47) గ్రంథం కల ప్రజలారా! మేము అవతరింపజేసిన దానిని (ఖుర్‌ఆన్) విశ్వసించండి. ఈ గ్రంథం, మీ దగ్గర ఉన్న గ్రంథాన్ని ధృవీకరిస్తుంది. మేము మీ ముఖాలను వికృతం చేసి మీ వీపుల వైపు త్రిప్పకముందే, లేక శనివారం వాళ్ళపై వేయబడిన అభిశాపం వేయకముందే విశ్వసించండి. అల్లాహ్ ఆదేశం తప్పక విధించబడుతుంది.

(48) నిస్సందేహంగా అల్లాహ్ షిర్క్ (బహుదైవారాధన)ను ఎన్నటికీ క్షమించడు. దానిని తప్ప దేన్నయినా ఆయన క్షమించివేస్తాడు. అల్లాహ్‌తో పాటు మరొకరిని సాటి కల్పించినవాడు, అపవాదు వేశాడు, పెద్ద పాపం చేశాడు. (49) తమ ఆత్మ పవిత్రతను గురించి ప్రగల్భాలు పలికే వారి స్థితిని మీరు గమనించలేదా? వాస్తవానికి తాను కోరినవారిని పవిత్రం చేసేవాడు అల్లాహ్‌యే. వారిపై ఏమాత్రం జులుం చేయబడదు. (50) స్వయంగా కల్పించుకున్న అసత్యాన్ని వీళ్ళు అల్లాహ్‌పై ఎలా ఆపాదిస్తారో చూడండి. వారు పాపులు అనడానికి ఈ పాపమే చాలు.

وَاللّٰهُ اَعۡلَمُ بِاَعۡدَآٮِٕكُمۡ ؕ وَكَفٰى بِاللّٰهِ وَلِيًّا ۙ
وَّكَفٰى بِاللّٰهِ نَصِيۡرًا ﴿45﴾
مِنَ الَّذِيۡنَ هَادُوۡا يُحَرِّفُوۡنَ الۡـكَلِمَ عَنۡ مَّوَاضِعِهٖ
وَيَقُوۡلُوۡنَ سَمِعۡنَا وَعَصَيۡنَا وَاسۡمَعۡ غَيۡرَ مُسۡمَعٍ
وَّرَاعِنَا لَـيًّۢا بِاَلۡسِنَتِهِمۡ وَطَعۡنًا فِى الدِّيۡنِ ؕ وَلَوۡ
اَنَّهُمۡ قَالُوۡا سَمِعۡنَا وَاَطَعۡنَا وَاسۡمَعۡ وَانْظُرۡنَا
لَـكَانَ خَيۡرًا لَّهُمۡ وَاَقۡوَمَ ۙ وَلٰـكِنۡ لَّعَنَهُمُ اللّٰهُ
بِكُفۡرِهِمۡ فَلَا يُؤۡمِنُوۡنَ اِلَّا قَلِيۡلًا ﴿46﴾
يٰۤاَيُّهَا الَّذِيۡنَ اُوۡتُوا الۡـكِتٰبَ اٰمِنُوۡا بِمَا نَزَّلۡنَا
مُصَدِّقًا لِّمَا مَعَكُمۡ مِّنۡ قَبۡلِ اَنۡ نَّـطۡمِسَ
وُجُوۡهًا فَنَرُدَّهَا عَلٰۤى اَدۡبَارِهَاۤ اَوۡ نَلۡعَنَهُمۡ كَمَا
لَعَنَّاۤ اَصۡحٰبَ السَّبۡتِ ؕ وَكَانَ اَمۡرُ اللّٰهِ مَفۡعُوۡلًا ﴿47﴾
اِنَّ اللّٰهَ لَا يَغۡفِرُ اَنۡ يُّشۡرَكَ بِهٖ وَيَغۡفِرُ مَا دُوۡنَ
ذٰ لِكَ لِمَنۡ يَّشَآءُ ۚ وَمَنۡ يُّشۡرِكۡ بِاللّٰهِ فَقَدِ افۡتَـرٰۤى
اِثۡمًا عَظِيۡمًا ﴿48﴾
اَلَمۡ تَرَ اِلَى الَّذِيۡنَ يُزَكُّوۡنَ اَنۡفُسَهُمۡ ؕ بَلِ اللّٰهُ
يُزَكِّىۡ مَنۡ يَّشَآءُ وَلَا يُظۡلَمُوۡنَ فَتِيۡلًا ﴿49﴾
اُنْظُرۡ كَيۡفَ يَفۡتَرُوۡنَ عَلَى اللّٰهِ الۡـكَذِبَ ؕ وَكَفٰى
بِهٖۤ اِثۡمًا مُّبِيۡنًا ﴿50﴾ ع 7 8 4

(51) గ్రంథాన్ని గురించిన జ్ఞానం కొంతభాగం ఇవ్వబడిన వారు జిబ్త్ మరియు తాగూత్‌ను విశ్వసిస్తూ, కాఫిర్ల గురించి “ఈ విశ్వాసుల కన్నా వీరే బాగా సన్మార్గాన ఉన్నారని” చెప్పే వారిని మీరు గమనించారా?

(52) అల్లాహ్ శపించింది వీరినే. అల్లాహ్ శపించిన వారికి సహాయకులు ఎవరూ లేకపోవడం మీరు గ్రహిస్తారు. (53) లేక వారికి అధికారంలో ఏమయినా భాగం ఉన్నదా? ఒకవేళ ఇదే నిజమయితే వారు ప్రజలకు చిల్లి గవ్వ కూడా ఇవ్వరు.

(54) లేక వీరు అల్లాహ్ తన కారుణ్యంతో జనులకు ఏమయినా ఇచ్చి వున్న కారణంగానే వారిపై అసూయపడతారు. కనుక మేమయితే ఇబ్రాహీం (అ) సంతతివారికి గ్రంథాన్ని, వివేకాన్ని ఇచ్చాము. ఇంకా, చాలా పెద్ద రాజ్యాన్ని కూడా ఇచ్చి ఉన్నాము. (55) తరువాత వారిలో కొందరు ఈ గ్రంథాన్ని విశ్వసించగా, మరికొందరు ఆగిపోయారు. ఇలా దూరంగా ఉన్నవారిని దహించటానికి భగ భగ మండే నరకమే చాలు. (56) మా వాక్యాలను తిరస్కరించిన వారిని కచ్చితంగా మేము నరకానికి చేరుస్తాము. వారి శరీరాల నుండి చర్మం కరిగిపోయినప్పుడల్లా వీరు శిక్షను రుచిచూస్తూ ఉండాలని మేము మరో చర్మాన్ని మారుస్తుంటాము. అల్లాహ్ ప్రచండుడు మరియు వివేకం గలవాడు.

(57) విశ్వసించి, సత్కార్యాలు చేసినవారిని మేము అతి త్వరలో కాలువలు ప్రవహిస్తూ ఉండే తోటలలో ప్రవేశింప చేస్తాము. వారు శాశ్వతంగా వాటిల్లో ఉంటారు. అక్కడ వారి కోసం పవిత్రవంతులయిన భార్యలు ఉంటారు. వారిని దట్టమయిన నీడలలో ప్రవేశింపజేస్తాము.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِّنَ الْكِتَٰبِ
يُؤْمِنُونَ بِالْجِبْتِ وَالطَّٰغُوتِ وَيَقُولُونَ لِلَّذِينَ
كَفَرُوا هَٰٓؤُلَآءِ أَهْدَىٰ مِنَ الَّذِينَ ءَامَنُوا
سَبِيلًا ﴿51﴾
أُولَٰٓئِكَ الَّذِينَ لَعَنَهُمُ اللَّهُ ۖ وَمَن يَلْعَنِ اللَّهُ فَلَن
تَجِدَ لَهُۥ نَصِيرًا ۖ ﴿52﴾
أَمْ لَهُمْ نَصِيبٌ مِّنَ الْمُلْكِ فَإِذًا لَّا يُؤْتُونَ
النَّاسَ نَقِيرًا ۙ ﴿53﴾
أَمْ يَحْسُدُونَ النَّاسَ عَلَىٰ مَآ ءَاتَىٰهُمُ اللَّهُ مِن
فَضْلِهِۦ ۚ فَقَدْ ءَاتَيْنَآ ءَالَ إِبْرَٰهِيمَ الْكِتَٰبَ
وَالْحِكْمَةَ وَءَاتَيْنَٰهُم مُّلْكًا عَظِيمًا ﴿54﴾
فَمِنْهُم مَّنْ ءَامَنَ بِهِۦ وَمِنْهُم مَّن صَدَّ عَنْهُ ۚ وَكَفَىٰ
بِجَهَنَّمَ سَعِيرًا ﴿55﴾
إِنَّ الَّذِينَ كَفَرُوا بِـَٔايَٰتِنَا سَوْفَ نُصْلِيهِمْ نَارًا ۖ
كُلَّمَا نَضِجَتْ جُلُودُهُم بَدَّلْنَٰهُمْ جُلُودًا غَيْرَهَا
لِيَذُوقُوا الْعَذَابَ ۗ إِنَّ اللَّهَ كَانَ عَزِيزًا
حَكِيمًا ﴿56﴾
وَالَّذِينَ ءَامَنُوا وَعَمِلُوا الصَّٰلِحَٰتِ سَنُدْخِلُهُمْ
جَنَّٰتٍ تَجْرِى مِن تَحْتِهَا الْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ
أَبَدًا ۖ لَّهُمْ فِيهَآ أَزْوَٰجٌ مُّطَهَّرَةٌ ۖ وَنُدْخِلُهُمْ
ظِلًّا ظَلِيلًا ﴿57﴾

| | |
|---|---|
| (58) (ముస్లింలారా!) నిస్సందేహంగా అల్లాహ్ మిమ్మల్ని ఆదేశిస్తున్నాడు. మీరు అమానతుల (అప్పగింతల) హక్కుదారులకు అప్పగింతల్ని చెల్లించండి. ప్రజలలో తీర్పు చెప్పవలసి వచ్చినప్పుడు న్యాయంగా తీర్పు ఇవ్వండి. నిస్సందేహంగా అల్లాహ్ చక్కని హితబోధనిస్తున్నాడు. ఆయన అన్నీ వినేవాడు మరియు చూసేవాడు. | اِنَّ اللّٰهَ يَاْمُرُكُمْ اَنْ تُؤَدُّوا الْاَمٰنٰتِ اِلٰٓى اَهْلِهَا ۙ وَاِذَا حَكَمْتُمْ بَيْنَ النَّاسِ اَنْ تَحْكُمُوْا بِالْعَدْلِ ؕ اِنَّ اللّٰهَ نِعِمَّا يَعِظُكُمْ بِهٖ ؕ اِنَّ اللّٰهَ كَانَ سَمِيْعًا ۢ بَصِيْرًا ﴿۵۸﴾ |

44 – 57 ఆయత్‌ల వివరణ : ఆయత్‌ల అనుబంధం

ఇంతకు పూర్వపు ఆయత్‌లలో అవిశ్వాసులకు పరలోకంలో బాధాకరమయిన శిక్ష లభిస్తుందనీ, వారు మట్టిలో కలసి మట్టి అయిపోవాలని, భూమిలో పాతివేయబడాలని, ఏదో ఒక విధంగా శిక్షను తప్పించుకోగోరుతారనీ వివరించడం జరిగింది.

ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదుల గురించి ప్రస్తావించబడుతోంది. పరలోకంలో వారికి బాధాకరమయిన శిక్ష ఉంటుంది. ఎందుకంటే హజ్రత్ ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క నిజప్రవక్తఅనీ, ఇస్లాం, సత్యధర్మం అనీ వీరు ఎరుగుదురు.

తౌరాత్ గ్రంథంలో దైవప్రవక్త (స) గురించి భవిష్యవాణులు, వివరణలూ ఉన్నాయి. కాని వీరు దైవప్రవక్త (స) గురించిన చిహ్నాలను దాచి వేశారు. తామూ దారి తప్పారు. ఇతరులనూ దారి తప్పించారు.

44వ ఆయత్ వివరణ :

నమాజ్ గురించిన ప్రస్తావన తర్వాత సంభాషణా సరళి గ్రంథం కల ప్రజల వైపు మళ్ళించబడింది. అల్లాహ్ మీ శ్రేయోగౌరవాల కోసం షరీఅత్ ఆదేశాలను అవతరింపజేసినట్లే మీకు పూర్వం యూదులూ నస్రానీల కోసం కూడా అవతరింపజేశాడు. కాని వారు హితబోధ పొందే మార్గం నుండి వెనుదిరగటం మీరు చూస్తూ ఉన్నారు. కనుక వారి పరిస్థితిని చూసి గుణపాఠం గ్రహించి చిత్తశుద్ధితో సదాశయంతో దైవాదేశాలను అనుసరించాలి అన్న వాస్తవం దైవధర్మ అవలంబీకులకు తేటతెల్లం చేయబడుతూ ఉంది. (తర్జుమానుల్ ఖుర్ఆన్, అబుల్ కలాం ఆజాద్, 5వ భాగం, సూరయె నిసా సంపుటి 2)

45, 46వ ఆయత్‌లలో అల్లాహ్ ముస్లింల శత్రువుల్ని బాగా ఎరుగునని, ఆయన ముస్లింలకు మిత్రుడూ సహాయకుడు అని అల్లాహ్ సెలవిచ్చాడు. కనుకనే వారి శత్రువుల గురించి ముందుగా తెలియజేస్తున్నాడు. యూదులు దైవగ్రంథాన్ని (తౌరాత్) ప్రజలను మార్గభ్రష్టులుగా చెయ్యడానికి మార్చివేసేవారు. దైవప్రవక్త (స) పట్ల తిరస్కారంతో విరోధంతో మేము నీ మాట విన్నాం, నీకు అవిధేయత చూపాం అనేవారు. ఇంకా "నీవు మా మాట వినకపోయేలా దైవం చేయుగాక!" ఇంకా వాళ్ళు రాయినా అంటారు. దాని శాబ్దిక అర్థం "మమ్మల్ని దృష్టిలో పెట్టుకోండి" అని. అయితే వారు తమ నాలుకలు మెలిపెట్టి ఉచ్చరిస్తారు. అటువంటప్పుడు దాని అర్థం మారి "పశువుల కాపరి లేక మూర్ఖుడు" అయిపోతుంది. అల్లాహ్ ఈ యూదుల అధర్మ స్వభావాన్ని ఉటంకిస్తూ హితవు పలికాడు. వారు గనక "మేము నీ మాట విన్నాం, విధేయత చూపాం" అని చెప్పి ఉంటే ఇంకా, "నీవు మా మాట విను, మమ్మల్ని దృష్టిలో పెట్టుకో" అని చెప్పివుంటే వారికోసం అది మేలు అయ్యేది. కాని అల్లాహ్ వారి తిరస్కారం కారణంగా వారిని శపించాడు. కనుక వారు కేవలం పేరుకు మాత్రం విశ్వసించేవారు. (త్రైసీరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్ మొదటి సంపుటి, 5వ భాగం, సూరయె నిసా)

ఆయత్ : 47

ముఖం శరీరంలోని ఉత్తమ భాగం. అల్లాహ్ ఇచ్చిన వరం యొక్క ప్రత్యేక దృష్టాంతం. ఈ వరప్రసాదానికి గాను మనిషి తన ప్రభువు, ఉపకారి విలువనెరిగి కృతజ్ఞుడు కావాలి. కాని తిరస్కార వైఖరిని అవలంబించే వారు అల్లాహ్ ప్రసాదించిన ఈ గొప్ప వరాన్ని అగౌరవపరుస్తున్నారు. కళ్ళుండీ వారు సత్యాన్ని చూడటానికి అంధులై పోతున్నారు. నోటిలో నాలుక ఉండీ సత్యం పలకడానికి మూగవారయిపోతున్నారు. తమ దృష్టిని, చూసే శక్తినీ, వినే శక్తిని తప్పుగా వ్యతిరేకంగా ఉపయోగిస్తున్నారు.

కాబట్టి వారు తమ ముఖాలను వికృతం చేయబడటానికి వెనక్కి తిప్పి వేయబడటానికి పాత్రులు కావడం సబబే. కనుక అంతిమ దినాన వారు ఈ బాధాకర శిక్షకు గురికావలసి ఉంటుంది. మనిషి గనక జాగరూకతతో మెలగినట్లయితే వారిని కుదిపి వేయడానికి ఈ కఠిన శాపం చాలు. ప్రసిద్ధ యూదుడు హ్రజత్ కఅబ్ అహ్బార్ (రజి) ఈ ఆయత్‌ను విని ఇస్లాం స్వీకరించారు.

48వ ఆయత్

షిర్క్ అంటే అల్లాహ్ ఉనికిలో, ఆయన గుణగణాల్లో ఎవరినీ భాగస్వాములుగా చేయరాదు (సాటి కల్పించరాదు). సూర్యుడయినా, నక్షత్రాలయినా, నాగులయినా, అగ్నిఅయినా, విగ్రహాలయినా, లేక మానవులయినా, దైవదూతలయినా లేక జిన్నులయినా వలీ అయినా లేక ప్రవక్త అయినా భౌతిక వస్తువులయినా లేక ఆధ్యాత్మిక వస్తువులయినా స్త్రీ దేవతలయినా, పురుష దేవతలయినా సరే. (ఎవరినీ సాటి కల్పించరాదు).

అల్లాహ్ ఉనికిలో ఆయనకు సాటి కల్పించడం అనే దానికి ఒక ఉదాహరణ క్రైస్తవంలోనూ కనబడుతుంది. వారు 'ఒక లోకం ముగ్గురు దైవాలని' భావిస్తారు. తండ్రి, కుమారుడు, పవిత్రాత్మ. ఇంకా భారతదేశంలోని ఒక పెద్ద మత వర్గానికి చెందిన వారి విశ్వాసం రెండవ ఉదాహరణ. దాని ప్రకారం సృష్టికర్త మరియు ప్రాణులలో వ్యత్యాసం లేదు. సర్వం ఉనికి ఒక్కటే అని భావిస్తుంది. అంటే దాని దృష్టిలో అల్లాహ్‌యే సర్వస్వం. మానవులు ఆయనలోని భాగమే. సృష్టికర్త మరియు ప్రాణులలో భేదం ఏమీ చూపదు. ఈ సిద్ధాంతాన్ని ఉనికిలో ఏకత్వం అంటారు. అల్లాహ్ గుణగణాల్లో షిర్క్‌కి ఉదాహరణ ఇది. దైవిక ఏర్పాట్లలో ఆయన సార్వభౌమాధిపత్యం (Sovereignity)లో ఇతరులు కూడా భాగస్వాములు ఉన్నారు. ఉదాహరణకు వర్ష దేవుడు ఒకరైతే, గాలి దేవుడు మరొకరు. రోగాలకు ఒక దేవి అయితే సంపదకు మరొకరు. ఇదేవిధంగా ఔలియా మరియు పెద్దల విషయంలోనూ అంతే. ఆయన గౌస్ అని, ముష్కిల్ కుషా (కష్టాలను కడతేర్చేవాడు) అనీ, మానవుల కోర్కెలు తీరుస్తారనే విశ్వాసం, వాస్తవానికి ఈ గుణం అల్లాహ్‌కు చెందినది. ఆయన ప్రభువు, కోర్కెలు తీర్చేవాడు. అల్లాహ్ యొక్క మహోన్నత గుణం, ఆరాధనకు ఆయన అర్హుడు. దాసులు ఆయనకే దాస్యం చేయడం ఆయన హక్కు. ఇందులో మానవుడు దైవేతరులను కూడా ఆరాధనకు అర్హులుగా భావించటం లేక ఎవరయినా దేవి, దేవతలను, విగ్రహాలను, సూర్యుడు వగైరాలను పూజించడం, లేదా ఔలియా, ప్రవక్తల ఆరాధన ఆరంభించడం – ఇవన్నీ షిర్క్ యొక్క రూపాలు. అంతేకాక అల్లాహ్ తప్ప ఇతరుల్ని సంపూర్తిగా ఆరాధనకు అర్హులుగా భావించడం లేక ఎవరికోసం అయినా షరీఅత్ ఆదేశాలలో సవరణలు చేసే హక్కును అంగీకరించడం, అల్లాహ్ ఆదేశాలూ సూత్రాలను ప్రక్కన బెట్టి అన్ని రకాల చట్టాలను చేయడం గురించి మెజారిటీ ప్రజలకు అధికారం ఉందన్న వాదనను సమర్థించడం ముమ్మాటికీ షిర్క్ అవుతుంది.

షిర్క్ (దైవానికి సాటి కల్పించడం) అనేది అల్లాహ్ మానవుడ్ని పుట్టించిన స్వభావానికి విరుద్ధమయిన విషయం. ఇది నేరుగా ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు, ద్రోహం అవుతుంది. అందుచేత షిర్క్ అతి పెద్ద నేరంగా, క్షమార్హం కాని పాపంగా ఖరారు చేయబడింది.

| | |
|---|---|
| (59) విశ్వాసులారా! అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. ఇంకా మీలోని అధికారులకు విధేయత చూపండి. ఏదయినా విషయం గురించి మీ మధ్య తగవు ఏదయినా వచ్చినప్పుడు, మీరు గనక అల్లాహ్‌నూ, అంతిమదినాన్ని విశ్వసిస్తున్నట్లయితే ఆ తగవును అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు నివేదించండి. ఇదే ఉత్తమం. పరిణామం రీత్యా కూడా ఇదే మంచిది. | يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ وَأُو۟لِى ٱلْأَمْرِ مِنكُمْ ۖ فَإِن تَنَٰزَعْتُمْ فِى شَىْءٍ فَرُدُّوهُ إِلَى ٱللَّهِ وَٱلرَّسُولِ إِن كُنتُمْ تُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْـَٔاخِرِ ۚ ذَٰلِكَ خَيْرٌ وَأَحْسَنُ تَأْوِيلًا ﴿59﴾ |

ఇక్కడ మరో విషయం కూడా గమనించాలి. షిర్క్‌కు సంబంధించిన ఆదేశంలో తిరస్కారం (కుఫ్ర్) మరియు నాస్తికత్వం కూడా చేరి ఉన్నాయి. అంటే అల్లాహ్ పట్ల తిరుగుబాటు, ద్రోహం అన్నదే దీని అర్థం. అల్లాహ్‌ను వ్యతిరేకించిన మనిషి తనను తాను ఇంకా ఇతర మానవుల్ని అల్లాహ్ స్థానంలో కూర్చోబెడుతున్నాడన్న మాట. ఈ విధంగా అతడు తప్పనిసరిగా షిర్క్‌కు పాల్పడుతున్నాడన్నది సుస్పష్టం. తేడా అల్లా ఒక్కటే. షిర్క్ మత సంబంధ రూపంలో వస్తుంది. నాస్తికత్వం ధర్మరాహిత్య రూపంలో వస్తుంది. ఈ ఆయత్ నేపథ్యంలో యూదులు అల్లాహ్‌ను అంగీకరిస్తూనే షిర్క్‌కు పాల్పడుతున్నారు. కనుక షిర్క్ క్షమార్హం కాని నేరంగా ఇక్కడ స్పష్టం చేయబడుతోంది.

షిర్క్ కంటే తక్కువ స్థాయి పాపాలు క్షమించబడే అవకాశం ఉంది. కాని మనిషి గనక షిర్క్‌కు కట్టుబడిఉండి, తౌబా (పశ్చాత్తాప ప్రకటన) చేయకపోయి అదే స్థితిలో ఉండగా అతనికి మరణం సంభవిస్తే, తన పాపం విషయంలో అతడు ఎంతమాత్రం క్షమించబడడు అన్నది దైవనిర్ణయం. ఖుర్ఆన్ ఆయత్ ద్వారా తెలుస్తోంది. అల్లాహ్‌కు సాటి కల్పించిన వానిపై స్వర్గం హరామ్ (నిషేధం) చేసేశాడు. (మాయిద – 5 : 72) నిస్సందేహంగా షిర్క్ ఘోరాతి ఘోరమైన అపరాధం. (31 – 13)

అంటే షిర్క్ మరియు విగ్రహారాధనను మామూలు పాపాలుగా భావించకండి. వాస్తవంగా ఇవి ఘోర పాపాలు. అంతిమ దినం నాడు ముష్రికులు (బహుదైవారాధకులు, విగ్రహారాధకులు, సమాధులను పూజించే) వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు నేరంపై విచారణ జరుగుతుంది. కారుణ్యమూర్తి (స), సెలవిచ్చారు, "అన్ని పాపాల కన్నా పెద్ద పాపం ఏదో చెప్పమంటారా? అల్లాహ్‌కు సాటి కల్పించడం, మరొక ఆదేశంలో తల్లిదండ్రుల పట్ల అవిధేయత."

49వ ఆయత్ : యూదులు తాము పెద్దవారమన్న అహంభావం ప్రదర్శించడం వారి మార్గభ్రష్టతకు కారణమయ్యింది. వారు విశ్వాసం, ఆచరణలకు దూరం అయ్యారు. అయినా తాము గ్రంథం కలవారమని, బనీ ఇస్రాయీల్ వారమన్న గర్వంతో వారు "మేము దైవానికి ప్రియమైన వాళ్ళం. పరలోకంలో మోక్షం మా కోసం రాసి పెట్టబడి ఉంది" అనేవారు. ఎప్పుడయినా ఏదయినా ఒక జాతి ధర్మానికి సంబంధించిన నిజ విశ్వాసానికీ, ఆచరణకూ దూరం అయినప్పుడు ఇలాగే అధర్మంలో అహంకారానికి లోనవుతుంది.

ఒక సమాజంలో ధర్మానుసరణకు బదులు గ్రూపిజం, ముఠాలు కట్టడం మొగ్గ తొడగినప్పుడు ధర్మాధర్మాల విచక్షణ అంతరిస్తుంది. ప్రతి ముఠా ఏ విధంగానయినా తన మాట నెగ్గించుకోవాలనుకుంటుంది. వ్యతిరేకుల వర్గాన్ని భంగపర్చాలని చూస్తుంది. ఇలా చేయడంలో స్వయంగా ఆ వర్గం సిద్ధాంతాలకు విశ్వాసాలకు వ్యతిరేకంగా నడవవలసి వస్తే, ఎటువంటి సంకోచం లేకుండా అధర్మంగా ప్రవర్తిస్తుంది.

మదీనా యూదుల పరిస్థితీ ఇంతే. వారు ఎల్లప్పుడు విగ్రహారాధనకు వ్యతిరేకులుగా ఉండేవారు. విగ్రహారాధకుల్ని హేళన చేస్తూ అవమానపరుస్తుండేవారు. కాని ముస్లింల పట్ల గల వ్యతిరేకత కారణంగా విగ్రహారాధకుల్ని మెచ్చుకుంటూ, "ఈ ముస్లింలకన్నా బహుదైవారాధకుల విధానమే మిన్న" అని చెప్పేవారు. (తర్జుమానుల్ ఖుర్ఆన్, అబుల్ కలామ్ ఆజాద్).

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ يَزْعُمُونَ أَنَّهُمْ آمَنُوا بِمَا أُنْزِلَ
إِلَيْكَ وَمَا أُنْزِلَ مِنْ قَبْلِكَ يُرِيدُونَ أَنْ
يَتَحَاكَمُوا إِلَى الطَّاغُوتِ وَقَدْ أُمِرُوا أَنْ يَكْفُرُوا
بِهِ ۖ وَيُرِيدُ الشَّيْطَانُ أَنْ يُضِلَّهُمْ ضَلَالًا
بَعِيدًا ﴿60﴾

(60) ఓ ప్రవక్తా! మీపై అవతరించబడిన దానినీ విశ్వసిస్తున్నాం. మీకు పూర్వం అవతరింపచేయబడిన దానినీ విశ్వసిస్తున్నాం అని ప్రకటిస్తూనే తమ వివాదాన్ని తాగూత్ (అధర్మం) వైపునకు తీసుకు వెళ్ళాలని భావిస్తున్నవారిని మీరు చూడలేదా? వాస్తవానికి తాగూత్ తీర్పును "అంగీకరించవద్దని" వారిని ఆదేశించడం జరిగింది. వారిని భ్రష్టుపట్టించి ధర్మానికి బహుదూరంగా తీసుకుపోవాలని షైతాను వాంఛిస్తున్నాడు.

وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا إِلَىٰ مَا أَنْزَلَ اللَّهُ وَإِلَى
الرَّسُولِ رَأَيْتَ الْمُنَافِقِينَ يَصُدُّونَ عَنْكَ
صُدُودًا ﴿61﴾

(61) అల్లాహ్ అవతరింపచేసిన దాని వైపునకు రమ్మని, ప్రవక్త వైపునకు రమ్మని వారికి చెప్పబడినప్పుడు, రావడానికి ఇష్టపడని కపటులు ముఖం త్రిప్పుకుని పోవటం నీవు చూస్తావు.

فَكَيْفَ إِذَا أَصَابَتْهُمْ مُصِيبَةٌ بِمَا قَدَّمَتْ
أَيْدِيهِمْ ثُمَّ جَاءُوكَ يَحْلِفُونَ بِاللَّهِ إِنْ أَرَدْنَا
إِلَّا إِحْسَانًا وَتَوْفِيقًا ﴿62﴾

(62) వారి కర్మల ప్రతిఫలంగా వారిపై ఆపదలు విరుచుకుపడినప్పుడు వారికి ఏ గతి పడుతుంది? వారు నీ దగ్గరకు ప్రమాణాలు చేస్తూ వస్తారు. దైవసాక్షి! మా ఉద్దేశ్యం అయితే మేలు మరియు పరస్పర అనుకూలత (సయోధ్య) తప్ప మరేమీ కాదు అంటారు.

أُولَٰئِكَ الَّذِينَ يَعْلَمُ اللَّهُ مَا فِي قُلُوبِهِمْ
فَأَعْرِضْ عَنْهُمْ وَعِظْهُمْ وَقُلْ لَهُمْ فِي أَنْفُسِهِمْ
قَوْلًا بَلِيغًا ﴿63﴾

(63) ఇటువంటి వారి హృదయాలలో ఏమి ఉన్నదో అల్లాహ్‌కు బాగా తెలుసు. కనుక మీరు వారిని పట్టించుకోకండి. వారికి ఉపదేశించండి. వారి మనస్సులలో ఉన్నది తుడుచుకుపొయ్యేలా సమయోచితంగా మాట్లాడండి.

وَمَا أَرْسَلْنَا مِنْ رَسُولٍ إِلَّا لِيُطَاعَ بِإِذْنِ اللَّهِ ۚ
وَلَوْ أَنَّهُمْ إِذْ ظَلَمُوا أَنْفُسَهُمْ جَاءُوكَ
فَاسْتَغْفَرُوا اللَّهَ وَاسْتَغْفَرَ لَهُمُ الرَّسُولُ
لَوَجَدُوا اللَّهَ تَوَّابًا رَحِيمًا ﴿64﴾

(64) మేము ఏ ప్రవక్తను పంపినా మీరు అల్లాహ్ ఆదేశం ప్రకారం ఆయనకు విధేయత చూపాలనే పంపాము. ఒకవేళ వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకుని, మీ దగ్గరకు వచ్చి అల్లాహ్‌ను మన్నింపు కోరితే, ప్రవక్త కూడా వారి కోసం మన్నింపు కోరితే, నిస్సందేహంగా వారు అల్లాహ్‌ను తౌబా స్వీకరించేవానిగా, కరుణించేవానిగా కనుగొంటారు.

فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُوْنَ حَتّٰى يُحَكِّمُوْكَ فِيْمَا شَجَرَ
بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوْا فِيْٓ اَنْفُسِهِمْ حَرَجًا مِّمَّا
قَضَيْتَ وَيُسَلِّمُوْا تَسْلِيْمًا ﴿65﴾
وَلَوْ اَنَّا كَتَبْنَا عَلَيْهِمْ اَنِ اقْتُلُوْٓا اَنْفُسَكُمْ اَوِ
اخْرُجُوْا مِنْ دِيَارِكُمْ مَّا فَعَلُوْهُ اِلَّا قَلِيْلٌ
مِّنْهُمْ ؕ وَلَوْ اَنَّهُمْ فَعَلُوْا مَا يُوْعَظُوْنَ بِهٖ لَكَانَ
خَيْرًا لَّهُمْ وَاَشَدَّ تَثْبِيْتًا ۙ﴿66﴾
وَّاِذًا لَّاٰتَيْنٰهُمْ مِّنْ لَّدُنَّآ اَجْرًا عَظِيْمًا ۙ﴿67﴾
وَّلَهَدَيْنٰهُمْ صِرَاطًا مُّسْتَقِيْمًا ﴿68﴾
وَمَنْ يُّطِعِ اللّٰهَ وَالرَّسُوْلَ فَاُولٰٓئِكَ مَعَ الَّذِيْنَ
اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ وَالصِّدِّيْقِيْنَ
وَالشُّهَدَآءِ وَالصّٰلِحِيْنَ ۚ وَحَسُنَ اُولٰٓئِكَ
رَفِيْقًا ؕ﴿69﴾
ذٰلِكَ الْفَضْلُ مِنَ اللّٰهِ ؕ وَكَفٰى بِاللّٰهِ عَلِيْمًا ۧ﴿70﴾ ع 9 11 6

(65) మీ ప్రభువు సాక్షి! తమ వివాదాలలో మిమ్మల్ని నిర్ణేతగా అంగీకరించనంత వరకూ ఇంకా మీరు ఇచ్చిన తీర్పు గురించి తమ హృదయాలలో ఏమాత్రం సంకోచంలేక ఆ తీర్పును పూర్తిగా శిరసావహించనంత వరకూ వీరు విశ్వాసులు కాజాలరు. (66) వారు తమను తాము వధించుకోవడం లేక తమ ఇళ్ళ నుండి వెడలిపోవడం వారిపై వాజిబ్ (తప్పనిసరి) చేసినట్లయితే కొందరు తప్ప వారిలో ఎవరూ ఇలా చేయరు. వారు తమకు ఉపదేశించిన దాని ప్రకారమే చేస్తే, అది వారికోసం ఉత్తమం మరియు మరింత నిలకడకు కారణభూతం అయ్యేది. (67) అటువంటి పక్షంలో మేము వారికి మా వద్ద నుండి గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తాము. (68) ఇంకా వారికి సన్మార్గంపైన నడిచే హితవునిచ్చి ఉంచుతాము. (69) అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపినవారు, అల్లాహ్ అనుగ్రహం పొందిన వారితో ఉంటారు. అంటే సిద్దీఖులు (సత్యవంతులు), షహీదులు (అమరగతి పొందినవారు) మరియు సత్పురుషుల వెంట ఉంటారు. ఇంకా సహచరులు అయిన కారణంగా వీరు ఎంత మంచివారు! (70) ఇటువంటి కారుణ్యం అల్లాహ్ తరఫు నుండి మాత్రమే లభిస్తుంది. (యదార్థం) తెలుసుకోవటానికి అల్లాహ్ చాలు.

58 – 70 ఆయత్‌ల వివరణ : గడచిన ఆయత్‌లలో యూదులకు పరలోకంలో బాధాకరమయిన శిక్ష ఉందనీ, వీరు అల్లాహ్ మరియు ప్రవక్తకు అవిధేయులు అనీ విశ్వాసుల పట్ల ఈర్ష్యాసూయలు కలిగి ఉండేవారనీ వివరించబడింది. ఈ ఆయత్‌లలో ముస్లింలకు, వారు యూదుల పోకడను ఎంతమాత్రం అనుసరించకూడదనీ, అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపి నడుచుకోవడంలోనే ముస్లింల సఫలత ఉందనీ దైవప్రవక్త ఆదేశాలను పాటించాలనీ, అప్పగింతలో లోటు చేయకూడదనీ, న్యాయం పాటించాలనీ ఉపదేశించబడుతోంది.

వివరణ : అమానతు (అప్పగింత) లను గట్టిగా పరిరక్షించాలని, వాటిని చెల్లించడంలో ఏమాత్రం లోపం కలుగనీయరాదనీ అల్లాహ్ ముస్లింలకు తాకీదు చేస్తున్నాడు. అబూదావూద్, తిర్మిజీ, దారమీ వగైరాలలో దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చినట్లుగా ఉల్లేఖించబడింది. “అప్పగింత గలవాళ్ల అప్పగింతలు చెల్లించండి. అప్పగింతలలో లోటు చేసిన వారి పట్ల లోటు చేయకండి.” (అబూదావూద్ – హ.నెం.3534)

హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా వ్రాస్తున్నారు : 'అమానత్' అంటే అన్ని రకాల అప్పగింతలూ ఇందులో చేరి ఉన్నాయి. అవి అల్లాహ్ హక్కులయినా, అంటే నమాజ్, జకాత్ మరియు రోజా వగైరాలు అయినా లేక దాసుల పరస్పర హక్కులయినా సరే ఇహలోకంలో వాటిని చెల్లించనివాడు ముస్లిం, అహ్మద్‌లలోని ఒక ఉల్లేఖనం, ప్రామాణిక హదీసు ప్రకారం, అతడు వాటిని అంతిమదినం నాడు చెల్లిస్తాడు. కొమ్ములు లేని మేకకు పరిహారం కొమ్ములు ఉన్న మేకలు చెల్లించాల్సి వస్తుంది. (సహీహ్ ముస్లిం – హ.నెం. 4679)

చాలామంది వ్యాఖ్యానకర్తలు ఈ ఆయత్ ఉస్మాన్ బిన్ అబీ తల్హా గురించి మక్కా విజయం (ఫతెహ్ మక్కా) సందర్భంగా అవతరింపజేయబడిందని వ్రాశారు. ఆయన దగ్గర కాబా గృహం తాళపు చెవులు ఉండేవి. దైవప్రవక్త (స) మక్కా చేరుకున్నప్పుడు ఉస్మాన్‌ను పిలిచి, తాళాలు తెప్పించి కాబా తలుపులు తెరచి లోనికి ప్రవేశించారు. ఈ ఆయత్‌నే చదివి ఉస్మాన్‌ను పిలిచి తాళాలు అప్పగించారు. హాఫిజ్ సుయూతీ అంటున్నారు, "ఈ ఆయత్ ఆయన (సల్లం) కాబా లోపల వున్నప్పుడు అవతరించబడిందని ప్రత్యక్షంగా తెలుస్తోంది. ఆ తర్వాత, న్యాయశీలతను కొనియాడి, ఇది చాలా మంచి గుణం అంటున్నాడు అల్లాహ్. పాలకులయినా, పాలితులయినా న్యాయవంతంగా వ్యవహరించాలనీ ముస్లిం సమాజం న్యాయవంతమయిన పోకడను అవలంబించడం, సమాజంలో న్యాయబద్ధ వ్యవస్థ వెల్లివెరియడం పైనే శాంతియుతమయిన, గౌరవప్రదమయిన జీవితం ఆధారపడి ఉందనీ అల్లాహ్ ముస్లింలను ప్రోద్బలపరుస్తున్నాడు. (తైసీరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్‌ఆన్, 5వ భాగం, సూరతున్నిసా)

59వ ఆయత్ : మంచి విషయాలలో నాయకుని పట్ల విధేయత :

తమలో నుండి అధికారం కలవారు అంటే, పాలకులు అధినేతలు అని కొందరు ఉలమాలు, మరికొందరు ఫికహ్‌వేత్తలు అని అభిప్రాయపడుతున్నారు. భావాన్ని బట్టి ఈ రెండు అభిప్రాయాలూ అని భావించవచ్చు. అంటే అసలు విధేయత అల్లాహ్‌కు మాత్రమే చూపాలి. ఎందుకంటే అలా లహుల్ ఖల్ఖు వల్ అమ్ర్ – సృష్టించేది ఆయనే. శాసించేది ఆయనే (అల్ ఆరాఫ్ : 54).

ఇనిల్ హుక్‌ము ఇల్లా లిల్లాహ్ (యూసుఫ్ : 40) ఆజ్ఞ అయితే అల్లాహ్‌దే. అయితే ప్రవక్త కేవలం దైవాభీష్టం, ఆయన ఇష్టాయిష్టాలకు ప్రతినిధి.

61 – 62 ఆయత్‌లు : కపటులు తాము విశ్వసించామని నోటితో అయితే పలుకుతారు. కాని ఆచరణలో మాత్రం తమ తగాదాలు స్పర్థల పరిష్కారం కోసం ఇస్లాం వ్యతిరేకుల ఎదుటకు తీసుకుపోతారు. అల్లాహ్ మరియు ప్రవక్త తీర్పుల కన్నా ఇస్లాం ప్రత్యర్థుల తీర్పులకు ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇక ఎప్పుడైనా వారి ఈ ద్వంద్వ వైఖరి పట్టుబడితే దైవప్రవక్త సమక్షంలో హాజరయి అసత్య ప్రమాణాలు చేస్తూ అనేవారు, "మేము మీ ఆదేశం ప్రకారమే నడుచుకొనేవాళ్లం. కేవలం ఈ సమస్య ఎలాగోలా తీరిపోవాలని, ఇస్లాం వ్యతిరేకుల హృదయాలను ఆకట్టుకోవాలని వారి దగ్గరకు వెళ్ళాం."

ఇక్కడ వీరి ఈ కపట వైఖరి ప్రస్తావించబడింది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆదేశం, మరియు తీర్పును విశ్వసించని వాడు ఎన్నటికీ విశ్వాసి కాజాలడని స్పష్టంగా చెప్పివేయడం జరిగింది. విశ్వాసం కోసం ఆదేశాన్ని ఒప్పుకోవడం మాత్రమే చాలదు. ప్రవక్తకు వ్యతిరేకంగా మనస్సులో ఏమాత్రం సంకుచితత్వం, ఇబ్బందిగా భావించని పరిస్థితి ఏర్పడాలి. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, 5వ భాగం, సూరయె నిసా)

63వ ఆయత్ వివరణ : వీరి హృదయాలలో ఉన్న తిరస్కారం, కాపట్యం గురించి అల్లాహ్ బాగా ఎరిగి ఉన్నాడని ఈ ఆయత్‌లో ఇందుకు జవాబు వచ్చింది. వీరిని తప్పుడు ఊహాగానాలు, ప్రమాణాలు అసత్యాలు, కాబట్టి వీరు చూపే సంజాయిషీని అంగీకరించకూడదు. ఈ కపటి యొక్క తిరస్కారం బట్టబయలయింది. కనుక హజ్రత్ ఉమర్‌కు వ్యతిరేకంగా ఆక్షేపించే వారి ఆక్షేపణను రద్దు చేయాలి.

يَاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا خُذُوۡا حِذۡرَكُمۡ فَانْفِرُوۡا
ثُبَاتٍ اَوِ انْفِرُوۡا جَمِيۡعًا ﴿71﴾
وَاِنَّ مِنۡكُمۡ لَمَنۡ لَّيُبَطِّئَنَّ‌ ۚ فَاِنۡ اَصَابَتۡكُمۡ
مُّصِيۡبَةٌ قَالَ قَدۡ اَنۡعَمَ اللّٰهُ عَلَىَّ اِذۡ لَمۡ اَكُنۡ
مَّعَهُمۡ شَهِيۡدًا ﴿72﴾
وَلَئِنۡ اَصَابَكُمۡ فَضۡلٌ مِّنَ اللّٰهِ لَيَقُوۡلَنَّ كَاَنۡ لَّمۡ
تَكُنۡ بَيۡنَكُمۡ وَبَيۡنَهٗ مَوَدَّةٌ يّٰلَيۡتَنِىۡ كُنۡتُ
مَعَهُمۡ فَاَفُوۡزَ فَوۡزًا عَظِيۡمًا ﴿73﴾

(71) విశ్వాసులారా! మీ రక్షణ సామగ్రి ఎల్లప్పుడు మీ వద్ద ఉంచుకోండి. వేర్వేరు బృందాలుగా లేక అందరూ కలసి మూకుమ్మడిగా బయలుదేరండి. (72) మీలో వెనక వుండిపోయేవాడూ ఉన్నాడు. మీకు ఏదయినా ఆపద కలిగితే, నేను వారిలో లేనందువల్ల నాపై అల్లాహ్ ఎంతో ఉపకారం చేశాడు అంటాడు. (73) అల్లాహ్ గనుక మీపై అనుగ్రహిస్తే, మీకూ వాడికి ఎటువంటి స్నేహబంధమే లేనట్లుగా మాట్లాడతాడు, “అయ్యో! నేను కూడా వారిలో చేరివుంటే ఎంత గొప్ప విషయం పొంది వుండే వాడినో!” అంటాడు.

ఆ తరువాత చెప్పబడింది. ఈ కపటులకు కూడా వారి మనస్సులపై ప్రభావం పడేలా శ్రేయోభిలాషతో కూడిన ఉపదేశం చెయ్యండి. అంటే పరలోక భయం వారిలో కలిగించి చిత్తశుద్ధితో ఇస్లాం వైపునకు ఆహ్వానించండి. లేదా ప్రాపంచిక శిక్ష గురించి చెప్పండి. ఒకవేళ మీరు కాపట్యాన్ని వీడకపోతే మీ కాపట్యం బయటపడినప్పుడు మీ పర్యవసానం కూడా కపటి బషీర్ పర్యవసానంలాగే అవుతుంది. (మారిఫుల్ ఖుర్ఆన్ రెండవ సంపుటం, 5వ భాగం సూరయె నిసా)

64వ ఆయత్ : ప్రవక్తను మనస్ఫూర్తిగా నిర్ణేతగా, తీర్పరిగా అంగీకరించాలనే, ఆయనకు విధేయత చూపాలనే పంపడం జరుగుతుంది.

65వ ఆయత్ : హజ్రత్ ఉర్వ బిన్ జుబైర్ (రజి) ఉల్లేఖిస్తున్నారు : “జుబైర్ (నా తండ్రి)కీ ఒక అన్సారీకి మధ్య ఒక సెలయేరులో ఉన్న పిల్లకాలువ విషయంలో వివాదం ఏర్పడింది. ఆయన (స) జుబైర్‌తో పలికారు : “నీవు నీ చెట్లకు నీరు వదలి, ఆ తర్వాత నీ ప్రక్కదారి తోటలకు నీరు వదలు, అందుకు అన్సారీ, ‘ఎందుకు వదలము!? జుబైర్ మీ మేనత్త కొడుకు కదా!’ అన్నాడు. దానితో ఆయన (స) వదనం వివర్ణమయ్యింది. ఆయన (స) జుబైర్‌తో అన్నారు, ‘జుబైర్! నీ పొలానికి నీరుపట్టు నీరు గట్ల అంచుల వరకూ రానంత వరకూ ఇతని కోసం నీరు వదలకు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 4219) అంటే ఆ అన్సారీ ఆయన (స)కు కోపం తెప్పించినందువల్ల ఆయన (స) న్యాయంతో కూడిన తీర్పునిచ్చారు. అంతకుముందు ఇచ్చిన ఆదేశంలో అయితే ఇద్దరికీ రాయితీ దృష్టిలో ఉంచుకోవడం జరిగింది.”

సహీహ్ ముస్లిం గ్రంథంలో రబియ బిన్ కఅబ్ అస్లమీ (రజి) ఉల్లేఖించారు : ఆయన దైవప్రవక్త (స)తో, “స్వర్గంలో మీ సహచర్యం లభించాలి” అని విన్నవించుకున్నారు. దానికి ఆయన (స) అన్నారు, “అత్యధిక సజ్దాల (అత్యధిక నఫిల్ నమాజుల) ద్వారా నాకు సహాయం చెయ్యి.” (సహీహ్ ముస్లిం – హ.నెం. 754)

తిర్మిజీ గ్రంథంలోని ఒక హదీసులో ఉంది. అమానతుదారు, సత్యం పలికేవాడు అయిన వ్యాపారి, అంతిమదినాన ప్రవక్తలు, సిద్దీఖులు, షహీదుల వెంట ఉంటాడు. (తిర్మిజీ – హ.నెం. 1209 – రాజీ అంటే ఇటువంటి సహచర్యం లభించడం అంటే అల్లాహ్ కటాక్షమే. అల్లాహ్‌కు ప్రజల స్థితిగతులు బాగా తెలుసు. (రాజీ) (దివ్య ఖుర్ఆన్, అష్రఫుల్ హవాషీ)

فَلْيُقَاتِلْ فِيْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يَشْرُوْنَ الْحَيٰوةَ
الدُّنْيَا بِالْاٰخِرَةِ ؕ وَمَنْ يُّقَاتِلْ فِيْ سَبِيْلِ اللّٰهِ
فَيُقْتَلْ اَوْ يَغْلِبْ فَسَوْفَ نُؤْتِيْهِ اَجْرًا عَظِيْمًا ﴿74﴾
وَمَا لَكُمْ لَا تُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ
وَالْمُسْتَضْعَفِيْنَ مِنَ الرِّجَالِ وَالنِّسَآءِ
وَالْوِلْدَانِ الَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَاۤ اَخْرِجْنَا مِنْ
هٰذِهِ الْقَرْيَةِ الظَّالِمِ اَهْلُهَا ۚ وَاجْعَلْ لَّنَا مِنْ
لَّدُنْكَ وَلِيًّا ۙۚ وَّاجْعَلْ لَّنَا مِنْ لَّدُنْكَ
نَصِيْرًا ؕ ﴿75﴾
اَلَّذِيْنَ اٰمَنُوْا يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ ۚ وَالَّذِيْنَ
كَفَرُوْا يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ الطَّاغُوْتِ فَقَاتِلُوْۤا
اَوْلِيَآءَ الشَّيْطٰنِ ۚ اِنَّ كَيْدَ الشَّيْطٰنِ كَانَ
ضَعِيْفًا ۚ ﴿76﴾ ع 10 6 7
اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ قِيْلَ لَهُمْ كُفُّوْۤا اَيْدِيَكُمْ
وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ ۚ فَلَمَّا كُتِبَ
عَلَيْهِمُ الْقِتَالُ اِذَا فَرِيْقٌ مِّنْهُمْ يَخْشَوْنَ
النَّاسَ كَخَشْيَةِ اللّٰهِ اَوْ اَشَدَّ خَشْيَةً ۚ وَقَالُوْا
رَبَّنَا لِمَ كَتَبْتَ عَلَيْنَا الْقِتَالَ ۚ لَوْلَاۤ اَخَّرْتَنَاۤ
اِلٰۤى اَجَلٍ قَرِيْبٍ ؕ قُلْ مَتَاعُ الدُّنْيَا قَلِيْلٌ ۚ
وَالْاٰخِرَةُ خَيْرٌ لِّمَنِ اتَّقٰى ۫ وَلَا تُظْلَمُوْنَ
فَتِيْلًا ﴿77﴾

(74) పరలోక జీవితానికి బదులుగా ప్రాపంచిక జీవితాన్ని అమ్ముకున్నవారు, అల్లాహ్ మార్గంలో పోరాడాలి. ఇంకా అల్లాహ్ మార్గంలో పోరాడే వ్యక్తి స్వయంగా తాను షహీద్ (అమరగతిపొందితే) లేక ఆధిక్యత పొందితే అతి త్వరలో (రెండు పరిస్థితులలోనూ) మేము అతనికి ఎంతో గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తాము. (75) ముస్లింలారా! మీకేమయిపోయింది? బలహీనులయిన పురుషులు, స్త్రీలు, పిల్లలూ, "ఓ మా ప్రభూ! మమ్మల్ని జులుం చేసే ప్రజల ఈ బస్తీ నుండి తొలగించు. ఇంకా నీ తరఫు నుండి మా కోసం ఒక రక్షకుడిని ఏర్పాటు చెయ్యి. నీ తరఫునుండే ఎవరయినా సహాయకుడిని పుట్టించు" అని మొరపెట్టుకుంటుంటే, మీరు అల్లాహ్ మార్గంలో పోరాడరేమి? (76) విశ్వసించినవారు అల్లాహ్ మార్గంలో యుద్ధం చేస్తారు. తిరస్కారులు తాగూత్ (ధర్మవ్యతిరేక) మార్గంలో పోరాడతారు. కాబట్టి షైతాను మిత్రులయిన వారితో బాగా యుద్ధం చెయ్యండి. నిస్సందేహంగా షైతాను యుక్తి బలహీనమయినది. (77) (ప్రస్తుతానికి యుద్ధం నుండి) చెయ్యి ఆపి ఉంచండి. (ఇప్పుడు కేవలం) నమాజ్‌ను స్థాపించండి, జకాత్ చెల్లిస్తూ ఉండండి అని వారికి చెప్పడం జరిగింది. తర్వాత వారిపై యుద్ధం విధిగా చెయ్యబడినప్పుడు వారిలో కొందరు, అల్లాహ్‌కు భయపడవలసిన రీతిలో ప్రజలకు భయపడసాగారు. అంతకన్నా మించి, "ఓ మా ప్రభూ! నీవు మాపై యుద్ధాన్ని ఎందుకు విధిగా చేశావు? మరికొంత కాలం పాటు మాకు వ్యవధి ఎందుకు ఇవ్వలేదు?" అన్న వారి పరిస్థితి గమనించావా? వారికి చెప్పండి, "ప్రాపంచిక సుఖం తాత్కాలికమయినది." దైవభక్తిపరునికి పరలోకమే ఉత్తమమయినది. ఇంకా వారిపై రవ్వంత అయినా జులుం చేయబడదు.

أَيْنَ مَا تَكُونُوا يُدْرِككُّمُ الْمَوْتُ وَلَوْ كُنتُمْ فِي
بُرُوجٍ مُّشَيَّدَةٍ ۗ وَإِن تُصِبْهُمْ حَسَنَةٌ يَقُولُوا
هَٰذِهِ مِنْ عِندِ اللَّهِ ۖ وَإِن تُصِبْهُمْ سَيِّئَةٌ يَقُولُوا
هَٰذِهِ مِنْ عِندِكَ ۚ قُلْ كُلٌّ مِّنْ عِندِ اللَّهِ ۖ فَمَالِ
هَٰؤُلَاءِ الْقَوْمِ لَا يَكَادُونَ يَفْقَهُونَ حَدِيثًا ﴿78﴾

(78) మీరు ఎక్కడున్నా సరే, మీకు మరణం తప్పదు. పటిష్ఠమయిన కోటలలో మీరు సురక్షితంగా ఉన్నప్పటికీ వచ్చి తీరుతుంది. ఇంకా వారికి ఏదయినా లాభం చేకూరితే, “ఇది అల్లాహ్ తరఫు నుండి వచ్చింది” అంటారు. ఒకవేళ ఏదయినా నష్టం వాటిల్లితే, “ఇది నీ మూలంగానే వచ్చింది” అని నిందిస్తారు. మీరు (వారితో) అనండి, “సమస్తమూ అల్లాహ్ తరఫు నుండే జరుగుతుంది.” అసలు వారికేమయిపోయింది. విషయాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయరేమిటి?

مَّا أَصَابَكَ مِنْ حَسَنَةٍ فَمِنَ اللَّهِ ۖ وَمَا أَصَابَكَ
مِن سَيِّئَةٍ فَمِن نَّفْسِكَ ۚ وَأَرْسَلْنَاكَ لِلنَّاسِ
رَسُولًا ۚ وَكَفَىٰ بِاللَّهِ شَهِيدًا ﴿79﴾
مَّن يُطِعِ الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللَّهَ ۖ وَمَن تَوَلَّىٰ
فَمَا أَرْسَلْنَاكَ عَلَيْهِمْ حَفِيظًا ﴿80﴾

(79) ఒకవేళ నీకేదయినా లాభం చేకూరినా అది అల్లాహ్ తరఫు నుంచి వచ్చింది. ఏదయినా కష్టం కలిగితే అది నీ కర్మల ఫలితంగానే కలిగింది. (ఓ ముహమ్మద్!) మేము నిన్ను ప్రజలందరి కోసం ప్రవక్తగా చేసి పంపాము. దీనికి అల్లాహ్ సాక్ష్యం చాలు. (80) ప్రవక్తకు విధేయత చూపినవాడు (వాస్తవానికి) అల్లాహ్‌కు విధేయత చూపినట్లే. ఒకవేళ ఎవరైనా ముఖం తిప్పుకుంటే, మేము నిన్ను వారిపై కాపరిగా చేసి పంపలేదు.

وَيَقُولُونَ طَاعَةٌ فَإِذَا بَرَزُوا مِنْ عِندِكَ بَيَّتَ
طَائِفَةٌ مِّنْهُمْ غَيْرَ الَّذِي تَقُولُ ۖ وَاللَّهُ يَكْتُبُ
مَا يُبَيِّتُونَ ۖ فَأَعْرِضْ عَنْهُمْ وَتَوَكَّلْ عَلَى اللَّهِ ۚ
وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ﴿81﴾

(81) విధేయత చూపుతాము అని వారు నీతో అంటారు. కాని నీ వద్ద నుండి వెళ్ళిన తర్వాత వారిలోని కొందరు రాత్రివేళ సమావేశమయి నీ మాటలకు వ్యతిరేకంగా సంప్రదిస్తారు. అల్లాహ్ వారి మధ్య జరిగే సంప్రదింపులను వ్రాస్తూ పోతున్నాడు. కనుక వారిని పట్టించుకోవద్దు. అల్లాహ్‌పై నమ్మకం ఉంచు. అల్లాహ్‌పై నమ్మకం ఉంచటమే చాలు.

أَفَلَا يَتَدَبَّرُونَ الْقُرْآنَ ۚ وَلَوْ كَانَ مِنْ عِندِ غَيْرِ
اللَّهِ لَوَجَدُوا فِيهِ اخْتِلَافًا كَثِيرًا ﴿82﴾

(82) మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధగా పరిశీలించరా? ఈ ఖుర్ఆన్ గనక అల్లాహ్ తప్ప మరెవరి ద్వారా అయినా వచ్చివుంటే అందులో అనేక విభేదాలు చూసేవాడివి.

وَإِذَا جَآءَهُمْ أَمْرٌ مِّنَ ٱلْأَمْنِ أَوِ ٱلْخَوْفِ أَذَاعُوا۟
بِهِۦ ۖ وَلَوْ رَدُّوهُ إِلَى ٱلرَّسُولِ وَإِلَىٰٓ أُو۟لِى ٱلْأَمْرِ
مِنْهُمْ لَعَلِمَهُ ٱلَّذِينَ يَسْتَنۢبِطُونَهُۥ مِنْهُمْ ۗ
وَلَوْلَا فَضْلُ ٱللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُۥ لَٱتَّبَعْتُمُ
ٱلشَّيْطَٰنَ إِلَّا قَلِيلًا ﴿83﴾

فَقَٰتِلْ فِى سَبِيلِ ٱللَّهِ لَا تُكَلَّفُ إِلَّا نَفْسَكَ
وَحَرِّضِ ٱلْمُؤْمِنِينَ ۖ عَسَى ٱللَّهُ أَن يَكُفَّ بَأْسَ
ٱلَّذِينَ كَفَرُوا۟ ۚ وَٱللَّهُ أَشَدُّ بَأْسًا وَأَشَدُّ
تَنكِيلًا ﴿84﴾

مَّن يَشْفَعْ شَفَٰعَةً حَسَنَةً يَكُن لَّهُۥ نَصِيبٌ
مِّنْهَا ۖ وَمَن يَشْفَعْ شَفَٰعَةً سَيِّئَةً يَكُن لَّهُۥ
كِفْلٌ مِّنْهَا ۗ وَكَانَ ٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ
مُّقِيتًا ﴿85﴾

وَإِذَا حُيِّيتُم بِتَحِيَّةٍ فَحَيُّوا۟ بِأَحْسَنَ مِنْهَآ أَوْ
رُدُّوهَآ ۗ إِنَّ ٱللَّهَ كَانَ عَلَىٰ كُلِّ شَىْءٍ حَسِيبًا ﴿86﴾
ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۚ لَيَجْمَعَنَّكُمْ إِلَىٰ يَوْمِ ٱلْقِيَٰمَةِ
لَا رَيْبَ فِيهِ ۗ وَمَنْ أَصْدَقُ مِنَ ٱللَّهِ حَدِيثًا ﴿87﴾ ع 11 11 8

(83) శాంతి లేక భయాందోళనకి సంబంధించిన వార్త ఏదయినా వారికి చేరినప్పుడు వారు దాన్ని వెంటనే ప్రసారం చేసివేస్తారు. వారు గనక దాన్ని ప్రవక్త లేక బాధ్యతాపరుడయిన అధికారికి అందజేసివుంటే దాని నుండి సరయిన ఫలితాన్ని గ్రహించగలవారికి అది చేరి ఉండేది. అల్లాహ్ అనుగ్రహం, ఆయన కారుణ్యం నీ వెంట ఉండి ఉండకపోతే నీవు కొందరు తప్ప మిగతా వారితో షైతాను వెనుక చేరిపొయ్యేవాడివి. (84) కనుక, మీరు దైవమార్గంలో పోరాడండి. మీపై కేవలం మీ బాధ్యత మాత్రమే ఉంది. ముస్లింలను ధర్మపోరాటానికి ప్రేరేపించండి. ఈ విధంగా అల్లాహ్, తిరస్కారుల యుద్ధాన్ని బహుశా నివారించవచ్చు. స్వయంగా అల్లాహ్ వారితో తలపడటానికి వారిని శిక్షించడానికి బహు కఠినుడు. (85) మేలుకోసం సిఫారసు చేసేవాడు, దాని నుండి అతడు భాగం పొందుతాడు. చెడు పనికోసం సిఫారసు చేసేవాడు కూడా అందులో తన భాగాన్ని పొందుతాడు. అల్లాహ్ ప్రతి దానినీ గమనిస్తాడు. (86) మీకు ఎవరైనా సలామ్ చేస్తే మీరు దానికి ఉత్తమంగా సమాధానం చెప్పండి. లేదా కనీసం అదే విధంగానైనా బదులివ్వండి. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతిదాన్ని లెక్క రాసి ఉంచుతాడు. (87) అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. అంతిమ దినం నాడు ఆయన అందర్నీ ప్రోగు చేస్తాడు. ఆ దినం రావడంలో ఎటువంటి సందేహం లేదు. అల్లాహ్ మాటకన్నా సత్యమైన మాట మరెవరిది కాగలదు?

71 – 87 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల సంబంధం : మునుపటి వాక్యాలలో, ముస్లింలకు వారు అల్లాహ్‌కు, దైవప్రవక్తకూ విధేయత చూపాలని ఆదేశించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ముస్లింలు కలిసికట్టుగా ప్రపంచాన్నుండి జులుంను, అన్యాయాన్నీ, అవిశ్వాసాన్ని ఎదుర్కోవాలని ఆదేశించబడుతోంది.

https://teluguislam.net/quran/

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ సెలవిస్తున్నాడు. "మీకేమయిపోయింది? అల్లాహ్ మార్గంలో పోరాటం చెయ్యరేమిటి? చాలామంది బలహీనులు, నిస్సహాయులైన పురుషులు, స్త్రీలు, పిల్లలూ 'ఓ మా ప్రభూ! జులుం చేసే పౌరులు ఉన్న ఈ బస్తీ నుండి మమ్మల్ని తరలించాలని' మొరపెట్టుకుంటున్నారు కదా!"

ఈనాడు ప్రపంచంలో దౌర్జన్యం అమితంగా పెరిగిపోయింది. జులుంను, అన్యాయాన్నీ అంతం చెయ్యడానికి ముస్లింలు కృషి చెయ్యకపోతే మరెవరు చేస్తారు?

కపటులు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసిస్తున్నామని బీరాలు పలుకుతారు. కాని అజ్ఞానులను ఎదుర్కోమని ఆదేశించబడినప్పుడు వీరు వెనకాడతారు.

కపటులు నమాజ్ చెయ్యడానికి సిద్ధపడుతున్నారు. కాని అధర్మంతో, జులుంతో, అన్యాయంతో తలపడటానికి మాత్రం సిద్ధంగా ఉండరు. కాబట్టి జులుం అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ నినదించడం అన్నింటికన్నా గొప్ప విధేయత. దాని ప్రతిఫలం పుణ్యం కూడా ఎక్కువే.

71 – 78 ఆయత్‌ల వివరణ :

ఉహద్ యుద్ధంలో అబూ సుఫ్యాన్ తన విజయం గురించి ప్రకటించాడు. చుట్టుప్రక్కల తెగలలోని ముస్లింలకు వ్యతిరేకంగా ఉత్సాహం పెరిగిపోయింది. మదీనాకు వెలుపల ముస్లింల ధన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. కనుక వారిని అప్రమత్తంగా వుండి ఆచితూచి అడుగువేయాలని రక్షణ సామగ్రిని వెంట ఉంచుకోవాలని ఒకరిద్దరు గాక మూకుమ్మడిగా బయలుదేరాలని సూచించబడింది. (తైసీరుల్ ఖుర్ఆన్)

ఇక్కడ యుద్ధం విషయంతో సంబంధం కల కపటుల అవిధేయత గురించిన ప్రస్తావన మొదలవుతుంది. ప్రతీ జమాఅత్‌లోనూ కొందరు విశ్వాసం, నమ్మకం లేనివారు, పట్టుదల, ధైర్యం లోపించిన వారు ఉంటారు. దీక్షతో, ధైర్యంతో ఏదయినా చర్య తీసుకోబడటం చూసి వారు తమ బలహీనత కారణంగా తామూ ఆ పని చేయరు. ఇతరులూ ఆ పని చేయడాన్ని సహించరు. ఇక ఆ జమాఅత్ ఏదయినా చర్యకు పూనుకున్నప్పుడు దూరంగా ఉంటూ ఇతరుల వలె తమాషా చూస్తూ ఉంటారు. ఏదయినా సంఘటన జరిగినప్పుడు సంతోషపడుతూ అంటారు, "ఇంకా నయం, మేము వారితో చేరకుండా ఉన్నాం." ఒకవేళ విజయం లభిస్తే అసూయాగ్నితో మాడి మసి అవుతూ, "అరెరే మేము కూడా తోడ్పడివుంటే ఈనాడు విజయంలో మాకూ భాగం ఉండేది కదా!" అంటారు. అంటే వారి వ్యక్తిత్వం జమాఅత్ ఉనికికి బొత్తిగా సంబంధం లేదన్నట్లుగా ఉంటుంది. జమాఅత్ నష్టం తమ నష్టం కాదు. జమాఅత్ విజయం తమ విజయం కాదన్నట్లుగా ఉంటారు. ఇస్లాం ఆరంభ కాలంలోనూ ఇలాంటి వారు ఉండేవారు. దివ్య ఖుర్ఆన్ వారి కర్మల్ని వివరిస్తోంది. వారిని విశ్వాసులుగా కాక మునాఫిక్‌లు (కపటులుగా నిర్ణయిస్తోంది – తర్జుమానుల్ ఖుర్ఆన్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్)

శత్రువు పట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మపోరాటానికి సన్నద్ధులు కావాలని ఆదేశించిన తరువాత ముస్లింలను ధర్మ యుద్ధానికి ప్రోత్సహించడం జరిగింది. ప్రపంచాన్ని అమ్మి పరలోకాన్ని ఖరీదు చేయగోరేవారు, అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయాలని, అల్లాహ్ మార్గంలో జిహాద్ చేస్తున్నవారు షహీదులు (అమరగతులు) అయినా లేక విజేతలయి ఇళ్ళకు మరలినా, రెండు స్థితులలోనూ అల్లాహ్ వారికి గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తాడని చెప్పబడింది.

దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు : "అల్లాహ్ మార్గంలో జిహాద్ కోసం బయలుదేరేవారికి అల్లాహ్ బాధ్యత వహిస్తాడు. ఇంకా ఇలా అంటాడు, అతడు గనక నా మార్గంలో జిహాద్ సంకల్పంతో బయలుదేరితే, నన్ను విశ్వసించినట్లయితే, నా ప్రవక్తలను ధృవీకరిస్తే నేను అతనికి బాధ్యుడ్ని. అతడ్ని స్వర్గానికి చేర్చడంగానీ, ప్రతిఫలం, యుద్ధప్రాప్తి (గనీమత్) తో అతడ్ని ఇంటికి పంపడం గానీ, నా పూచీ (తైసీరుర్రహ్మాన్, లి బయానుల్ ఖుర్ఆన్)

జులుం చేసే ప్రజలున్న బస్తీ అంటే (అవతరణా కాలాన్ని బట్టి) మక్కా నగరం, హిజ్రత్ చేసి కొందరు అనుచరులతో మదీనాకు ప్రవక్త (స) వెళ్ళగా మక్కాలో మిగిలినవారు ప్రత్యేకించి వృద్ధులు, స్త్రీలు, పిల్లలు తిరస్కారుల హింసా దౌర్జన్యాలను తట్టుకోజాలక, సహాయం కోసం అల్లాహ్కు మొరపెట్టుకున్నారు. అప్పుడు అల్లాహ్ ముస్లింలను అప్రమత్తం చేశాడు.

మీరు ఈ బలహీనులను తిరస్కారుల నుండి విముక్తులు చేయడానికి ఎందుకు జిహాద్ (ధర్మపోరాటం) చెయ్యరు? ఈ ఆయత్ను ఆధారంగా చేసుకుని ఉలమాలు అన్నారు, "ఏ ప్రాంతంలోనయినా ముస్లింలు ఈ విధంగా హింసాదౌర్జన్యాలకు ఎర అయి తిరస్కారుల చక్రబంధంలో చిక్కుకుని ఉంటే ఆ తిరస్కారుల దౌర్జన్యాల నుండి కాపాడేందుకు జిహాద్ చేయవలసిన బాధ్యత మిగతా ముస్లింలపై ఉంది. ఇది జిహాద్లో రెండవ రకం. దైవవాణిని ఉన్నతం చేయడం అంటే దైవధర్మ ప్రచార, ప్రచురణ, దైవవాణి ఆధిక్యత సాధించడానికి పోరాడటం. ఇంతకు మునుపు ఆయత్లోను, ఆ తర్వాత ఆయత్లోను దీని ప్రస్తావన వచ్చింది. (అహ్సనుల్ బయాన్).

ప్రాపంచిక అనాసక్తత గురించి ప్రోత్సాహం

తర్వాత చెప్పబడింది, "దైవభీతిపరుని కోసం పరలోకం ఉత్తమమయినది. అంటే దైవభీతిపరునికి పరలోకం అతని ప్రాపంచికత కంటే ఉత్తమమయినది. మీకు మీ కర్మల ప్రతిఫలం పూర్తిగా ఇవ్వబడుతుంది. మీపై ఏ మాత్రం జులుం చెయ్యబడదు." ఇందులో ముస్లింలకు ప్రాపంచికతపట్ల నిరపేక్షత, పరలోకం పట్ల ఆపేక్షపై ఆసక్తి కలిగించబడింది. వారికి ధర్మపోరాటం పట్ల ఉత్సాహం కలిగించబడింది. (ఫజ్లుల్ కబీర్ – తఫ్సీర్ ఇబ్నె కసీర్)

78 ఆయత్ వివరణ : అంటే ఎట్టి పరిస్థితిలోనూ మీకు మరణం నుండి విముక్తి లేదు. మరి అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయడానికి ఎందుకు తటపటాయిస్తున్నారు? దీని ఉద్దేశ్యం జిహాద్కు పురిగొల్పడమే (కబీర్). కపటులు జిహాద్ అంటే వెనుకాడతారు. చావుకు భయపడతారని పైన తెలుపబడింది. ఇక్కడ దానికన్నా చెడు స్వభావం మరొకదాని గురించి చెప్పబడుతోంది. అంటే దారిద్ర్యాన్ని దైవ ప్రవక్తకు అంటగట్టడం (కబీర్). ఇక్కడ అల్ హసన అంటే సహాయం, ఆధిక్యత, సుసంపన్నత వగైరా అన్నమాట. దానికి బదులుగా, "అల్ సయ్యిఅహ్" అంటే, పీడ, కష్టం, హత్య, పరాజయం వగైరా అన్నమాట. ఇది వారి కర్మకు జవాబు.మేలు, కీడు రెండూ ఆయన తరఫునే, ఆయన ఆజ్ఞతోనే కలుగుతాయి. ప్రతిదాన్ని పుట్టించేవాడు ఆయనే. పీడ, కష్టాలు మరొకరి దారిద్ర్యం కారణంగా అని చెప్పడం శుద్ధ తప్పు. ఇది కపటుల ప్రస్తావన. యుద్ధ వ్యూహం ఫలించి విజయం, యుద్ధప్రాప్తి (మాలెగనీమత్) లభిస్తే వారు ఇది అల్లాహ్ తరఫున అంటే యాదృచ్ఛికంగా జరిగింది అంటారు. ప్రవక్త (స) గారి వ్యూహంతో ఏకీభవించేవారు కాదు. బెడిసికొడితే ఆరోపణలు చేస్తారు. షాహ్ వలియుల్లాహ్ (రహ్మ.లై) గారు ప్రవక్త (స) వ్యూహం గురించి ఇలా అంటారు – అంతా అల్లాహ్ తరఫున జరుగుతుంది. అంటే ప్రవక్త వ్యూహం దైవికంగా తోచినమాట. అది ఎన్నటికీ సరయినదే. ఒకవేళ మీ తప్పు వల్ల వ్యూహం బెడిసికొడితే అల్లాహ్ దాన్ని సంస్కరిస్తాడు. తరువాత ఆయత్లో వివరంగా తెలియజేస్తున్నాడు. (అష్రఫుల్ హవాషీ, దివ్య ఖుర్ఆన్).

79వ ఆయత్ : ఏదయినా చెడు ఎదురయితే అది మీ దుష్కర్మ ఫలితమే. దాన్ని ఇతరుల నెత్తిన రుద్దకండి, ఇస్లాం సందేశహరుడు అంటే దైవప్రవక్త, సందేశహరుని పని దైవ సందేశాన్ని అందించడమే ఒప్పుకోవడం, ఒప్పుకోకపోవడం మీ వంతు, మీరు ఆ ఆదేశాలకు విధేయులు కాకుంటే, అందుకు దుష్పరిణామాలు ఎదురవుతే దాని బాధ్యత ఇస్లాం సందేశహరునిపై కాదు, మీపైనే ఉంటుంది.

80వ ఆయత్ : ఈ ఆయత్, ఇంకా ఇటువంటి ఆయత్ల ద్వారా ప్రవక్త విధేయత అంటే వాస్తవానికి అల్లాహ్ విధేయతయేనని, ప్రవక్త ఏ ఆదేశం ఇచ్చినా అది అల్లాహ్ తరఫునే ఇస్తాడని స్పష్టమవుతోంది. ఇంకా హజ్రత్ ముహమ్మద్ (స)కు ప్రవక్తగా విధేయత ఆయన (స) జీవితకాలంలోనూ, మరణానంతరం కూడా చేయాలి. మనకు ఆయన (స) ఆదేశాలు తెలుసుకోవడానికి నిరూపించబడిన సున్నత్లు మరియు ప్రామాణిక హదీసులు ఆధారం.

వాటిని అనుసరించడం ఆయన విధేయతకు తార్కాణం. వాటిని తిరస్కరించడం ఆయన (స) కు అవిధేయత చూపడమే కాగలదు. అంటే ప్రజలను బలవంతంగా ధర్మమార్గంపై నడిపింప చేయడం ప్రవక్త బాధ్యత కాదు. ప్రజలకు దైవ సందేశాన్ని అందజేయడం మాత్రమే ప్రవక్త బాధ్యత. (దావతుల్ ఖుర్ఆన్, 1వ సంపుటి, 5వ భాగం)

81వ ఆయత్ : దివ్య ఖుర్ఆన్ నుండి మార్గదర్శకత్వం పొందటానికి దానిని శ్రద్ధగా పరిశీలించడం, అన్వేషించడం చేయాలని తాకీదు చేయబడుతోంది. ఈ గ్రంథంలోని సత్యతను పరిశీలించడానికి ఒక ప్రమాణాన్ని కూడా చూపడం జరిగింది. ఈ ఖుర్ఆన్ గనక మానవ కల్పిత వాణి అయినట్లయితే ఇందులో (తిరస్కారులు భావిస్తున్నట్లుగా) దాని వ్యాసాలలోనూ, వివరించబడిన సంఘటనలలోనూ వైరుధ్యాలు, విభేదాలు ఉండేవి. ఎందుకంటే ఇది మామూలు గ్రంథం కాదు. ఒక సవివరమయిన పెద్ద గ్రంథం, దీని ప్రతి భాగమూ గౌరవనీయతలో భావపూరిత సంభాషణలో వాసికెక్కింది. వాస్తవానికి మానవ కల్పితమైన పెద్ద సంకలనాలలో భాష ప్రామాణికత, అనర్గళత, భావ సౌందర్యం స్థిరంగా ఉండవు. మరో విషయం, ఇందులో అగోచర జ్ఞాని అయిన అల్లాహ్ తప్ప ఇతరులు వివరించేవి పూర్వపు జాతుల గాథలు వివరించబడ్డాయి.

మూడో విషయం, ఈ గాథలు, సంఘటనలలో పరస్పర వైరుధ్యం, భేదాభిప్రాయం లేనేలేవు. వాటిలోని అతి స్వల్ప భాగం కూడా ఖుర్ఆన్‌లోని మూలంతో విభేదించదు. మనిషి గనక గత సంఘటనల్ని వివరించినట్లయితే అందులో క్రమబద్ధత (కంటిన్యుటి) లోపిస్తుంది. వాటి వివరాలలో వైవిధ్యం, విభేదం కానవస్తాయి. దివ్య ఖుర్ఆన్ మానవ సంబంధమైన ఈ బలహీనతలన్నింటి నుండి పరిశుద్ధంగా ఉంది అంటే దాని అర్థం ఇది దైవదూత ద్వారా తన కడపటి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) పై అవతరింపచేయబడిన దైవవాణి అని స్పష్టమవుతోంది (తఫ్సీర్, అహ్సనుల్ బయాన్).

82వ ఆయత్ : కపటుల గురించే చెప్పబడుతోన్న విషయం ఇది. వారు గనక దివ్య ఖుర్ఆన్‌ను స్పష్టంగా విని, దాని అర్థం, దానిలోని అంశాలపై శ్రద్ధగా దృష్టిసారిస్తే వారికి ప్రవక్త (స) ధర్మబద్ధులని, ఆయన తెచ్చిన ధర్మం కూడా ధర్మబద్ధమైనదేనన్న ఎరుక వారికి లభించి ఉండేది. వారి హృదయాలను భ్రష్టుపట్టించి, వారి భావనల్ని దుర్గంధభరితం చేసిన కాపట్యం నుండి వారికి విముక్తి లభించేది.

ఆ తర్వాత అల్లాహ్ స్పష్టం చేశాడు. ఈ ఖుర్ఆన్ ధర్మంపై ఆధారపడింది. ఇది దైవవాణి, ఇది గనక దైవేతర వాణి అయినట్లయితే ఇందులో విభేదం, అశాంతి, వైరుధ్యం ప్రత్యేకించి అగోచర విషయాలలో ఉండేది. కాని ఇందులో అటువంటిదేదీ లేదు. వందల కొద్దీ అగోచర విషయాలపై వివరణలున్నాయి. కాలక్రమంలో వాటి ధృవీకరణ, సమర్థన లభిస్తూ పోతున్నాయి. కనుక కపటులు తమ కాపట్యాన్ని వీడి ఈ ఖుర్ఆన్‌ను విశ్వసించాలి. (తైసీరుర్రహ్మాన్, లి బయానుల్ ఖుర్ఆన్)

84వ ఆయత్ : పై ఆయత్‌లలో జిహాద్ (ధర్మ యుద్ధం) కోసం ప్రేరణ కల్పించిన తర్వాత కపటుల కార్యకలాపాల ప్రస్తావన ఉంది. ఈ ఆయత్‌లో కపటులు మిమ్మల్ని అనుసరించడం లేక అనుసరించకపోవటాన్ని ఖాతరు చేయకండని, ఆయన బాధ్యత స్వయంగా జిహాద్‌కు బయలుదేరి ఇతరులకూ ప్రేరణ కల్పించాలని" ప్రవక్తకూ సూచించబడుతోంది.

అల్లాహ్ తరఫు నుండి "అసా" అన్న పదం నమ్మకం అన్న భావనలో వినియోగించబడింది. ఇక ఈ ఆయత్‌లో అతి త్వరలోనే తిరస్కారుల ప్రాబల్యం అణగిపోయి, ముస్లింలకు ఆధిక్యత లభించగలదని వాగ్దానం చెయ్యబడుతోంది. (అష్రఫుల్ హవాషీ–85)

హజ్రత్ అబూ మూసా (రజి) ఉల్లేఖించారు, ఆయన (స) వద్దకు ఎవరైనా యాచించేవాడు వచ్చి ఏదయినా అడిగితే, ఆయన (స) సహాబాలతో పలికేవారు, "మీరు సిఫారసు చెయ్యండి. మీకు పుణ్యం లభిస్తుంది. అల్లాహ్ తాను కోరిన దానిని తన ప్రవక్త నోట జారీ చేయిస్తాడు. లేదా నిర్ణయం చేయిస్తాడు." (సహీహ్ బుఖారీ – హ.నెం. 1342) (తైసీరుల్ ఖుర్ఆన్).

فَمَا لَكُمْ فِي الْمُنٰفِقِيْنَ فِئَتَيْنِ وَاللّٰهُ اَرْكَسَهُمْ
بِمَا كَسَبُوْا ؕ اَتُرِيْدُوْنَ اَنْ تَهْدُوْا مَنْ اَضَلَّ
اللّٰهُ ؕ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَلَنْ تَجِدَ لَهٗ
سَبِيْلًا ﴿88﴾

وَدُّوْا لَوْ تَكْفُرُوْنَ كَمَا كَفَرُوْا فَتَكُوْنُوْنَ سَوَآءً
فَلَا تَتَّخِذُوْا مِنْهُمْ اَوْلِيَآءَ حَتّٰى يُهَاجِرُوْا فِيْ
سَبِيْلِ اللّٰهِ ؕ فَاِنْ تَوَلَّوْا فَخُذُوْهُمْ وَاقْتُلُوْهُمْ
حَيْثُ وَجَدْتُّمُوْهُمْ ۪ وَلَا تَتَّخِذُوْا مِنْهُمْ وَلِيًّا
وَّلَا نَصِيْرًا ۙ﴿89﴾

(88) కపటుల విషయంలో మీరు రెండు వర్గాలుగా మారిపోయారేమిటి? అల్లాహ్ వారిని వారి కర్మల ఫలితంగా వెనక్కి మరల్చాడు. అల్లాహ్ దారి తప్పించిన వారిని మీరు సన్మార్గంలో తీసుకురావాలనుకుంటున్నారా? వాస్తవానికి అల్లాహ్ దారి తప్పించిన వారు సన్మార్గంలోకి రావడం మీరు చూడలేరు.

(89) వారు తిరస్కారులయిన విధంగానే మీరూ తిరస్కారులు కావాలని, ఆ విధంగా అందరూ సమానులు కావాలని వారనుకుంటున్నారు. కనుక వారు అల్లాహ్ మార్గంలో హిజ్రత్ చేసి రానంతవరకూ వారిలో ఎవరినీ మిత్రులుగా చేసుకోవద్దు. వారు అలా చేయని పక్షంలో వారు ఎక్కడ కనపడితే అక్కడ వారిని పట్టుకొని వధించండి. వారిలో ఎవరినీ మిత్రులుగా, సహాయకులుగా చేసుకోకండి.

86వ ఆయత్ : అంటే ఎవరయినా మీకు సలామ్ చేస్తే అతడి సలామ్ కన్నా ఉత్తమ జవాబు చెప్పండి. లేదా అతడి సలాముకు సమానమయిన జవాబు ఇవ్వటం విధి (ఫర్జ్). అంతకన్నా ఉత్తమంగా బదులివ్వటం ముస్తహబ్ (అభిలషణీయం) – సల్మాన్ ఫార్సీ – ఒక వ్యక్తి దైవప్రవక్త (స) దగ్గరకు వచ్చి, "అస్సలాము అలైక యా రసూలుల్లాహ్" అన్నాడు. జవాబుగా ఆయన (స) "అలైకస్సలాము వ రహ్మతుల్లాహ్" అన్నారు. మరొక వ్యక్తి వచ్చి, "అస్సలాము అలైక యా రసూలు వ రహ్మతుల్లాహ్" అన్నాడు. ఆయన (స) "వ అలైక స్సలాము వ రహ్మతుల్లాహి, వ బరకాతుహు" అని జవాబిచ్చారు. తిరిగి మూడవ వ్యక్తి వచ్చి అన్నాడు, "అస్సలాము అలైక యా రసూలుల్లాహ్ వ రహ్మతుల్లాహి, వ బరకాతుహు." ఆయన (స) జవాబిచ్చారు, "వ అలైక్" ఆ వ్యక్తి అడిగాడు, "దైవప్రవక్తా! (స) మీపై నా తల్లిదండ్రులు అర్పింపబడుగాక! తమరికి ఫలానా వ్యక్తులు వచ్చి సలాం చేస్తే వారికి మీరు నాకు జవాబిచ్చిన దానికంటే అధికంగా జవాబిచ్చారు కదా!" అని సందేహపడ్డాడు. "నీవు మా కోసం ఏమీ వదల్లేదుకదా!" అన్నారు. అంటే అధికంగా పలకవలసిన పదాలను నీవు సలామ్‌లోనే చేర్చి చెప్పావు. మేము జవాబివ్వడానికి ఏం మిగిలిందని? ఆయన (స) తిరిగి అతడికి ఈ ఆయత్ చదివి వినిపించారు. ఇలా సెలవిచ్చారు, "సలామ్‌కు సమానంగా జవాబివ్వబడింది." (ఇబ్నె జరీర్ ఇబ్నె అబీ హాకిమ్). ఈ హదీసును బట్టి, సలామ్ చేసేవాడు జవాబులోని ప్రతి పదాన్ని సలామ్‌లోనే అధికం చేశాడు. కనుక ఇటువంటి సలాముకు జవాబులో అధికం చేయడం జరగదు. అధికం చేసి జవాబు చెప్పడం శాస్త్రోక్తం అయి ఉంటే దైవప్రవక్త (స) ఆ పదాలను తప్పక చదివించేవారు.

కారుణ్యమూర్తి (స) సెలవిచ్చారు, "ఎవరి చేతుల్లోనయితే నా ప్రాణాలు ఉన్నాయో, ఆయన సాక్షి! మీరు విశ్వాసులు కానంతవరకూ స్వర్గంలో ప్రవేశించలేరు. పరస్పరం ప్రేమించుకోనంతవరకూ విశ్వాసులు కాలేరు. పరస్పరం ప్రేమించుకునేందుకు మీరు ఏం చెయ్యాలో చెప్పనా? పరస్పరం సలామ్‌ను వ్యాపింపచెయ్యండి" (సహీహ్ ముస్లిం – హ.నెం. 81) (ఫజ్లుల్ కబీర్ ముక్తసరిగా తఫ్సీర్ ఇబ్నె కసీర్)

(90) అయితే మీతో ఒప్పందం కుదుర్చుకున్న వర్గంతో చేరిపోయిన కపటులు, ఇంకా మీ వద్దకు మానసికంగా విసిగిపోయి, మీకు వ్యతిరేకంగా గానీ, తమ జాతివారితో గానీ పోరాడని కపటులు ఈ ఆజ్ఞ నుండి మినహాయించబడ్డారు. అల్లాహ్ కోరితే వారికి మీపై ఆధిక్యత నిచ్చేవాడే. దాంతో వారు మీతో పోరాడేవారే. ఇప్పుడు వారు యుద్ధానికి ఆమోదించక, రంగం నుండి తప్పుకుని మీతో రాజీకి సిద్ధపడితే వారిమీద చెయ్యి చేసుకోవడానికి అల్లాహ్ మీకు అవకాశం మిగల్చలేదు. (91) ఇంకా మీకు మరో రకం కపటులు కూడా తారసపడతారు. వారు మీతోనూ తమ జాతివారితోనూ శాంతియుతంగా ఉండగోరుతారు. కాని, వారికి అవకాశం దొరికిందా వెంటనే వారు ముందుకు దూకుతారు. ఇటువంటి కపటులు మీతో పోరుకు దూరంగా ఉండకపోతే, రాజీకి సిద్ధపడకపోతే, తమ చేతిని (యుద్ధం నుండి) ఆపుకోకపోయినట్లయితే వారు ఎక్కడ ఉన్నా ఖైదు చేయండి. వారిని వధించండి. ఇటువంటి వారి కోసం మేము పూర్తి స్వేచ్ఛనిచ్చాము. (92) ఒక విశ్వాసిని వధించడం, మరొక విశ్వాసికి శోభించదు. అయితే పొరపాటున ఒక విశ్వాసిని హత్యచేస్తే పరిహారంగా ఒక విశ్వాసి అయిన బానిసను విడుదల చేయాలి. ఇంకా హతుని వారసులకు రక్తపరిహారం కూడా చెల్లించాలి. ఒకవేళ అతన్ని క్షమించడం జరిగితే అక్కరలేదు. హతుడు విశ్వాసియే అయి ఉండి మీ శత్రువర్గానికి చెందినవాడయితే కేవలం ఒక ముస్లిం బానిసను విడుదల చేయాలి. ఒకవేళ మీతో ఒప్పందం కుదుర్చుకున్న వర్గం వారికి సంబంధించిన వాడయితే వారసులకు రక్తపరిహారం చెల్లించాలి. దానితో పాటు ముస్లిం బానిసనూ విడుదల చేయవలసి ఉంటుంది. హంతకునికి స్తోమత లేనిపక్షంలో వరుసగా రెండు మాసాలు ఉపవాసం పాటించాలి. తౌబా చేసి అల్లాహ్‌ను వేడుకునే పద్ధతి ఇదే. అల్లాహ్ సర్వజ్ఞాని, గొప్ప వివేకి.

اِلَّا الَّذِيۡنَ يَصِلُوۡنَ اِلٰى قَوۡمٍۢ بَيۡنَكُمۡ وَبَيۡنَهُمۡ
مِّيۡثَاقٌ اَوۡ جَآءُوۡكُمۡ حَصِرَتۡ صُدُوۡرُهُمۡ اَنۡ
يُّقَاتِلُوۡكُمۡ اَوۡ يُقَاتِلُوۡا قَوۡمَهُمۡ ؕ وَلَوۡ شَآءَ اللّٰهُ
لَسَلَّطَهُمۡ عَلَيۡكُمۡ فَلَقٰتَلُوۡكُمۡ ۚ فَاِنِ
اعۡتَزَلُوۡكُمۡ فَلَمۡ يُقَاتِلُوۡكُمۡ وَاَلۡقَوۡا اِلَيۡكُمُ
السَّلَمَ ۙ فَمَا جَعَلَ اللّٰهُ لَـكُمۡ عَلَيۡهِمۡ سَبِيۡلًا ﴿90﴾
سَتَجِدُوۡنَ اٰخَرِيۡنَ يُرِيۡدُوۡنَ اَنۡ يَّاۡمَنُوۡكُمۡ
وَيَاۡمَنُوۡا قَوۡمَهُمۡ ؕ كُلَّمَا رُدُّوۡۤا اِلَى الۡفِتۡنَةِ
اُرۡكِسُوۡا فِيۡهَا ۚ فَاِنۡ لَّمۡ يَعۡتَزِلُوۡكُمۡ وَيُلۡقُوۡۤا
اِلَيۡكُمُ السَّلَمَ وَيَكُفُّوۡۤا اَيۡدِيَهُمۡ فَخُذُوۡهُمۡ
وَاقۡتُلُوۡهُمۡ حَيۡثُ ثَقِفۡتُمُوۡهُمۡ ؕ وَاُولٰۤـئِكُمۡ
جَعَلۡنَا لَـكُمۡ عَلَيۡهِمۡ سُلۡطٰنًا مُّبِيۡنًا ﴿91﴾ ع 12 4 9
وَمَا كَانَ لِمُؤۡمِنٍ اَنۡ يَّقۡتُلَ مُؤۡمِنًا اِلَّا خَطَـًٔا ۚ
وَمَنۡ قَتَلَ مُؤۡمِنًا خَطَـًٔا فَتَحۡرِيۡرُ رَقَبَةٍ مُّؤۡمِنَةٍ
وَّدِيَةٌ مُّسَلَّمَةٌ اِلٰٓى اَهۡلِهٖۤ اِلَّاۤ اَنۡ يَّصَّدَّقُوۡا ؕ فَاِنۡ
كَانَ مِنۡ قَوۡمٍ عَدُوٍّ لَّـكُمۡ وَهُوَ مُؤۡمِنٌ فَتَحۡرِيۡرُ
رَقَبَةٍ مُّؤۡمِنَةٍ ؕ وَاِنۡ كَانَ مِنۡ قَوۡمٍۢ بَيۡنَكُمۡ
وَبَيۡنَهُمۡ مِّيۡثَاقٌ فَدِيَةٌ مُّسَلَّمَةٌ اِلٰٓى اَهۡلِهٖ وَتَحۡرِيۡرُ
رَقَبَةٍ مُّؤۡمِنَةٍ ۚ فَمَنۡ لَّمۡ يَجِدۡ فَصِيَامُ شَهۡرَيۡنِ
مُتَتَابِعَيۡنِ تَوۡبَةً مِّنَ اللّٰهِ ؕ وَكَانَ اللّٰهُ عَلِيۡمًا
حَكِيۡمًا ﴿92﴾

وَمَنْ يَّقْتُلْ مُؤْمِنًا مُّتَعَمِّدًا فَجَزَآؤُهٗ جَهَنَّمُ
خٰلِدًا فِيْهَا وَغَضِبَ اللّٰهُ عَلَيْهِ وَلَعَنَهٗ وَاَعَدَّ لَهٗ
عَذَابًا عَظِيْمًا ﴿93﴾
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا ضَرَبْتُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ
فَتَبَيَّنُوْا وَلَا تَقُوْلُوْا لِمَنْ اَلْقٰۤى اِلَيْكُمُ السَّلٰمَ
لَسْتَ مُؤْمِنًا ۚ تَبْتَغُوْنَ عَرَضَ الْحَيٰوةِ
الدُّنْيَا ۫ فَعِنْدَ اللّٰهِ مَغَانِمُ كَثِيْرَةٌ ؕ كَذٰلِكَ
كُنْتُمْ مِّنْ قَبْلُ فَمَنَّ اللّٰهُ عَلَيْكُمْ فَتَبَيَّنُوْا ؕ
اِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا ﴿94﴾
لَا يَسْتَوِى الْقٰعِدُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ غَيْرُ اُولِى
الضَّرَرِ وَالْمُجٰهِدُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ بِاَمْوَالِهِمْ
وَاَنْفُسِهِمْ ؕ فَضَّلَ اللّٰهُ الْمُجٰهِدِيْنَ بِاَمْوَالِهِمْ
وَاَنْفُسِهِمْ عَلَى الْقٰعِدِيْنَ دَرَجَةً ؕ وَكُلًّا وَّعَدَ
اللّٰهُ الْحُسْنٰى ؕ وَفَضَّلَ اللّٰهُ الْمُجٰهِدِيْنَ عَلَى
الْقٰعِدِيْنَ اَجْرًا عَظِيْمًا ۙ ﴿95﴾
دَرَجٰتٍ مِّنْهُ وَمَغْفِرَةً وَّرَحْمَةً ؕ وَكَانَ اللّٰهُ غَفُوْرًا
رَّحِيْمًا ۧ ﴿96﴾ 13 ع 5 10

(93) ఒక విశ్వాసిని ఉద్దేశ్యపూర్వకంగా హత్య చేసినందుకు శిక్ష నరకమే. అందులో వాడు శాశ్వతంగా ఉంటాడు. అతడిపై అల్లాహ్ ఆగ్రహం, ఆయన అభిశాపం పడుతుంది. అల్లాహ్ అతడి కోసం గొప్ప శిక్షను సిద్ధంగా ఉంచాడు. (94) విశ్వాసులారా! మీరు అల్లాహ్ మార్గంలో (జిహాద్ కోసం బయలుదేరినప్పుడు) ప్రయాణిస్తున్నప్పుడు ఎవరైనా మీకు సలామ్ చేస్తే అతడిని “నీవు విశ్వాసివి కావు” అని అనకండి. అతడి గురించి కనుక్కోండి. మీరు గనక ప్రాపంచిక ఆస్తి కోరుతున్నట్లయితే అల్లాహ్ దగ్గర ఎన్నో యుద్ధ ప్రాప్తి ఆస్తులు ఉన్నాయి. ఇంతకు పూర్వం మీ పరిస్థితి అలాగే ఉండేది. అయితే అల్లాహ్ మిమ్మల్ని కటాక్షించాడు. కాబట్టి వివరంగా కనుక్కోండి. నిస్సందేహంగా మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (95) ఎటువంటి కారణమూ లేకుండా జిహాద్‌లో పాల్గొనకుండా ఆగిపోయినవారు, మరియు తమ ధన ప్రాణాలతో అల్లాహ్ మార్గంలో జిహాద్ చేసేవారు సమానులు కాజాలరు. ప్రతి ఒక్కరికీ మేలు చేస్తానని వాగ్దానం చేసి ఉన్నప్పటికీ తమ ధన, ప్రాణాలతో జిహాద్ చేసేవారికి, ఆగిపోయిన వారికన్నా ఎక్కువ హోదా కలిగించాడు. కనుక ఆగిపోయిన వారికన్నా జిహాద్‌లో పాల్గొన్నవారికి అల్లాహ్ వద్ద గొప్ప ప్రతిఫలం ఉంది. (96) వారికోసం అల్లాహ్ వద్ద గొప్ప స్థానాలు ఉన్నాయి. మన్నింపు కారుణ్యం కూడా. అల్లాహ్ గొప్పగా మన్నించేవాడు మరియు కరుణించేవాడూను.

88 – 96 ఆయత్‌ల వివరణ : ఇంతకు పూర్వపు ఆయత్‌లలో నిరాశ్రయులు, బలహీనులు, నిస్సహాయులు అయిన వారికి సహాయంగా వారిని హింసా దౌర్జన్యాల నుండి రక్షించడానికి జిహాద్ చెయ్యమని అల్లాహ్ ముస్లింలను ఆదేశించాడు. ఈ ఆయత్‌లలో ముజాహిదీన్ (దైవమార్గంలో పోరాడేవారి)కి లభించే పుణ్యం, ప్రతిఫలం గురించి చెప్పబడుతోంది. ప్రపంచంలో వారికి విజయం లభిస్తుందని, పరలోకంలో పాపాల నుండి మన్నింపు గురించి మరియు స్వర్గం లభిస్తుందన్న వాగ్దానం గురించి చెప్పబడుతోంది.

88 : హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) అంటున్నారు : "దైవప్రవక్త (స) ఉహద్ వైపునకు బయలుదేరినపుడు కొందరు (కపటులు) ఆయన్ని వదలి మదీనాకు తిరిగి వచ్చారు. అలా తిరిగి వచ్చిన వారి విషయంలో సహాబాలలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. మనం వారితో (నూ) పోరాడదాం అని ఒకరంటే, పోరాడము అని మరొకరు అన్నారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది అంటే వధించదగిన వారు అన్నమాట." (బుఖారీ) నిరంతరం మంకుపట్టు, సత్య తిరస్కారాలకు బదులుగా వారి హృదయాలపై ముద్ర వేయబడింది. మదీనా చుట్టుప్రక్కల వ్యాపించి ఉన్న తెగలకు చెందిన కపటుల వర్గం కూడా ఒకటి వుండేది. వీరు ముస్లింల పట్ల శ్రేయోభిలాష, ప్రేమాభిమానాలు ప్రదర్శించేవారు. వారికి ఒక ప్రమాణం నిర్ణయించబడింది. వారు హిజ్రత్ చేసి దైవప్రవక్త ముహమ్మద్ (స) దగ్గరకు వచ్చేస్తే వారిని తమ ధార్మిక సోదరులుగా భావించాలి. వారు శక్తి కలిగి ఉండీ ఈ త్యాగం చెయ్యకపోతే వారిని ఎంతమాత్రం నమ్మవద్దు. ఇటువంటి వారు తిరస్కారుల వెంట మీకు వ్యతిరేకంగా యుద్ధానికి సిద్ధపడితే వారిని వధించడానికి ఏమాత్రం వెనుకాడకండి.

హుదైబియా సంధి సందర్భంగా ముస్లింలు తిరస్కారులతో ఒప్పందం చేసుకున్నట్లుగా, ఏదయినా శాంతి ఒప్పందం కుదుర్చుకున్న కపటులకు ఈ ఆదేశం వర్తించదు.

మొత్తానికి కపటులతో యుద్ధం ప్రమాదకరం కూడా కావచ్చు. అంటే వారు యుద్ధం పట్ల విముఖులై ప్రక్కకు తప్పుకున్నప్పుడు మీరు వారితో పోరాడితే వారు కూడా సక్రమంగా తమ జాతి వారితో కలసి మీకు వ్యతిరేకంగా పోరాడతారు. మీ శత్రువుల బలాన్ని పెంచేస్తారు. వీరు అత్యంత నికృష్టులయిన కపటులు. తమ ఇష్టం వచ్చినట్లుగా డబ్బా కొట్టుకుంటారు. అదను చిక్కితే ఇస్లాం పట్ల శత్రుత్వంలో ఏ లోటూ రానీయరు. వారి శాంతి కాంక్ష మూడు విధాలుగా సాధ్యమవుతుంది. ఒకటి : ముస్లింలతో సంధి కుదుర్చుకోవడం, రెండు : తిరస్కారుల సైన్యంలో చేరకపోవడం. మూడవది, ఒకవేళ వీరు తప్పనిసరిగా యుద్ధం చేయవలసి వస్తే తమ చేతిని ఆపి ఉంచడం అంటే క్రియాత్మకంగా యుద్ధంలో చేరకపోవడం. ఈ మూడు విషయాలూ వారిలో కనబడకపోతే వారి సంకల్పంలో ఏదో లోపం ఉన్నట్లే. వారు శాంతి ప్రియత్వం ముసుగులో మోసంతో ముస్లింలపై పగ తీర్చుకోవాలనుకుంటున్నారు అన్నమాట. కాబట్టి ఇటువంటి కపటులను వీలు దొరికినప్పుడల్లా అందరికన్నా ముందుగా వారిని హత్యచేసి అంతం చేయడమే తగిన చికిత్స. (తైసీరుల్ ఖుర్ఆన్).

92 : తిరస్కారులతో యుద్ధానికి ఆదేశం వెలువడినట్లయితే ఎవరినయినా తిరస్కారిగా భావించి ముస్లింలు వధించవచ్చు. ఆ తర్వాత వధించబడిన వ్యక్తి ముస్లిం అని తెలియవచ్చు. కనుక ఈ ఆయత్‌లలో ముస్లింను వధించే ఆదేశం వివరించబడింది (కబీర్). ఆయత్‌లో 'అయితే' అన్న మినహాయింపు ఉంది. ఎట్టి పరిస్థితులలోనూ ముస్లింను హత్య చెయ్యడం ధర్మసమ్మతం కాదు. అయితే ఒకవేళ పొరపాటున చంపబడితే అందుకు కప్ఫారా (పరిహారం) చెల్లించాలి. దాని గురించి తరువాత చెప్పబడిన ఆయత్ అవతరణకు గల కారణంలో వివిధ ఉల్లేఖనాలు ప్రస్తావించబడ్డాయి. ఇలా ఉల్లేఖించబడింది. అయాష్ బిన్ అబీ రబియ ముస్లిం అయిన తర్వాత హిజ్రత్ చేసి మదీనాకు వచ్చాడు. ఇది దైవప్రవక్త (స) హిజ్రత్ చేయక ముందు జరిగిన సంఘటన. కనుక అబూ జహల్ మరియు హారిస్ బిన్ జైద్, మదీనాకు వచ్చి అతడ్ని వాపసు తీసుకువెళ్ళారు. మక్కా చేరిన తర్వాత అతడ్ని కొరడాతో కొట్టారు. అతడి తోలు తిత్తిని లాక్కున్నారు. అయాష్ హారిస్‌తో అన్నాడు : "అబూ జహల్! నా తల్లి దరఫున సోదరుడు. నువ్వెవరు నన్ను కొట్టడానికి? నాకు ఒంటరిగా చిక్కితే నిన్ను కడతేరుస్తాను" అని ప్రతిజ్ఞ చేశాడు. తర్వాత హారిస్ కూడా ముస్లిం అయ్యాడు. ఆ విషయం అయాష్‌కు తెలియదు. అతడు కూడా బహుశా హిజ్రత్ చేసి మదీనాకు వస్తుండగా అయాష్ అతడ్ని వధించాడు. తర్వాత హారిస్ ముస్లిం అయిన విషయం తెలిసి జరిగిన దానికి పశ్చాత్తాపం చెందాడు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. అంటే ఈ విధంగా ఎవరైనా ముస్లిం పొరపాటున చంపబడితే

అందుకు సంబంధించి రెండు ఆదేశాలున్నాయి. ఒకటి, కప్ఫారా (కబీర్ షౌకానీ), రెండవది రక్తపరిహారం, కఫారా (ప్రాయశ్చిత్తం)గా ముస్లిం బానిసను విడుదల చెయ్యాలి. ఒకవేళ అంత స్తోమత లేకపోయినట్లయితే రెండు మాసాలు నిరంతరం ఉపవాసం పాటించాలి. అతడి వారసులకు పరిహారం చెల్లించాలి. కఫ్ఫారా ఎట్టి పరిస్థితిలోనూ రద్దు కాదు. అయితే హతుని వారసులు క్షమించి వదలిపెడితే అది వేరే విషయం.

93 : ఎవరయినా తెలిసి ఉండీ, కావాలనే ముస్లింను హత్యచేస్తే అందుకు శిక్ష శాశ్వత నరకం. అల్లాహ్ ఆగ్రహం, ఆయన ధూత్కారం వారిపై పడుతుంది. (తర్జుమానుల్ ఖుర్ఆన్).

94 : ఈ ఆయత్ అవతరణకు గల కారణాన్ని ఇమామ్ అహ్మద్, బుఖారీ గార్లు ఇబ్నె అబ్బాస్ (రజి) నుండి ఉల్లేఖించారు. దాని భావం, బనూ సలీం తెగలోని ఒక వ్యక్తి తన మేకలను మేపుతున్నాడు. కొందరు సహాబాలు అటుగా వచ్చారు. అతడు వారికి సలామ్ చేశాడు. కాని సహాబాలు ఈ వ్యక్తి తన ప్రాణాలను, తన మేకలను దక్కించుకోవడానికి తమకు సలామ్ చేస్తున్నాడని భావించి అతడ్ని వధించారు. అతడి మేకలను దైవప్రవక్త (స) వద్దకు తెచ్చారు. అప్పుడు అల్లాహ్ ఈ ఆయత్‌ను అవతరింపజేశాడు. (సహీహ్ ముస్లిం – హ.నెం.5350)

95 : మునుపటి ఆయత్‌లలో విశ్వాసులను జిహాద్ కోసం ప్రేరేపించడం జరిగింది. ఇప్పుడు అందుకు లభించే అంతస్తుల గురించి ప్రస్తావించబడుతోంది. ఇక్కడ ముజాహిద్‌లు అంటే బదరు యుద్ధంలో పాల్గొన్నవారు, మరియు ఏదో కారణం చేత జిహాద్‌లో పాల్గొనలేకపోయినవారు.

బుఖారీ బరా బిన్ ఆజిబ్ (రజి) నుండి ఉల్లేఖించారు : "ఆయత్ అవతరణ జరిగినప్పుడు దైవప్రవక్త (స) జైద్ బిన్ సాబిత్‌ను పిలిచి ఇలా వ్రాయించారు. అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తూమ్ అంధుడయిన సహాబీ, ఈయన దైవప్రవక్త (స) వెనుక నిలబడ్డారు. దైవప్రవక్తా! (స) అల్లాహ్ సాక్షి! నేను గనక జిహాద్ చేయగలిగితే తప్పక చేస్తాను అన్నప్పుడు వెంటనే "(గైరు ఊలిజ్జరరు) అవతరించింది." (సహీహ్ బుఖారీ – హ.నెం.2620)

అనస్ బిన్ మాలిక్ (రజి) గారి ఈ హదీసు దీనిని మరింత ప్రస్ఫుటపరుస్తోంది. దీనిని అహ్మద్, బుఖారీ మరియు అబూదావూద్ ఉల్లేఖించారు. దైవప్రవక్త (స) తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ దారిలో అన్నారు, "పూర్తి ప్రయాణంలో మీ వెంట ఉండిన వారు కొందరు మదీనాలో ఉన్నారు." సహాబా అడిగారు, "దైవప్రవక్తా! వారు మదీనాలో ఉండిపోయినప్పటికీనా!" ఆయన (స) జవాబిచ్చారు, "అవును, వారిని ఏదో కారణం, వారు రాకుండా అడ్డుకుంది." (సహీహ్ బుఖారీ – హ.నెం.2581)

ఈ ఆయత్‌లో జిహాద్‌లో పాల్గొన్నవారికి గల గొప్ప ప్రతిఫలం గురించిన వివరం ఉంది. బుఖారీ, ముస్లిం గారలు అబూ సయీద్ ఖుద్రీ (రజి) నుండి ఉల్లేఖించారు, "దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "స్వర్గంలో నూరు (100) ఉన్నత స్థానాలున్నాయి. వాటిని అల్లాహ్ ముజాహిద్‌ల కోసం తయారు చేశాడు. ప్రతి రెండు స్థానాల మధ్య భూమీ ఆకాశాల మధ్య దూరం ఉంది."

పండితులు జిహాద్‌కు సంబంధించిన ఈ ఆయత్‌ను ఆధారం చేసుకుని జిహాద్ తప్పనిసరిగా చేయవలసిన ఫర్జ్ (విధి) కాదన్నారు. తప్పనిసరి విధియే అయి ఉంటే ఆగిపోయిన వారి శ్రేష్ఠత గురించి ఎటువంటి ప్రస్తావన ఉండేది కాదు. జిహాద్‌లో పాల్గొనని వారు చేస్తూ ఉండే పనులన్నింటికంటే జిహాద్ ఉత్తమం అన్న విషయం కూడ ఈ ఆయత్‌లో స్పష్టమవుతోంది. సుయూతీ ఇలా వ్రాశారు : ఈ ఆయత్‌లో ముజాహిదీన్‌కు ఇతరులందరికంటే శ్రేష్ఠత ఇవ్వబడింది. ఇంకా జిహాద్‌లో పాల్గొనే విషయంలో ఏదైనా షరీఅత్‌పరమైన అభ్యంతరం వుంటే, జిహాద్‌లో పాల్గొనలేకపోయిన వారికి కూడా ముజాహిదీన్‌లకు లభించే స్థానమే లభిస్తుందని కూడా ఈ ఆయత్‌లో చెప్పబడింది.

إِنَّ الَّذِينَ تَوَفَّاهُمُ الْمَلَائِكَةُ ظَالِمِي أَنفُسِهِمْ
قَالُوا فِيمَ كُنتُمْ ۖ قَالُوا كُنَّا مُسْتَضْعَفِينَ
فِي الْأَرْضِ ۚ قَالُوا أَلَمْ تَكُنْ أَرْضُ اللَّهِ وَاسِعَةً
فَتُهَاجِرُوا فِيهَا ۚ فَأُولَٰئِكَ مَأْوَاهُمْ جَهَنَّمُ ۖ
وَسَاءَتْ مَصِيرًا ﴿97﴾

(97) తమపై తాము జులుం చేసుకుంటూ ఉన్నవారు, దైవదూతలు వారి ఆత్మలను వశపరచుకోవటానికి వచ్చినప్పుడు వారిని అడుగుతారు, "మీరు ఏ పరిస్థితికి లోనయి ఉన్నారు?" వారంటారు, "మేము భూమిపై బలహీనులం, నిస్సహాయులం." జవాబుగా దూతలు అంటారు, "అల్లాహ్ భూమి మీరు హిజ్రత్ చేయగలిగినంత విశాలంగా లేదా?" ఇటువంటి వారి నివాసం నరకం. అది బహుచెడ్డ నివాసం.

إِلَّا الْمُسْتَضْعَفِينَ مِنَ الرِّجَالِ وَالنِّسَاءِ
وَالْوِلْدَانِ لَا يَسْتَطِيعُونَ حِيلَةً وَلَا يَهْتَدُونَ
سَبِيلًا ﴿98﴾

(98) కాని వాస్తవానికి బలహీనులు, నిస్సహాయులు అయిన పురుషులు, స్త్రీలకు అక్కడి నుండి, వెడలిపోయేందుకు మార్గం, ఉపాయం లేకపోయింది.

فَأُولَٰئِكَ عَسَى اللَّهُ أَن يَعْفُوَ عَنْهُمْ ۚ وَكَانَ اللَّهُ
عَفُوًّا غَفُورًا ﴿99﴾

(99) అల్లాహ్ గొప్పగా క్షమించేవాడు, మన్నించేవాడు కనుక ఇటువంటి వారిని క్షమించివేస్తాడని ఆశించవచ్చు.

وَمَن يُهَاجِرْ فِي سَبِيلِ اللَّهِ يَجِدْ فِي الْأَرْضِ
مُرَاغَمًا كَثِيرًا وَسَعَةً ۚ وَمَن يَخْرُجْ مِن بَيْتِهِ
مُهَاجِرًا إِلَى اللَّهِ وَرَسُولِهِ ثُمَّ يُدْرِكْهُ الْمَوْتُ
فَقَدْ وَقَعَ أَجْرُهُ عَلَى اللَّهِ ۗ وَكَانَ اللَّهُ غَفُورًا
رَّحِيمًا ﴿100﴾ ع 14 4 11

(100) అల్లాహ్ మార్గంలో హిజ్రత్ చేసినవాడు భూమి మీద చాలా స్థలాన్ని, అవకాశాన్నీ పొందగలుగుతాడు, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త తరఫున తన ఇంటి నుండి హిజ్రత్ చేస్తూ బయలుదేరితే (దారిలో) అతనికి మరణం సంభవిస్తే అల్లాహ్ వద్ద అతడి ప్రతిఫలం రుజువుపరచబడింది. అల్లాహ్ ఎంతో మన్నించేవాడు, కనికరించేవాడూను.

وَإِذَا ضَرَبْتُمْ فِي الْأَرْضِ فَلَيْسَ عَلَيْكُمْ
جُنَاحٌ أَن تَقْصُرُوا مِنَ الصَّلَاةِ إِنْ خِفْتُمْ أَن
يَفْتِنَكُمُ الَّذِينَ كَفَرُوا ۚ إِنَّ الْكَافِرِينَ كَانُوا
لَكُمْ عَدُوًّا مُّبِينًا ﴿101﴾

(101) మీరు భూమిపై ప్రయాణం చేస్తున్నప్పుడు మీరు నమాజును ముక్తసరి చేసుకుంటే అభ్యంతరం ఏమీ లేదు. (ప్రత్యేకించి) మిమ్మల్ని అవిశ్వాసులు వేధింపునకు గురిచేస్తారేమోనన్న అనుమానం వున్నప్పుడు (ఇలా చేయవచ్చు). అవిశ్వాసులు మీ బహిరంగ శత్రువులు కనుక

وَاِذَا كُنْتَ فِيْهِمْ فَاَقَمْتَ لَهُمُ الصَّلٰوةَ فَلْتَقُمْ
طَآئِفَةٌ مِّنْهُمْ مَّعَكَ وَلْيَاْخُذُوْٓا اَسْلِحَتَهُمْ ۣ
فَاِذَا سَجَدُوْا فَلْيَكُوْنُوْا مِنْ وَّرَآئِكُمْ ۠ وَلْتَاْتِ
طَآئِفَةٌ اُخْرٰى لَمْ يُصَلُّوْا فَلْيُصَلُّوْا مَعَكَ
وَلْيَاْخُذُوْا حِذْرَهُمْ وَاَسْلِحَتَهُمْ ۚ وَدَّ الَّذِيْنَ
كَفَرُوْا لَوْ تَغْفُلُوْنَ عَنْ اَسْلِحَتِكُمْ
وَاَمْتِعَتِكُمْ فَيَمِيْلُوْنَ عَلَيْكُمْ مَّيْلَةً وَّاحِدَةً ؕ
وَلَا جُنَاحَ عَلَيْكُمْ اِنْ كَانَ بِكُمْ اَذًى مِّنْ
مَّطَرٍ اَوْ كُنْتُمْ مَّرْضٰٓى اَنْ تَضَعُوْٓا اَسْلِحَتَكُمْ ۚ
وَخُذُوْا حِذْرَكُمْ ؕ اِنَّ اللّٰهَ اَعَدَّ لِلْكٰفِرِيْنَ عَذَابًا
مُّهِيْنًا ﴿102﴾

(102) (ఓ ప్రవక్తా!) మీరు ముస్లింలలో ఉన్నప్పుడు, మీరు (యుద్ధంలో) వారిచేత నమాజ్ చేయిస్తూ నిలబడినప్పుడు మీ ఆయుధాలు దగ్గర ఉంచుకోండి. ఒక వర్గం సజ్దా చేసిన తర్వాత వెనక్కి రావాలి. ఇప్పటి వరకు నమాజ్ చేయని మరోవర్గం ముందుకు రావాలి. మీతోపాటు నమాజ్‌లో పాల్గొనాలి. వారు కూడా తమ రక్షణ సామగ్రి, ఆయుధాలు వెంట ఉంచుకోవాలి. మీరు మీ సామగ్రి, ఆయుధాల పట్ల ఏమారి ఉండాలని అవిశ్వాసులు కోరుతున్నారు. తద్వారా వారు మీపై ఒక్కసారిగా విరుచుకుపడాలని చూస్తున్నారు. అయితే వర్షం కారణంగా లేక వ్యాధి కారణంగా ఆయుధాలు ధరించడం ఇబ్బందికరంగా భావిస్తుంటే వాటిని తీసి ప్రక్కన పెట్టుకుంటే అభ్యంతరం లేదు. అయినా మీ రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్, తిరస్కారుల కోసం అవమానభరిత శిక్షను సిద్ధం చేసి ఉంచాడు.

فَاِذَا قَضَيْتُمُ الصَّلٰوةَ فَاذْكُرُوا اللّٰهَ قِيٰمًا
وَّقُعُوْدًا وَّعَلٰى جُنُوْبِكُمْ ۚ فَاِذَا اطْمَاْنَنْتُمْ
فَاَقِيْمُوا الصَّلٰوةَ ۚ اِنَّ الصَّلٰوةَ كَانَتْ عَلَى
الْمُؤْمِنِيْنَ كِتٰبًا مَّوْقُوْتًا ﴿103﴾

(103) మీరు నమాజ్ పూర్తిచేసుకున్న తర్వాత, లేచి నిలబడివున్నా కూర్చుండివున్నా, పరుండివున్నా అన్ని స్థితులలోనూ అల్లాహ్‌ను స్మరించండి. వీలు చిక్కినప్పుడు పూర్తి నమాజ్ చెయ్యండి. నిస్సందేహంగా విశ్వాసులకు నమాజ్ దాని నిర్ణీత వేళలలో విధిగా నిర్ణయించబడింది.

وَلَا تَهِنُوْا فِى ابْتِغَآءِ الْقَوْمِ ؕ اِنْ تَكُوْنُوْا
تَاْلَمُوْنَ فَاِنَّهُمْ يَاْلَمُوْنَ كَمَا تَاْلَمُوْنَ ۚ وَتَرْجُوْنَ
مِنَ اللّٰهِ مَا لَا يَرْجُوْنَ ؕ وَكَانَ اللّٰهُ عَلِيْمًا
حَكِيْمًا ﴿104﴾ 15 ع 4 12

(104) ఇంకా వ్యతిరేకులను వెన్నాడటంలో బలహీనత ప్రదర్శించకండి. ఒకవేళ మీకు దుఃఖం కలిగిందనుకుంటే, మీ మాదిరిగానే వారికీ దుఃఖం కలిగింది. పైగా మీరు అల్లాహ్ నుండి కూడా (పుణ్యం, ప్రతిఫలాల) ఆశాభావం కలిగి ఉంటారు. వారు (శత్రువులు) ఆశాభావం కలిగి ఉండరు. అల్లాహ్ సమస్తం ఎరిగినవాడు, వివేకం కలవాడు.

اِنَّآ اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ لِتَحْكُمَ بَيْنَ
النَّاسِ بِمَآ اَرٰىكَ اللّٰهُ ؕ وَلَا تَكُنْ لِّلْخَآئِنِيْنَ
خَصِيْمًا ۙ ﴿105﴾
وَّاسْتَغْفِرِ اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ۚ ﴿106﴾
وَلَا تُجَادِلْ عَنِ الَّذِيْنَ يَخْتَانُوْنَ اَنْفُسَهُمْ ؕ اِنَّ
اللّٰهَ لَا يُحِبُّ مَنْ كَانَ خَوَّانًا اَثِيْمًا ۙ ﴿107﴾
يَّسْتَخْفُوْنَ مِنَ النَّاسِ وَلَا يَسْتَخْفُوْنَ مِنَ اللّٰهِ
وَهُوَ مَعَهُمْ اِذْ يُبَيِّتُوْنَ مَا لَا يَرْضٰى مِنَ
الْقَوْلِ ؕ وَكَانَ اللّٰهُ بِمَا يَعْمَلُوْنَ مُحِيْطًا ﴿108﴾
هٰۤاَنْتُمْ هٰۤؤُلَآءِ جٰدَلْتُمْ عَنْهُمْ فِى الْحَيٰوةِ
الدُّنْيَا ۫ فَمَنْ يُّجَادِلُ اللّٰهَ عَنْهُمْ يَوْمَ الْقِيٰمَةِ
اَمْ مَّنْ يَّكُوْنُ عَلَيْهِمْ وَكِيْلًا ﴿109﴾

وَمَنْ يَّعْمَلْ سُوْٓءًا اَوْ يَظْلِمْ نَفْسَهٗ ثُمَّ يَسْتَغْفِرِ
اللّٰهَ يَجِدِ اللّٰهَ غَفُوْرًا رَّحِيْمًا ﴿110﴾

وَمَنْ يَّكْسِبْ اِثْمًا فَاِنَّمَا يَكْسِبُهٗ عَلٰى نَفْسِهٖ ؕ
وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿111﴾
وَمَنْ يَّكْسِبْ خَطِيْٓـئَةً اَوْ اِثْمًا ثُمَّ يَرْمِ بِهٖ بَرِيْٓـئًا
فَقَدِ احْتَمَلَ بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ۧ ﴿112﴾ 16 ع 8 13

(105) (ఓ ప్రవక్తా!) నిస్సందేహంగా మేము మీపై సత్య గ్రంథాన్ని అవతరింపజేశాము. తద్వారా అల్లాహ్ ప్రసాదించిన దూరదృష్టిని అనుసరించి ప్రజల మధ్య తీర్పు చెయ్యాలని. మీరు అవినీతిపరులను సమర్థిస్తూ తగవు పడకూడదు. (106) అల్లాహ్‌ను మన్నింపు కోరండి. అల్లాహ్ నిస్సందేహంగా మన్నించేవాడూ, కనికరించేవాడూను. (107) తమకు తాము అన్యాయం చేసుకునే వారిని సమర్థిస్తూ వాదించకూడదు. అల్లాహ్ అన్యాయం చేసుకునే నేరస్తులను ఇష్టపడడు. (108) వారు ఇతరుల నుండి అయితే తమ దుశ్చర్యలను దాచగలరు, కాని అల్లాహ్ నుండి దాచలేరు. వారు రాత్రి సమయంలో పరస్పరం సలహా సంప్రదింపులు చేసుకోడం అల్లాహ్‌కు అయిష్టకరం. ఆ సమయంలో ఆయన వారి వెంట ఉంటాడు. వారు చేస్తున్న పనులన్నింటినీ అల్లాహ్ చుట్టుముట్టి ఉన్నాడు. (109) చూడండి! ప్రాపంచిక జీవితంలోనయితే మీరు వారిని సమర్థిస్తూ వాదిస్తున్నారు. కాని ప్రళయదినాన వారిని సమర్థిస్తూ అల్లాహ్‌తో ఎవరు వాదించగలరు? వారికి ఎవరు వకీలు కాగలరు? (110) ఎవరయినా ఏదైనా దుష్కార్యం చేసినట్లయితే, లేక తనపై తాను జులుం చేసుకుంటే తిరిగి అల్లాహ్‌ను మన్నింపు కోరితే అతడు అల్లాహ్‌ను మన్నించేవాడుగా, కనికరించేవాడుగా చూస్తాడు. (111) ఎవరయినా పాపం చేసినట్లయితే దాని పీడ అతడిపైనే పడుతుంది. అల్లాహ్ సమస్తం ఎరిగినవాడు, వివేకం గలవాడు.

(112) ఇంకా ఎవరయినా ఏదయినా స్వయంగా తాను పాపం చేసి దాన్ని ఇతరులపై నెట్టివేస్తే అటువంటి వాడు తీవ్రపాపం, అపనింద భారాన్ని తనపై మోపుకుంటున్నాడు.

وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكَ وَرَحْمَتُهٗ لَهَمَّتْ طَّآئِفَةٌ
مِّنْهُمْ اَنْ يُّضِلُّوْكَ ؕ وَمَا يُضِلُّوْنَ اِلَّآ اَنْفُسَهُمْ
وَمَا يَضُرُّوْنَكَ مِنْ شَىْءٍ ؕ وَاَنْزَلَ اللّٰهُ عَلَيْكَ
الْكِتٰبَ وَالْحِكْمَةَ وَعَلَّمَكَ مَا لَمْ تَكُنْ تَعْلَمُ ؕ
وَكَانَ فَضْلُ اللّٰهِ عَلَيْكَ عَظِيْمًا ﴿113﴾

(113) ఇంకా (ఓ ముహమ్మద్!) అల్లాహ్ కారుణ్యం, అనుగ్రహం మీ వెంట ఉండి ఉండకపోతే ఒక వర్గం మిమ్మల్ని భ్రష్టు పట్టించాలని తలపోసింది. వాస్తవానికి వారు తమను తామే భ్రష్టుపట్టించు కొంటున్నారు. వారు మీకేమీ చెరుపు చేయలేరు. మీపై గ్రంథాన్ని వివేకాన్నీ అల్లాహ్ అవతరింప జేశాడు. ఇంకా మీకు తెలియనిదాన్నంతా మీకు నేర్పాడు. ఇది మీకు అల్లాహ్ చేసిన మహదానుగ్రహం.

97 - 113 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల సంబంధం :

ఇంతకు పూర్వపు ఆయత్‌లలో, జిహాద్ వలన లభించే పుణ్యం, ప్రతిఫలం గురించి ప్రస్తావిస్తూ వారికి ప్రపంచంలో సఫలత, పరలోకంలో మన్నింపు, స్వర్గం లభిస్తాయని అల్లాహ్ వాగ్దానం చేశాడు. ఈ ఆయత్‌లలో హిజ్రత్ వలన లభించే ప్రతిఫలం, పుణ్యం గురించి చెప్పబడుతోంది. దారుల్ కుఫ్ర్ (తిరస్కారుల రాజ్యం)లో ఉండే ముస్లింలకు, అక్కడ ధర్మమార్గంలో జీవించే అవకాశం మృగ్యమయిపోయినపుడు, భయాందోళనల స్థితిలో జీవితం గడుస్తూవున్నట్లయితే, వారు తిరస్కారుల నగరం నుండి హిజ్రత్ చేసి ముస్లింల నగరానికి వచ్చేయాలి. వారు గనక హిజ్రత్ చేసినట్లయితే అల్లాహ్ వారి భయాందోళనల స్థితిని మార్చివేసి శాంతి ప్రసాదిస్తాడు. సిరిసంపదల్ని కూడా ప్రసాదిస్తాడు.

హిజ్రత్ చేయడం అంటే ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి తరలిపోవడం. అందువలన ప్రయాణ స్థితిలో నమాజ్, మరియు భయాందోళనల స్థితిలో నమాజ్ గురించి కూడా ప్రస్తావించబడింది. దైవప్రవక్త (స) హదీసులలో సవివరంగా ప్రస్తావించారు.

97 - 113 ఆయత్‌ల వివరణ :

మక్కా, దాని చుట్టుప్రక్కల ప్రాంతాలలోని వారు ముస్లింలుగా మాత్రం మారారు. వారు తమ పూర్వీకుల ప్రాంతాన్నీ, కుటుంబాల్ని వదలి హిజ్రత్ చేయడానికి వెనుకాడుతున్నారు. వారి గురించి ఈ ఆయత్‌లు అవతరించాయి. ముస్లిం శక్తిని ఒకచోట కేంద్రీకరింపచేయడానికి హిజ్రత్ చేయవలసిందిగా ముస్లింలకు ఆదేశం ఇవ్వబడుతోంది. కనుక హిజ్రత్ ఆదేశాన్ని అమలుపర్చని వారు అన్యాయస్థులని ఇక్కడ చెప్పబడుతోంది. వారి నివాసం నరకం కాగలదని చెప్పబడింది. ఒకటి, దీనిని బట్టి పరిస్థితులనుబట్టి కొన్ని ఇస్లామీ ఆదేశాలు తిరస్కారం లేదా ఇస్లాంకు పర్యాయపదాలయి పోతాయని తెలియటం, ఈ సందర్భంగా ఇస్లాం హిజ్రత్ వైపునకు వెనుకాడటం కుఫ్ర్‌కు పర్యాయపదాలని చెప్పబడ్డాయి. రెండవది, ఇస్లామీ బోధనల కనుగుణంగా నడుచుకోవటం కష్టమయి ఇంకా తిరస్కారం, మరియు తిరస్కారులకు ప్రోత్సాహ కారణం అవుతోంది. కనుక ఇటువంటి దారుల్ కుఫ్ర్ (తిరస్కారుల రాజ్యం) నుండి హిజ్రత్ చేయడం అనివార్యం అని తెలుస్తోంది. ఇక్కడ అర్జ్ (స్థలం) అంటే అవతరణ జరిగిన ప్రాంతాన్నిబట్టి మక్కా మరియు దాని పరిసర ప్రాంతాలు. తరువాత అర్జ్ అంటే మదీనా అని భావం. కాని ఆదేశం రీత్యా అన్నింటికీ

వర్తిస్తుంది. అంటే మొదటి స్థలం అంటే అర్థం ఇస్లాంపై ఆచరణ కష్టమయిన తిరస్కారుల భూమి అవుతుంది. అరజుల్లాహ్ అంటే మానవులు దైవధర్మం ప్రకారం నడుచుకోగలిగేందుకు హిజ్రత్ చేసి వెళ్ళే ప్రాంతం ఇది. హిజ్రత్ చేసి వెళ్లడానికి సదుపాయాలు లేనివారు, దారి తెలియని పురుషులు, స్త్రీలు, పిల్లలకు మినహాయింపు ఇవ్వబడిన ఆదేశం. పిల్లలు షరీఅత్ పరమయిన ఆదేశాల విధింపు పరిధిలోకి రారు. అయినప్పటికీ ఇక్కడ వారిని కూడా ప్రస్తావించడం హిజ్రత్ ప్రాముఖ్యతను స్పష్టం చెయ్యడం కోసం జరిగింది. పిల్లలు కూడా హిజ్రత్ చెయ్యాలి లేక పిల్లలు అంటే యుక్త వయస్సుకు చేరినవారు అర్థంలో కావచ్చు (అహ్సనుల్ బయాన్).

100 : హజ్రత్ అనస్ (రజి) సెలవిచ్చారు – "దైవప్రవక్త (స) తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ మదీనా దరిదాపులకు చేరినప్పుడు అన్నారు, "మదీనాలో కొందరు ఉన్నారు. ఎవరైనా ప్రయాణం చేస్తూ వున్నా లేక లోయను దాటుతున్నా వారు మీ వెంటే ఉంటారు. సహాబాక్రాం (రజి)అడిగారు, "వారు మదీనాలోనే ఉన్నప్పటికీనా?" ఆయన (స) జవాబిచ్చారు, "వీరు ఏదో ఒక షరీఅత్‌పరమైన కారణంపై ఆగిపోయినవారు." (బుఖారీ)

అరేబియా అంతటా ఇస్లాం వ్యాపించినపుడు హిజ్రత్ చేయవలసిన అవసరమే లేకపోయింది. అయినప్పటికీ ముస్లింలు ఏదయినా భూభాగంలో ఉంటూ వారికి ధార్మిక విధానాలతో జీవితం గడపడం సాధ్యం కాకపోయినా, దైవ తిరస్కార భావనకు, తిరస్కారులకూ బలం చేకూర్చడానికి కారణం అవుతున్నవారు హిజ్రత్ చేయడం తప్పనిసరి అవుతుంది. (తైసీరుల్ ఖుర్ఆన్).

ప్రయాణం చెయ్యకుండా హిజ్రత్ చెయ్యడం అసాధ్యం. కనుక హిజ్రత్ ఆదేశాలతో పాటు ప్రయాణంలో నమాజ్ ఆదేశాలను వివరించటమూ సబబే. ముస్లింలు ప్రయాణంలో ఉన్నప్పుడు నాలుగు రకాతుల నమాజ్‌ను రెండు రకాత్‌లుగా చేయాలి. ఆయత్‌లో "మీ కోసం ఎటువంటి అభ్యంతరం లేదు" అన్న మాటలనుబట్టి అధికుల అభిప్రాయంలో ప్రయాణంలో ఖసర్ చేయడం సున్నత్‌యే కాని వాజిబ్ కాదు. ముస్లిం అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ గార్లు య-లీబిన్ ఉమయ్య నుండి ఉల్లేఖించారు : హజ్రత్ ఉమర్ (రజి) ఈ ఆయత్ గురించి దైవప్రవక్త (స)ను "శాంతి నెలకొన్న తర్వాత కూడ నమాజ్ ఖసర్ చేసుకోవాలా?" అని అడిగారు. ఆయన (స) సెలవిచ్చారు, "ఇది అల్లాహ్ చేసిన సదఖా (దానం), ముస్లింలు దానిని స్వీకరించాలి." దైవప్రవక్త (స) కూడా ఇలాగే చేసేవారు. ప్రయాణంలో ఆయన (స) ఎటువంటి భయాందోళనల స్థితి లేకపోయినా ఖసర్ చేసుకునేవారు. అందుచేతనే ఉలమా (విద్వాంసులు) "భయం ఉంటే ఖసర్ చేయండి" అన్న షరతు, ఆ కాలంలో ముస్లింల స్థితిని వివరించడానికే, లేకుంటే ప్రతి ప్రయాణంలో ఖసర్ ధర్మ సమ్మతమే (జాయెజ్). తిర్మిజీ, నసాయి, మరియు ఇబ్నె అబీ షైబా గారలు ఇబ్నె అబ్బాస్ (రజి) నుండి ఉల్లేఖించారు, "ప్రవక్త (స) మదీనా మునవ్వరా నుండి ప్రయాణానికి బయలుదేరారు. సకల లోకాల ప్రభువు భయం తప్ప మరెవ్వరి భయమూ లేదు. ఆయన(స) రెండేసి రకాతులు నమాజ్ చేశారు. ఇంకా బుఖారీ, తదితర ఇతర హదీసువేత్తలు అనస్ (రజి) నుండి ఉల్లేఖించారు, "మేము దైవప్రవక్త (స) వెంట మదీనా నుండి మక్కాకు బయలుదేరాం. ఆయన (స) రెండు రకాత్‌ల నమాజ్ చేస్తుండేవారు. మేము మదీనాకు తిరిగి వచ్చేవరకూ అలాగే చేశారు." (బుఖారీ – హ.నెం. 1081)

102 : ఇందులోనూ, దీని తర్వాత ఆయత్‌లోనూ, భయాందోళనల స్థితిలో నమాజ్ పరిస్థితి వివరించబడింది. అహ్మద్, అబూదావూద్, నసాయి తదితరులు ఉల్లేఖించారు, "దైవప్రవక్త (స) మరియు సహాబా (రజి) మక్కాకు వెళుతూ అస్ఫాన్ అనేచోట ఉండగా ముష్రికులు పరస్పరం సంప్రదించుకున్నారు, "వీళ్ళు ఇప్పుడే కొద్దిసేపట్లో మరొక నమాజ్ చేస్తారు. అది వారికి ఎంతో ప్రియతమమైనది, ఆ సమయంలో మనం దాడిచేద్దాం" అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. దైవప్రవక్త (స) మరియు సహాబాలు భయాందోళనల స్థితిలోని (సలాతె ఖౌఫ్) నమాజ్ చేశారు. నమాజె ఖౌఫ్ దైవప్రవక్త (స) కు ప్రత్యేకం అని కొందరన్నారు. కనుక సలాతె ఖౌఫ్‌లో ఆయన (స)

https://teluguislam.net/quran/

لَا خَيْرَ فِي كَثِيرٍ مِّن نَّجْوَاهُمْ إِلَّا مَنْ أَمَرَ
بِصَدَقَةٍ أَوْ مَعْرُوفٍ أَوْ إِصْلَاحٍ بَيْنَ النَّاسِ ۚ
وَمَن يَفْعَلْ ذَٰلِكَ ابْتِغَاءَ مَرْضَاتِ اللَّهِ فَسَوْفَ
نُؤْتِيهِ أَجْرًا عَظِيمًا ﴿114﴾

(114) వీరి సంప్రదింపులలో తరచూ శ్రేయోభిలాష లోపిస్తుంది. అయితే ఎవరైనా రహస్యంగా ప్రజలకు దానం చెయ్యడానికి, లేదా మంచి పనులు చెయ్యమని లేక వారిమధ్య సంధి చేసుకోమని ఆదేశించినట్లయితే ఇటువంటి పని చేసేవారు దైవప్రసన్నత కోసం చేస్తున్నట్లయితే మేము వారికి చాలా గొప్ప ప్రతిఫలం ప్రసాదిస్తాము.

وَمَن يُشَاقِقِ الرَّسُولَ مِن بَعْدِ مَا تَبَيَّنَ لَهُ
الْهُدَىٰ وَيَتَّبِعْ غَيْرَ سَبِيلِ الْمُؤْمِنِينَ نُوَلِّهِ مَا
تَوَلَّىٰ وَنُصْلِهِ جَهَنَّمَ ۖ وَسَاءَتْ مَصِيرًا ﴿115﴾ 17 ع 3 14

(115) కాని రుజుమార్గం స్పష్టం అయిపోయిన తర్వాత ప్రవక్తను వ్యతిరేకించినవాడు, విశ్వాసుల మార్గాన్ని వదలి మరో మార్గం అవలంబించినట్లయితే, అతనికి మేము అతడు ఏ వైపునకు తిరిగి ఉన్నాడో ఆ వైపునకే త్రిప్పి పంపుతాము. తర్వాత అతడ్ని నరకంలో పడవేస్తాము. అది బహుచెడ్డ నివాసం.

إِنَّ اللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ
ذَٰلِكَ لِمَن يَشَاءُ ۚ وَمَن يُشْرِكْ بِاللَّهِ فَقَدْ ضَلَّ
ضَلَالًا بَعِيدًا ﴿116﴾

(116) నిస్సందేహంగా అల్లాహ్‌తో పాటు మరొకరిని భాగస్వామిగా చేసినట్లయితే ఆయన ఎన్నటికీ క్షమించడు. అది (షిర్క్) తప్ప మరే పాపాన్నయినా ఆయన కోరితే క్షమించివేస్తాడు. ఇతరులను అల్లాహ్‌కు సాటి కల్పించినవాడు అపమార్గంలో చాలా దూరం వెళ్ళిపోయాడు.

إِن يَدْعُونَ مِن دُونِهِ إِلَّا إِنَاثًا وَإِن يَدْعُونَ إِلَّا
شَيْطَانًا مَّرِيدًا ﴿117﴾

(117) ఈ బహుదైవా రాధకులు అల్లాహ్‌ను వదలి దేవతలను అర్థిస్తున్నారు. వాస్తవానికి వారు తలబిరుసు షైతానును అర్థిస్తున్నారు.

لَّعَنَهُ اللَّهُ ۘ وَقَالَ لَأَتَّخِذَنَّ مِنْ عِبَادِكَ نَصِيبًا
مَّفْرُوضًا ﴿118﴾

(118) అటువంటి వారిపై అల్లాహ్ అభిశాపం. వాడు (షైతాను) అల్లాహ్‌తో అన్నాడు, "నీ దాసులలో కొందరిని నా వెంట నడిపిస్తాను.

పాల్గొనడం షరతుగా నిర్ణయించబడింది. కాని ఇది సరయినది కాదు. ఎందుకంటే ఆయన(స) తదనంతరం సహాబాలు భయాందోళనల స్థితిలో నమాజ్ చేశారు.

మొత్తం మీద ఈ ఆయత్‌ల ద్వారా తెలిసేదేమంటే :1. ముస్లిం ఖాజీ (న్యాయాధికారి) : న్యాయం, ధర్మాలతో తీర్పు చెయ్యాలి. అభ్యర్థులలో ఒకరు ముస్లిం, మరొకరు ముస్లిమేతరుడు అయినప్పుడు ముస్లిం పట్ల పక్షపాతం చూపకూడదు.

وَّلَاُضِلَّنَّهُمۡ وَلَاُمَنِّيَنَّهُمۡ وَلَاٰمُرَنَّهُمۡ
فَلَيُبَتِّكُنَّ اٰذَانَ الۡاَنۡعَامِ وَلَاٰمُرَنَّهُمۡ فَلَيُغَيِّرُنَّ
خَلۡقَ اللّٰهِ‌ؕ وَمَنۡ يَّتَّخِذِ الشَّيۡطٰنَ وَلِيًّا مِّنۡ دُوۡنِ
اللّٰهِ فَقَدۡ خَسِرَ خُسۡرَانًا مُّبِيۡنًاؕ ﴿119﴾
يَعِدُهُمۡ وَيُمَنِّيۡهِمۡ‌ؕ وَمَا يَعِدُهُمُ الشَّيۡطٰنُ اِلَّا
غُرُوۡرًا ﴿120﴾
اُولٰٓـئِكَ مَاۡوٰٮهُمۡ جَهَنَّمُ وَلَا يَجِدُوۡنَ عَنۡهَا
مَحِيۡصًا ﴿121﴾
وَالَّذِيۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدۡخِلُهُمۡ
جَنّٰتٍ تَجۡرِىۡ مِنۡ تَحۡتِهَا الۡاَنۡهٰرُ خٰلِدِيۡنَ فِيۡهَاۤ
اَبَدًا‌ ؕ وَعۡدَ اللّٰهِ حَقًّا‌ ؕ وَمَنۡ اَصۡدَقُ مِنَ اللّٰهِ قِيۡلًا ﴿122﴾
لَيۡسَ بِاَمَانِيِّكُمۡ وَلَاۤ اَمَانِىِّ اَهۡلِ الۡكِتٰبِ‌ؕ مَنۡ
يَّعۡمَلۡ سُوۡٓءًا يُّجۡزَ بِهٖ ۙ وَلَا يَجِدۡ لَهٗ مِنۡ دُوۡنِ اللّٰهِ
وَلِيًّا وَّلَا نَصِيۡرًا ﴿123﴾
وَمَنۡ يَّعۡمَلۡ مِنَ الصّٰلِحٰتِ مِنۡ ذَكَرٍ اَوۡ اُنۡثٰى
وَهُوَ مُؤۡمِنٌ فَاُولٰٓـئِكَ يَدۡخُلُوۡنَ الۡجَـنَّةَ وَلَا
يُظۡلَمُوۡنَ نَقِيۡرًا ﴿124﴾
وَمَنۡ اَحۡسَنُ دِيۡنًا مِّمَّنۡ اَسۡلَمَ وَجۡهَهٗ لِلّٰهِ
وَهُوَ مُحۡسِنٌ وَّاتَّبَعَ مِلَّةَ اِبۡرٰهِيۡمَ حَنِيۡفًا‌ؕ
وَاتَّخَذَ اللّٰهُ اِبۡرٰهِيۡمَ خَلِيۡلًا ﴿125﴾
وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الۡاَرۡضِ‌ؕ وَكَانَ اللّٰهُ
بِكُلِّ شَىۡءٍ مُّحِيۡطًا ﴿126﴾ 18 ع 11 15

(119) వారిని నేను మార్గభ్రష్టులుగా చేసి వదలుతాను. వారిలో కోర్కెలు ఆశలు కల్పిస్తాను. జంతువుల చెవులు కోసేలా, అల్లాహ్ కల్పించిన రూపంలో మార్పులు చేసేలా ఆజ్ఞాపిస్తాను." అల్లాహ్‌ను వదలి షైతానును సంరక్షకునిగా చేసుకున్నవాడు కచ్చితంగా నష్టం పొందాడు. (120) షైతాను వారికి వాగ్దానాలు చేస్తాడు. ఆశలు రేపుతాడు. వాడు చేసే వాగ్దానాలన్నీ మోసం తప్ప మరేమీ కావు. (121) ఇటువంటి వారి నివాసం నరకం. దాని నుండి విముక్తి పొందేమార్గం ఏదీ వారికి లభించదు. (122) ఇకపోతే, విశ్వసించినవారు, సత్కర్మలు చేసిన వారిని మేము కాలువలు ప్రవహిస్తూ ఉండే తోటలలో ప్రవేశింపజేస్తాము. వారు వాటిల్లో శాశ్వతంగా ఉంటారు. అల్లాహ్ వాగ్దానం సత్యం. చెప్పే మాటల్లో అల్లాహ్‌ను మించిన సత్యవంతుడు ఎవరయినా ఉన్నారా? (123) (మోక్షానికి ఆధారం) మీ కోరికలలో గానీ, గ్రంథ ప్రజల కోరికల్లో గానీ లేదు. పాపం చేసినవాడు దానికి ఫలితం (శిక్ష) పొందుతాడు. అల్లాహ్ తప్ప బలపర్చేవాడు, సహాయకుడు ఎవరూ అతనికి లభించరు. (124) ఇంకా మంచిపనులు చేసినవారు పురుషులయినా, స్త్రీలయినా వారు విశ్వసించిన వారయితే, ఇటువంటివారు స్వర్గంలో ప్రవేశిస్తారు. రవ్వంతయినా వారి హక్కు నిరాకరించబడటం జరగదు. (125) అల్లాహ్ ఎదుట తన తలను వంచినవాడు, అతడు పుణ్యశీలి కూడ అయి ఏకాగ్రచిత్తుడయి అల్లాహ్ తన మిత్రునిగా చేసుకున్న ఇబ్రాహీం విధానాన్ని అవలంబిస్తున్నవాడయితే వాని ధర్మం (దీన్) కన్నా ఎవరి ధర్మం ఉత్తమ ధర్మం కాగలదు? (126) భూమీ ఆకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌దే. అల్లాహ్ ప్రతి వస్తువునూ ఆవరించి ఉన్నాడు.

(127) ప్రజలు మిమ్మల్ని స్త్రీల విషయంలో ఫత్వా అడుగుతున్నారు. వారితో చెప్పండి : వారి విషయంలో అల్లాహ్ మీకు ఫత్వా (తీర్పు)నిస్తున్నాడు. ఇంకా ఈ విషయంలో ఈ గ్రంథం నుండి ఇంతకు పూర్వం మీకు తెలియజేయబడిన అనాథ స్త్రీల గురించి కూడా. వారి నిర్ణీత హక్కులు మీరు చెల్లించడం లేదు. (వారసత్వం వగైరా) మరి వారిని నికాహ్ చేసుకోవాలని ఆపేక్షపడుతున్నారు. ఇంకా బలహీనులయిన పిల్లల విషయం కూడా. ఇంకా అనాథల పట్ల న్యాయం చేయడంలో నిలకడ చూపమని కూడా అల్లాహ్ హితబోధ చేస్తున్నాడు. మీరు మేలుకు సంబంధించి ఏ పని చేసినా అల్లాహ్ దానిని బాగా ఎరుగు. (128) ఏ స్త్రీ అయినా తన భర్త నుండి దుష్ప్రవర్తన, నిర్లక్ష్యం ఎదురయ్యే భయం ఉంటే, భార్యాభర్తలిద్దరూ (కొంచెం కుడి ఎడమగా) ఒప్పందం చేసుకుంటే, ఆ ఇరువురికీ ఎటువంటి పాపమూ అంటుకోదు. రాజీ పడటం అన్ని పరిస్థితులలోను ఉత్తమం. దురాశ అయితే ప్రతి ప్రాణిని అంటిపెట్టుకుని ఉంది. అయితే మీరు ఉపకారం చేస్తే, అల్లాహ్‌కు భయపడుతూ ఉంటే, మీరు ఏమి చేస్తూ ఉన్నా అల్లాహ్ కచ్చితంగా దానిని ఎరిగి ఉన్నాడు. (129) ఒకవేళ మీరు మీ భార్యల మధ్య సక్రమమయిన (హక్కు నెరవేరేలా) న్యాయం చేయాలని అనుకున్నప్పటికీ ఎంతమాత్రం చెయ్యలేరు. కాబట్టి ఒక భార్య వైపు పూర్తిగా మొగ్గుచూపి, మిగిలిన వారిపట్ల నిర్లక్ష్యం చూపకండి. మీరు మీ వైఖరిని సక్రమపరుచుకుని, అల్లాహ్‌కు భయపడుతూ ఉన్నట్లయితే నిస్సందేహంగా అల్లాహ్ మన్నించేవాడూ, కనికరించేవాడూను.

(130) ఒకవేళ భార్యాభర్తలిద్దరూ విడిపోతే, అల్లాహ్ తన కారుణ్యంతో ప్రతి ఒక్కరినీ స్వేచ్ఛా పరునిగా చేస్తాడు. అల్లాహ్ గొప్ప విశాలత గలవాడు, వివేకి.

وَيَسْتَفْتُونَكَ فِي النِّسَاءِ ۖ قُلِ اللَّهُ يُفْتِيكُمْ
فِيهِنَّ ۙ وَمَا يُتْلَىٰ عَلَيْكُمْ فِي الْكِتَابِ فِي يَتَامَى
النِّسَاءِ اللَّاتِي لَا تُؤْتُونَهُنَّ مَا كُتِبَ لَهُنَّ
وَتَرْغَبُونَ أَن تَنكِحُوهُنَّ وَالْمُسْتَضْعَفِينَ مِنَ
الْوِلْدَانِ ۙ وَأَن تَقُومُوا لِلْيَتَامَىٰ بِالْقِسْطِ ۚ وَمَا
تَفْعَلُوا مِنْ خَيْرٍ فَإِنَّ اللَّهَ كَانَ بِهِ عَلِيمًا ﴿127﴾

وَإِنِ امْرَأَةٌ خَافَتْ مِن بَعْلِهَا نُشُوزًا أَوْ إِعْرَاضًا
فَلَا جُنَاحَ عَلَيْهِمَا أَن يُصْلِحَا بَيْنَهُمَا صُلْحًا ۚ
وَالصُّلْحُ خَيْرٌ ۗ وَأُحْضِرَتِ الْأَنفُسُ الشُّحَّ ۚ
وَإِن تُحْسِنُوا وَتَتَّقُوا فَإِنَّ اللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ
خَبِيرًا ﴿128﴾

وَلَن تَسْتَطِيعُوا أَن تَعْدِلُوا بَيْنَ النِّسَاءِ وَلَوْ
حَرَصْتُمْ ۖ فَلَا تَمِيلُوا كُلَّ الْمَيْلِ فَتَذَرُوهَا
كَالْمُعَلَّقَةِ ۚ وَإِن تُصْلِحُوا وَتَتَّقُوا فَإِنَّ اللَّهَ كَانَ
غَفُورًا رَّحِيمًا ﴿129﴾

وَإِن يَتَفَرَّقَا يُغْنِ اللَّهُ كُلًّا مِّن سَعَتِهِ ۚ وَكَانَ
اللَّهُ وَاسِعًا حَكِيمًا ﴿130﴾

وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ وَلَقَدْ
وَصَّيْنَا الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ
وَاِيَّاكُمْ اَنِ اتَّقُوا اللّٰهَ ۭ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا
فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ وَكَانَ اللّٰهُ غَنِيًّا
حَمِيْدًا ﴿131﴾
وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ وَكَفٰى
بِاللّٰهِ وَكِيْلًا ﴿132﴾
اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ اَيُّهَا النَّاسُ وَيَاْتِ بِاٰخَرِيْنَ ۭ
وَكَانَ اللّٰهُ عَلٰي ذٰلِكَ قَدِيْرًا ﴿133﴾
مَنْ كَانَ يُرِيْدُ ثَوَابَ الدُّنْيَا فَعِنْدَ اللّٰهِ ثَوَابُ
الدُّنْيَا وَالْاٰخِرَةِ ۭ وَكَانَ اللّٰهُ سَمِيْعًۢا بَصِيْرًا ﴿134﴾ 19 ع 8 16

(131) భూమీ ఆకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌దే. మీకు పూర్వం మేము గ్రంథం కలవారికి హెచ్చరికతో కూడిన ఆదేశాన్ని ఇచ్చి వున్నాము. ఈ ఆదేశం మీకూ వర్తిస్తుంది. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. మీరు గనక తిరస్కరిస్తూ ఉన్నట్లయితే, భూమీ ఆకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌దేనని గ్రహించండి. ఆయన గొప్ప నిరపేక్షాపరుడు. స్తోత్రానికి అర్హుడు. (132) అవును, భూమీ ఆకాశాలలో ఉన్నదంతా అల్లాహ్‌దే. అన్ని పనులలో కార్యసాధకుడుగా అల్లాహ్ చాలు.

(133) ప్రజలారా! అల్లాహ్ కోరితే మీ స్థానంలో ఇతరుల్ని పుట్టించగలడు. ఈ విషయంలో అల్లాహ్ పూర్తిగా శక్తిగలవాడు. (134) ఎవరయినా ప్రాపంచిక ప్రతిఫలం కోరుతున్నట్లయితే అల్లాహ్ వద్ద ప్రాపంచిక ప్రతిఫలం కూడా ఉంది. పరలోక ప్రతిఫలం కూడా ఉంది. అల్లాహ్ సమస్తమూ వినేవాడు మరియు చూసేవాడు.

114 – 134 ఆయత్‌ల వివరణ :ఆయత్‌ల సంబంధం

మునుపటి ఆయత్‌లలో హిజ్రత్ చేయటం వల్ల లభించే ప్రతిఫలం, పుణ్యాల గురించి వివరించబడింది. ఈ ఆయత్‌లలో దైవప్రవక్త (స) పట్ల అవిధేయత నుండి ఆపబడింది.

దైవప్రవక్త (స) ఆదేశాన్ని శిరసావహించడంలోనే విశ్వాసం ఉంది. సన్మార్గమేదో స్పష్టమయిన తర్వాత దైవప్రవక్త (స)ను వ్యతిరేకించినవాడు విశ్వాసుల మార్గాన్ని వదలి మరో మార్గం అనుసరించినవాడు ఇస్లాం పరిధి నుండి వెలివేయబడతాడు. వాడు తిరస్కారి, బహుదైవారాధకుడు అవుతాడు. తర్వాత, ఆయత్ నెం. 122 నుండి 125 వరకు అల్లాహ్ ముస్లింలకు స్పష్టంగా చెప్పాడు – గ్రంథ ప్రజలారా! మీరు భ్రమలో పడవద్దు. యూదులు అయినవారు స్వర్గానికి పోతారని, విశ్వాసం, సత్కార్యాలతో పనిలేదని, క్రైస్తవులు అయినవారు స్వర్గానికి పోతారని, విశ్వాసం, సత్కార్యాలతో మోక్షానికి ఎటువంటి సంబంధం లేదని గ్రంథ ప్రజలు భావించేవారు. అదేవిధంగా నేటి ముస్లింలు కూడా కేవలం ముసల్మాన్ అయితే చాలు, లేక ముస్లిం జాతిలో పుట్టడం మోక్షానికి కారణం అవుతుందని భావిస్తున్నారు. ఈ వాదన తప్పుడు వాదన.

పరలోక సాఫల్యానికి, స్వర్గ ప్రవేశానికి విశ్వాసంతో పాటు సదాచరణ కూడా అవసరం. దురాచరణ చేసినవారు నరకానికి అర్హులు కాగలరు.

ఇమామ్ అహ్మద్ గారు అబూబకర్ బిన్ అబూ జహీర్ నుండి ఉల్లేఖించారు : “అబూబకర్ (రజి) అడిగారు, “దైవప్రవక్తా! ప్రతి దుష్కార్యానికి ఫలితం లభించి తీరుతుంది” అన్న ఆయత్ తర్వాత విముక్తి, సాఫల్యాలను ఎవరు

ఆశించగలరు? అప్పుడు దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “ఓయీ! అబూబకర్! అల్లాహ్ మీకు మోక్షమివ్వుగాక! మీరెప్పుడూ వ్యాధికి గురికాలేదా? మీకు దుఃఖం కలుగలేదా? మీకు ఎటువంటి ఆందోళన, వ్యాకులత కలగలేదా? అబూబకర్ (రజి) అవును కలిగాయి అన్నారు. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “ఇది కూడా ఫలితమేకదా!” బుఖారీ, ముస్లిం గార్లు అబూ సయీద్ ఖుద్రీ, అబూ హురైరా (రజి) గారల నుండి ఉల్లేఖించారు, దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “ముస్లింకు ఏదయినా బాధ, ఆపద, రోగం, విచారం, ఆందోళన కలిగినపుడు అల్లాహ్ అతని పాపాలను దూరం చేస్తాడు.” (సహీహ్ బుఖారీ– హ.నెం.5210) (తైసీరుర్రహ్మాన్, బయానుల్ ఖుర్ఆన్).

**ఎటువంటి లోపమూ లేని స్నేహం**

హజ్రత్ జన్‌దుబ్ (రజి) తెలియజేస్తున్నారు, దైవప్రవక్త (స) పరమపదించడానికి ముందు ఇలా చెపుతుండగా విన్నాను. “అల్లాహ్ హజ్రత్ ఇబ్రాహీం (అ)ను మిత్రునిగా చేసుకున్నట్లుగా నన్నూ మిత్రునిగా చేసుకున్నాడు.” (సహీహ్ ముస్లిం – హ.నెం.1827) ఇది హజ్రత్ ఇబ్రాహీం (అ)కు లభించిన గొప్ప గౌరవం, హజ్రత్ ఇబ్రాహీం (అ) ను మానవజాతికే ఇమామ్ (నాయకుని)గా చేశాడు. యూదులు, క్రైస్తవులు, ముస్లింలు అందరూ ఆయన్ని నాయకునిగా అంగీకరిస్తారు. మానవజాతికి నాయకత్వం ఆయనకు ఇట్టే లభించలేదు. ఆయనకు ఊహ తెలిసినప్పటి నుండి ఊపిరి వదిలే వరకూ ఆయన జీవితం యావత్తూ త్యాగాలతో కూడుకున్నది. ప్రపంచంలో మానవుడు ఏ విషయాలనయితే ప్రాణప్రదంగా భావిస్తాడో, అటువంటి విషయాలలో హజ్రత్ ఇబ్రాహీం (అ) సత్యం కోసం త్యాగం చేయని విషయం అంటూ ఏదీ లేదు.

తల్లిదండ్రుల్ని, స్వదేశాన్ని, ఇల్లూ వాకిలి వదలిపెట్టడం, చక్రవర్తికి నేరుగా సత్యధర్మ సందేశం, ఫలితంగా అగ్నిలో దూకడానికి సిద్ధపడటం, భార్య హాజరాను, పాలుత్రాగే పసివాడిని అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం నీరూ పచ్చికా లభించని ప్రాంతంలో విడిచిపెట్టడం, వృద్ధాప్యంలో యువకుడయిన కుమారుడు ఇస్మాయీల్ (అ)ను దైవమార్గంలో బలి ఇవ్వడానికి క్రియాత్మకంగా సిద్ధపడటం, చక్రవర్తి అయినా, తాత ముత్తాతల ఆచారాలనయినా ఆ కాలపు, ప్రతి అధర్మశక్తితో తలపడటం.

26 : అల్లాహ్ అధికారమూ సమగ్రమయినదే. ఆయన జ్ఞానమూ సమగ్రమయినదే అన్న విషయాన్ని సూచిస్తోంది.

27 : సూరా ఆరంభంలో న్యాయం సమతూకపు షరతులతో బహు భార్యాత్వానికి అనుమతి ఇవ్వబడినది. ఈ విషయంలో కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. వాటి జవాబు ఇక్కడ ఇవ్వబడింది. ఈ జవాబు ఆయత్ నెం.128లో ఇవ్వబడింది. ఈ జవాబునుబట్టి ప్రశ్న యొక్క ధోరణి స్పష్టమవుతోంది. ప్రజల అసలు ప్రశ్నకు జవాబు ఇచ్చేముందు, అనాథల హక్కులు, ప్రత్యేకించి, అనాథ బాలికల పట్ల న్యాయం చేకూర్చమని సూచించబడిన ఆదేశాలను గుర్తుచేయడం జరిగింది. దీనినిబట్టి ఖుర్ఆన్ దృష్టిలో అనాథల హక్కులకు గల ప్రాధాన్యత ఏమిటో వాటి చెల్లింపు విషయంలో ఎటువంటి గట్టి తాకీదు ఇవ్వబడుతోందో అర్థమవుతోంది. ఆయత్ నెం. 3 వైపు సూచించబడుతోంది, “ఒకవేళ మీరు అనాథల పట్ల న్యాయం చేయలేమన్న సందేహం మీకు కలిగితే మీకు ధర్మ సమ్మతమయిన స్త్రీల నుండి ఇద్దరేసి, ముగ్గురేసి, నలుగురేసి స్త్రీలను నికాహ్ చేసుకోండి” అని అందులో చెప్పబడింది.

“మీరు వారి నిర్ణీత హక్కులు చెల్లించడం లేదు. కాని వారిని వివాహం మాత్రం చేసుకోగోరుతున్న అనాథ బాలికలు” అని ఇక్కడ స్పష్టంగా చెప్పడం జరిగింది.

దీనిని బట్టి ఆయత్ నెం.3లో అనాథలు అంటే అనాథ బాలికలు అనీ, వారిపట్ల న్యాయం చేయకపోవటం అంటే వారి హక్కుల్ని చెల్లించకపోవడం అని తెలుస్తోంది. ఈ నిర్ణీత హక్కులో వారి వారసత్వపు హక్కు (వారి తండ్రులు వదలి వెళ్ళిన ఆస్తి) కూడా చేరి ఉంది. ఒకవేళ ఎవరయినా ఒక భార్యను కలిగి ఉండీ అనాథ బాలికను వివాహం

చేసుకుంటే అతడు ఆమె పట్ల కూడా సమానంగా వ్యవహరించవలసి ఉంటుంది అన్న విషయం కూడా చేరి ఉంది.

ఆయత్ అర్థం అందరికీ వర్తించేలా సంబోధించబడుతున్నప్పటికీ, ఇక్కడ ప్రత్యేకించి అనాథ బాలికల సంరక్షకులు అన్న భావం వ్యక్తీకరించబడింది. ధనవంతులు కావడంతో పాటు అందగత్తెలు కూడా అయిన అనాథ బాలికలను వారి సంరక్షకులే వారిని వివాహం చేసుకుని వారి ఆస్తిని ఆక్రమించుకుంటారు. వారి వారసత్వపు ఆస్తిని వారికి అప్పగించాల్సి వస్తుందని ఆ బాలికలను ఇతరులకిచ్చి వివాహం చేయడానికి ఇష్టపడరు అని హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖనం ద్వారా తెలుస్తోంది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్ 561వ పేజీ)

దీనినిబట్టి అనాథ బాలికల్ని వివాహం చేసుకోవడాన్ని దివ్య ఖుర్ఆన్ నిరుత్సాహపరుస్తోందన్న దురభిప్రాయానికి లోను కాకూడదు. అనాథ బాలికను జీవిత భాగస్వామిగా చేసుకోవడం నిజంగా పుణ్యకార్యమే. కాని ఈ పని ఒకరి సొమ్ము కబళించాలనో లేక ఒక భార్య ఉండగా ఒక అనాథ బాలికను దిక్కులేదని పెళ్ళి చేసుకుని న్యాయం ధర్మాలను ప్రక్కనబెట్టి బహుభార్యాత్వ చట్టంతో ప్రయోజనం పొందగోరడం పుణ్యకార్యం కాజాలదు.

దీనినిబట్టి ఇస్లాంలో వ్యక్తి యొక్క నైతిక పోకడకు అసలు ప్రాముఖ్యత ఉందనీ అందుచేత ఈ ధోరణిలోనే ఆలోచించాలనీ, కేవలం సమస్యల పరిష్కారం చేసే ధోరణిలో కాదన్న విషయంపై కూడా వెలుగు ప్రసరించబడుతోంది.

సూరా ఆరంభంలో అమాయకులకు ఆస్తి అప్పగింత గురించి పిల్లల వారసత్వ హక్కు విషయంలో ఇవ్వబడిన ఆదేశాల వైపు సూచించబడింది.

ఇక్కడ పురుషునికి తన జీవిత భాగస్వామి పట్ల దైవభీతి, ఉపకారాల ధోరణి అవలంబించమని పురుషుడిని ప్రోత్సహించడం జరిగింది.

ఒకరిని మించి భార్యలున్నప్పుడు న్యాయం పాటించడం తప్పనిసరి చేయడం గురించి ఒక ప్రశ్న ఎదురయింది. ప్రేమ, ఆకర్షణ అందరు భార్యల పట్ల సమానంగా ఉండటంగానీ, శారీరక సంబంధం అందరిపట్ల ఒకేలా కలిగి ఉండటం గానీ కుదరదు. అటువంటప్పుడు న్యాయం పాటించాలన్న షరతు ఎలా పూర్తవుతుంది? ఈ ప్రశ్నకు ఇక్కడ జవాబు ఇవ్వబడుతోంది. ఈ విధమయిన సమానత్వం పాటించడం నిస్సందేహంగా మనిషికి సాధ్యం కాదు. స్త్రీలలో వివిధ కారణాలుగా భేదం కూడా ఉంటుంది. ఉదాహరణకు, సౌందర్యం, స్వభావం, వయస్సు, ఆరోగ్యం యోగ్యత – ఇత్యాది విషయాలలో ఒకరిపై మరొకరు పైచేయిగా ఉంటారు. ఈ కారణం చేత పురుషుడు ఒకరివైపు ఎక్కువ మొగ్గు చూపుతాడు. అందుచేత షరీఅత్, భార్యల మధ్య మానవునికి సాధ్యం కాని ఇటువంటి సమానత్వం చూపమని కోరదు. పైగా భార్యల మధ్య సాధ్యమయినంత న్యాయం పాటించమని కోరుతుంది.

ఒక భార్య వైపు పూర్తిగా మొగ్గి మరొకరిని విస్మరించడం అంటే మరొకామెను మరచిపోవడం కూడదు. ఇద్దరి హక్కులూ నెరవేర్చే ప్రయత్నం చేయాలి. ఒకవేళ లోపం జరిగితే దాన్ని సంస్కరించాలి. సంస్కరణలో తఖ్వా ధోరణి అవలంబించినప్పటికీ ఈ విషయంలో ఒకవేళ తప్పులు జరిగిపోతే అల్లాహ్ పట్ల ఆశాభావం కలిగివుంటే ఆయన క్షమిస్తాడు. అంటే ప్రయత్నించినప్పటికీ నిభాయించడం కుదరకపోతే, భార్యాభర్తలు ఒకరినొకరు వేరుగా ఉండవలసి వస్తే వారు అల్లాహ్‌పై భరోసా ఉంచితే వారిద్దరికీ తన దయతో మినహాయింపునిస్తాడు.

134 : ఒకడు కేవలం యుద్ధప్రాప్తి (మాలె గనీమత్) కోసమే జిహాద్‌లో పాల్గొనడం ఎంత మూర్ఖత్వం! అల్లాహ్ ఇహపరాలు రెండింటి పుణ్యం ఇవ్వగల అధికారం కలిగి ఉండగా, ఆయన్ని ఒకే విషయం కోరడమేమిటి? రెండింటినీ ఎందుకు కోరకూడదు?

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُونُوا۟ قَوَّٰمِينَ بِٱلْقِسْطِ
شُهَدَآءَ لِلَّهِ وَلَوْ عَلَىٰٓ أَنفُسِكُمْ أَوِ ٱلْوَٰلِدَيْنِ
وَٱلْأَقْرَبِينَ ۚ إِن يَكُنْ غَنِيًّا أَوْ فَقِيرًا فَٱللَّهُ أَوْلَىٰ
بِهِمَا ۖ فَلَا تَتَّبِعُوا۟ ٱلْهَوَىٰٓ أَن تَعْدِلُوا۟ ۚ وَإِن
تَلْوُۥٓا۟ أَوْ تُعْرِضُوا۟ فَإِنَّ ٱللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ
خَبِيرًا ﴿135﴾

(135) విశ్వాసులారా! అల్లాహ్ కోసం న్యాయంపై ఉంటూ సాక్ష్యం ఇవ్వండి. ఆ సాక్ష్యం న్యాయంగా మీకు లేక మీ తల్లిదండ్రులు, ఆప్తులకు వ్యతిరేకం అయినాసరే, ఒక ప్రత్యర్థి ధనికుడయినా లేక పేదవాడయినా, ఎట్టి పరిస్థితులలోనయినా అల్లాహ్‌యే మీకన్నా వారిద్దరి శ్రేయోభిలాషి – కనుక మీ మనోకాంక్ష కోసం న్యాయాన్ని వదలకండి. ఏదయినా డొంకతిరుగుడుగా మాట్లాడినా, సత్యం పలకడానికి వెనుకాడినా (తెలుసుకోండి) మీరు చేస్తున్న దానిని అల్లాహ్ బాగా ఎరిగి ఉన్నాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ ءَامِنُوا۟ بِٱللَّهِ وَرَسُولِهِۦ
وَٱلْكِتَٰبِ ٱلَّذِى نَزَّلَ عَلَىٰ رَسُولِهِۦ وَٱلْكِتَٰبِ
ٱلَّذِىٓ أَنزَلَ مِن قَبْلُ ۚ وَمَن يَكْفُرْ بِٱللَّهِ
وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ فَقَدْ
ضَلَّ ضَلَٰلًۢا بَعِيدًا ﴿136﴾

(136) విశ్వాసులారా! (చిత్తశుద్ధితో) అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను, తన ప్రవక్తపై అవతరింపజేసిన ఆయన గ్రంథాన్ని విశ్వసించండి. ఇంకా అంతకు పూర్వం అవతరింపచేయబడిన గ్రంథాన్ని కూడా, అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను ఆయన ప్రవక్తలను, అంతిమదినాన్ని తిరస్కరించిన వాడు అపమార్గంలో బహుదూరం వెళ్ళిపోయాడు.

إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ ثُمَّ كَفَرُوا۟ ثُمَّ ءَامَنُوا۟ ثُمَّ
كَفَرُوا۟ ثُمَّ ٱزْدَادُوا۟ كُفْرًا لَّمْ يَكُنِ ٱللَّهُ لِيَغْفِرَ
لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ سَبِيلًۢا ﴿137﴾

(137) ఇంకా విశ్వసించిన వారు తిరస్కరించి మరల విశ్వసించి, మరల తిరస్కరించి తిరస్కారంలోనే విచ్చలవిడిగా సాగిపోతూ ఉంటే నిస్సందేహంగా అల్లాహ్ అలాంటి వారిని ఎంతమాత్రం క్షమించడు. వారికి సన్మార్గము చూపడు.

بَشِّرِ ٱلْمُنَٰفِقِينَ بِأَنَّ لَهُمْ عَذَابًا أَلِيمًا ﴿138﴾

(138) వారికి బాధాకరమయిన శిక్ష ఉందని కపటులను మీరు హెచ్చరించండి.

ٱلَّذِينَ يَتَّخِذُونَ ٱلْكَٰفِرِينَ أَوْلِيَآءَ مِن دُونِ
ٱلْمُؤْمِنِينَ ۚ أَيَبْتَغُونَ عِندَهُمُ ٱلْعِزَّةَ فَإِنَّ
ٱلْعِزَّةَ لِلَّهِ جَمِيعًا ﴿139﴾

(139) విశ్వాసులను వదలి తిరస్కారులను మిత్రులుగా చేసుకుంటున్నవారు, తిరస్కారుల వద్ద గౌరవం కోరుతున్నారా? వాస్తవానికి గౌరవం అయితే అల్లాహ్ కోసమే ఉంది.

وَقَدۡ نَزَّلَ عَلَيۡكُمۡ فِى الۡكِتٰبِ اَنۡ اِذَا سَمِعۡتُمۡ
اٰيٰتِ اللّٰهِ يُكۡفَرُ بِهَا وَيُسۡتَهۡزَاُ بِهَا فَلَا تَقۡعُدُوۡا
مَعَهُمۡ حَتّٰى يَخُوۡضُوۡا فِىۡ حَدِيۡثٍ غَيۡرِهٖ ۖ اِنَّكُمۡ
اِذًا مِّثۡلُهُمۡ ؕ اِنَّ اللّٰهَ جَامِعُ الۡمُنٰفِقِيۡنَ
وَالۡكٰفِرِيۡنَ فِىۡ جَهَنَّمَ جَمِيۡعَاۨ ۙ (140)
اۨلَّذِيۡنَ يَتَرَبَّصُوۡنَ بِكُمۡ ۚ فَاِنۡ كَانَ لَـكُمۡ فَتۡحٌ
مِّنَ اللّٰهِ قَالُوۡۤا اَلَمۡ نَكُنۡ مَّعَكُمۡ ۖ وَاِنۡ كَانَ
لِلۡكٰفِرِيۡنَ نَصِيۡبٌ ۙ قَالُوۡۤا اَلَمۡ نَسۡتَحۡوِذۡ
عَلَيۡكُمۡ وَنَمۡنَعۡكُمۡ مِّنَ الۡمُؤۡمِنِيۡنَ ؕ فَاللّٰهُ
يَحۡكُمُ بَيۡنَكُمۡ يَوۡمَ الۡقِيٰمَةِ ؕ وَلَنۡ يَّجۡعَلَ اللّٰهُ
لِلۡكٰفِرِيۡنَ عَلَى الۡمُؤۡمِنِيۡنَ سَبِيۡلًا ۚ (141) 20 ع 7 17
اِنَّ الۡمُنٰفِقِيۡنَ يُخٰدِعُوۡنَ اللّٰهَ وَهُوَ خَادِعُهُمۡ ۚ
وَاِذَا قَامُوۡۤا اِلَى الصَّلٰوةِ قَامُوۡا كُسَالٰى ۙ يُرَآءُوۡنَ
النَّاسَ وَلَا يَذۡكُرُوۡنَ اللّٰهَ اِلَّا قَلِيۡلًا ۙ (142)
مُّذَبۡذَبِيۡنَ بَيۡنَ ذٰلِكَ ۖ لَاۤ اِلٰى هٰٓؤُلَۤاءِ وَلَاۤ اِلٰى
هٰٓؤُلَۤاءِ ؕ وَمَنۡ يُّضۡلِلِ اللّٰهُ فَلَنۡ تَجِدَ لَهٗ
سَبِيۡلًا (143)
يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا لَا تَتَّخِذُوا الۡكٰفِرِيۡنَ اَوۡلِيَآءَ
مِنۡ دُوۡنِ الۡمُؤۡمِنِيۡنَ ؕ اَتُرِيۡدُوۡنَ اَنۡ تَجۡعَلُوۡا لِلّٰهِ
عَلَيۡكُمۡ سُلۡطٰنًا مُّبِيۡنًا (144)

(140) అల్లాహ్ తన గ్రంథంలో మీ కోసం ఈ ఆదేశాన్ని ముందే అవతరింపచేశాడు. దైవవాక్కులు తిరస్కరింపబడుతూ ఉండగా వాటిని హేళన చేస్తుండగా వారు మరో చర్చలో పడిపోయేవరకు మీరు అక్కడ కూర్చోకండి. లేకపోతే మీరు కూడా అప్పుడు వారిలాగే అయిపోతారు. నిస్సందేహంగా అల్లాహ్ అందరు తిరస్కారుల్ని, కపటుల్ని నరకంలో సమావేశపరుస్తాడు.

(141) వీరు మీ కోసం ఎల్లప్పుడు ఎదురుచూస్తూ ఉంటారు. అల్లాహ్ కనికరంతో మీకు విజయం లభిస్తే మేము మీతో లేమా? అంటారు. అదే తిరస్కారులు గనుక పై చేయిగా ఉన్నప్పుడయితే, "మేము మిమ్మల్ని అధిగమించే శక్తి కలవారం కామా? మేము మిమ్మల్ని ముస్లింల నుండి కాపాడలేదా?" అని (అవిశ్వాసులతో) అంటారు. కనుక అల్లాహ్‌యే అంతిమదినంనాడు మీ మధ్య తీర్పు చెబుతాడు. అల్లాహ్ అవిశ్వాసులకు ముస్లింలపై ఆధిక్యత పొందే అవకాశం ఏదీ ఉంచలేదు. (142) ఈ కపటులు అల్లాహ్‌ను మోసగింపచూస్తున్నారు. కాని అల్లాహ్‌యే వారిని మోసంలో పడవేస్తున్నాడు. వీరు నమాజు కోసం నిలబడినప్పుడు కాళ్ళూ చేతులూ వేళ్లాడేసి నిలబడతారు. ఇతరులకు చూపడానికి నమాజ్ చేస్తారు. అల్లాహ్‌ను కొద్దిగానే స్మరిస్తారు.

(143) వీరు విశ్వాసం, తిరస్కారాల మధ్య వ్రేలాడుతున్నారు. అటూ ఇటూ కాకుండా ఉన్నారు. ఇంకా అల్లాహ్ దారి తప్పించగోరిన వారి కోసం మీకు ఏ దారీ కనబడదు. (144) ఓ విశ్వాసులారా! విశ్వాసులను వదలి అవిశ్వాసులను మీ మిత్రులుగా చేసుకోకండి. ఏమిటి, మీరు మీకు వ్యతిరేకంగా అల్లాహ్‌కు సాక్ష్యం ఇవ్వతలచుకున్నారా?

إِنَّ الْمُنَافِقِينَ فِي الدَّرْكِ الْأَسْفَلِ مِنَ النَّارِ وَلَن تَجِدَ لَهُمْ نَصِيرًا ﴿145﴾
إِلَّا الَّذِينَ تَابُوا وَأَصْلَحُوا وَاعْتَصَمُوا بِاللَّهِ وَأَخْلَصُوا دِينَهُمْ لِلَّهِ فَأُولَٰئِكَ مَعَ الْمُؤْمِنِينَ ۖ وَسَوْفَ يُؤْتِ اللَّهُ الْمُؤْمِنِينَ أَجْرًا عَظِيمًا ﴿146﴾
مَّا يَفْعَلُ اللَّهُ بِعَذَابِكُمْ إِن شَكَرْتُمْ وَآمَنتُمْ ۚ وَكَانَ اللَّهُ شَاكِرًا عَلِيمًا ﴿147﴾

(145) ఈ కపటులు నరకంలోని అట్టడుగు స్థాయిలో ఉంటారు. వారికి సహాయకులు ఎవరూ లేకపోవడాన్ని మీరు గమనిస్తారు. (146) అయితే వారిలో పశ్చాత్తాపం చెంది తమను సంస్కరించు కున్నవారు, దైవధర్మాన్ని గట్టిగా అంటిపెట్టుకుని ఉన్నవారు, అల్లాహ్ కోసవే తమ ధర్మాన్ని ప్రత్యేకించుకున్నవారు విశ్వాసుల వెంట ఉండాలి. అతి త్వరలో అల్లాహ్ విశ్వాసులకు గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. (147) మీరు గనక అల్లాహ్‌కు కృతజ్ఞత చూపి, చిత్తశుద్ధితో విశ్వసించి నట్లయితే మిమ్మల్ని శిక్షించడానికి అల్లాహ్‌కు ఏం పట్టింది? అల్లాహ్ విలువ ఇచ్చేవాడు, సర్వం ఎరిగినవాడు.

135 – 147 ఆయత్‌ల వివరణ : మునుపటి ఆయత్‌లలో పరలోక సాఫల్యం కోసం సత్క్రియలు చేయడం అవసరం అని చెప్పబడింది. ఇప్పుడీ ఆయత్‌లలో సత్యసాక్ష్యం ఇవ్వండి అని చెప్పబడుతోంది.

అల్లాహ్ సెలవిస్తున్నాడు : "విశ్వాసులారా! న్యాయానికి కట్టుబడి ఉండండి. అల్లాహ్ ప్రీతి సంపాదించడానికి సత్యసాక్ష్యం ఇవ్వండి. ఒకవేళ వ్యవహారం మీకు వ్యతిరేకమయినదైనా సరే. లేక తల్లిదండ్రులకు వ్యతిరేకమయినా, బంధువులకు వ్యతిరేకమయినా సరే. వారు ధనికులయినా నిరుపేదలయినా, అల్లాహ్ మీకన్నా అధికంగా వారిద్దరి శ్రేయోభిలాషి."

కనుక మీరు (ఒకరిపై ప్రేమతో) పక్షపాతం చూపుతారా? కోరికల కోసం న్యాయం, ధర్మాలను త్యజిస్తారా?

ఇక ఒకవేళ (స్పష్టంగా సాక్ష్యం ఇచ్చేబదులు) డొంకతిరుగుడుగా మాట్లాడితే, విషయాన్ని వక్రీకరిస్తే, అల్లాహ్ మీ కర్మల గురించి పూర్తిగా ఎరిగి ఉన్నాడని నమ్మండి. (సూరయె నిసా 135)

ఆయత్‌ల వివరణ : తన స్వయానికి విరుద్ధంగా అంటే నేరాన్ని ఒప్పుకోవడం ఔదార్యంతో కూడుకున్న పని. తమకు వ్యతిరేకంగా, తమ తల్లిదండ్రులకు వ్యతిరేకంగా తమ ఆప్తులకు వ్యతిరేకంగా, సాక్ష్యం ఇచ్చినందువల్ల ఒక్కోసారి ప్రత్యర్థిపై సుహృద్భావ ప్రభావం పడుతుంది. అతని హృదయం మెత్తబడుతుంది.

నేరం చేసినవాడు లేదా నేరారోపణ చేసినవాడు ధనికుడయినందువల్ల ఎటువంటి రాయితీ ఇవ్వకండి. ఒక పేదవాని పేదరికం కారణంగా భయపడకండి. అల్లాహ్ ఆదేశాన్ని నెలకొల్పండి. వారికి అల్లాహ్ వారసుడు. మీ యిద్దరికన్నా ఎక్కువగా వారి శ్రేయోభిలాషి.

అవతరణకు సంబంధించిన ఉల్లేఖనాలలో వచ్చింది. ఇద్దరు మనుషులు దైవప్రవక్త (స)కు తమ వివాదం వినిపించారు. వారిలో ఒకడు ధనికుడు. రెండవ వాడు పేద, ఆయన (స) మొగ్గు పేదవాడిపై ఉంది. కారణం ఈ పేదవాడు ధనికుడిపై దౌర్జన్యం ఎలా చేస్తాడు? అని ఆయన (స) భావించడమే. ఆ సందర్భంగా ఈ ఆయత్ అవతరించబడింది. (తిర్మిజి, తైసీరుల్ ఖుర్‌ఆన్)

137 – 138 : దీని తర్వాత కపటుల పరిస్థితి వివరించబడింది. వారు ప్రత్యక్షంగా విశ్వాస మార్గం అవలంబించినప్పటికీ వాస్తవానికి విశ్వాసానికి దూరం అయినవారు. అందుచేత వచ్చి అనేకసార్లు మడమ తిప్పారు. కనుక ఇటువంటి విశ్వాసం, విశ్వాసమే కాదు. ఇటువంటి వారికి అల్లాహ్ మన్నింపూ లభించదు. ఇటువంటి వారికై గౌరవం, సాఫల్యాల మార్గమూ తెరచుకోదు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్, అబుల్ కలాం ఆజాద్)

139 – 140 : ఈనాడు కూడ ఇటువంటి వారికి కొదవ లేదు. తమ పాశ్చాత్య దొరల మెప్పుకోసం, వారి దృష్టిలో గౌరవస్థానం పొందటం కోసం ఖుర్‌ఆన్ హదీసుల స్పష్టమయిన ఆదేశాలను పరిహసిస్తున్నారు. అన్ ఆమ్ సూరాలో ఈ ఆదేశం అవతరించింది. (68వ ఆయత్ చూడండి) అయినప్పటికీ కపటులు ముస్లింల సమావేశాలను వదలి యూదులు, బహుదైవారాధకుల సభలకు హాజరయ్యేవారు. అక్కడ దేవుని ఆయత్‌లను పరిహసించడం జరిగేది. ఆయత్‌లో ఈ ధోరణి సూచించబడింది. ఆయత్ అందరకూ వర్తిస్తుంది. ఖుర్‌ఆన్, సున్నత్‌లను హేళన చేసే ఏ సభలోనయినా పాల్గొనడం హరాం. అది అవిశ్వాసులు, ముష్రికుల సభ అయినా లేక (క్రొత్త పోకడలు పోయేవారి) (బిద్‌అతీ) సభ అయినా.

ఒక సభలో తన ధర్మం (దీన్) గురించి చెడుగా విని, అక్కడే కూర్చుండిపోయినవాడు, మీరు చెప్పకపోయినా వాడు కపటియే. (మౌజహ్).

142 : ఈ ఆయత్‌లో కూడా కపటుల పైశాచిక చేష్టలు కొన్ని వివరించబడ్డాయి. అల్లాహ్ సెలవిస్తున్నాడు, "కపటులు అల్లాహ్‌ను మోసగించాలనుకుంటున్నారు. నోటితో అయితే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాని గుండెల్లో తిరస్కారం దాచుకున్నారు. తమ బుద్ధి లేమితో మూర్ఖత్వంతో ప్రపంచంలో ముస్లింలను మోసంలో పడవేసి తమ ధన ప్రాణాలను సురక్షితం చేసుకున్నట్లే పరలోకంలో కూడా శిక్ష నుండి తప్పించుకోగలమని భావిస్తున్నారు. అల్లాహ్ కూడా వారితో అదే ఫక్కీలో వ్యవహరిస్తున్నాడు. ప్రపంచంలో వారి త్రాడును వదులు చేస్తున్నాడు. వారి మానాన వదలివేస్తున్నాడు. వారి ధన ప్రాణాలు కూడా అలాగే సురక్షితంగా ఉంటాయి. తద్వారా వారు మోసంలో పడి ఉండాలని, వారి ఠికానా నరకంలో అట్టడుగు పొర అవుతుంది."

వీరి గుణం మరొకటి కూడా ఉంది. వారు నమాజ్ కోసం వచ్చినప్పుడు వ్రేలాడే శరీరంతో వారిని ఎవరో ఈ పనికి బలవంతంపెట్టినట్లుగా వస్తారు. వారి సంకల్పం నమాజ్ చేయాలన్నది కాదు. నమాజ్ పట్ల వారికి విశ్వాసమూ లేదు. నమాజ్‌లో వారు పఠించేదేమిటో వారు చేస్తున్నదేమిటో వాటిపట్ల శ్రద్ధ వహించరు. వారి ఉద్దేశ్యం తాము ముస్లింలమని ప్రజలను నమ్మించడమే. వారు తమ నమాజ్‌లలో దైవాన్ని స్మరించడం తక్కువ. ఖుషూ, ఖుజూ (ఏకాగ్రత, మనస్సు లగ్నం చేయడం) పాటించరు.

వారు నమాజ్‌లో ఏమి పఠిస్తున్నారో, వారికే తెలియదు. హాఫిజ్ బిన్ మర్దివియ, ఇబ్నె అబ్బాస్ (రజి) చెప్పిన దానిని నకలు చేశారు. మనిషి నమాజ్‌లో బద్ధకంగా నిలబడటం చాలా చెడ్డపని. అతడు నమాజ్‌లో సంతోషంతో కళకళలాడే మోముతో నమాజ్ చేయాలి. నమాజ్‌లో దాసుడు తన ప్రభువుతో ఊసులాడుతాడు. అల్లాహ్ అతనికెదురుగా ఉంటాడు. దాసుడు తనను పిలిచినపుడు ఆ పిలుపును వింటాడు. నమాజ్‌లో బద్ధకం వహించడం కపటి లక్షణం అనడానికి ఈ ఆయత్ ఆధారం అని హాకిం అన్నారు. ప్రామాణిక హదీసులలో ఉంది – దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "కపటికి అన్నింటికన్నా భారం అనిపించేవి ఇషా మరియు ఫజ్ర్ నమాజ్‌లు" (సహీహ్ బుఖారీ – హ.నెం. 617) ఇంకా ఇమామ్ మాలిక్ (రజి) ఉల్లేఖించారు. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "అది కపటుల నమాజ్, అది కపటుల

నమాజ్. మనిషి కూర్చుని ఉన్నప్పుడు, సూర్యబింబం ఎఱ్ఱబడినపుడు షైతాను రెండు కొమ్ముల మధ్యకు చేరినపుడు లేచి టకటకా నాలుగు కుమ్ములు కుమ్మటం, అందులో అల్లాహ్‌ను బహుకొద్దిగా స్మరిస్తారు." (సహీహ్ అబూదావూద్ – హ.నెం413)

ఆయన (సల్లం) సెలవిచ్చారు, "నాలుగు లక్షణాలు ఉన్నవాడు స్వచ్ఛమయిన కపటి. వాటిలో ఒకటి అయినా ఉన్నవాడిలో కాపట్యపు లక్షణం ఉన్నట్లే." అవేమంటే –

1. అతనికి అమానతు (అప్పగింత) ఇవ్వబడినప్పుడు అందులో ద్రోహానికి పాల్పడటం.

2. మాట్లాడితే అబద్ధం పలకడం.

3. ఏదయినా వాగ్దానం చేస్తే నెరవేర్చక పోవడం.

4. తగవు పడితే సత్యం, ధర్మాలను వదలి, అబద్ధం, అధర్మాల బాటను అవలంబించడం. (సహీహ్ బుఖారీ – హ.నెం.33)

لَا يُحِبُّ اللّٰهُ الۡجَهۡرَ بِالسُّوۡٓءِ مِنَ الۡقَوۡلِ اِلَّا مَنۡ
ظُلِمَ‌ ؕ وَكَانَ اللّٰهُ سَمِيۡعًا عَلِيۡمًا ﴿148﴾
اِنۡ تُبۡدُوۡا خَيۡرًا اَوۡ تُخۡفُوۡهُ اَوۡ تَعۡفُوۡا عَنۡ سُوۡٓءٍ
فَاِنَّ اللّٰهَ كَانَ عَفُوًّا قَدِيۡرًا ﴿149﴾
اِنَّ الَّذِيۡنَ يَكۡفُرُوۡنَ بِاللّٰهِ وَرُسُلِهٖ وَيُرِيۡدُوۡنَ اَنۡ
يُّفَرِّقُوۡا بَيۡنَ اللّٰهِ وَرُسُلِهٖ وَيَقُوۡلُوۡنَ نُؤۡمِنُ
بِبَعۡضٍ وَّنَكۡفُرُ بِبَعۡضٍ ۙ وَّيُرِيۡدُوۡنَ اَنۡ يَّتَّخِذُوۡا
بَيۡنَ ذٰ لِكَ سَبِيۡلًا ۙ ﴿150﴾
اُولٰٓـئِكَ هُمُ الۡكٰفِرُوۡنَ حَقًّا‌ ۚ وَاَعۡتَدۡنَا لِلۡكٰفِرِيۡنَ
عَذَابًا مُّهِيۡنًا ﴿151﴾
وَالَّذِيۡنَ اٰمَنُوۡا بِاللّٰهِ وَرُسُلِهٖ وَلَمۡ يُفَرِّقُوۡا بَيۡنَ
اَحَدٍ مِّنۡهُمۡ اُولٰٓـئِكَ سَوۡفَ يُؤۡتِيۡهِمۡ اُجُوۡرَهُمۡ‌ ؕ
وَكَانَ اللّٰهُ غَفُوۡرًا رَّحِيۡمًا ﴿152﴾ ع 21 11 1
يَسۡـئَلُكَ اَهۡلُ الۡكِتٰبِ اَنۡ تُنَزِّلَ عَلَيۡهِمۡ كِتٰبًا
مِّنَ السَّمَآءِ‌ فَقَدۡ سَاَلُوۡا مُوۡسٰٓى اَكۡبَرَ مِنۡ ذٰ لِكَ
فَقَالُوۡۤا اَرِنَا اللّٰهَ جَهۡرَةً فَاَخَذَتۡهُمُ الصّٰعِقَةُ
بِظُلۡمِهِمۡ‌ ۚ ثُمَّ اتَّخَذُوا الۡعِجۡلَ مِنۡۢ بَعۡدِ مَا
جَآءَتۡهُمُ الۡبَيِّنٰتُ فَعَفَوۡنَا عَنۡ ذٰ لِكَ‌ ۚ وَاٰتَيۡنَا
مُوۡسٰى سُلۡطٰنًا مُّبِيۡنًا ﴿153﴾

(148) తనకు అన్యాయం జరిగితే తప్ప ఏ మనిషీ చెడు పలకడాన్ని అల్లాహ్ ఎంతమాత్రం ఇష్టపడడు. అల్లాహ్ వినేవాడూ అన్నీ తెలిసినవాడూను.

(149) ఒకవేళ మీరు బహిరంగంగంగాగానీ, చాటుగాగానీ మేలు చేస్తూ పోతే లేదా కనీసం చెడును ఉపేక్షిస్తే అల్లాహ్ క్షమించేవాడు, శక్తిగలవాడు. (150) అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను తిరస్కరించేవారూ అల్లాహ్ ఆయన ప్రవక్తల మధ్య వ్యత్యాసం చూపేవారు "మేము కొందరిని విశ్వసిస్తాము, మరికొందరిని విశ్వసించము" అని అనేవారూ, విశ్వాస అవిశ్వాసాలకు మధ్య కొత్త మార్గాన్ని కనిపెట్టేవారు, (151) వారందరూ అవిశ్వాసులే. అటువంటి అవిశ్వాసుల కొరకు మేము అత్యంత అవమానకరమైన శిక్షను సిద్ధంచేసి ఉంచాము. (152) దీనికి భిన్నంగా అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను విశ్వసించి వారి మధ్య ఎటువంటి వ్యత్యాసం చూపని వారికి అల్లాహ్ వారి ప్రతిఫలాన్ని తప్పక ప్రసాదించును. అల్లాహ్ అధికంగా మన్నించేవాడూ అనన్యంగా కరుణ చూపేవాడూను. (153) ఓ ప్రవక్తా! గ్రంథ ప్రజలు ఒకవేళ "ఆకాశం నుండి ఏదైనా గ్రంథాన్ని మాపై అవతరింపజెయ్యి" అని నిన్ను కోరుతున్నట్లయితే ఇంతకంటే ఘోరమైన కోరికలనే వారు పూర్వం మూసాను కోరి ఉన్నారు. అతన్ని వారు "అల్లాహ్‌ను మాకు చూపించు" అని కోరారు. వారి ఈ తలబిరుసుతనం కారణంగానే వారిపై అకస్మాత్తుగా పిడుగుపడింది. తరువాత వారు ఆవుదూడను ఆరాధ్య దైవంగా చేసుకున్నారు. వాస్తవానికి వారు స్పష్టమైన సూచనలు చూసి ఉన్నారు. దానిక్కూడా మేము వారిని మన్నించాము. మేము మూసాకు స్పష్టమైన ఆధిక్యతను ప్రసాదించాము.

وَرَفَعْنَا فَوْقَهُمُ الطُّوْرَ بِمِيْثَاقِهِمْ وَقُلْنَا لَهُمُ
ادْخُلُوا الْبَابَ سُجَّدًا وَّقُلْنَا لَهُمْ لَا تَعْدُوْا فِي
السَّبْتِ وَاَخَذْنَا مِنْهُمْ مِّيْثَاقًا غَلِيْظًا ﴿154﴾
فَبِمَا نَقْضِهِمْ مِّيْثَاقَهُمْ وَكُفْرِهِمْ بِاٰيٰتِ اللّٰهِ
وَقَتْلِهِمُ الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ وَّقَوْلِهِمْ قُلُوْبُنَا
غُلْفٌ ؕ بَلْ طَبَعَ اللّٰهُ عَلَيْهَا بِكُفْرِهِمْ فَلَا
يُؤْمِنُوْنَ اِلَّا قَلِيْلًا ۪ ﴿155﴾
وَّبِكُفْرِهِمْ وَقَوْلِهِمْ عَلٰى مَرْيَمَ بُهْتَانًا
عَظِيْمًا ۙ ﴿156﴾
وَّقَوْلِهِمْ اِنَّا قَتَلْنَا الْمَسِيْحَ عِيْسَى ابْنَ مَرْيَمَ
رَسُوْلَ اللّٰهِ ۚ وَمَا قَتَلُوْهُ وَمَا صَلَبُوْهُ وَلٰكِنْ
شُبِّهَ لَهُمْ ؕ وَاِنَّ الَّذِيْنَ اخْتَلَفُوْا فِيْهِ لَفِيْ شَكٍّ
مِّنْهُ ؕ مَا لَهُمْ بِهٖ مِنْ عِلْمٍ اِلَّا اتِّبَاعَ الظَّنِّ ۚ
وَمَا قَتَلُوْهُ يَقِيْنًا ۙ ﴿157﴾
بَلْ رَّفَعَهُ اللّٰهُ اِلَيْهِ ؕ وَكَانَ اللّٰهُ عَزِيْزًا حَكِيْمًا ﴿158﴾
وَاِنْ مِّنْ اَهْلِ الْكِتٰبِ اِلَّا لَيُؤْمِنَنَّ بِهٖ قَبْلَ
مَوْتِهٖ ۚ وَيَوْمَ الْقِيٰمَةِ يَكُوْنُ عَلَيْهِمْ
شَهِيْدًا ۚ ﴿159﴾
فَبِظُلْمٍ مِّنَ الَّذِيْنَ هَادُوْا حَرَّمْنَا عَلَيْهِمْ
طَيِّبٰتٍ اُحِلَّتْ لَهُمْ وَبِصَدِّهِمْ عَنْ سَبِيْلِ اللّٰهِ
كَثِيْرًا ۙ ﴿160﴾

(154) వారిపై తూర్ పర్వతాన్ని ఎత్తి ప్రమాణాన్ని
తీసుకున్నాము. సజ్దా చేస్తూ ద్వారంలోకి
ప్రవేశించండి అని వారిని ఆజ్ఞాపించాము. సబ్త్
శాసనాన్ని ఉల్లంఘించకూడదని వారికి చెప్పాము.
ఈ విధంగా వారి నుండి గట్టి ప్రమాణాన్ని
తీసుకున్నాము. (155) వారు ప్రమాణ భంగం
చెయ్యటం వల్ల, అల్లాహ్ వాక్యాలను తిరస్కరించటం
వల్ల, చాలామంది ప్రవక్తలను అన్యాయంగా
హతమార్చుడం వల్ల, ఇంకా మా మనసులు
గలేబులలో ఉన్నాయి అని అనటం వల్ల, వారు
అసత్యాన్ని అనుసరించిన కారణంగా అల్లాహ్ వారి
హృదయాలకు ముద్రవేసాడు. వారిలో కొద్దిమంది
మాత్రమే విశ్వసిస్తారు. (156) వారు తమ
అవిశ్వాసం వల్ల మర్యమ్ పైనే తీవ్రమైన
నిందమోపారు. (157) ఇంకా స్వయంగా "మేము
మసీహ్ మర్యమ్ కుమారుడైన ఈసా అనే
దైవప్రవక్తను చంపాము" అని అన్నారు. వాస్తవం
ఏమిటంటే వారు ఆయనను చంపనూ లేదు. శిలువ
పైకి ఎక్కించనూ లేదు. కాని ఈ విషయంలో వారు
పొరపాటు పడ్డారు. ఈ విషయంలో అభిప్రాయం
భేదం వ్యక్తం చేసినవారు కూడా సందేహానికి
గురయ్యారు. దీన్ని గురించి అసలు వారికి ఏమీ
తెలియదు. వారు కేవలం ఊహను మాత్రమే
అనుసరిస్తున్నారు. అతన్ని వారు నిశ్చయంగా
చంపలేదు. (158) ఎందుకంటే అల్లాహ్ అతన్ని
తన వైపునకు లేపుకున్నాడు. అల్లాహ్ శక్తి, అధికారం
గలవాడు, వివేకవంతుడు. (159) గ్రంథ ప్రజలలో
ఎవ్వరూ అతన్ని అతని మరణానికి ముందు
విశ్వసించకుండా ఉండరు. తీర్పుదినం నాడు ఆయన
వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాడు. (160) యూదుల
ఈ దుర్మార్గ వైఖరి వల్ల, ఇంకా వారు అధికంగా
అల్లాహ్ మార్గంలో ఆటంకాలను సృష్టించినందువల్ల

وَّاَخۡذِهِمُ الرِّبٰوا وَقَدۡ نُهُوۡا عَنۡهُ وَاَكۡلِهِمۡ اَمۡوَالَ
النَّاسِ بِالۡبَاطِلِ‌ ؕ وَاَعۡتَدۡنَا لِلۡكٰفِرِيۡنَ مِنۡهُمۡ
عَذَابًا اَلِيۡمًا ﴿161﴾

(161) వారికి నిషేధించబడిన వడ్డీని తీసుకుంటున్నందువల్ల అధర్మంగా ఇతరుల సొమ్మును దోచుకుంటున్నందువల్ల మేము వారి కొరకు పూర్వం ధర్మ సమ్మతమయిన ఎన్నో పరిశుద్ధమైన వస్తువులను నిషిద్ధాలుగా చేసాము. అవిశ్వాసుల కొరకు మేము వ్యధాభరితమైన శిక్షను సిద్ధం చేసి ఉంచాము.

لٰـكِنِ الرّٰسِخُوۡنَ فِى الۡعِلۡمِ مِنۡهُمۡ وَالۡمُؤۡمِنُوۡنَ
يُؤۡمِنُوۡنَ بِمَاۤ اُنۡزِلَ اِلَيۡكَ وَمَاۤ اُنۡزِلَ مِنۡ قَبۡلِكَ‌
وَالۡمُقِيۡمِيۡنَ الصَّلٰوةَ‌ وَالۡمُؤۡتُوۡنَ الزَّكٰوةَ
وَالۡمُؤۡمِنُوۡنَ بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ‌ ؕ اُولٰٓـئِكَ
سَنُـؤۡتِيۡهِمۡ اَجۡرًا عَظِيۡمًا ﴿162﴾ 22 ع 10 2

(162) అయితే వారిలోని గొప్ప జ్ఞానులు నిజాయితీపరులు అందరూ ప్రవక్తా! నీపై అవతరింపజెయ్యబడిన దానిని నీకు పూర్వం అవతరించబడిన దానినీ విశ్వసిస్తారు. ఈ విధంగా విశ్వసించేవారికి, నమాజ్ జకాత్‌ల నియమాలను పాటించేవారికి, అల్లాహ్‌ను అంతిమ దినాన్ని చిత్తశుద్ధితో నమ్మేవారికి మేము గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాము.

సూరతున్నిసా 148 – 162 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : ఇంతకు ముందు వాక్యాలలో మునాఫిక్‌ల గురించి వివరించబడింది. నైతికంగా వీరు మంచి వారు కారు. ఇక్కడ బాధితులకు అత్యాచారి గురించి మాట్లాడే అవకాశం ఇవ్వబడింది. హదీసులో ఇలా ఉంది, “ఒక వ్యక్తి రసూలుల్లాహ్ (స) వద్దకు వచ్చి తన పొరుగువారి గురించి ఫిర్యాదు చేసాడు. అతనితో రసూలుల్లాహ్ (స), “నీవు నీ సామాన్లు అన్నీ తీసి ఇంటిబయట పెట్టు” అన్నారు. అతను అలాగే చేసాడు. దారిన పోయే వారంతా అతన్ని ప్రశ్నించసాగారు. పొరుగువాని అత్యాచారం గురించి అతను వివరించసాగాడు. వారంతా అత్యాచారిని నిందించసాగారు. ఈ పరిస్థితి చూసి ఆ అత్యాచారి క్షమాపణ కోరుకొని, ఇకమీదట వేధించనని నిశ్చయించుకొని సామాన్లు లోపల పెట్టమని ప్రాధేయపడ్డాడు. (అబూదావూద్ – హ.నెం.1553). ఇంకా ఈ వాక్యాలలో అల్లాహ్ యూదుల గురించి వివరించాడు. యూదులు మేము అల్లాహ్‌ను మా కళ్ళతో చూడాలనుకుంటున్నాము అన్నారు. ఇంకా యూదులు ఆవుదూడను ఆరాధ్యదైవంగా కొలవసాగారు. ఇంకా ఈసా (అ)ని హతమార్చడానికి ప్రయత్నించారు. ఇంకా మర్యమ్ (అ)పై అభాండం వేసారు.

చెడుమాటలు పలకడం అల్లాహ్‌కు అయిష్టమైనది. ఈ వాక్యంలో నైతికతకు ప్రాధాన్యతనిస్తూ పరోక్ష నింద, దుర్భాషలాడటం అవమాన పరచటం మొదలైనవి నిషేధించబడ్డాయి. వ్యక్తిగతంగా సామూహికంగా సాఫల్యం పొందేమార్గం చూపించబడింది. ఆ సమయంలో కపటాచారులు యూదులు మరియు విగ్రహారాధకులు అందరూ కలసి ఇస్లాంకు నష్టం కలిగించటానికి దాన్ని అనుసరించే వాళ్ళను వ్యధలకు గురిచేయడానికి ప్రయత్నించసాగారు. తమ వద్ద ఉన్న మార్గాలన్నీ ఉపయోగించారు. దీనివల్ల విశ్వాసుల్లో ఆగ్రహావేశాలు జనించాయి. వారి మనసులో ఉద్భృతమవుతున్న ఆగ్రహావేశాలను దృష్టిలో ఉంచుకొని అల్లాహ్‌తఆలా చెడుగా మాట్లాడటం మంచిది కాదని ఆదేశించాడు. బాధితుడు అత్యాచారి గురించి చెడుగా మాట్లాడవచ్చు కాని బాధితుడు బహిరంగంగా గాని, గుప్తంగా గాని మంచిగా ప్రవర్తించాలి. క్షమించాలి. ఈ వాక్యాలు అత్యాచారాన్ని రూపుమాపటానికి ఆయుధాల్లాంటివి. బాధితుడికి

| | |
|---|---|
| (163) ఓ ప్రవక్తా! మేము నూహ్ వైపునకు, ఆయన తరువాత ప్రవక్తల వైపునకు పంపినట్లు నీ వైపునకు వహీని అవతరింపచేసాము. ఇంకా మేము ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్హాఖ్, యాఖూబ్, యాఖూబ్ సంతతి వారికి, ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్, సులైమానుల వైపునకు వహీని పంపాము. మేము దావూద్‌కు "జబూర్"ను ప్రసాదించాము. | إِنَّآ أَوْحَيْنَآ إِلَيْكَ كَمَآ أَوْحَيْنَآ إِلَىٰ نُوحٍ وَٱلنَّبِيِّـۧنَ مِنۢ بَعْدِهِۦ ۚ وَأَوْحَيْنَآ إِلَىٰٓ إِبْرَٰهِيمَ وَإِسْمَـٰعِيلَ وَإِسْحَـٰقَ وَيَعْقُوبَ وَٱلْأَسْبَاطِ وَعِيسَىٰ وَأَيُّوبَ وَيُونُسَ وَهَـٰرُونَ وَسُلَيْمَـٰنَ ۚ وَءَاتَيْنَا دَاوُۥدَ زَبُورًا ﴿163﴾ |

అత్యాచారికి వ్యతిరేకంగా న్యాయస్థానంలో ఫిర్యాదు చేసే హక్కు ఉంది. దీనివల్ల అత్యాచారాలను నేరాలను అరికట్టవచ్చు. మరియు ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటే ప్రతీకారం తీర్చుకోవచ్చును. కాని ఓర్పు వహిస్తే అది సహనం వహించేవారికే చాలా లాభదాయకమైంది. ప్రతీకారం సరిసమానంగా తీర్చుకోవాలి. ప్రతీకారం అధికంగా తీర్చుకుంటే మీరు అత్యాచారులైపోతారు. అత్యాచారానికి సమాధానం అత్యాచారం కాకూడదు. అత్యాచారానికి న్యాయం ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలి. ప్రతీకారం తీర్చుకోవటం ధర్మసమ్మతమే కాని ఓర్పు, క్షమించటం ఉన్నతమైనది.

152 ఆయత్ : ఈ ఆయత్‌లో ముస్లిముల గురించి ఉద్దేశించబడింది. ముస్లిములు ప్రవక్తలందరినీ విశ్వసిస్తారు. వారికొరకు శుభవార్త ఉన్నది.

153 : ఈ వాక్యంలో యూదుల అజ్ఞానాన్ని, పక్షపాతాన్ని, అహంకారాన్ని గురించి ప్రస్తావించటం జరిగింది. వారు ప్రవక్తను విశ్వసించేవారు కారు. ఒకసారి వారు వచ్చి 'మూసా (అ)పై పలకలు అవతరించబడ్డాయి. తమరు కూడా అలాంటివి చూపించండి. మేము మిమ్మల్ని విశ్వసిస్తాము' అన్నారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించబడింది. మూసా (అ) గ్రంథం తెస్తే అల్లాహ్‌ను చూపించమని పట్టుపట్టారు. ఈ విధంగా యూదులు, క్రైస్తవుల గురించి వివరించబడింది. 156 : ఈ పర్వతాన్ని యూదులపై ఎత్తబడింది. అది వారిపై పడిపోతుందేమో అనిపించేది. (చూడండి – ఆరాఫ్ : 171). అల్లాహ్ యొక్క ఈ ఆజ్ఞను కూడా వారు తిరస్కరించారు. దాన్ని ఏమాత్రం గౌరవించలేదు. (ఆరాఫ్ : 163 – 166)

శనివారం నాడు చేపలు వేటాడటం యూదులకు నిషేధించబడింది. ఈ వాక్యంలో బనీ ఇస్రాయీల్ తిరస్కారాన్ని, అహంకారాన్ని ప్రస్తావించబడింది. కేవలం వారు తిరస్కార భావంతో ఇలాంటి షరతులను కోరుతున్నారు. తమ వాక్యాలు చాలా దృఢంగా ఉన్నాయని మమ్మల్ని ఎవరూ వాటికి దూరం చేయలేరని వాదించేవారు. 156 – 158 : దీని వ్యాఖ్యానం ఆలి ఇమ్రాన్‌లో వచ్చింది. వారి పాపాల వల్ల వారి కొరకు ధర్మ సమ్మతమైనవి నిషేదించబడ్డాయి.

160, 161 : వారి ఈ నేరాలు, పాపాల వల్ల ధర్మసమ్మతమైన వస్తువులు కూడా నిషేధించబడ్డాయి.

"మేము యూదుల కొరకు గోళ్లు ఉన్న జంతువులను నిషేధించాము. ఇంకా ఆవు మేకల క్రొవ్వును కూడా నిషేధించాము. ఇంకా మేము వడ్డీని నిషేధించినా వారు వడ్డీ తినేవారు. వివిధ రకాలైన కారణాలు వెతికి వడ్డీని తినేవారు. అన్యాయంగా ప్రజల సొమ్మును దోచుకునేవారు. దీని కారణంగా ధర్మసమ్మతమైన వస్తువులు కూడా నిషేధించబడ్డాయి." (అన్ఆమ్ – 146)

162 : ఈ ఆయత్‌లో విశ్వాసుల కొరకు వారి సత్కార్యాల ఫలితంగా గొప్ప ప్రతిఫలాన్ని గురించి పేర్కొనడం జరిగింది. కాని సాఫల్యం పొందాలంటే విశ్వాసం, నమ్మకం తప్పనిసరి అవుతుంది. విశ్వాస స్థితిలో మరణం సంభవించాలి.

(164) నీకు పూర్వం గతించిన ఎంతోమంది ప్రవక్తల గాథలను మేము నీకు తెలియజేశాము. మరెంతో మంది ప్రవక్తల గాథలను తెలుపలేదు. మేము మూసాతో ప్రత్యక్షంగా మాట్లాడాము.

(165) ఈ ప్రవక్తలందరూ శుభవార్తలను తెలిపేవారుగా, హెచ్చరిక చేసేవారుగా పంపబడ్డారు. వారు ప్రభవించిన తరువాత అల్లాహ్‌కు ప్రతికూలంగా వాదించటానికి ప్రజల వద్ద ఏ సాకూ మిగలదు. అల్లాహ్‌యే ఆధిక్యం గలవాడు, మహా వివేకవంతుడు.

(166) ఓ ప్రవక్తా! నీపై తాను అవతరింపజేసిన దానిని తన జ్ఞానంతో అవతరింపజేసి అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు. దీనికి దైవదూతలు కూడా సాక్షులుగా ఉన్నారు. సాక్షిగా అల్లాహ్‌యే చాలు.
(167) దీనిని తిరస్కరిస్తూ, ఇతరులను కూడా అల్లాహ్ మార్గం నుండి నిరోధించేవారు నిశ్చయంగా అపమార్గంలో బహుదూరం వెళ్ళిపోయారు.

(168) ఈ విధంగా అవిశ్వాస వైఖరి తిరుగుబాటు వైఖరిని అవలంబించి అన్యాయానికి అక్రమానికి పాల్పడేవారిని అల్లాహ్ ఎన్నటికీ క్షమించడు, రుజుమార్గం చూపడు.

(169) వారికి నరక మార్గమే చూపుతాడు. అక్కడ వారు కలకాలం ఉంటారు. ఇది అల్లాహ్‌కు ఏమాత్రం కష్టమైన పని కాదు.

(170) మానవులారా! ఈ ప్రవక్త మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి సత్యం తీసుకువచ్చాడు. అతన్ని విశ్వసించండి మీకే మంచిది. మీరు గనుక తిరస్కరిస్తే ఆకాశాలలో భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌దే అనే విషయాన్ని గుర్తుంచుకోండి. అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ అత్యంత వివేకీనూ.

وَرُسُلًا قَدْ قَصَصْنٰهُمْ عَلَيْكَ مِنْ قَبْلُ وَرُسُلًا
لَّمْ نَقْصُصْهُمْ عَلَيْكَ ؕ وَكَلَّمَ اللّٰهُ مُوْسٰى
تَكْلِيْمًا ﴿164﴾

رُسُلًا مُّبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ لِئَلَّا يَكُوْنَ لِلنَّاسِ
عَلَى اللّٰهِ حُجَّةٌ ۢ بَعْدَ الرُّسُلِ ؕ وَكَانَ اللّٰهُ عَزِيْزًا
حَكِيْمًا ﴿165﴾

لٰكِنِ اللّٰهُ يَشْهَدُ بِمَاۤ اَنْزَلَ اِلَيْكَ اَنْزَلَهٗ بِعِلْمِهٖ ۚ
وَالْمَلٰٓئِكَةُ يَشْهَدُوْنَ ؕ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ﴿166﴾
اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ قَدْ
ضَلُّوْا ضَلٰلًاۢ بَعِيْدًا ﴿167﴾
اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَظَلَمُوْا لَمْ يَكُنِ اللّٰهُ لِيَغْفِرَ
لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ طَرِيْقًا ۙ ﴿168﴾
اِلَّا طَرِيْقَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَاۤ اَبَدًا ؕ وَكَانَ
ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿169﴾

يٰۤاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الرَّسُوْلُ بِالْحَقِّ مِنْ
رَّبِّكُمْ فَاٰمِنُوْا خَيْرًا لَّكُمْ ؕ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ
لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَكَانَ اللّٰهُ عَلِيْمًا
حَكِيْمًا ﴿170﴾

(171) గ్రంథప్రజలారా! ధర్మ విషయాలలో అతిగా ప్రవర్తించకండి. అల్లాహ్‌కు సత్యం తప్ప ఇతర విషయాల్ని అంటకట్టకండి. మసీహ్, మర్యమ్ కుమారుడైన ఈసా అల్లాహ్ పంపిన ఒక ప్రవక్త. అల్లాహ్ మర్యమ్ వైపునకు పంపిన ఒక ఆజ్ఞ. అల్లాహ్ తరపు నుండి వచ్చిన ఒక ఆత్మ తప్ప మరేమీ కాదు. కనుక అల్లాహ్‌ను ఆయన ప్రవక్తలను విశ్వసించండి. 'ముగ్గురు' అని అనకండి. అలా అనుట మానివేస్తే మీకే మంచిది. అల్లాహ్ ఒక్కడే దేవుడు, ఆయన పరిశుద్ధుడు, ఆయనకు ఒక కుమారుడు ఉన్నాడనే దానికి ఆయన అతీతుడు, భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనదే. దానికి అల్లాహ్ ఒక్కడే చాలు. (172) అల్లాహ్‌కు దాసుడుగా ఉండటాన్ని మసీహ్ గాని, సన్నిహిత దైవదూతలుగాని అగౌరవంగా భావించలేదు. అల్లాహ్ దాస్యాన్ని అగౌరవమైనదిగా భావించేవాడు, విర్రవీగేవాడు అల్లాహ్ అందరినీ తన ముందు హాజరు పరచే ఒక సమయం వస్తుంది అని తెలుసుకోవాలి. (173) అప్పుడు విశ్వసించి సత్కార్యాలు చేసిన వారు తమ ప్రతిఫలాన్ని పూర్తిగా పొందుతారు. అల్లాహ్ తన అనుగ్రహంతో వారికి మరింత అధికంగా ప్రసాదిస్తాడు. దాస్యాన్ని అగౌరవమయినదిగా భావించి విర్రవీగిన వారికి అల్లాహ్ బాధాకరమైన శిక్ష విధిస్తాడు. అక్కడ వారు అల్లాహ్‌ను తప్ప సహకరించేవారిని రక్షించేవారిని పొందలేరు. (174) మానవులారా! మీ ప్రభువు తరపు నుండి మీ వద్దకు స్పష్టమైన నిదర్శనం వచ్చింది. మేము మీ వద్దకు స్పష్టంగా మార్గం చూపే జ్యోతిని పంపాము. (175) అల్లాహ్ ఆజ్ఞా పాలన చేసే వారిని, ఆయన శరణువేడుకునే వారిని అల్లాహ్ తన కరుణతో తన అనుగ్రహంతో కప్పి వేస్తాడు. వారికి తన వైపునకు వచ్చే రుజుమార్గం చూపుతాడు.

يٰۤاَهْلَ الْكِتٰبِ لَا تَغْلُوْا فِيْ دِيْنِكُمْ وَلَا تَقُوْلُوْا
عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ؕ اِنَّمَا الْمَسِيْحُ عِيْسَى ابْنُ
مَرْيَمَ رَسُوْلُ اللّٰهِ وَكَلِمَتُهٗ ۚ اَلْقٰهَاۤ اِلٰى مَرْيَمَ
وَرُوْحٌ مِّنْهُ ۫ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ۚ وَلَا تَقُوْلُوْا
ثَلٰثَةٌ ؕ اِنْتَهُوْا خَيْرًا لَّكُمْ ؕ اِنَّمَا اللّٰهُ اِلٰهٌ وَّاحِدٌ ؕ
سُبْحٰنَهٗۤ اَنْ يَّكُوْنَ لَهٗ وَلَدٌ ۘ لَهٗ مَا فِي السَّمٰوٰتِ
وَمَا فِي الْاَرْضِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ۠ ﴿171﴾ 23 ع 9 3
لَنْ يَّسْتَنْكِفَ الْمَسِيْحُ اَنْ يَّكُوْنَ عَبْدًا لِّلّٰهِ وَلَا
الْمَلٰٓئِكَةُ الْمُقَرَّبُوْنَ ؕ وَمَنْ يَّسْتَنْكِفْ عَنْ
عِبَادَتِهٖ وَيَسْتَكْبِرْ فَسَيَحْشُرُهُمْ اِلَيْهِ
جَمِيْعًا ﴿172﴾
فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ
اُجُوْرَهُمْ وَيَزِيْدُهُمْ مِّنْ فَضْلِهٖ ۚ وَاَمَّا الَّذِيْنَ
اسْتَنْكَفُوْا وَاسْتَكْبَرُوْا فَيُعَذِّبُهُمْ عَذَابًا
اَلِيْمًا ۙ وَّلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّلَا
نَصِيْرًا ﴿173﴾
يٰۤاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمْ بُرْهَانٌ مِّنْ رَّبِّكُمْ
وَاَنْزَلْنَاۤ اِلَيْكُمْ نُوْرًا مُّبِيْنًا ﴿174﴾
فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَاعْتَصَمُوْا بِهٖ
فَسَيُدْخِلُهُمْ فِيْ رَحْمَةٍ مِّنْهُ وَفَضْلٍ ۙ وَّيَهْدِيْهِمْ
اِلَيْهِ صِرَاطًا مُّسْتَقِيْمًا ﴿175﴾

| | |
|---|---|
| (176) ఓ ప్రవక్తా! ప్రజలు నిన్ను "కలాలా" విషయంలో తీర్పు కోరుతున్నారు. అల్లాహ్ మీకు ఈ తీర్పు ఇస్తున్నాడు అని చెప్పు. ఒక మనిషి గనక సంతానం లేకుండా మరణిస్తే, అతనికి ఒక సోదరి ఉంటే అప్పుడు ఆమె అతని ఆస్తిలో సగభాగం పొందుతుంది. సోదరి గనక సంతానం లేకుండా మరణిస్తే ఆమె సోదరుడు ఆమెకు వారసుడౌతాడు. ఒకవేళ మృతునికి ఇద్దరు సోదరీమణులైతే వారు అతని ఆస్తిలోని మూడింట రెండు భాగాలకు హక్కుదారులు అవుతారు. ఒకవేళ సోదరీసోదరులు అనేకులు ఉన్నట్లయితే స్త్రీలకు ఒక భాగం పురుషులకు రెండు భాగాల చొప్పున లభిస్తాయి. అల్లాహ్‌యే మీ కొరకు తన ఆజ్ఞలను విశదపరుస్తున్నాడు. మీరు మార్గం తప్పకుండా ఉండేందుకు. అల్లాహ్ అన్ని విషయాలు తెలిసినవాడు. | يَسْتَفْتُوْنَكَ ؕ قُلِ اللّٰهُ يُفْتِيْكُمْ فِى الْكَلٰلَةِ ؕ اِنِ امْرُؤٌا هَلَكَ لَيْسَ لَهٗ وَلَدٌ وَّلَهٗۤ اُخْتٌ فَلَهَا نِصْفُ مَا تَرَكَ ۚ وَهُوَ يَرِثُهَاۤ اِنْ لَّمْ يَكُنْ لَّهَا وَلَدٌ ؕ فَاِنْ كَانَتَا اثْنَتَيْنِ فَلَهُمَا الثُّلُثٰنِ مِمَّا تَرَكَ ؕ وَاِنْ كَانُوْۤا اِخْوَةً رِّجَالًا وَّنِسَآءً فَلِلذَّكَرِ مِثْلُ حَظِّ الْاُنْثَيَيْنِ ؕ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اَنْ تَضِلُّوْا ؕ وَاللّٰهُ بِكُلِّ شَىْءٍ عَلِيْمٌ ﴿176﴾ ع 24 5 4 |

163 – 176 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో ఈసా మరియు ముహమ్మద్ (స) ను తిరస్కరిస్తూ తమను విశ్వాసులుగా భావించేవారని వివరించబడింది. ఈ వాక్యాల్లో విశ్వాసి అవడానికి ప్రవక్తలందరినీ విశ్వసించాలని, ఈసా (అ)ని తిరస్కరించినా అవిశ్వాసి అవుతారని ముహమ్మద్ (స)ని తిరస్కరించినా తిరస్కారి అవుతారని మరియు వాళ్ళని ప్రవక్తలుగా విశ్వసించకపోయినా కాఫిర్ (తిరస్కారి) అవుతారని, మరణానంతరం నరకంలోకి వెళతారని విశదపరచబడింది.

ఇంకా ఈసా (అ) విషయంలో హద్దులు దాటవద్దని ఆదేశించబడింది. ఆయన్ని అల్లాహ్ కుమారుడుగా అనకూడదని ఉపదేశించబడింది. ఎందుకంటే ఆయన అల్లాహ్ సంతానం కాదు. ఆయన మర్యమ్(అ) కుమారులు. ఇంకా అల్లాహ్ యూదులను ఈసా (అ) వ్యభిచారం వల్ల కలిగిన సంతానం అని అనవద్దని ఆదేశించాడు. ఎందుకంటే ఆయన అల్లాహ్ ప్రవక్త మరియు అల్లాహ్ దాసులు.

163 : వారు ఖుర్‌ఆన్ ఒకేసారి ఎందుకు అవతరింపబడలేదు? 23 సంవత్సరాలలో ఎందుకు అవతరింపబడింది? అని అనేవారు. వారి వ్యతిరేకత, నిరసనకు సమాధానం ఇవ్వబడింది.

వహీ అనేది క్రొత్త విషయమేమీ కాదని, వహీ గురించి అరబ్ ప్రజలు విగ్రహారాధకులు కూడా ఎరుగుదురని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. అల్లాహ్‌తఆలా ఇబ్రాహీం (అ)పై వహీ అవతరింపజేశాడు. మూసా (అ)పై అవతరింపబడిన విషయం యూదులకు కూడా తెలుసు. ఈసా (అ)పై అవతరింపబడిన విషయం క్రైస్తవులకు కూడా తెలుసు. ప్రవక్తలందరిపైన అనేకవిధాలుగా వహీ అవతరింపబడింది. వహీని తిరస్కరించడం, విశ్వసించకపోవడం

మానవుని గొప్ప పొరపాటు. ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించారు: హారిస్ బిన్ హెషామ్ రసూలుల్లాహ్‌తో తమపై వహీ ఎలా అవతరింపబడుతుంది? అని ప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త (స) "ఒక్కోసారి గంటల శబ్దం రూపంలో, ఒక్కోసారి దైవదూత వచ్చి బోధిస్తాడు. ఒక్కోసారి దైవదూత మానవ రూపంలో వచ్చి నాతో మాట్లాడతాడు. ఆ మాటలను నేను గుర్తుంచుకుంటాను" అని చెప్పారు. ఆయిషా (రజి) ఇలా అంటున్నారు : "చలి కాలంలో కూడా ఆయన (స)పై వహీ ఆవరించినా, తరువాత ఆయన (స) నుదుటిపై చెమట కనిపించేది." (సహీహ్ బుఖారీ – హ.నెం. 2)

**తీర్పు దినంనాడు ఎవరు మన్నించబడరు?**

165 – 166 : అల్లాహ్‌తఆలా విశ్వాసులకు శుభవార్త నివ్వడానికి తిరస్కారులకు భయపెట్టటానికి నిరంతరంగా ప్రవక్తలను ప్రభవింపజేసాడు. ప్రజలు తీర్పుదినం నాడు తమ అసహాయతను తెలుపడానికి మీకు ఏది ప్రీతికరమైనదో, ఏది కాదో మాకు ఏమాత్రం తెలియదు. తెలిస్తే మేం తప్పకుండా ఆచరించేవాళ్ళం. అల్లాహ్‌తఆలా ప్రవక్తలను మహిమలు ఇచ్చి పంపించాడు. ప్రవక్తలు వచ్చి రుజుమార్గం గురించి బోధించారు. ఇప్పుడు దాన్ని విశ్వసించటంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండరాదు. ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : "కొందరు యూదులు ప్రవక్త (స) వద్దకు వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు – అల్లాహ్ సాక్షి! నేను అల్లాహ్ ప్రవక్తనని మీకు తెలుసు." వారన్నారు – "దీన్ని గురించి మాకు తెలియదు." ఆ సమయంలో ఈ ఆయత్ అవతరించింది.

**"రుజుమార్గానికి దూరంగా ఉండేవాళ్ళకు మార్గమే లేదు."**

167 : అంటే యూదులు అని అర్థం. వీరు విశ్వసించేవారు కాదు, ఇంకా ఇతరులను విశ్వసించకుండా చేసేవారు. ఈ ప్రవక్త గురించి మా గ్రంథాల్లో ఏమీ లేదు అని అనేవారు లేదా దైవదౌత్యం హారూన్ నుండి దావూద్ వరకు పరిమితం లేదా ఈసా ప్రవక్త (అ) తెచ్చిన ధర్మం రద్దు చేయబడదు అని ప్రగల్భాలు పలికేవారు. వారి ఈ విధమైన ప్రయత్నాలను ఖుర్ఆన్ మార్గభ్రష్టత్వంగా పేర్కొంది.

168 : వారి ఈ మార్గభ్రష్టత్వాన్ని ఎత్తిచూపిన తరువాత, వారి శిక్షను గురించి తెలియజేయబడుతుంది. పాపాలకు పాల్పడినా లేదా అంతిమ ప్రవక్త గుణాలను ప్రస్తావించకుండా అతన్ని తిరస్కరించినా లేదా ప్రజలను ఇస్లాం మార్గం నుండి ఆపి వారిపై అత్యాచారం చేయడం.

169 : తిరస్కారభావంతో మరణించినా చావుకు ముందు పశ్చాత్తాపం చెందకుండా ఉంటే నరకంలో ప్రవేశిస్తారు. అందులో ఎల్లప్పుడూ ఉంటారు. ఇదంతా అల్లాహ్‌కు ఏమాత్రం కష్టం కాదు. అందువల్ల ఇప్పుడు కూడా వారికి అవకాశం ఉంది, వారు తమ పాపాలను వదలి ప్రవక్త (స) ను అనుసరించాలి.

170 : అంటే మీ తిరస్కార వైఖరి వల్ల అల్లాహ్‌కు ఎలాంటి నష్టం లేదు. ఒకవేళ మీరంతా తిరస్కరించినా అల్లాహ్‌కు ఎలాంటి నష్టము లేదు. అల్లాహ్ అక్కరలేనివాడు, ఒక హదీసె ఖుదుసీలో ఇలా ఉంది. అల్లాహ్ తఆలా ఇలా ఆదేశిస్తున్నాడు, "ఓ నా దాసులారా! ఒకవేళ మీ మానవులు, జిన్నులు కలసి మీ అందరిలోకీ గొప్ప నిష్ఠాపరుని హృదయంలా మారిపోయినా, నా రాజ్యంలో రవ్వంత అధికం అవదు. ఒకవేళ మీరంతా కలిసి పాపాత్ములైనా నా రాజ్యంలో రవ్వంత కొరత ఏర్పడదు. ఓ నా దాసులారా! మీరంతా ఒక మైదానంలో ప్రోగై నన్ను ఎంత అర్థిస్తే, నేను ప్రతీ ఒక్కరికీ వారడిగినంత ఇచ్చినా నా ఖజానాలో కేవలం సముద్రంలో ఒక చుక్కంత మాత్రమే తగ్గుతుంది." (సహీహ్ ముస్లిమ్ – హ.నెం. 4674 – అహ్సనుల్ బయాన్)

**ధర్మం విషయంలో అతిగా ప్రవర్తించడం :**

అతిగా ప్రవర్తించడమంటే ఏ విషయాన్నైనా సమర్థించడంలో గాని బలపరచడంలో గాని హద్దులు మీరటం

అని భావం. ధర్మం విషయంలో ఒక వస్తువును దాని స్థాయి కన్నా అధికంగా చేసి ప్రవర్తించటం ఒక వ్యక్తి లేదా ఒక పండితుని స్థానానికి మించి ప్రవర్తించడం. ప్రవక్తలను వారి స్థాయికి మించి అధికంగా గౌరవం, ప్రేమలో హద్దులు మీరటం మానవుడ్ని అల్లాహ్ కుమారుడుగా, మానవుణ్ని అల్లాహ్‌కు సాటి కల్పించడం మొదలైనవి.

పెద్దలను గౌరవించటం ధర్మసమ్మతమే. కాని హద్దు మీరి వారిని ప్రార్థించటం ఉజైర్‌ని అల్లాహ్ కుమారులుగా నిర్ణయించారు. క్రైస్తవులు ధర్మం విషయంలో హద్దులు మీరి ఈసా (అ)ని అల్లాహ్ కుమారులుగా పరిగణించారు. ముస్లిములు కూడా ధార్మిక విషయాల్లో హద్దులు మీరి అల్లాహ్ భక్తులను అల్లాహ్‌కు సమానంగా నిలబెట్టారు. సత్యాన్ని వాస్తవాన్ని తెలుసుకుని వాటిపై అమలు చేయడంలోనే మానవుని సాఫల్యం ఉంది. మితిమీరుట వాస్తవానికి విరుద్ధమైనది. హద్దులు మీరటం అనేది వాస్తవం కాదు. హద్దులు మీరేవారు, దానిపై అమలు చేసేవారు సాఫల్యం పొందరు. హద్దులు మీరటం వల్ల జంతువులను దైవంగా, రాళ్ళను దైవంగా, సముద్రాలను నదులను దైవంగా కొలవటం జరుగుతుంది.

171 : ప్రవక్తల పట్ల అతిగా ప్రవర్తించకండి. గ్రంథ ప్రజలను ప్రవక్తల పట్ల అతిగా ప్రవర్తించడం నుండి నివారించబడింది. ఈ విషయంలో వీళ్ళు చాలా ముందున్నారు. ఈసా (అ) పట్ల అతిగా ప్రవర్తించారు. ఆయన్ని ఆయన స్థానం నుండి తీసి దైవత్వ స్థానానికి తీసుకువెళ్ళారు. ఈ దురదృష్టవంతులు దైవంలా ఆయన్ని ఆరాధిస్తున్నారు. గ్రంథ ప్రజలు తమ పండితులను ప్రభువులుగా చేసుకున్నారు. వారి ప్రతి మాటనూ వినేవారు. అది ధర్మమైనా, అధర్మమైనా. ప్రవక్త (స) ఇలా అన్నారు : గ్రంథ ప్రజలు ఈసా (అ) పట్ల అతిగా ప్రవర్తించినట్లు నా విషయంలో అతిగా ప్రవర్తించకండి. నేను కేవలం అల్లాహ్ దాసుణ్ని మరియు ఆయన ప్రవక్తను.” (సహీహ్ బుఖారీ – హ.నెం. 1389)

అనస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : “ఒక వ్యక్తి వచ్చి ప్రవక్త పట్ల అతిగా ప్రవర్తించాడు. ఓ ముహమ్మద్! ఓ మా నాయకుడా! మా నాయకుని కుమారుడా! ఓ సర్వోత్తముడా! ......” అప్పుడు ప్రవక్త (స) “మీరు పలుకుతున్న మాటలపై ఆలోచించండి. షైతాన్ మిమ్మల్ని పొరపాట్లకు గురిచేస్తాడు. నేను అబ్దుల్లాహ్ కుమారుణ్ని, దేవుని దాసుణ్ని మరియు ఆయన ప్రవక్తను. అల్లాహ్ సాక్షి! దేవుడు నన్ను ప్రతిష్ఠించిన స్థానం నుంచి మరింత పైకెత్తటాన్ని నేను ఇష్టపడను.” (ముస్నదె అహ్మద్ – హ.నెం. 12551) గ్రంథ ప్రజల ఈ చెడు ఆచారాలు, తిరస్కారం, సాటి కల్పించడం వంటి విషయాలకు ముస్లిములు కూడా గురయ్యారు. ముస్లిములు తమ ప్రవక్తను దైవంగా భావిస్తున్నారు. ఇతరులను అల్లాహ్‌కు సమానులుగా నిలబెడుతున్నారు. ఇది అల్లాహ్‌కి అవమానం కాదా? మరియు ప్రవక్త పట్ల అతిగా ప్రవర్తించటం కాదా? అల్లాహ్‌ను అతని ప్రవక్తను ప్రేమించటం అంటే అతిగా ప్రవర్తించటం కాదు. అల్లాహ్ తఆలా మనందరికీ జ్ఞానాన్ని ప్రసాదించుగాక! (ఆమీన్).

అల్లాహ్‌కు సాటి కల్పించకండి మరియు అతనిపై అభాండాలు వేయకండి. అల్లాహ్‌కు అబద్ధాలు అంటగట్టరాదని, అతనికి భార్యాబిడ్డలను కల్పించరాదని హెచ్చరించబడింది. అన్ని విషయాలలో అతనికి అతనే సాటి. అతను తప్ప వేరే దైవం గాని, పోషించేవాడు గాని లేడు. ఆయనే విశ్వసృష్టికర్త. ఈసా (అ) అల్లాహ్ దాసులు మరియు అతని ప్రవక్త మాత్రమే. ఈసా (అ) అల్లాహ్‌చే పంపబడిన ఒక ఆత్మ మాత్రమే. విశ్వంలోని అందరూ అల్లాహ్ సృష్టితాలే. ఈసా (అ) తండ్రి లేకుండా జన్మించారు. అందువల్ల అతన్ని కలిమతుల్లాహ్ అంటారు.

“ఈసా బిన్ మర్యమ్ కేవలం అల్లాహ్ ప్రవక్త మాత్రమే. అతనికన్నా ముందు కూడా ప్రవక్తలు ప్రభవింపబడ్డారు. అతని తల్లి సత్యవతి, ఇద్దరూ ఆహారం తినేవారు.” (అల్ మాయిదా 5/75) “అల్లాహ్ వద్ద ఈసా, ఆదమ్ వంటి వారు. ఆయన మట్టితో సృష్టించబడ్డారు.” (ఆలి ఇమ్రాన్ 3/56) “ఆమె తన మానాన్ని కాపాడింది. మేము ఆమె

గర్భంలో ఆత్మను ఊదాము.” (అల్ అంబియా 21/91) మేము ప్రపంచ ప్రజల కొరకు ఆమెను, ఆమె కుమారుణ్ణి ఒక సూచనగా చేసాము. అల్లాహ్ మరియు అతని ప్రవక్త గురించి అల్లాహ్ ఒక్కడనీ అతనికి సంతానం లేరని అతనికి భార్య లేదని విశ్వసించండి. ఈసా (అ) అల్లాహ్ దాసులని మరియు అతని ప్రవక్త అని విశ్వసించండి. ఈసాను మరియు అతని తల్లిని దైవత్వంలో చేర్చకండి. అల్లాహ్ తఆలా ఇలాంటి విషయాలకు అతీతుడు.” “అల్లాహ్‌ని ముగ్గురిలో ఒకడని భావించకండి. అల్లాహ్ ఒక్కడే, అతనికి సాటి ఎవరూ లేరు.” (మాయిదా 72) ఇలా అనేవారు అల్లాహ్‌ను తిరస్కరించినవారౌతారు. ఇంకా అల్లాహ్‌యే ఈసా బిన్ మర్యమ్ అని అనేవారు కూడా తిరస్కారులయ్యారు.”

క్రైస్తవుల మూఢనమ్మకాలు :

అజ్ఞానం వల్ల క్రైస్తవుల వద్ద ఎలాంటి హద్దులు నిబంధనలు లేవు. తిరస్కారం మరియు బహుదైవారాధనలో తమ మూఢనమ్మకాల ద్వారా అంధకారంలో తచ్చాడుతున్నారు. వీరిలో కొందరు ఈసాయే అల్లాహ్ అని, మరికొందరు ఈసా అల్లాహ్‌కు సమానులు అని, మరికొందరు ఈసా అల్లాహ్ కుమారులని భావిస్తున్నారు. వీరి అభిప్రాయాలు వివిధ రకాలుగా ఉన్నాయి.

క్రైస్తవుల తెగలు : క్రైస్తవుల ప్రఖ్యాత పండితుడు సయీద్ బిన్ బిత్‌రీఖ్ (అలెగ్జాండ్రియా) ఇలా వ్రాస్తున్నాడు : సుమారు 400 హిజ్రీలో ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలోని చర్చనీయాంశం “అమానతె కుబ్రా” (పెద్ద అప్పగింత). ఇందులో ప్రముఖ పండితులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఫలస్తీన్ కాలంలో ఏర్పాటు చేయబడింది. దీన్ని పలస్తీనాలో స్థాపించారు. ఇందులో 2000 కన్నా అధికంగా పాదరీలు పాల్గొన్నారు. వీరిలో విభేదాలు ఉండేవి. వీరు వివిధ వర్గాలుగా ఉండేవారు. అక్కడి రాజు అన్నిటికంటే అధికంగా 318 వ్యక్తులు గల వర్గాన్ని ఎంచుకున్నాడు. వారందరి అభిప్రాయం ఒకటిగా ఉండేది. రాజు ఈ వర్గాన్ని బలపరిచాడు. ఎందుకంటే ఆ రాజు వివేకవంతుడు మరియు దూరదృష్టి కలవాడై ఉండేవాడు. ఈ 318 వ్యక్తుల వర్గం ఆధిక్యత పొందింది. వారికోసం చర్చి ఏర్పాటు చేయబడింది. గ్రంథాలు అనువదించారు. శాసనాలు రూపొందించారు. చిన్న వయసునుంచే నవతరంలో ఆధ్యాత్మికతను జనింపజేసే బాధ్యత వారికి అప్పగించబడింది. దీన్ని అనుసరించేవారు మల్కానీయులు అని పిలువబడేవారు. రెండవ సదస్సులో యాఖూబియా వర్గం, మూడవ సదస్సులో నస్తూరియా వర్గం పుట్టుకువచ్చాయి. ఈ మూడు వర్గాల మధ్య కూడా చాలా తీవ్రమైన అభిప్రాయభేదాలు పొడసూపాయి. ఒండొకరిని అవిశ్వాసులుగా సంబోధించుకున్నారు ......

172 : ఈ వాక్యంలో ఈసా (అ) గురించి క్రైస్తవుల మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అల్లాహ్ సాక్ష్యం ఇస్తున్నాడు. ఆయన అల్లాహ్ దాసులు తప్ప ఇంకేమి కాదు. అల్లాహ్ దాస్యం గౌరవమయిన స్థానం. దానికి వారు గర్వించాలి. అల్లాహ్ తఆలా దైవదూతల గురించి కూడా వారు దాసులని సాక్ష్యమిచ్చాడు.

173 : ఈ వాక్యంలో ఎవరు అల్లాహ్ దాస్యాన్ని తిరస్కరిస్తారో మరియు అహంకారుల్లా ప్రవర్తిస్తారో వారిని తీర్పుదినం నాడు సమావేశపరచి వారి గురించి తీర్పు చేయును.

వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్ ప్రార్థనను తిరస్కరించినవారిని హెచ్చరించబడింది. ఈ ఆయత్‌లో విశ్వసించిన వారికి సత్కార్యాలు చేసేవారికి శుభవార్త ఇవ్వబడింది. వారి సత్కార్యాల ఫలితం సంపూర్ణంగా ఇవ్వబడుతుంది. చివరగా అల్లాహ్ ప్రార్థన నుండి తిరస్కరించిన వారి పరిణామం తెలుపబడింది. అల్లాహ్ వారిని కఠినంగా శిక్షిస్తాడు. మరియు తీర్పుదినం నాడు అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ సహాయ సహకారాలు అందించలేరు.

174 : తిరస్కారుల మూఢ నమ్మకాలను ఖండించిన తరువాత అల్లాహ్ మానవులందర్నీ అంతిమ ప్రవక్త (స)ను విశ్వసించమని ఆదేశించాడు. దైవదౌత్యాన్ని దృఢపరిచే వాదం ముగిసింది. సత్యాన్ని ప్రస్ఫుటం చేసేవాడు రానే వచ్చాడు అని తెలియజేశాడు.

ఎవరు అల్లాహ్‌ను విశ్వసించి కార్యాలన్నింటిలో అతన్ని నమ్ముదురో వారిని కనికరించి స్వర్గంలో ప్రవేశింపజేయును. మరియు వారి తరగతులను ఉన్నతంగా చేయును. వారిని రుజుమార్గం ప్రసాదించును. ఇబ్నె కసీర్ విశ్వాసుల ప్రత్యేకతను గురించి తెలుపుతూ వారు ఇహలోకంలో రుజుమార్గంపై ఉంటారు. తీర్పుదినం నాడు అల్లాహ్ వారిని స్వర్గం చేరే మార్గాన్ని ప్రసాదిస్తాడు. (తయ్‌సీరుర్రహ్మాన్)

176 : కలాలా గురించి పైన పేర్కొనడం జరిగింది. కలాలా అంటే తండ్రి లేదా కొడుకు లేని వ్యక్తి అని అర్థం. తరువాత అతని ఆస్తి గురించి ప్రస్తావించబడింది. కొందరు కలాలా అంటే కొడుకు లేని వ్యక్తి అంటే తండ్రి ఉన్నవాడు అని అంటారు. కాని ఇది సరికాదు, మొదటి అర్థమే సరైనది. తండ్రి ఉండగా చెల్లెలు వారసురాలు అవదు. తండ్రి చెల్లెల్ని వారసురాలు కానివ్వడు. కాని ఇక్కడ అల్లాహ్ చెల్లెలు ఉంటే సగభాగానికి వారసురాలు అవుతుంది, అంటే కొడుకుతో పాటు అతని తండ్రి కూడా లేనివాడు.

కొడుకు అంటే కొడుకు మరియు మనవడు. ఇదేవిధంగా చెల్లెలు అంటే తండ్రి ఒకరై ఉండాలి. హదీసుల్లో మాత్రం కలాలా చెల్లెలుతో పాటు కూతురు ఉంటే కూతురుకి సగం, చెల్లెలుకి సగం, మరియు కూతురు మరియు మనవరాలు ఉంటే కూతురికి సగం మనవరాలికి 6వ వంతు మరియు చెల్లెలుకి మూడవ వంతు ఇవ్వబడుతుంది అని ఉంది. దీనివల్ల తెలిసిందేమిటంటే చనిపోయిన వారి సంతానం ఉంటే చెల్లెలికి ఏమీ దక్కదు. ఒకవేళ కొడుకు ఉంటే ఏమీ దక్కదు. ఒకవేళ కూతురు ఉంటే చెల్లెలికి మిగిలింది లభిస్తుంది. కూతురు ఉంటే మిగిలిందాంట్లో సగం, ఒకరికన్నా ఎక్కువ ఉంటే మూడవ వంతు లభిస్తుంది.

ఇదేవిధంగా తండ్రి కూడా లేనప్పుడు – ఎందుకంటే తండ్రి, సోదరునికి దగ్గరివాడు, తండ్రి ఉన్నప్పుడు సోదరుడు వారసుడు కాడు. ఒకవేళ కలాలా స్త్రీ భర్త లేదా తల్లి లేదా సోదరుని వంతు పోగా మిగిలిందానికి సోదరుడు వారసుడౌతాడు. (ఇబ్నె కసీర్)

ఇద్దరికన్నా అధికంగా సోదరీమణులు ఉన్నా ఇదే విధంగా చేయాలి. కలాలా వ్యక్తి ఇద్దరు లేదా ఇద్దరికన్నా ఎక్కువ చెల్లెళ్ళు ఉంటే వారికి మొత్తం ఆస్తిలో 2/3వ వంతు లభిస్తుంది.

అంటే కలాలా వారసులు (స్త్రీ, పురుషులు) ఉంటే ఒక పురుషునికి ఇద్దరు స్త్రీల వంతు ప్రకారం ఆస్తి పంచిపెట్టబడుతుంది.